SRIRAMA VANAVASAMU.

శ్రీ ర స్తు.

శ్రీరామవనవాసము

(వచన కావ్యము.)

[illegible] గారిచే వ్రాయఁబడినది.

ఇది,

[illegible]



యన్. వి. గోపాల్ అండు కో,


ఆనందభారతి భవన్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

చెన్నపట్టణము.

[illegible] 1949 [1-8-0

రిజిష్టర్డు కాపీరైట్.



ఆంజనేయుడు   లక్ష్మణుడు   శ్రీరాములు   సీతాదేవి

పీఠిక.

—◆—

...ర్యులారా!

శ్రీమద్రామాయణమున తెనుఁగున నింతవఱకును, పద్యకావ్యములుగాను, గద్యకావ్యములుగాను, మహాకవు లెందఱెందఱో రచించి లోకంబునఁ బ్రసిద్ధి నొందియున్నారు. దీనినిబట్టి యోచించిచూడ, శ్రీరామ చరిత్రము నెందఱు వ్రాసినను, నెన్నివిధముల విరచించినను కవివరులకుఁ దృప్తి గొలుపదనుట స్పష్టమగును. ఆగ్రంథములను చదివినపుడు మఱియుం జదువవలయు ననియే బుద్ధి కలుగుచుండును గాని విసుగుమాత్రముం బొసఁగదు. ఇది నాయొక్క యనుభవ విషయము. అప్పుడును రామ కథాపఠనమునఁ జేయుటచేత తనియ చరిత్రంబును నేనును నొకటి వ్రాయవలయునని తలంపుఁ గొన్నవాడనై మున్ను వ్రాసియున్న మహాకవులంబోలు సామర్థ్యము లేనివాడనయ్యు. రామాయణమందుఁగల గౌరవమును బట్టియైనను, నేవ్రాయుగ్రంథమును లోకము లాదరింపఁగల దనెడిదృఢ విశ్వాసముఁగల వాఁడనై యత్నించి, ఎన్నియో రామాయణగ్రంథము లుండగా, వానికంటె నధికముగ నేను జెప్పఁగలది యేమియుం గలుగమిఁ దలంచి యుండదేనియు నొక భాగంబును గొని వచనముగా వ్రాసి ముగించుట మేలని యూహించి, రామచంద్రుని వనవాస వృత్తాంతము సంబంధించుట యుక్తమని యాలోచించి తత్కథను వ్రాయఁగడంగి లిఖించి సంపూర్ణముఁగావించి మత్సృష్టి దైవంబైన శ్రీమద్వేంకటేశ్వరున కంకితముఁ జేసి కృతార్థుఁడనైతి. ఈగ్రంథము వనవాసమునుగూర్చి రచించినదైనను, పాఠకులకు పూర్వోత్తరకథా సందర్భములు సుబోధకంబుగా నుండుటకొఱకు రామాయణాద్యంత వృత్తాంతములను మిక్కిలి సంగ్రహముగా లిఖించి,వనవాసకథను, తగినంతమాత్రము విపులముఁజేసి వ్రాసినాఁడ. ఇందు నేను గావించిన విశేష మిందియును లేకపోయినను, ప్రత్యేకముగా నీకథ లేక యుండుటవలన నిది లోకులకు బాలవృద్ధగామ్యమై చదువుట కింపుగానుండుననియు పావనచరిత్రంబగుటచే నెల్లరకు జదువఁగల నని యు నమ్మకమున నిట్లు గావించితిని. ఈగ్రంథమును, స్త్రీలును, నల్పజ్ఞానముఁ గలవారును సయితము పఠించి సంతసించుట కనువుగా మిక్కిలి సులభశైలిని సుబోధకముగా నుండులాగున లిఖించినాఁడ. ఇందలి యితివృత్తము జగద్విఖ్యాతమే యైనను, పుణ్యచారిత్రంబుగావున పఠనార్హంబే యగునను నాతలంపు.

అల్పజ్ఞుఁడనైన నాచేరచియింపఁబడిన యీగ్రంథమందు దొరలిన తప్పులంగని విసి యనాదరింపక మన్నింపవలయునని పండితోత్తములను కవిపుంగవులను మిక్కిలి ప్రార్థించుచున్నాఁడ. ప్రథమమునఁ [illegible] వ్రాసిన యీ చరిత్రమును [illegible] ముద్రా నేభరించి స్వ[illegible] [illegible] [illegible]న నచ్చొత్తించిన వారును, [illegible] నను గాచే పెక్కు గ్రంథములు వ్రాయింప ప్రేరేపించినవారు [illegible] శ్రీ [illegible] పాల్ మొదలియారుగారికి నే నెంతయుం గృతజ్ఞుఁడను, ఇట్టి మహోపకారము [illegible] చేసిన యాసద్వ్యక్తికి సురారోగ్య భాగ్యభాగ్యంబులొసంగి రక్షించవలయునని భగవంతునిఁ బ్రార్థించుచున్నాఁడను.

ఇట్లు గ్రంథకర్త,

[illegible] శాస్త్రి.

విషయసూచిక.



పులిప్పాణి వైద్యశాస్త్రము.

ఈ గ్రంథము, వైద్యగ్రంథము లన్నిటిలో ముఖ్యమయినది. దీనికి సమమగునది మరిలేదని గట్టిగా చెప్పవచ్చును. ఇందు చెప్పబడియున్న మందులును, క్రియలును వానిచేయు క్రమమును నధిక ప్రయోజనకరములై యుండును. ఇటువంటి గ్రంథము ఒకటియున్న యెడల నెటువంటివారైనను వైద్యమునందసమాన్య పాండిత్యము గలవారగుదురు. వైద్యుల కీగ్రంథము అమూల్యరత్నము వంటిది. ఈ పుస్తకము గలవారికి యెంతటి రోగమైనను నిందుజెప్పిన యోగములచే నివారింపజవలె నెగురగొట్టి సౌఖ్యవంతులను జేయుశక్తి కలుగును. ఇదివరకు నిటువంటి గ్రంథము వెలువడినదిలేదు.

దీని వెల రూ. 2-0-0

ధన్వంతరి వైద్య చికిత్సాసారం.

అప్పుడప్పుడు మన వైద్యులును, ప్రజలును నానా విభాగంబులపై నిచ్చికొని ధన్వంతరివైద్యమునకు గొంతవఱకు సంగ్రహముగా చేర్చితిమి. ఇందలి భాగములన్నియు ననుభవమయినవి. గనుక నెల్లరును జేకొని సేవించి సుఖమందగలరు. ఇందు సర్వతులు నలువదియైదు విధములు నవీనాజములు సంగ్రహించి కషాయములు, మాత్రలు, లేహ్యములు వీని పాకముగలవు ఇతర రోగములకు యూనానీ శాస్త్రప్రకారము వివిధములగు మందు లిందున్నవి మనుజుల ప్రాణాధారమగు శుక్లశోణితముల కాచికొను మార్గములు వీనిచే గలుగు సుఖారోగములు అకాలక్రియలచే గలిగెడు బాధల నివర్తిజేసి కొనునుపాయము లిందుగలవు.

దీని వెల 0-12-0

ఎన్. వి. గోపాల్ అండ్ కో, నెం, 63, కృష్ణప్పనాయునిగుంటవీధి, మద్రాసు.

దైవ ప్రార్థన

—(:)—

ఉ॥ శ్రీకరుఁ బద్మలోచనుని - శేషగిరిస్థిరు వేంకటేశ్వరున్
ప్రాకటభక్తి నెంచి - యిభవక్త్రుని సంస్మరియించి భారతిన్
జోకగ నెంచి పండితుల - సూరుల సత్కవులం దలంచి యు
త్సేకమెలర్ప రామకథఁ - జెప్పెద నెంతయు మేలు చేకురన్

ఉ॥ శ్రీవిభవాభిరాముఁడగు - శేషనగాలయ వాసుభక్తుఁడన్
భూవిబుధోత్తమాన్వయము - వృండఁబురాణపిచయ్యయాఖ్యుఁడన్
పావనశీలురౌ కవి - పండితవర్యులకున్ విధేయుఁడన్
భావములోన రామకథఁ - బల్కఁగ గోరి సంభవించుటన్

మ॥ జగదీశుండగు రామచంద్రు వనవా - సప్రేమణోదంతమిం
పుగఁ బూర్వోత్తరసంగ్రహాక్రమమునం - బూన్కిన్ జనుల్ మెచ్చగాఁ
దగిరొప్పన్ వచనంబుగా మృదులనూ - త్నస్వాదు సచ్ఛైలిమే
లగు భంగిన్ రచియించి యంకితముమం - గాభర్త కర్పించెదన్

క॥ ఏమాడ్కి నెన్నిరీతుల । రాముని సచ్చరితములను రచియించిననా
క్షేమకరంబెట్లునని । నామదిలో నెంచ చెప్పి నాఁడన్ దీన్.

క॥ కవిపుంగవులుఁ బండితులు । కృతిఁ దొడరిన తప్పులరసి కినియక సదయా
మతులై మన్నింపుఁడు నే । సతతంబును సంస్తుతింతుఁ జాలఁగ భక్తిన్

సనారీవిశ్వేశ్వర సంవాదము.

పూజార్హమైనది, ఎల్లరకు జ్ఞానదీపము వంటిది. ఇందు యంత్ర తంత్ర మంత్ర తత్వయోగసంబులు అఱచేతి ఉసిరికాయవలె జెప్పబడి యున్నది. వేదాంతపరిచయంబు గలవారికి నిధి యొకనిధి యనవచ్చును. సనారీస్వాముల పటము, పార్వతీ విశ్వేశ్వరుల పటము; లింగరూపము పటము, ఆసనచక్ర పటము, విశ్వేశ్వరుల యంత్రోద్ధారణ పటము, ఇదియునుంగాక నూటతొమ్మిదివిధాన ప్రశ్నకథలు ఎనిమిది అధ్యాయములు గలది. సారాంశములనుగని తత్వమార్గమును పొందుదురుగాక.

దళసరి కాగితములు బైండు. వెల రూ. **2-0-0**

ఎన్. వి. గోపాల్ అండు కో, నెం. ౧౩, కృష్ణప్పనాయని గుంటవీధి, మద్రాసు.

శ్రీ రామ వనవాసము.

వచన కావ్యము

—* కథా ప్రారంభము. *—

శ్రీమత్సమస్తనిస్తుల సద్గుణ గణాభిరాముఁడైన శ్రీరామునిచరితంబును వచన శక్తిని వివరించెద మదీరచనా సంవిధానం బెట్లనిన.

అఖండ వైభవ సముపేతంబై చతురబ్ధిపరీతంబై విరాజిల్లు ధరణీరమణీమణికిఁ దిలకంబు చందంబున నందమింపొంద బృందారక పురంబునుం దలపించునదియైన యయోధ్య యనెడి మహానగరంబొండు సకలసంపత్పరిపూర్ణంబును జగద్వందితానంద భోగాభిరామంబును నగుచు ప్రసిద్ధికెక్కి యెల్లవారలకునుం గన్నులపండువగావించుచుండును ఇక్ష్వాకుఁడను మహీపాలుని వంశభవులైన ప్రభువులు పారంపర్యముగా నయ్యయోధ్య తమకు రాజధానిగా కోశలదేశంబు నిరంతరులై ధర్మంబుఁదప్పక పాలించుచుండిరి. పెక్కండ్రు మహా ప్రసిద్ధపురుషులు పెద్దకాలంబు రాజ్యము గావించినంతట యా వంశమందు దిలీపుఁడను నృపాలుఁ డుదయించి దిగంత విశ్రాంత యశోధురంధరుండై ప్రజాపాలనంబు గావించి దివంగతుడయ్యె. పిమ్మట నతని పుత్రుం డజుండు రాజై పెక్కేడులు భూమినేలెను. అమ్మహారాజు ననంతరము ధర్మస్వరూపుఁడును, సర్వసద్గుణ పరిశోభితుండును, నద్వితీయ శౌర్య, ధైర్య, గాంభీర్య, పరాక్రమ కలితుండును నైన యజనందనుండగు దశరథుండను మహారాజు రాజ్యాధిపతియై న్యాయంబుఁదప్పక, ప్రజానురాగంబునకుఁ బాత్రుఁడై రాజ్యపాలనముఁ జేయఁదొడంగెను. అతనికి కౌసల్య, కైక, సుమిత్ర యనెడి నామములు గల మువ్వురుభార్యలు గలరు. వారలంగూడి సమస్త భోగములు ననుభవించుచు, మిక్కిలి బుద్ధిమంతుడగు సుమంతుఁడను మంత్రి సహాయమున దశరథావనీపతి నిరుపద్రవముగా ననేక శతవత్సరములు రాజ్యము గావించుచుండెను. అమ్మహారాజున కే కొఱంతయు లేకున్నను సంతానహీనుండై యున్నందున యాకొఱంతమాత్ర మతని మనంబును సదా బాధింపుచున్న బహు కాలంబునుండి పరంపరగా వచ్చుచున్న వంశము తన యనంతరము రాజ్యముచేయువాడు క్షీణింపవలసినట్లు తటస్థించెనుగదా యని యెల్లప్పుడును చింతామగ్నుండై, భార్యాత్రయ

సహితులగా నెన్నియో రాజధర్మాది సత్కార్యములు గావించుచు, పెద్దలఁ బూజించి వారి యాశీర్వాదములం గొనుచుండినను నెంత వలనను వంశమునకు సంతానము గలుగదయ్యె దశరథుం డొకనాఁడు తన కులగురుండైన వసిష్ఠ మహామునితో తన మనోదుఃఖమును విశదపఱచి "స్వామీ! నేను పుత్రవంతుఁడ నగుటకుం దగిన యుపాయంబు నాకు నొసంగుఁ"డని ప్రార్థించెను. మహాత్ముఁ డగు వసిష్ఠ మునిశ్రేష్ఠుండు యోగదృష్టిచే భవిష్యద్వృత్తాంతముం దెలిసికొని "ఓయి నృపాలా! నీవు పుత్రకామేష్టియను యాగంబొనరింపుము. నీకు పుత్రులు గలుగుదు"రని యాదేశించెను. తత్క్రమం బా మునీంద్రునివలనఁ దెలిసికొని యతని సాయంబుచే దశరథుఁడు విధ్యుక్తముగా పుత్రకామేష్టి నొనరించె. వేలుపులు సంతుష్టిఁ బొంది ప్రీతులై యజ్ఞపురుషుని మూలమున యా రాజునకు పాయసంబులు బంపిరి. మహీవరుండు మహా సంతోషముతో దానిఁ గైకొని తన మువ్వురు భార్యలకుం బంచియొసంగె. తత్ప్రభావంబుచే, వారు గర్భంబుదాల్చిన దశరథుం డానందముఁ జెందగా శుభలగ్నముల యందు కౌసల్యా కైకల కొక్కొక్కరుండును సుమిత్ర కిరువురునుగా నలువురు సుపుత్రులం గనిరి.

వసిష్ఠుని యనుమతంబున నృపాలుం డాకుమారులకు జాతకర్మంబుల నిర్వర్తించి, కౌసల్యాభవునకు రామచంద్రుడనియు కైకజునకు భరతుండనియు సుమిత్రాసంభవులకు లక్ష్మణ, శత్రుఘ్నులనియు నామంబులిడి వారల నత్యంతప్రియంబునఁ బెంచుచుండి యుక్తకాలమున చౌలోపనయనాదులుగావించి వసిష్ఠాదులైన యుత్తమ గురువులయొద్ద విద్యాభ్యాసముఁ జేయించెను. పసితనంబుననుండియు, సుమిత్రా సుతులలో పెద్దవాఁడైన లక్ష్మణుండు రామచంద్రుని యందును, రెండవ వాఁడైన శత్రుఘ్నుఁడు భరతుని యందును బద్ధానురాగముగలవారై యెప్పుడును నెడబాయక కూడి మెలఁగుచుండిరి. ఆ నలువురును పదునైదు సంవత్సరముల వయసునకు లోపల సమస్త శాస్త్రములును పఠించి, యశ్వగజారోహణముల యందును, విలువిద్యయందును నారి తేరి సకల శుభలక్షణముల తోడ గూడి యొప్పారుచు తల్లిదండ్రులకును బంధుమిత్ర సముదయంబునకును, ప్రజా సమూహంబునకును కన్నుల పండువ గావించుచుండిరి. దేవతలచే ప్రార్థింపఁబడి లోకంబున దుష్టులను శిక్షించి శిష్టుల రక్షించుటకై శ్రీమన్నారాయణుం డత్యుత్తముఁడైన దశరథునకు కౌసల్యయందు సుతుఁడై

జనించెననియు, నతనికి సహాయంబుగా, శేషాహి లక్ష్మణుండుగను, శంఖ చక్రములు భరత శత్రుఘ్నులుగను జనించిరనియు వారిమూలమున దుష్ట రాక్షసాది బాధలుతొలంగి ప్రపంచంబు నిష్కంటకముగా శాంతిఁగొంది వర్ధిల్లఁగలదనియు, సత్కార్యంబుల కంతరాయములు గలుగక జరుగఁ గలవని యెఱింగినవారై, తపోధనులెల్లరును వారికి సకల శుభములును గలుగవలయునని యాశీర్వదించుచుండిరి.

అట్టుల రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు విశ్వానందకరులై విలసిల్లుచుండ బహుకాలముగా సంతాన హీనుఁడై యున్న దశరథమహారాజు తన ముద్దుకుమారులం గాంచి పరమానందమును జెంది చిన్నతనముననే వారికి వివాహములుగావించి చూడవలయునని తనలో తలంచుచుండెను. ఒకనాడు సభా యవనీవర శేఖరుండు, మంత్రి సామంత హిత పురోహిత దండనాయక బంధుజనంబులు పరివేష్టించియుండ భట నట గాయక పాఠక వైణిక నాట్యక మార్దంగిక వందిమాగధ పరిచారకంబులు సేవింపగా నిండుకొలువుండి రాజకార్య విమర్శనాసక్తుండై యున్న సమయంబున మహానుభావుండును ఋషి జనోత్తముండునునైన విశ్వామిత్రుండు వచ్చుటకై కరుదెంచెను. దౌవారికులవలన నమ్మునిరాని రాక యెఱింగి దశరథావనీపతి త్వరితముగాలేచి యెదురేగి తోడ్తెచ్చి యుచితాసనాసీనుం జేసి పూజించి సాష్టాంగ నమస్కృతు లొనరించి యతని యనుమతిఁగొని తానును గూర్చుండి యాగమన కారణంబు నడుగఁ దానొనరించు జన్నంబునకు మారీచ సుబాహులనెడి దైత్యులు

—* విశ్వామిత్రుండు రామలక్ష్మణులం దోడ్కొనిపోవుట. *—

విఘ్నమాచరించుచున్నారనియు యజ్ఞరక్షణమును జేయుటకు శ్రీరామ చంద్రునకు దక్క యన్యులకు సాధ్యము కాదనియు కర్తవ్యం బాలోచించి సహాయార్థము రాముని వెంటఁబెట్టుకొని పోవుటకై వచ్చితిననియు నసనంబు పూర్ణమైనంతట తోడ్కొనివచ్చి విడిచిపోయెదననియు తన వెంట పంపవలసినదనియుఁ జెప్పెను. రామునివిడిచి యుండజాలని దశరథుని కా ప్రకారము చేయుటకు సమ్మతముగాకున్నను తమ కులగురుండైన వసిష్ఠుండు పనుపవలసినదిగా నాజ్ఞాపించిన కారణము విధిలేక సమ్మతించి రామచంద్రుని ప్రయాణముఁ జేసెను. అట్టుల ముని వెంట రాముండరుగుచుండఁగా నిమిషమైన నతని విడిచియుండని లక్ష్మణుండును దన యన్న తోడ గూడిపోవుటకు ప్రయాణంబయ్యెను ఆకుమారులిరువురును, తను

ర్బాణములు ధరించి విశ్వామిత్రుని వెంట యతని యునికిపట్టైన సిద్ధాశ్ర మంబునకు ప్రయాణమై పోయిరి. మునివర్యుండు వారలం గొనిపోవ ని చనిచని యరణ్యము ప్రవేశించి యరుగుచుండ తటాకయను దుష్టరాక్షసి వారిమీఁదికి వచ్చుటయు ముని యాజ్ఞచే శ్రీరామచంద్రుఁడు దానిని ఖండించి యా వనంబు నిష్కంటక మొనరించి తపసిం గూడి సిద్ధాశ్రమం బునకు నిజానుజ ద్వితీయుండై యరిగెను. అట విశ్వామిత్రుండు వారి నాదరించి, నిజ యత్నకృతంబైన జన్నంబు సాగించుట కుపక్రమించి సంర క్షణార్థము రామలక్ష్మణుల నియమించి దీక్షవహించెను. అప్పుడు హోమ కుండమున పూర్వోక్త రాక్షస ద్వయము రక్తమాంసములను పైనుండి వర్షింపఁ దొడంగిరి. మహా పరాక్రమవంతుఁడైన దశరథాత్మజాగ్రేస రుండు వాని నొకవాఁడితూపున నేలఁబడఁగూల్చి మారీచు నొకయమ్మునఁ నంబరమున కెగరఁగొట్టుటయు వాఁడా విసరుచే మీఁది కెగసి వాయు వశంబున నెగసిన తృణఖండముంబోలెపోయి సముద్రంబులోఁబడి ప్రాణం బులు దక్కించుకొని పాఱిపోయెను. ఆ దుష్టుల యుపద్రవము తొలంగు టచే మునీంద్రుని జన్నంబు నిర్విఘ్నముగా సంపూర్ణము గావింపఁబడెను విశ్వామిత్రుఁడు యజ్ఞదీక్షనువీడి మహాసంతోషముతో రామ లక్ష్మణుల నాలింగనముఁ జేసి వారికి బహు శాస్త్రంబుల నుపదేశించి మిథిలాపురం బున జనకమహారాజ చేయు యజ్ఞమునుచూచుట కనెడి కారణముతో వారల దనవెంటఁ దోడ్కొని యచ్చోటికిఁ బోవుటకు ప్రయాణంబై నడి

—* అహల్యా శాపము తొలగుట. *—

చెను. వారు ముగ్గురును నరణ్యమార్గంబున చాలదూరము క్రమక్రమ ముగానడిచి గౌతమాశ్రమముంజొచ్చి పోవుచున్న యవసరమున, తపస్వా స్వము మహాత్ముఁడైన గౌతమునివలన శపింపఁబడి శిలారూపంబున నట పడియున్న యమ్ముని పత్నియైన యహల్య రామచంద్రుని పాదధూళిపై బోకిన కారణమున శాపముతీరి నిజస్వరూపమునొంది రామలక్ష్మణుల మ్రొక్క వారి నాశీర్వదించి యపుడచ్చోటికివచ్చిన నిజవల్లభునింగూడి కుటీరంబునఁ కరిగెను. అంతట దారిం దోఁచెడి నశేషములను గూర్చి యనేక విషయంబులు రామలక్ష్మణులకుం దెలియఁ బలుకుచు వారిం దోడ్కొని మిథిలఁ జేరి జనకుని కొలువుఁజొచ్చి యతనిచే పూజితుఁడై రామలక్ష్మణుల వృత్తాంత మెఱింగించుటయు. రాజన్య శిఖామణియగు

జనకుఁడు వారి నెంతయు మర్యాదఁగావించి గౌరవించెను. పిమ్మట జనకు నింట బహుదినంబుల నుండియున్నను మనుష్యమాత్రుల కెత్తుటకు సాధ్యము కానిదియు నయిన హరుని విల్లును మునిపతి యాజ్ఞచే నెక్కు బెట్టఁబూని తృణప్రాయంబుగాఁ గైకొని యల్లెత్రాఁడును బిగించుటయు నవ్విల్లు పెళ్లున రెండు తునకలయ్యెను. ఆశరాసన మెక్కుబెట్టినవానికి తన కుమార్తెయైన సీతనిచ్చి పెండ్లి గావించునట్టుల జనకుండు ప్రతిజ్ఞఁ జేసి యున్నందున, నపుడు రామచంద్రునకు జానకి నొసంగ నిశ్చయించెను. విశ్వామిత్రుండు సంతోషించి దశరథునితోడ సంబంధముఁ జేయుట మిగుల శ్లాఘ్యమైన కార్యమనియు మఱియుంగల యతని నందనులకు సయితము పెండ్లిగావింప వలసినదనియుం జెప్పుటయు సంతసించి జనకుండు తన పుత్రికలైన సీతను, నూర్మిళను రామలక్ష్మణులకును తన తమ్ముని తనయలైన మాండవీశ్రుతకీర్తుల నెడివారల భరతశత్రుఘ్నులకును నొసంగుటకు నిశ్చయముగావించి లగ్నపత్రిక వ్రాయించి దశరథునకుఁ బంపెను. ఆ ముహూర్త శుభలేఖం గాంచి యా నృపాలుం డానందంబుఁ జెంది బంధుమిత్ర గురుమంత్రి పరివార సమేతముగా పయనమై మిథిలానగరంబున కరిగిన యతని యాగమం బెఱింగి జనకమహారాజు మహావిభవంబుతోడ నెదురుచని సౌమ్యభావంబున తగిన మరియాదలతోడ దోడ్కొనివచ్చి యుచిత సాధనమున విడియించె అంతట విశ్వామిత్రుడు రామలక్ష్మణులం గొనివచ్చి వారితండ్రి కప్పగింతచేసెను. జనకునకు వినమ్రులై రామలక్ష్మణులు నమస్కరించిన వారిని దీవించి యాపుడమిఱేఁడు గాధేయు ననేక విధంబులఁ బ్రస్తుతించె. అటుమీఁదట పెద్దలచే నిర్ణయింపఁబడిన సుము

—* దశరథాత్మజులకు వివాహము జరుగుట. *—

హూర్తమున మిథిలావిభుండు విద్యుక్తంబుగా వంశ మరియాదల ననుసరించి జరుపవలసిన కార్యములు జరిగించి శుభలగ్నంబున సీత నొసంగి రామునకును, లక్ష్మణున కూర్మిళ నొసంగియు, మాండవీశ్రుతకీర్తులభరతశత్రుఘ్నుల కొసంగియు పెండ్లిగావించి భూసుర బృందములకును యాచకులకును ననేక దానధర్మములు గావించి యల్లుండ్రకును, కుమార్తెలకును నగణిత మణిభూషణాంబర ధనకనక వస్తువాహన, దాస దాసీజనములను బహుమతిగా నొసంగెను. ఇట్టుల మహావిభవంబున వివాహకార్యంబు నెఱవేఱుటయు, దశరథుండు జనకుని యనుమతినొంది కోడండ్రనుం గొడుకులనుం దోడ్కొని పూర్వోక్త విధంబున పరిభవ సమన్వి



శ్రీరాములవారికి వివాహము జరుగుట.

తుండై యయోధ్యాపురంబునకు ప్రయాణంబై వచ్చుచుండ మార్గం
బులో కానన మధ్యంబున మహాపరాక్రమశాలియైన పరశురాముఁ డడ్డ
పడి బెదరించి శ్రీరామునిచే భంగమొంది గర్వంబుడిగి యటనుండి వెడలి
పోయెను. క్షత్రియకుల భయంకరుండైన జమదగ్నినందనుం డవ్విధంబున
ముక్తబలుండై యరుగుటయు సంతసించి పంక్తిరథుండు బహువైభవం
బున నయోధ్యఁ దరిసి, పౌరుల జయధ్వానము మిన్నుముట్టుచుండఁగా పురప్రవే
శము గావించి యెల్లరకును నుచిత క్రమంబున ననేకంబులైన బహుమా
నము లొసంగి సంతృప్తులం గావించె. తదనంతరము కొలది దినంబులకు
తలిదండ్రులయొద్దను, రామచంద్ర భూపాలునియొద్దను సెలవుగైకొని తన
తాతగారైన కేకయమహారాజునిగారికి మాతుల ప్రభృతులఁ జూచి వచ్చు
టకై భరతుండు శత్రుఘ్నునిఁ గొని ప్రయాణంబై పోయెను. అటుల
వారలరిగినంతట కొన్ని దినంబులకు దశరథమహారాజు తాను వృద్ధుండై
రాజ్యభారంబు వహించి నిర్వహింపుటకు శక్తుండు గాకుంటయు, ప్రజాపాల
నంబునకు జ్యేష్ఠపుత్త్రుండైన రామచంద్రుండు సర్వవిధములందగినవాఁడై
యుండుటయు, నదియునుంగాక సకల జనులకు నతనియం దత్యంత ప్రీతి
గలవారై తమ కతండే రాజు గావలయునని వేడ్క మీరఁగా నెడపొడవు
ప్రస్తావ సమయంబున తమ యభిప్రాయములను సూచించుచుండుటయుం
దలంచి ధరాపాలన భారం బాతనిపై నిడి తాను విశ్రాంతిం గైకొనుటకు
నిశ్చయించి వసిష్ఠాదులైన పెద్దలతోడను, మంత్రి సామంత ముఖ్యుల
తోడను తద్విషయంబును బాగుగ నాలోచించి వారలందఱును తమపరి
పూర్ణమైన సమ్మతిని దెలుపుటయు సంతోషితుండై లగ్నమునిశ్చయముఁ
జేయించి పురాలంకారాది కృత్యంబులు సేయించుటకును, వలయు సకల
సంభారంబులును సేకరించి కొఱంతలేని సన్నాహంబంతయు గావించుట
కునుం దగినవారల నియమించి పట్టణంబునను, తన దేశంబు నడుమను, శ్రీ
రామభద్రుని పట్టాభిషేక మహోత్సవ వృత్తాంతమును చాటఁ బంచెను
మహీపాలుం డే యే పనుల కెవ్వెవ్వరి నియమించెనో వారువారా
కార్యంబుల నతి చాతుర్యంబున బహుశీఘ్రముగా నొనరించి యా వర్త
మానము రాజున కెఱింగించిరి. సర్వకార్యములును సిద్ధంబయ్యె. అయో
ధ్యానగరం బత్యంత శోభాయమానముగా నలంకరింపఁబడి యమరావతీ
యలకా నగరంబులకంటె నెక్కుడు రమణీయమైనదిగా కనుపట్టుచుం
డెను. పౌరులు తమతమ మందిరంబులు శృంగారముగావించి రఘునందన

—* దశరథుఁడు రామునికి పట్టంబుగట్ట యత్నించుట. *—

ముని పట్టాభిషేక మహోత్సవంబుఁ గాంచి యానందించుట కువ్విళ్ళూరు చుండిరి. దశరథా వనితల నాయకుండు మహా సంతోషంబులో మహర్షి శ్రేష్ఠులను బ్రహ్మర్షిసత్తములను, సామంత భూకాంతులను, బంధు మిత్రజనంబులను నాహ్వానించి యందఱకును సముచితంబులైన విడుదులి ప్పిస్తూవిడియించి శ్రీరామచంద్రునకును, సీతాదేవికిని మంగళస్నానముఁ జేయించి యనర్ఘ భూషణాంబర పుష్పచందనా ద్యలంకృతులఁ గావించి మఱునాఁడు సింహాసనాసీనుం జేసి పట్టంబుఁగట్టుటకు సంసిద్ధుండై యుండెను. ఆసంఖ్య జనంబు లమ్మహోత్సవంబునుజూచుట కరుదెంచిన కారణమున నయోధ్యానగరమున జన బాహుళ్యంబు కతని నెందుజూచినను సందు లేక క్రిక్కిరిసియుండెను. నాఁడా వృత్తాంతమునంతయు బాగుగా దెలిసి కొని రామునకు కలుగఁబోవుచున్న సామ్రాజ్య భోగసిద్ధియు, సకల జనానురాగ పాత్రుఁడై పట్టాభిషేకార్హాలంకారములతోడ నొప్పుచున్న యతని శుభలక్షణములును దలంచి యసూయనొంది కైకకు పుట్టించి వారు ప్రీతిపూర్వకముగా నొసంగినదియు, సదా కైకకు ప్రాణతుల్యయై వర్తించుచు, మహా చనువుగలిగి కైకకు ప్రీతి భాజనంబైనదియు నగు మంధర యనెడి పేరుగల పరిచారిక తన యెడల రామచంద్రుండు చిన్న తనమునఁ జేసియుండిన దేదియో యల్పాపరాధంబు మదినిడికొనిపగఁగొని సమయంబున తటస్థించినపుడా పగఁదీర్చుకొన నెంచియుండి యసూయా విరోధంబును దలంచి యోగ్యులైన రాముని పట్టాభిషేకంబు విఘ్నంబు గావింప వలయుననెడి దురుద్దేశముగలదియై వెరవాలోచించి నిశ్చయించి కపట భయశోకంబులు గనఁబడఁజేయుచు దీనవదనంబుతో బిరబిర కేకయ రాజనందన సదనంబున కరిగి తన యెఱింగిన విషయంబుఁ జెప్పి తొల్పూర్వము దశరథుండు వాగ్దానముఁ జేసియున్న వరద్వయంబు నడిగి కైకొని, రామునకు చేయదలంచియున్న రాజ్యాభిషేకమునుమాని భర తునకుఁ జేయవలసినదనియు, రాముఁడు నారచీరలుదాల్చి పదునాలుగేడు లడవులలో వసింపవలసినదనియు నిర్ణయింపుమనియు, నట్లుల చేసితివేని నీకును నీ కుమారునకును సౌఖ్యంబు గలుగును గాని లేకున్న లేదనియు చెప్పి పట్టుపట్టి దుర్బోధగావించి మహా ప్రయాసమున నామెను సమ్మ తించునట్లు చేసెను. కైక యా మాయలాడియైన దుష్టచిత్త మాటలకు లోనై పతి మందిరమునకు రాగానే కపటపులుక నభినయించి యతని

చిత్తమును రాదీసి తనకు మంధర బోధించిన ప్రకారముగా జరిగించెను. కైకకుపుట్టిన దుర్బుద్ధికై దశరథుండు మిక్కిలి చింతించి యేమియుంబలుక లేక మూర్ఛాక్రాంతుఁడయ్యె. అంతట మతిలేని యా కైకయు రాజపుత్రి తానే రామచంద్రునిఁ దన యింటికి బిలిపించి నిజోద్దేశము నెరింగించి "నీతండ్రి వాక్యముల నసత్యములు గాకుండునట్లు చేయు"మని చెప్పెను. సకల శుభగుణములకును నిక్కమైన రాముఁడామెతలంపు నెఱింగి జనకునివాక్యములు పాలించుట తనకు కర్తవ్యమని తలపోసి కైకయుద్దేశించిన ప్రకారము జరిగించుటకు పరిపూర్ణమైన సమ్మతిని గనపరచెను. అపుడా వార్త నగరంబంతయు వ్యాపించిన కతంబున కైక దురుద్దేశమునకై దుఃఖించి పురజనులు, నాగతులై యున్నవారును నామెను దూషింపఁ దొడగిరి, కౌసల్య సుమిత్ర మొదలుగాగల యంతఃపురకాంతలు దుఃఖసాగరమున మునింగి వాపోవుచుండిరి. పరమ పతివ్రతారత్నమైన జనకనందన తానును పతితోడ కాననంబులకుబోవుటకు సిద్ధమయ్యెను. రాఘవేశ్వరుని యందు మహా భక్తిగలిగి క్షణమైన నెడబాసి యుండఁజాలని లక్ష్మణుఁడును నతనివెంటఁ బోవుటకు ప్రయాణంబయ్యెను. కైకతానే యా ముగ్గురకును నారవస్త్రములు తెప్పించి యిచ్చి వానిని ధరించి పొండని యాజ్ఞాపించెను. సీత దక్క తక్కిన యిరువురును తమ భూషణాదులఁ దీసివైచి యామె యొసంగిన చీరలు కట్టుకొని మునివేషంబులు దాల్చిరి. సీతాదేవియు నారచేలమును గట్టుకొనెను. అంతట రామలక్ష్మణులును, ధరాసుతయు నిష్కళంకచిత్తులై మూర్ఛిల్లియున్న తండ్రికిని కైకకును నమస్కరించి నగరువెలువడి వచ్చుచుండగా గని పురజనులు వారికా కైకవలన తటస్థించిన కష్టములందలంచియు వారుధరించిన వేషములం గాంచియు నెనలేని దుఃఖమును జెందుచుండిరి. పట్టాభిషేకమహోత్సవాలోకన సంతోషమున నుండిన వారందఱును నపుడు దుఃఖభాజనులై సంతాపించిరి. క్షణమునవానియానందమును శోకముగా మాఱిపోయెను. ప్రజలిట్టుల చింతాక్రాంతులై యట్టెచూచుచుండ సీతారామలక్ష్మణులు కౌసల్యాదులకును, వసిష్ఠాదులకును మ్రొక్కి శోకించుచున్న వారిని శాంతవచనంబుల నూరార్చి యయోధ్యా నగరంబును విడిచి యరణ్యమునకు ప్రయాణమై మంత్రి సత్తముడైన సుమంత్రుండాయితంబుఁ జేయించి తెచ్చిన తేరునెక్కిపోవఁ దొడంగిరి. రామచంద్రునియం దత్యంత ప్రీతులై యతనిమేలునే తమ మేలుగా నెంచుచుం

డిన పురజనులా పుణ్యశీలుండగు ధీరాగ్రేసరుఁడు సహోదరసహితుఁడై సకల వైభవంబులువిడిచి మునివేషంబున నరణ్యమునకుఁ గరుగుటఁ జూచి సహింపనోపక తమలో "ఓ! శ్రీరామచంద్రుండు లేకపోయినంతట పాపాత్ములైన యీ కైకేయి ముఖముఁ జూచుచు మన మీపట్టణంబున వసింపరాదు. పరమ దయాకరమూర్తియు భద్రలక్షణాఢ్యుఁడును, ధర్మప్రవర్తకుండును, సత్యప్రవర్తకుఁడునునైన రఘుకులశేఖరుని వెంట నందఱమును కుటుంబములతోడ నడవుల కేగి యాపుణ్యస్వరూపులసేవించుచు కాలము గడపుద"మని దృఢనిశ్చయులై గుంపులు గుంపులుగా నగరంబు విడిచి వారివెంటఁ బోవఁదొడంగిరి.

—* శ్రీరాముఁడు సీతాలక్ష్మణులతో కానకేగుట. *—


రాఘవేశ్వరుండు వారినందఱను పలువిధంబుల నూరార్చి నిలువరింపఁ బ్రయత్నించెను. కానివారలు "ఓ రఘువీరా! క్షణమైనను మిము విడిచియుండజాలము. మమ్ము వాధింపకు" మని పట్టువీడక వచ్చుచుండిరి. వారు తమవెంట వచ్చుట సమ్మతము గాకున్నను వారినిశ్చయము నెఱింగి చేయునది లేక రామభద్రుం డెట్టులైనను పురంబున కరుగునటుల చేయవలెననెడి యుద్దేశము గలవాఁడై నెరవు నాలోచింపుచుం బోవుచుండెను. ప్రజలునుం బోవుచుండిరి. ఇంతవరకును జరిగిన చరిత్రంబంతయు సంగ్రహముగా పాఠకులు కథాసందర్భంబు తెలియుటకై వ్రాయఁబడినది. ఇంక నిదిమొదలు రామచంద్రుని వనవాస వృత్తాంతంబు విపులముగా వ్రాయుచున్నాఁడ.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

రెండవ ప్రకరణము.

సీతాలక్ష్మణ సహితుఁడై సుమంత్రుఁడు తెచ్చిన రథంబు నారోహించి యతఁడె తేరు నడుపుచుండగా శ్రీరామచంద్రుండు వనవాసంబున కరుగఁ దొడంగుటయు పురజనులు వారిని విడిచియుండ నొల్లక యరదంబువెంట పయనమై వచ్చుటయు, రాముఁడు వారల మరలింపఁ బ్రయత్నించియు వారు మరలిపోకుండుటయు పూర్వ ప్రకరణమున



శ్రీరాముని బాల్యచేష్టలు.

సంగ్రహముగా వ్రాయబడినది. అటుపిమ్మట జరిగిన చరిత్రం బింక వివరించెదను.

—* దశరథుఁడు మూర్ఛదేరి విలపించుట. *—

శ్రీరామచంద్రుం డయోధ్యవిడచి యరిగినంతట కొంతవడికి దశరథ మహారాజు తెలివినొంది రామభద్రుండు సీతాలక్ష్మణ సహితుండై మునివేషముదాల్చి సుమంత్రుండు తెచ్చిన యరదము నారోహించి వనవాసమున కరిగె ననుటం దెలిసికొని తలపైఁ బిడుగుబడినట్లు తోచిన మొదలు నరికిన వృక్షము తెఱంగున నేలగూలి యత్యంత శోకార్తుండై కన్నుల నీరుకాలువలై పాఱుచుండ పరితాపము మించి గోల్పుచు లేచి మేను దూలుచుండగా భార్యలునుం దక్కుంగల వారలునుం గూడి రాపురము వెలువడి రామచంద్రుండు పోయిన మార్గమున దృష్టిసాధించి చూచుచు, గద్గద స్వరంబొప్ప "హా రామా రామా! రవికులవంశాంబుధిసోమా! జగదభిరామా! సుగుణరామా ! నాముద్దుపట్టీ అయ్యయ్యో నిన్నువిడిచి నేనెట్లు జీవింపగలను? నీముఖము నొకనిమిషము చూడకుండిన నెన్నియోదినము లెడబాసియున్న వాని చందమునఁ బరితపించుచుండు వాఁడనైన నే నెవ్విధమున నింక నిర్వహింపుదును. నీవు లేనపుడు యీ రాజ్యమును, సంపదలును, భోగములును నేమిటికి ? పుత్రకా! పుణ్యవర్తనా! జగన్నుత నిష్కలంక చరిత్రా! ఎపుడు నన్నువిడిచి నీవరిగితివో యపుడే నేను ప్రాణరహితంబైన తనువునుం బోలెనిస్తేజుండనైతి, ఇంకనాకీబ్రతుకేల? లోకోత్తర సుగుణాకరుండవై ననీకిట్టు వంటి దుర్దశ నొందుసఁటులవిధించిన విధాతచేత కేమనవచ్చును? కుసుమ సుకుమార గాత్రుండవైన నీవా? వనవాసముఁ జేయవలసిన వాఁడవు, దుర్గ మారణ్య. గమనక్లేశము నెటుల సహింపఁగలవు? మృదువులును కోమలములునునైన నీచరణములు శిలాకంటక మయప్రదేశముల నడుచుటచేత నెంతకందునో యెట్టిబాధ నొందుదువో, ఏయేకష్టముల ననుభవింపగలవో తలంచిన నాగుండెలు నీరగుచున్నవి. ఎంతటి కఠిన హృదయమునకైన ననునీకు తొడరిన దుర్దశ వినిన చిత్తమున తత్తర పాటుజనింపకుండునా? నేనింక భవన్ముఖారవిందమున కన్నులార నెపుడుచూడగలను? పదునాలుగేడులు నీవియోగ దుఃఖమునోర్చి యుండిన గదా లభించును. క్షణము యుగముగా దోఁచుచున్న నే నెంతకాలము జీవించుట యెట్లు అకటా! దైవమా! నేనేమి చేయుదును? నంకభూపాలుం

యైన నాకుమారుని నృపగణ తారకా నికర సుధాకరుని రామచంద్రుని విడిచి బ్రతుకశక్యమా? ఏమిగతి! ఎందుజొత్తును? నాశోకము దీఱు మార్గమెయ్యది'' యని యెలుగెత్తి పలుకుచు పనవిపనవి కండ్లచీకటులు గ్రమ్మగా సత్వంబెడలి, ధైర్యముదూలి, వివశుండై మరల మూర్ఛిల్లి నేలబడెను. ప్రాణములు తొలంగిన చందమున బడియున్న యమ్మహీ వల్లభుని యున్నవిధము గనుంగొని దిగులొంది కౌసల్యయు కైకయు సుమిత్రయు బహువిధముల నుపచారము లొనరించుచుండఁ గొంతవడికి తెలివినొంది మెల్లగఁ గన్నులవిచ్చి రామచంద్ర వియోగ చింతాక్రాంతశోక నిమగ్న మానసుండై పరితపించుచు తన కుపచారము లొనరించుచుం చెంతనున్న కైకను గనుంగొని మనంబెరియగా ''ఓసి పాపాత్మురాలా! ఓకైకా! కఠిన హృదయా! క్రూరచిత్తవును పాపకారిణివియునగు నిన్ను బెండ్లాడిన కారణమున తద్దోషముచే నేనును దోషినగుట తటస్థించి నది. వంశ భూషణుండైన నాముద్దుపట్టికిని నాకును నెడబాటు గలి గించి నన్ను దుఃఖసాగర మగ్నునిఁ గావించి యలయించుటకొఱకే నీవు కేకయ రాజునకు పుత్త్రివై జన్మించి నాకు భార్యవైతివి కాఁబోలు. ఓ దుశ్శీలా! అయ్యో! నీమూలమున నేను ప్రాణములు కోలుపోవలసిన కాలము తటస్థించినది దుర్గుణ రాశివైన నీముఖము జూడరాదు. వంశ నాశకారిణివగు నిన్ను లోకమున నెవరు మెచ్చెదరు? సూర్యవంశ మునకు నీవలన మహోపద్రవము సంభవించిన''దని నిర్ధాక్షిణ్యముగా బలుకుచున్న యతని దుఃఖాలాపములువిని కౌసల్యాదులైన యంతః పురస్త్రీలును తక్కుంగల యచ్చోట నుండినవారును కైకను బహువి ధముల దూఱునాడఁ దొడఁగిరి. వారి దూషణోక్తులు విని కైక లజ్జా నతముఖియై మాఱు పలుకక తలవాంచి నేలఁజూచుచు మిన్నక నిలిచి యుండెను అంత దశరథుండింక రఘుకులేశ్వరుండైన రామునిచూచు భాగ్యము తనకు లభింపదని తలంచి వెంట నుండెడివారి బలాత్కరించి తోడ్కొనిరాగా పరితపించుచు మరలి పురముఁజొచ్చి కౌసల్యా మందిర మున కరిగి వ్యసనాధిక్యమునునిలువనేరక తల్పముపై మేనువైచి రామా! రామా! యని రాముని దలంచుచు, కౌసల్యంగాంచి దుఃఖ జలార్ద్ర

—* దశరథుండు కౌసల్యతో రాముని కష్టంబుం జెప్పివగచుట. *—

ముఖియై శోకించుచున్న యామెను చేరఁబిలిచి ''ప్రేయసీ! చూచితివా దైవతంత్రమును, బళీ! తానొకటి తలంచిన దైవమొకటి తలంచుననుట

తథ్యమైనది. సర్వసన్నాహములును గావించి పట్టాభిషిక్తుడై కన్నుల పండువు, జేయునట్టుల నభిషిక్తు నొనరింప నిశ్చయించి యుండిన నాయత్నమంతయు వృథయై పోయెనుగదా! క్రూరచిత్తయైన యీకైకవలన నింతదుఃఖ మందుటకును సంప్రాప్తమైనది, ఇట్టివంటి పాపాత్మురా లెందైనంగలుగునా? అయ్యో తన కుమారునకు పట్టాభిషేకమును జేయందలంచిన యట్టులనేచేసి యానందింపరాదా? సుకుమారమూర్తిని సుగుణనిధిని, లోకప్రియుని, న్యాయశీలుని, సజ్జనవందితుని, సకల ధర్మజ్ఞుని నాప్రాణతుల్యుండును రఘుకుల శేఖరుండునునైన రామచంద్రుని దయారహితయై యడవులకు బనుపనేమిటికి? తన యెడల నతండేమి యపరాధ మొనరించెను.

దైవమునయితము కైకకేతోడై మదీయసంతోషమునకు సహింపక యివ్విధమున రామునకును నాకును వియోగము గలిగించెను. దైవము పాపాత్ములకే సహాయముగా యుండునని పెద్దలు చెప్పనుదు. అది కల్లయగునా? నాప్రియ నందనుండగు రామచంద్రుం డిప్పటి కెంతదూరము పోయియుండునో, ఏవృక్షముల నాశ్రయించెనో, కాయగసరులు దిని యెవ్విధమున కాలము గడపునో కోమలమైన దేహ మెంత వాడినదో యేకష్టములు తటస్థించెనో గదా! అదుగైనను నడువంజాలనిదియు సుకుమార శరీరిణియు నెండ కన్నెఱుగనిదియునై పరిచారకులవలన పనులు గొనుచు హాయిగాతూగుటుయ్యేలపై మృదులమగు తలగడనాని యూగుచుండిన భూపుత్రియెట్టుల క్లేసపడుచున్నది. యోపల్లవ కోమలములైన యామె పదము లడవిలోని రామును ముండ్లును గ్రుచ్చుచు నసుచుటచేతి నెట్టుల కందియుండునో యెంత నొచ్చియుండునో, తన యన్ననొక నిమిషమైన యెడబాసియుండనివాఁడైన సౌమిత్రి కైకవలనఁ గలిగిన యీమహాకష్టమును దలంచి యిదియంతయు నావలన గల్గిన నేరముగానెంచి నన్నెవ్విధమున దూఱెనో, వారిగతి యెట్లైనదియు, నెచట నుండునదియుం దెలియుట యెట్లు? కోమలాంగియు ప్రియ సతియునైన జనకనందన నడువంజాలక కష్టపడుటంగాంచి రాముండు తనలో నేలాగున చింతించుచున్నవాఁడో, హా! ఈశ్వరా! నాదుఃఖమునకు మేరయే లేదు. నేనెట్టుల జీవింపగలనో తెలిసినదికాదు. రామచంద్రుండు లేకపోవుటచే నాకన్నుల కీపట్టణము జనకశూన్యంబైన గహసమువలె కనుపట్టుచున్నది''యని చెప్పిచెప్పి పలవించుచునుండగా, కౌసల్యా సుమిత్రాదులు

"పాపజాతినైన కైకవలన పరమయోగ్యుండైన రామచంద్రుడనుజ సతీ సహితుండై యరణ్యమునకు బోవుటయు మన మందఱమును నంతయులేని యిట్టివంటి చింతాసాగరమున మునింగి తల్లడించుటయుం దటస్థించి నది. ఈఫలమును కైక యనుభవింపకపోవునా?" యని వ్యసనాధిక్యతి వలన తమకు తోంచిన చందమున బలుకుచు వాపోవుచుండిరి. అయో ధ్యానగరము కళాహీనమై శోకదేవతకు నిలయమై పాడుపడినగియుం బోలె కనుపట్టుచుండెను.

-* రామచంద్రుండు సీతాలక్ష్మణులతో తమసా నదీతీరంబుఁ జేరుట. *-

అయోధ్యాపుర వృత్తాంతంబిట్లుండ నట రామచంద్రుండు సీతా లక్ష్మణ సహితుండై సుమంత్రుండు త్వరితముగా తేరునడుపుచుండగా సూర్యాస్తమయ కాలమునకు తమసా నదీతీరముఁ జేరి రథము నిలుపు మని డిగ్గి జనకనందననుడించి సౌమిత్రినిం దిగుమని చెప్పి "సుమంత్రా! ఈరాత్రికిచ్చోట విశ్రమించి రేపటి ప్రొద్దుపోవుపున తరంగిణిందాటుదము" మనిన యతండు సమ్మతించె. అంత యానదిలో దిగి సంధ్యాకాల కృ త్యంబులుదీర్చి యందలి మధురజలంబులు పానంబుఁజేసి యట నొక చోట దర్భలను బరచుకొని విశ్రమించెను. సీతాలక్ష్మణులును కెలన నాకులనే శయనించిరి.

ఆహా! కాలమహిమ నెవరెఱుంగుదురు? మృదుతర శయ్యాతలం బున హాయిమేఁడ శయనించు శ్రీరామభద్రుండు కఠినమైల దర్భలు శయ్యగా బవళింపవలసి వచ్చెను గదా విధి చెయిధమునకు విరోధము గలుగునా? అట్టుల వారు విశ్రమించుటయు వెంటవచ్చిన జనులును తమకు రాఘవేశ్వరుని సేవించుచుండుట దక్క మఱియేమియుం గావలసినదియే లేదను నిశ్చయము గలవారై యయోధ్య నూటనే మఱచి తామును నచ్చోట రామాదులకు కొంచెము దూరముగా శయనించి మార్గాయా సము పెంపున గాఢ నిద్ర జెందిరి. తనయందు గల భక్తి ప్రియముల పెంపున పౌరు లాగీతి కష్టము లొందుచు వెంటవచ్చుటయు, వారియల నటయుం గాంచి వారు తనవెంట వచ్చుటయు నిండ్లు వాకిళ్లువిడిచి యడ వులలో వెత లొందుటయును యుక్తముగాదని యెంచి రామచంద్రుం డెవ్విధమునసేనియు మరల వారిని పురముఁ జేరునట్టులఁ జేయవలయునని తలంచి వెరవును యోచించి మెల్లగా సుమంత్రునిం బిలిచి యిట్లనియె.

—* శ్రీరాముఁడు పౌరుల గికురించి తమసానది దాఁటిపోవుట. *—

"ఓయి సుమంత్రా ఇఁక చూచితివా! ఈ ప్రజలు నాయందు తమ కేగల ప్రియాతిరేకమున నన్ను విడిచి పురమున నుండనొల్లక నా వెంట ప్రయాణమై వెతలను సయితము లెక్క చేయక గహనమునకు వచ్చుచున్నారు. అయ్యో! నాకొఱకై వీరిట్టుల కష్టము లనుభవించుట న్యాయమగునా! ఎన్ని విధములఁ జెప్పినను నామాటలనువినరైరి. పాపము, అపుడే యెట్టుల నలసిపోయి గాఢనిద్రాపరవశులై యుండెదరో కనుము. వీర లిట్టుల ప్రయాస లొందుచుండగా నేను చూచుచుండఁ జాలను. నామనం బొర్వదు. ఏ యుపాయముచేత నేనియు మరల వీరిగ నయో ధ్యకుఁ బోవునట్లు చేయవలయును. అట్టులఁ జేయకున్నచో నాచిత్తం బున నుత్తరపాటు తొలంగదు. దీనికి నేనొక విధమైన వెరవుఁదలంచి నాను. అలాగు గావించి త్వరితముగా వీరిని విడిచిపోవుట మంచిది. ఎట్ల నగా, నీవు సడిలేక రథంబుబూన్చి కొంతదూర మయోధ్యాపుర మా ర్గముగా బోవనిచ్చి యటుతరువాత, జాడ యేర్పడకుండు చోటనుండి దారిఁ దప్పించి తప్పుదారుల రథమును ద్రిప్పుకొని యతి శీఘ్రముగా వచ్చి మమ్మూ తమసానది దాఁటించికొని పొమ్ము.

వీరు మేల్కొని రథ సహితముగా మన మిచట లేకుండుటం గని జాడనుబట్టి మరలి మన మయోధ్యకే పోయినారమని యెంచి ముక్తదుఃఖులై తాముసు నయోధ్య కరుగుదురు. అంతట నావ్యాకుల మడంగును. వీరును సుఖముననుండగలరు, ఇప్పటికి కిదియతగిన యోచన ఒక వేళ నయోధ్యకు పోయినంతట నచట నేను రాకుండుటం దెలిసికొనినను మరల నావెంట రాదలంపరు. ఎందువలననగా, యరణ్యమున నింక నన్ను తాము కనుగొనఁజాలమని నిరాశులై గోమరి వచ్చిన తమ పౌర బాటునకు చింతించి పిమ్మట స్వస్థచిత్తులై యుండగలరు. కర్తవ్యము దీనికిమించి మఱియేదియు దోఁచలే"దని చెప్పెను. బుద్ధిమంతుఁడైన యా సుమంత్రుఁడు రాఘవేశ్వరునకు ప్రజలపైఁగల దయా విశేషమున కెంత యుం బ్రమోదమొంది తనకు రామచంద్రుండు చెప్పిన చొప్పుననే యర దమును కొంతదూర మయోధ్యా పథమున నడిపి తప్పుదారులం ద్రిప్పి కొనివచ్చెను. అప్పటి కర్ధరాత్రియయ్యెను. నిద్రించుచున్న పురజనులకు దెలియకుండునటుల రామభద్రుండు సీతాలక్ష్మణుల మేలుకొలిపి వారి తోడ రథారోహణముచేసి సుమంతుండు రథము నడుపగా తమసా త

గంగను త్తరించి పోవుచున్న సమయమున రఘునందనుడు త్రోవ పొడుగున మార్గములను భూమిజకుం జూపుచు, పటుపటు జనపదములను గురించి వర్ణించి చెప్పుచు పోవుపోవు సూర్యోదయ కాలమునకు వేగవతీనదిని దాటి పిమ్మట నదియైన నదిని గడచి సింధువను పవిత్రనామము గాంచిన స్థాయంసమయమునకు గంగానదీ తీరముంజేరి యచ్చట గొప్పదిగా బెరిగియున్న యొక గారి చెట్టుచెంత రథావతరణంబొనరించి విడిసె.

ఇవ్విధంబున రఘువీరుండు పురజనుల నేమరించి పోయి నంతట నట్టు తమసా తరంగిణీ తీరమున నిద్రించుచున్న పౌరులు సూర్యోదయ ప్రపంచకాలమున మేల్కాంచి రామలక్ష్మణులం గానక యాశ్చర్యమున నిశ్చేష్టితులై పంకేయుల నిగెలంకులను వెదకి తేరు సాకేతపురంబు మార్గమున జనియున్న జాడం గనుగొని రామచంద్రుండు నిద్రించుచున్న సమయమున తమ్ము మేలుకొలుపక మరలి యయోధ్యకే పోయిన నెడల తలంపు గలవారలై కదలి తాము వెంట బోవకుండిన నేగముసక్తై చింతించుచు త్వరిత గమనమున నయోధ్యకేగి యానగరము తమ వచ్చునప్పటి చందముననే రామలక్ష్మణులు లేక యమంగళకరంబై కనుపట్టుటయు, రాము వేశ్వరుండయోధ్యకురాలేదనియు, తమ్మునివిడిచి నిశాసమయమున నేడికేగానోపోయె ననియు, నింక వారిని కనుగొనుట దుర్లభమనియు నెంచినవారలై దురంత చింతాకలిత స్వాంతులై రామచంద్రునిం దలంచుచు చేయునది లేక తమ తమ గృహములందు జేరి వగచుచుండిరి. అట శ్రీరామచంద్రుండు సీతాలక్ష్మణ యుతుండై వచ్చియున్నవాడని సేవకులవలన తత్ప్రాంతారణ్య ప్రభుండైన గుహుండను పేరుగల బోయతేడు విని మహాసంతోష సముత్సాహ పెక్కు రత్నాంబర విభూషణాదులను కానుకగా గొని దర్శనార్థియై చనుదెంచి మహాభక్తితో నమస్కరించి రాజచిహ్నము లెవ్వియును లేక యవ్విధమున మునివేషములతో నుండెడి వారిలీరుం గని నెఱంగంది చేతులు మొగిచి "రఘుకులేశ్వరా! హేరామచంద్రా! నీయున్న వేషమును జూడగా నధిక సందేహమును నాశ్చర్యమునుం బొడముచున్నది. వెంటసైన్యము లేక రాజాడంబర మెట్టిదియుంగలుగక తపస్వి చందమున నారచీరలుదాల్చి యనుజుంచును జనకనందనయు నీచందమున వల్కలాడినధరులై వెంట రాగా నీవిటుల నరణ్యమునకు వచ్చుట కేమి కారణము? దేవా! నీ కివ్విధమున సంకటమును కలిగించిన దుర్మార్గుం డెవ్వడు? వాని నెఱిగింపుము.

ఈప్రకారముగ వారి నిర్వాంబడించి మదీయతీక్ష్ణ శరజాలములచేఁ మరణమునొందించెద. మీ సేవకుఁడనైన నేన ప్రాంత పనికైనను చేయుటకు సంసిద్ధుఁడనై యున్నాఁడ. మీ యనుజ్ఞయైన చాలును. స్వామీ! సేవకున కేమియానతియో తెలుపఁగ వలయు" అని పలికెను. అతనిమాటలు విని రామచంద్రుండును కరుణా రసమును అతనిపైఁ బ్రసరింప విలోకించి యిట్లనియె "నిషాదేశ్వరా నీకు నాయందు మిక్కుటమైన భక్తికలుగుట నే నెఱుఁగుదును. అదియును గాక యెంతటివారికైనఁ గాలిన శౌర్యవంతుఁడవు. నాకొఱకై ప్రాణతతికి కష్టకార్యమును చేయుటకుగాని వెనుకంజవేయువాఁడవు కావు. ఆలమంతవ సమునకు మిగుల సంతుష్టి నొందినాఁడనుగాని, అయినను ఈ వన్యప్ర లాగున పరివారవలన నేమియు నాకు సంకటముగ కలిగినదిగాని తత్కా రణముననే యిట్టి వేషమునుదాల్చి వచ్చినదిగాని లేదు. దీనికి నిమి త్తము వేఱు. చెప్పెదను విను"మని పలికి, తాను మునివేషముతో వచ్చుటకు కారణమైన వృత్తాంతమును సర్వమును నుడివి యతని యుద్రేకమును వారించి శాంతచిత్తుని గావించెను.

రామచంద్రుండు చెప్పిన యుదంతం బంతయు శబరనాయకుండు విని కైకచేసిన పాపకృత్యమునకును, నివారించుటకు శక్తుఁడై యుండియు రాముని యిష్టానుసారముగా జరిగించుటకు సమ్మతించిన దశరథ నృపాలుని యవివేకమునకును, పరమ సాధుశీలుండును, సద్గుణధాముండును నైన రాముని వేర్వాటునకుఁ దొరకొనిన దురవస్థకును, మహాభోగము లనుభవించు చుండవలసిన వాఁడైన సార్వభౌముల శేఖరుండు సామాన్యుని చందం బున ననుజునితోడను భార్యతోడను తాపస వేషములు ధరించి యరణ్యముల వసించుటకై పురమువిడిచి వచ్చుటయుం జింతించి మిక్కిలి వ్యసనాక్రాంతుం డయ్యెను. రామచంద్రు డతని దుఃఖము నెఱింగి యూఱట మాటలు బలికి శాంతచిత్తునిఁజేసి సంధ్యాకాల కృత్యములు నిర్వర్తించి శబరపతి తెచ్చియిచ్చిన ఫలము లాహారించి భూమిపై శయ నించి నిద్రించె. సీతాదేవియుం గూర్కు జెందియుండె. లక్ష్మణుం డయోధ్యనుండి ప్రయాణంబై వచ్చునపుడే వనవాసముఁ జేయవలసి నట్లు కైకవలన నిర్ణయింపఁబడిన పదునాలుగు సంవత్సరములును గడచి మరల యయోధ్యకు చేరువరకును, రేయుంబగళ్ళు నిద్రలేకయుండి రామమూర్తి కెట్టిసంకటమును గలుగనీయక కాచియుండి సేవించుటకు శప

ధమును బూనియున్న కతమునసతఁడు నిదురబోవక ధనుర్ధరుండై మేల్కొని యుండి రఘువల్లభునిమరవసకు దురసెల్లుచు తనవలెనే నిదురం బట్టకచింతా నిమగ్నుఁడై యున్న గుహునింగని భూశయ్యనొడలెఱియక నిద్రించుచున్న సీతారాముల నతనికిఁజూపుచు చింతాకులమానసుండై యిట్లనియె.

శబరవల్లభా! నిరుపమాన సామ్రాజ్య భోగానుభవుండగు యీ నృపకుల శిఖామణియైన రాఘవేశ్వరుండు యిట్టివిధమున గటిక నేలఁ బరుండి భార్యాసహితముగా నిద్రించుచున్నాఁడు చూచితివా! పాపమతియైన కైక నిమిత్తమున నీపురుషోత్తమునకు యిట్టివంటి కష్టము సంప్రాప్తించినది ఈపుణ్యకథనునిం గనిన కౌసల్యయు నామెకు తోడుగా సుమిత్రయు ననుభవించుచుండెడి దుఃఖంబింతయని వర్ణించి చెప్పుటకు సాధ్యముకాదు. చూచినవారికే యెఱుక. రాఘవేశ్వరుం డెంతబుద్ధి విశేషము కలవాఁడయ్యు, ఈ విషయంబున తన వివేకము నుపయోగింపక తప్పు నడిచినాఁడు. ఏమనగా. ఆకైక, యాగ్రహమున వరాలను కోరినప్పుడు తానేల సమ్మతింపవలయును? ఆమె మాటల నేల నిరాకరింప కూడదు? తనకు ముప్పు గలుగు పనిని చేయవలసనదని యొకతె మతిహీనురాలు చెప్పిన పక్షమున యా కార్యమును నిరాకరించుటచే గలిగెడి నేర మేమ్యేది? ఇదిగో రామభద్రుండొనరించిన పొరబాటు, కావుననే యిట్టి వంటి దుస్థితి సంప్రాప్తించినది ఇంక వగచిన ప్రయోజనము లేదుగదా విధి కృతంబు నెవ్వరును దప్పింపజాలరు. వీరి కష్టములను జూచుటకు నామనం బోర్వకున్నది. నేనేమిచేయుదును? అని రాత్రి యంతయు నా దప్రసంగముతోడనే వ్యసనచిత్తంబున కడపెను. రామభక్తుండైన యా గుహుండును నట్లనే యుండెను. పిమ్మట ప్రభాతంబయ్యెను.

—* రామాజ్ఞచే సుమంత్రుఁడు రథంబుఁగొని యయోధ్యకేగుట. *—

అంతట రామచంద్రుండు మేల్కాంచి కాలకృత్యంబుల దీర్చి సుమంత్రుం జేరఁబిలిచి, మంత్రిశేఖరా! ఇకమీఁదట మేము రథారోహణంబుచేసి చనుట యుక్తంబుగాదు కావున నీవు మరల తేరుంగొని త్వరితముగా పురంబునకేగి సత్యశీలుండైన మాతండ్రికిని, తల్లులగు కైక, కౌసల్యా సుమిత్రలకును మేము నమస్కరించితిమని చెప్పుము. మేము వనవాసంబునకై వెడలుటచే మాకొఱకు మిక్కిలి శోకించుచుండెడి కౌసల్యాదులకును. మహీనాథునకును దుఃఖోపశమనంబుఁ జేయుచుండుము. ఆలస్యముఁ జేయకుము పొమ్మని చెప్పుటయు వానినిడిచి

పోవుటకు సమ్మతిలేక సుమంత్రుం డత్యంత విషాదపూరిత మనస్కుండై "స్వామీ రామచంద్రా! మిమ్ము విడి యయోధ్య కేగుటకు నామనంబొల్లకున్నది నేను పోజాలను. వట్టిదైన యీ తేరును దోలుకొనిపోయి యప్పట్టణ మంత్రులకు బంధువులు మొదలుగాఁగల వారిని నే నేమని చెప్పుదును? అయ్యో! మిమ్ము నరణ్యమున విడిచివచ్చితిని గదా చెప్పవలయును. ఆ పలుకు పలుకుటకు తెగింపలేను. నాలోన దుఃఖం బతిశయిల్లుచున్నది. రఘుకులేశ్వరా? అయోధ్యాపుర వాసంబుఁ జేయుట నాకిష్టము లేదు. నేనును మిమ్ముఁ గొలిచి మీ వెంటవచ్చెద నాయందు దయగలవాడవై నా ప్రార్థనంబునకు సమ్మతింపు" మని కన్నులను శోకాంబుధారలు గాఱగా బోరున నేడ్చెను. అతనికి తనపైఁగల విశ్వాసప్రియంబుల నెఱింగినవాఁడగు దాశరథి శాంతవచనంబుల నూరార్చుచు నిట్లని చెప్పెను.

"సుమంత్రా! నీవు మాతోడ గూడి వచ్చుట యుక్తము గాదు అయోధ్య కేగుటయే మంచిది. ఏలననగా, రిత్త రథంబునుగొని నీ పోయినప్పుడుగాని కైకేయి మేము నిజముగా నరిగినారమని నమ్మజాలదు అంతవఱకు నామె కోర్కి నివర్తిఁ జేయవలసినది ముఖ్యము కాన నామాటలను సమ్మతించి నీవరిగి, మేము గంగానదిని దాఁటిపోయినమనియు నీవు దాటించి రథంబు గొనివచ్చితిననియు నామెకు దృఢము చెప్పుము. దీనికొఱకు నీవు పోవలసిన దావశ్యకము. మారాడక శీఘ్రముగాచను"మని గట్టిగా చెప్పుటయు నేమియు బదులు బలుకలేక మహాదుఃఖముతో తలవ్రాల్చికొని సుమంత్రుండు తేరుంగొని తిరిగితిరిగి చూచుచు చేయునది లేక యయోధ్యకరిగె. పిమ్మట కౌసల్యానందనుఁడు గుహునిం బిలిచి మమ్ము ఘాటివద్దని దాఁటింపుమని చెప్పెను, విషాదంబు వహించు పడవం దెప్పించి తానే కర్ణధారుండై యుండి. సీతాలక్ష్మణ సహితుండైన రఘువరుని గంగానదిని దాటించి యావలియొడ్డుం జేర్చె. సముచితాలాపంబులం గుహుని దిగుల్ దీర్చి యంతట రఘుకులపతి వలన మార్గమును దెలిసికొని తమకు నమస్కరించిన సంమన్నించి నిల్కొని యరణ్యమార్గమును బట్టిపోవం దొడంగెను.

—* శ్రీరాముండు జనకనందన కష్టమును గని చింతించుట. *—

వనమునపుడు భూపుత్రి యడుగులు తడబడుచుండ నడుచు మసిడగా పాదములక మిక్కిలి ప్రయాస నొందుచుండుటంగాంచి రామ

లకు తాఁ డరిన యిడుముల కెంతయు వగచుచు తమ్మునిఁ జూచి "లక్ష్మణా! మీవదినె పడుచున్న కష్టమును గనుము కఠిన శిలాకంటకమయంబైన యీ యరణ్యమార్గంబున నడుగులిడలేక యెంతయు నాయాసంబు జెందుచుండుటకు నామనంబు సహింపకున్నది. దైవకృతంబున కేమి చేయుదుము? ఎండ కన్నెఱుంగనిదియు నించుక మృదుల ప్రదేశమున విలాసార్థముగా నడిచినను నలసట నొందుచుండునదియు నైన యీసుకుమార గాంత పల్లవ కోమల సదృశంబులైన పదంబులు గందగా యీ తీరున సంకటము లొందవలసి వచ్చెగదా! ఎట్టుల మనవెంట రాగలదు ? బింకమునకు పెదవులు తడుపుకొనుచు తన కష్టంబుం జెప్పినదో నేను మనంబున సంతాపంబును బొందుదుననెడి తలంపున నెంతయో సైరణము వచ్చుచున్నది సుమా!" యని చింతాక్రాంతుడై పలుకుచు, నచ్చటచ్చట నీడల నిలుచుచు మెల్లగా నడిపించుచు, గమన శ్రమము తోపకుండుటకై యరణ్య విశేషంబులు వర్ణించి చెప్పుచు మహా ప్రయాసముతో నాఁటి సాయంకాలమునకు మూఁడు యోజనంబుల దూరంబుచని సుదర్శనంబను పేరుగల సరోవరంబుగాంచి తత్తీరంబునం గడపట మూలంబున విడిచి యక్కాలంబునందలి తామరతూండుల నాహారంబుగాఁ గొని యా రేయి యచ్చోట గడిపిరి.

మఱునాఁడు ప్రభాతకాలంబున లేచి జనకజను శ్రమ నొందకుండునట్టుల నడిపించుచు యోజనత్రయంబరిగి, గంగా యమునా సంగమ ప్రదేశంబుఁ జేరి యట ప్రయాగ వటముంగాంచి, యచ్చోట నివసించుచున్న మహా తపోనిధియు ననేక శిష్య గణసమేతుండును, త్రికాల వేదియునైన మహితమూర్తిని భరద్వాజ మహర్షిని సందర్శించి నమస్కరించిన దీవించి, సీతాలక్ష్మణ సహితుండైన యా రాఘవేశ్వరుండున్న స్థలంబుఁగాంచి నెఱిగొని, యోగ విద్యా ప్రభావంబుచేత యతీతానాగత వృత్తాంతంబు సర్వంబును దెలిసికొనినవాఁడై విజ్ఞయంబగుట నిశ్చయించి వారల కనేకవిధంబుల సత్రాధి సత్కార్యంబులు గావించిన సంతుష్టులై యా రేయి యచ్చోటనిలిచి వేగుటయు నమ్మునీంద్రునివలన చిత్రకూట పర్వతంబున కరుగుటకు మార్గంబునడిగి తెలిసికొని నమస్కరించి తపోధనునిచే దీవనలొంది వీడ్కొని తత్ప్రకారంబు ననుసరించి పోవఁదొడంగిరి. చనుచున్న సమయంబున సీతకు కష్టంబు తోఁచకుండుటకును, మనోత్సాహంబు గలుగుటకునై కోదండ గుణధ్వని మ్రోయించి యాశబ్దంబు

విని బెదరి పఱచుచున్న మృగావళులంజూపి ప్రీతింబొందునట్లు చేయుచు, హోయుహోయు కాళిందీనది దాటి సిద్ధవటంబను మహావృక్షంబుఁ బొడగని తదీయోన్నతింగాంచి మెచ్చుచు, ముందట సంబరంబును దాకుచుండెడి శిఖరములు గలదియు, ననేకమహర్షి సత్తముల నునికిపట్టగునదియు, గంధర్వుల మంజుల గానంబువలనను, కిన్నరుల వీణాధ్వనుల వలనను, శుకపిక శారికా ప్రముఖ విహంగ కలరవంబువలనను, హంసకారండవ చక్రవాక బలాకాది జలపక్షి నికర కోలాహలంగాలంకోకరాజి, కమల కల్హారశోభాసురంబై యొప్పు సరోవరంబుల వలనను. వర్షాకాల మేఘ సదృశంబైన ధూమంబు గగనంబు బర్వ హోమక్రియావిధులు నడుపుచున్న మునులవేదమంత్రధ్వనులవలనను, మనోజ్ఞంబుగా మీఁద నుండి జలజలక్రిందికిఁ జాఱుచున్న సెలయేళ్ళ రావంబువలనను, గాలిచే

—* శ్రీరామమూర్తి చిత్రకూటముఁ జేరుట. *—

శబ్దించుచున్న వేణువుల వినాదంబుల వలనను, గైరికాది ధాతువులలో గూడిన చరులవలనను స్ఫటిక శిలా ప్రదేశంబువలనను, పరిపూర్ణపత్ర పుష్ప ఫలభరిత శాఖా సహితములై కన్నుల పండువగా నొప్పుచున్న నానావిధానోకహ ప్రకరణమువలనను మనోహరంబై యద్వితీయ సౌఖ్యకరముగా విలసిల్లుచున్న చిత్రకూట పర్వతమునుజూచి మహదానందమునుజెంది సమీపించి తదీయ విశేషముల నభివర్ణించుచు లక్ష్మణుండు వెంటరా, ధరాసుత కరముఁ బట్టుకొని మెల్లగా యన్నగేంద్రము నారోహించి తత్ప్రదేశస్థిత వివిధ మృగపక్షి విసరములను, మత్త భృంగ ఝుంకార నినదాభిరామ వికచారవింద సందోహ రాజిత కమలాకరములను సీతకుం జూపుచువచ్చి యచ్చోట నివసించుచున్న మహా మునులం బొడగని భక్తి కలిత చిత్తుండై నమస్కరించి వారిచే దీవనలుకొని, యత్తపోధనులవలన సత్కారముహొందినవారికి తమవృత్తాంతము సర్వంబును నివేదించి యనుమతి వడసి యందొక్క రమణీయ ప్రదేశమున పర్ణశాల నొకదానిని మునుల సహాయమున నిర్మించుకొని యందుఁజేరి యనుపమములైన నిజరాజ్యభోగంబులు మఱచి సదా యీ తపోధనులతో సద్గోష్ఠి సలుపుచు వారి ప్రీతికి పాత్రుండై భార్యయుందమ్ముఁడును వినతవిధమున సేవింపగా నట వసించియుండెను.

ఒకనాఁడు మధుర ఫలోపహారంబులం బరివేష్టితుండై రామభద్రుండు జనకనందన యంకముపై శిరమునిడి శయనించియుండ యను

రుం డొకఁడు వాయస రూపమున జనుదెంచి ముక్కుతోఁ గాలిగోరుల
రోజ ప్రదేశముఁ బలుమాఱును బొడుచుచు నెంత తోసినను బోక యుల్లా
యించుచుండ పతికి నిద్రాభంగముఁ జేయనొల్లక యూరకుండె. మేల్కొని యాపని
యా దుష్టకాకము పదలించుచుండె. శ్రీరాముఁడు మేల్కొని సీతాస్తనములనుండి
రుధిరము జాఱి మీఁదఁబడుటయు రఘువల్లభుండు దిగ్గున మేల్కాంచి యా
మ్మెపై నుండి స్రవించు రక్తముంగాంచి మహాక్రోధముఁ జెంది గద్గదస్వరుఁడై
తనయునుండై వనితాశిరోమణీ! ఏదుష్టుండు కాలంబుదీఱి యీరీతి
నిట్టి యపరాధము నొనరించెను? ఎవఁడు నిప్పుతోడ చెలగాటమాడు
టకు ప్రియమొందెను? ఎవఁడు మృత్యువదన గహ్వరముఁ జేరఁ గోరి
ధూంపై యిట్లు లగావించెను? ఇట్లు నెత్తురు గాఱుట కేమి కారణము? శీఘ్రము
ము తెలియబలుకుము. ఏదుర్మార్గుం డిట్టి క్రూరకృత్యముఁ జేయ
సాహసించెనో వాని నీక్షణమున యమలోకమున కనిచెద" నని మహో
గ్రముగా నడిగెను.

—* రామచంద్రుఁడు కాకంబుపై బ్రహ్మాస్త్రమేయుట. *—

ఆదేవి జరిగిన వృత్తాంతముజెప్పి యప్పటికిని బోవక యుటనిం
చుక దూరముననిలిచి కనుచున్న యాకాకమును జూపి, యదియే యి
ట్టుల చేసెననిన విని రామచంద్రుం డత్యంతా గ్రహమునుజెంది తటా
లున నిషీకము నొకటింగొని యభిమంత్రించి యా దుష్ట వాయసముపై
విసరివైచె తత్క్షణంబ యాయిషీకము బ్రహ్మాస్త్రంబై భయంకరముగా
మండుచు కాకమును భస్మముఁ జేయునదియై వచ్చుచున్న యమ్మహా
సాయకం బసదెంచెడి యుగ్రిముంగాంచి యధికమైన భీతినొంది కాకము
పరువఁదొడఁగె. అయ్యస్త్రము దానిని విడువక వెంటనంటి తరుమఁ
జొచ్చుటయు కాకము త్రిలోకములుం గ్రుమ్మరి రక్షించు వారలగానక
మహాదార్తితో మరలి రాఘవేశ్వరునిగొద్ద కరుదెంచి పాదములపైఁబడి
స్వామీ! వివేకములేక చేసిన నాయపరాధమును క్షమించి నా ప్రాణ
ములు రక్షింపుము నీశరణుజొచ్చితి" నని ప్రార్థించెను. అపుడు కరుణా పరి
పూర్ణుండైన రాఘవేశ్వరుండు కోపంబడంచుకొని "ఓ కాకమా! నాశ
రంబమోఘంబైనది రిత్తపోవునది కాదు. కావున జీవింపగోరెద వేని
ముఖ్యమైన నీయంగములలో నొకదానిని నీవిశిఖంబునకొసంగి బ్రతికిపో"
మ్మని జెప్పెను. వాయసము తన నయనములలో నొకదాని నాసాయ
కమున కొసంగి దాశరథికిని నమస్కరించి ప్రాణములు దక్కించుకొని

నిజేచ్చం బోయెను. అని సీత మూరాత్రి మధుర ఫలముల నాహారించుచు మునులంగూడి నిర్వ్యాసనమున కౌసల్యానందనుండు కాలము గడపుచుండె.

—* సుమంత్రుండు రామచంద్రుని గమన వృత్తాంతంబు జెప్పుట. *—

సుమంత్రుం డయోధ్యాపురమును జేరి రాజమార్గమున దీనవదనుండై వచ్చుచుండఁగా పురజనులు తేరు చప్పుడు విని రామచంద్రుండు వచ్చుచున్నాఁడు కాఁబోలునని యెంచి సంతసమును సంభ్రమమును నతిశయింపగా గృహములు వీడి పఱతెంచి రామలక్ష్మణ విరహితంబైన రథముతోడ వచ్చుచున్న సుమంత్రునిం జూచి పలుదెఱంగుల నతని దూషింపుచు మిక్కిలి చింతాక్రాంతులై పోవుచుండిరి. వారిట్లుచున్నమాటలాలింపుచు నతండేమియుఁ బలుకక యరథమును నగరి వాకిటికిఁ దెచ్చి యవరోహించి, యంతఃపురమునకరిగి, కౌసల్యాసుమిత్రులతోడ వగలఁ బొగలుచున్న దశరథేశ్వరుని పొడగని యతని యడుగుల పైఁబడి మ్రొక్కి లేచి శోకబాష్ప పూరిత నయన యుగళుండై గద్గదికగదిరిన యెలుంగుతోడ నిట్లని విన్నవించె. "మహీవల్లభా! కకుత్స్థవంశ సుధా రత్నాకర రక్షపాకరుండైన శ్రీరామచంద్రుండు గంగానదీతటమున, జడలుధరించె రాఘవేశ్వరుండు నీకును తమతల్లులకును మ్రొక్కినాఁబల చెప్పుమని నన్ను వీడుకొలిపి యానదిని దాఁటి చిత్రకూటాద్రికిం బోయెదమని యరిగె" నని యెఱింగించె. అట్టుల నతండు బలుకగానే ధశరథావనీశ్వరుండు పెల్లుకొనిన శోకముతో యావాక్యములు విని మైవడంగాలేచి కూర్చుండి "సుమంత్రా రామునివిడిచి నేను జీవింపనోపను. శీఘ్రముగా నన్ను చిత్రకూటమున నుండెడి నాపుత్రరత్నము చెంత కిపుడే ప్రయాణంబై తోడ్కొని పొమ్ము తడవుచేయవల"దని గద్గద స్వరమునఁ బలికి త్వర చేయుటయు వివేకవంతుఁడైన సుమంత్రివరుం డయ్యవనీపతితో "రాజశేఖరా! ఇపుడు నీవు పుత్రమోహముచే పురము విడిచిపోవుట లగ్గుగాదు. ఎందువలన ననిన, నీవు పైనంబై పోవుదువేని పురజనులందఱును నీవెంట బడుదురుగాని యొక్కరును నిలువ నొల్లరు. అదియును గాక యవ్విధమున పౌరులతో గూడి నీవరుగుటంజూచి కైకయొండు విధముఁ భావింపఁగలదు. కాఁబట్టి నీవిపు పోవుట యెంతమాత్రమును యుక్తవ కాదు. రామచంద్రుం డీచ్చోటి సుఖములను మఱచి మహాత్ములైన వనీంద్రుల సన్నిదిని నెమ్మదిని నుండగలండు. కావున నింక నీవతనికై చి

త్రింపక ధైర్యం బవలంబించి శాంతచిత్తుండవై యీయడివికి యరుగుట కర్తవ్యము. నా వచనములనుగూర్చి బాగుగా నాలోచించి పరితాపోద్దేశమును వర్జింపు''మని చెప్పెను.

—* కౌసల్య దశరథునితో నిష్ఠురోక్తులు పలుకుట. *—

భూమీశ్వరుడు మంత్రి పలుకులు విని సందర్భం బట్టిదియగుచు యుండుటం దలంచి వేగిరపాటు నడంచుకొని యతనిని వీడ్కొలిపి కౌసల్యను చేరఁబిలిచి, రామచంద్రునకుఁ గలిగిన దుర్దశయును తన దుఃఖమునుం జెప్పి బహు ప్రకారముల శోకించుటయు నమ్మానిని శిరోమణి పతి దుఃఖముగాంచి ''రాజేంద్రా! ఏల వాపోయెదవు? ఇదియంతయు భిన్నత్వ కృతంబకాని వేఱుకాదు. ఈకపటతంత్రమునుచేసినవాఁడవు నీవుగాక మఱియెవ్వఁడు? నేనేమిగాఁ దలంతునో యని నా మోమోటమిఁకి లేని దుఃఖమును దెచ్చుకొని యివ్విధమున నటించుచుండుట నెఱుంగుదు, ఎంత కపటముగా నటించినను నిజ మెట్లయినం దెలియరానేవచ్చును. ఆహా! నీవుచేసిన యుక్తి కేమనవచ్చును? పదుగురను మెచ్చుకొనుటకై బహు కాలవ్రతము లాచరించి పడసిన పరమ సద్గుణ విశారదుండైన నందనకు పట్టము గట్టువాని చందమునవెల్ల రాజును వినగా కడుగర్వముగాఁబలికి నిజముగా నట్లులనే చేయువాని రీతిని డంబముగా నేమో గొప్పగాప్రయత్నము గావించుచున్నట్లుల నభినయించి కైక యింటికరిగి క్రూర చిత్తయైన యాపెతోడఁజేరి దురాలోచనఁజేసి కపటమున నక్కుమారు నచ్చోటికిఁ బిలిపించి యడవుల వసింపుమని బంపినాఁడవు. ఇట్టి వంటి పాపచింతలేని పరమ సాహసికుడవైన నీ కా పుత్రునిపై కరుణ యెట్లు కలిగినది? అతనికై యింతగా నీవు చింతించు టేల? నీకు న్యాయంబును, సత్యమును, నెక్కడివి! ఇంతటి నిర్దయాస్వాంతునకు సద్గతి కల్గునా? ధర్మ ప్రవర్తనము విడనాడి చేయవలసి నంతయుంజేసి లోకనిందను దప్పించుకొనుటకై యీరీతి వగలు జూపుచుండెదవు గాని నిజమైన దుఃఖము నీచిత్తమున గలుగదు. ఇంక నీకేల? నందువులు నీవు నీవును నీప్రియసతియుం దలంచినపని నెఱవేఱినదిగాన యానన్నెలాడితోఁజేరి సంతసింపుము. పుత్ర శోకార్తనై బ్రుంగుచుండవలసిన దానను నేనుగాని నివుగా''వని శోకావేశముచే శోకించినట్లు కఠినముగా బలికెను.

ఇట్టుల పరుషోక్తులు బలుకుచున్న యామెను చూచి దశరథుండు మించిన సంతాపముతో ''ఓ సాధ్వీ? ఇన్ని తప్పులు నాయందు గలవని నీకు దోఁచినచో యట్లులనే తలంపుము. సత్యమును దైవ మెఱుంగును.

ఈ విషయమున నా యపరాధ మింతయుం గలుగదు, విధికృతం బివ్విధమున జరుగవలసియుండి జరిగినది. నీవు నన్ను గూర్చి యెటుల నెంచినను, మఱి యేవిధమునఁ దూలనాడినను నేను కాదనజాలను. అయ్యయ్యో? నానోముల పంటయైన రామచంద్రుఁడు లేకుండుటచే నా బుద్ధికి రాత్రియనియు పగలనియు నేర్పఱింపక రాక లోకము మునిం గినట్లు శోకించుచున్నది. ఈ ప్రాణములును తనువువిడిచి పోకున్నవి. నిలుచునట్లును లేవు. ఏమిచేయుదును? ఇట్టుల దుఃఖసముద్రమునం బడి తల్లడిల్లుచున్న నన్నేల పరుషోక్తులుపలికి మఱియు శోకింపజేసెదవు? నే రీతి దుఃఖము ననుభవించుటకును, కష్టము లివ్విధమున తటస్థించుట కును కారణము లేకపోలేదు. కర్మఫలము ననుభవింపకున్న తప్పదుగదా! ఇదియంతయు మదీయ పాపక్రియా ఫలమే కాని యితరము కాదు, ఆనిమి త్తమును నీకెఱింగించెద నాకర్ణింపుము. నాచిన్నతనమున నేనొకనాఁటి రాత్రి ధనుర్బాణములు ధరించి సరయూనదీ తటమున కరిగి యట వృ క్షముల మాటునఁ జేరి పొంచియుండి యానదికి జల పానార్థముగా నేనుంగును నేదుపందులు పులులు నెలుగుబంట్లు నెనుబోతులును వచ్చి నీరుద్రాగుచుండ నా చప్పుడునుబట్టి శబ్దవేధులైన బాణములు ప్రయో గించి వానిని పొరిగొనుచుంటిని ఆ సమయమున నొక మహాత్ముఁ డవ్వేటి కేగుదెంచి భాండముతో నదియందు జలములు ముంచుచుం డెను. ఆ ఘుబఘుబ ధ్వనినివిని యేనుంగు నీరు గ్రోలుచున్నదనెడి భ్రాం తితో వింట శరము సంధించి ప్రయోగించితి, సూటిగా యా వ్రేటు మహాత్మునకుం దగులుటయు, "హా! ఈశ్వరా! ఓం నమశ్శివాయ నమ శ్శివాయ నమశ్శివాయ"యని పలుకుచు భూమిపై నొరిగెను ఆరవమును విని నేను మిక్కిలి వెఱగందుచుండ మరల అయ్యో! ఈ రాత్రివేళ చీకటిలో నొంటరివాడనై నదీ జలములకై వచ్చి యిటు తీవ్రప్రదరాహ తింగూలితి, పాపకృత్యంబని తలంపక యేదురాత్ముఁడో నన్ను నిరపరా ధుని గూలనేసె, ఏమిచేయుదును? హరిహరి! నీరు వట్టుకొనియున్న యతి వృద్ధులును, నంధులునైన నా తల్లిదండ్రు లింక నెంత యడలుదురో గదా, నన్ను వారెట్లు వెదుకఁగలరు? నాస్థితి వారెటుల నెరుగుదురు? అడవులలోనుండి కందమూలములును వన్యఫలంబులును భుజింపుచు, నిత్యనైష్ఠిక వృత్తిం దలంగక సదా పితృసేవా పరాయణుండనై వర్తిం చుచుండెడి వాఁడనైన నేనీరీతి నాయుధముచే మృతినొందుట కేమిపాప మొనర్చినాఁడను? ఒకరికొక కీడుచేసి యెఱుంగని మునికుమారుఁడనైన

నన్ను హింసించు టేల? నన్ను చంపుటచే నూఱక గట్టుకొనిన పాపము దక్క నీకు లాభ మేమిగలదని యెంచి యీ మనుష్యహింసాకార్యమును బ్రయత్నించితివి? నా తల్లిదండ్రులకు దిక్కు లేకపోవుటయు నేను నిష్కారణంబుగ బాధనొంది ప్రాణంబులు విడుచుటయుందప్ప దీనివలన నేమి ప్రయోజనము గలదు? నా తల్లిదండ్రు లంధులై యున్నను వా[illegible] గున నేనే కన్నులకు నూతగా నుండి, వారికే యాపదలును గలుగనీక రక్షించుచుంటిని ఇకమీఁదట వారిగతి యేమి కావలయును? వారిని రక్షించువా రెవ్వరున్నారు? నాతల్లిదండ్రులు జలమునకు గొనిరమ్మని పంపగా ఘటముం గొనివచ్చితి, వచ్చినవాఁడ నిట్లు నీ ప్రాణహారి బాణ హతిచే నేలఁగూలితి ఘోరమైన నాదురవస్థను వారెఱుంగరు. ఎట్టుల తెలియును? తెలియక పోవుటచేత నేనుశీఘ్రముగా నీళ్ళుఁగొనిపోకయున్న నెంతకోపమును జెందుదురో, యెట్టుల నిందింతురో, శోక ధృతి దూలి యేవిధంబున నాకొఱకై దుఃఖింపుదురో, కటకటా? అమ్ముసలులు దిక్కుమాలినవై ఖరిలోనైరిగదా ఇంక వారిని రక్షించుట కెవ్వరున్నారు నేఁటి వట్టుఁగొని నాకొఱకు నీరు దెచ్చెదనని యాశతో నూర్చుండి యున్నవారిక పానీయంబుఁ గొనిపోయి యెవ్వ రొసంగుదురు? నేనిట్టుల బడిన వార్తను వినిరేని యాక్షణంబుననే తమ ప్రాణంబులను విడుతురుగాని బ్రదుక జనుట నిశ్చయము. హా! దైవమా! ఈయొక బాణఘాతముచే మేము ముగ్గురము జచ్చునట్టుల నేర్పడినది. ఏమిచేయుదును. హా! తండ్రీ! హా! తల్లీ! మాకు దాహముఁదీర్ప జలంబులు దేరవచ్చిన మీరు నమ్మి యున్న మీకుమారుం డిచ్చోట నిదిగో! ఘోర బాణాహతింగూలి తపించుచున్నాఁ”డని యడలఁ దొడంగెను. ఆయార్తరవమునువిని యు తండు పలుకుచున్న మాటలచే, నాబాణాహతిం గూలినది నేను తలంచి నట్లు గజంబుగాదనియు నతం డొక్క మునికుమారుండనియు నెఱింగి వాఁడనై అత్యంతమైన భయంబును, వ్యసనంబు నామనంబును గలుఁ పగా “అయ్యయ్యో! గొప్ప యపరాధముఁ గావించినవాఁడనే! మహాపాతకము నొడిగట్టుకొంటిని. ఈదోషమింక నెట్టుల తీఱును? శీఘ్రముగా నతని యొద్దకరిగి విచారించుటకైనను, నావలననైన యుపచారంబు నొసరించుటకైనను నీవు అంధకారముచే దారి సయితము తెలియ నట్లుండలేదు. ఎవ్విధంబున నవ్విప్రసుతుం డున్నచోటు నెఱింగి పోవుదును? హరిహరీ ఇంక నిపుడేమి చే యుదు”నని వగచుచుండగా నంతలో చంద్రోదయంబైనంతనే చీకటి

తొలంగి వెన్నెల కాంతులు వెల్లివిరిసెను. అంతట నేను తడవుఁజేయక బిరబిర యానదిదాఁటి యావలి తీరమున కరిగి యచట విరిసిన జడల తోడను, అతిశయించిన బాణఘాతముచే గలిగిన బాధచే నలసటనొంది దైన్యముతోఁగూడిన మోముతోడను, మేనంతయు నేల బొరలుటచే ధూలి యంటియుండగా కుండ నేలఁబడవైచి దానిపై నొరిగి శరఘాతమున గాఱుచున్న నెత్తురుచే భూమి దడియగా మహా దుఃఖా క్రాంతుడై పొరలుచున్న యామునినందనునింగాంచి గుండె తల్లడిల్లగా చేరబోయి నాచేగల ధనుర్బాణములు క్రింద బడవైచి త్వరితముగా నీరుదెచ్చి మోముఁగడిగి తుడిచితి. సొమ్మసిల్లియున్నయతఁ డపుడు మెల్లగా కన్నుల విచ్చి నావంక కనుఁగొనెను. నాలో నపుడధికమైన భయము గలిగి. "మహాత్మా! నేనే యీబాణమును ప్రయోగించిన వాఁడను. కాని యిది యెఱిఁగి బుద్ధి పూర్వకముగా చేసిన యపరాధము కాదు.

దైవకృతమున నిటుల తటస్థించినది. మృగ సంహారార్థమై నేనీ ప్రాంతమున వేచియుండగా నీవు ఘటంబున జలంబులు ముంచుశబ్దమును విని యంధకారంబువలన మనుజుఁడగుట నెఱుంగలేక మత్తగజంబు నీరు గ్రోలుచున్నదనెడి తలంపున జేసినాఁడను అటువంటి ఘోరపాతకమును జెందించుటకే విధి యివ్విధంబున బ్రేరేపించెను. ఇంక నేమి వగచినను నేమి ప్రయోజనము గలదు? గొప్ప నేరముఁ జేసినాఁడ"నని వగచుచుండ నతండు నన్నుజూచి 'ఓయీరాజా! అడవులలో వాసముఁజేయుచు, నెట్టి యపరాధంబునుంజేసి యెఱుంగని వాఁడవగు నన్ను నుంతయైనను యోజింపక పడగూల్చినాఁడవు. ఈ విషయం బెటులనుండినను, ఏకపుత్రుం డనైన నా మరణంబులు విని నన్నేయాధారముగా నమ్మియున్న నా తలిదండ్రులు లక్షవృద్ధులును. నందులునునైన వార లిరువురుం దటాలున ప్రాణంబులు దొఱంగుదురు. ఇటులచేయుటచే నీకు మూడుపాతకములు సంభవించినవి. దీనిచే నిదియే నీవు సంపాదించిన లాభము. నీమృగయా వినోదమునకు గలిగినది యిది యేఫలము. అయినను నెఱుగఁకచే సిసినని నీతప్పుజెప్పి పశ్చాత్తాపంబుం జెందుచున్నాఁడవు. దైవసంకల్ప మిటులనుండి జరుగవలసినట్లు జరిగినది. నిన్ను నిందించుట కర్జంబుగాదు తెలియక చేసిన తప్పుగాన యీ పాపంబు నీకు గలుగకుండును గాక" యని చెప్పి మరల నాతో "నరేంద్రా! ఈబాణము గ్రుచ్చుకొని యుండుటచే ప్రాణంబులు పోవకున్నవి. బాధ యధికమైయున్నది. కావున దీనిని తీసివేయుము. మఱియు నీకొక హితంబుఁ జెప్పెదను వినుము.

నాతల్లిదండ్రులు కన్నులు గానరాని ముదుసలులు వారు దప్పిగొని నేను నీరుగొని వచ్చెదనని కాచియుందురు. కాన నీవీ ఘటంబుతో సలిలంబులు గొనిపోయి వారికొసంగి దాహము దీర్చి మదీయ మృతినెఱింగింపుము. ఇచ్చటనుండి పోయినతోడనే యీవృత్తాంతమును వారితోడ చెప్పితివేని దాహముచే తపించుచున్న యాపుణ్యాత్ములు కడుపురగులు కొని మఃఖాక్రాంతులై యాకోపముతో నిన్నుదిట్టరేని నిప్పను నీవంశంబును నీరగుట నిశ్చయము. కాఁబట్టి తొలుత వారిదాహముఁ దీర్చి శాంతి నొందఁజేసి యటుమీఁదట నావర్తమానముఁ జెప్పి తెలియక చేసిన యపరాధమనియు క్షమింపుఁడనియుం బ్రార్థింపుము. దైవసంకల్ప ప్రకారము జరిగినదానికై యింక వగచి ప్రయోజనములే''దనిపలికెను. అంతట శోకమును భీతియు నతిశయింపగా నతని యాజ్ఞప్రకారము మే ననాటియున్న యంబలముఁ బెఱుకుటయు నతండు ప్రాణములు విడిచె.

అంతట దుఃఖింపుచు నేనచటయుండిన కుండతో నీళ్ళునుగొని, మునికొడుకు చెప్పిన గురుతుప్రకారముగా తమకుమారుని రాకకై గాచియున్న వృద్ధుల నతని తల్లిదండ్రులంజూచి, దృష్టిలేనివారును, దప్పిచే తాపమొందుచున్నవారును నైన పక్షులు విఱిగిపడియున్న పక్షులుం బోలె గనుపట్టుచుండెడి యామునిదంపతులఁ జేర నరిగితి. నాడడుగు చప్పుడువిని తమ కుమారుఁడే వచ్చెనని తలంచి యందు వృద్ధముని ''కుమారా! సమీపముననేగదా? నదియున్నది. యచట కరిగి జలంబులు దెచ్చుట కింత తడవైనదా? ఏల నీవాలస్యముఁ జేసినాఁడవు. అయ్యో! యరణ్యమునఁబోయి యొంటరివాఁడ నీయర్ధరాత్ర కాలమున నివ్విధమున మసల దగునా? నేనును నీతల్లియు నీవు తడయుటకు కారణ మెరుంగక, ఎటులబోయినాఁడ వెమోనని మిక్కిలి దిగులొంది యుందుమంటిమి సుమీ! దేవుఁడు సుఖముగా నిన్ను మాయొద్దకు చేర్చెను. ఇప్పటికి మాకు ధైర్యమును సంతోషమును గలిగినది'' యని పలికిన మారు పలుకుటకు నోరురాక మేను తత్తరించుచు మూఁగవానివలె నిలచితి. అపుడా తపోధనుండు నేను తమ పుత్రుండనే యని తలంపున ''తనయా! పలుకకుండెద వేల? నేను నీకు మంచిబుద్ధి మాటలు చెప్పినాఁడను గాన నీవిప్పు డలుక చేతగాదు. దీనికి నీవు మనంబున నొప మొందినాఁడవా? వల దుగాని నాలుకవడఁబుకొనిపోయి పలుకలేకయున్న నీతల్లి శీఘ్రముగా నీలుత త్రాగి కప్పి చన్నిళ్ళు పోయు''మనెనో వారికి తమ తనయుని ప్రైఁగల యనురాగ విశేషము నెఱింగినవాఁడనై తద్వృత్తాంతము నెఱింగించు

టకు పూర్వము ఋషిపుత్రుండు కఱపిన చందమున జలములు ద్రాగనిచ్చి, మహా ప్రయాసతో మనము నొక్కింత ధైర్యమును పాదుకొలిపి యతిశయించిన దుఃఖముతో, భయముచే మైచెదరగా "ఓ పుణ్యాత్ములారా! నేను మీ తనయుండను గాను, మహాపాపకర్ముఁడను. అయోధ్యను పాలించు దశరథుండనెడి పేరుగలవాఁడను లోకముననే క్రూరుఁడను, పాతకుండును జేయుటకు సాహసింపజాలని ఘోరకృత్యము నొనరించి తగుదునని ధైర్యముతో మీయొద్దకు మదీయకృత దుష్కృత్యమును దెలుపుటకై వచ్చినాఁడ. పలుకుట నోరాడకున్నది.

ఏమనగా, నేటిరాత్రి నేను నది చెంత డాగియుండి యేటిలో నీటికై వచ్చి త్రాగుచుండు మృగములను నీరుగ్రోలు చప్పుడునుబట్టి శరప్రయోగము గావించి చంపుచుంటిని. ఆసమయమున మీకుమారుండు జలముకై యరుదెంచెను దట్టమైన చీకటి గ్రమ్మి యుండుటచే యతని రాకను నేనెఱుంగజాలనైతి. అప్పుణ్యాధనుండు ఘటమును నదీ జలములలో ముంచుటయు తద్గుభగుభ ధ్వానమును విని కుంజరము నీరుగ్రోలుచున్నదని భావించి వింట బాణము సంధించి యేసినాఁడను హరిహరీ! ఇంక నేనేమని పలుకుదును? ఆశరము దాకుటయు మీ కుమారుండు నేలఁగూలి ప్రాణములు విడిచె" నని చెప్పితి. నానోట క్రూరమైన యామాట వెడలగానే "హా! కుమారా! హా! ప్రియనందనా" యని యడలి యావృద్ధు లిరువురును ప్రాణములు లేని బొందులవలె మూర్ఛిల్లి నేల వ్రాలిరి. అంతట భయశోక విహ్వలాత్ముఁడనై యుపచరించి మహాప్రయాసతో యెట్టకేలకు నేను తేర్చుటయు వారలు తెలివొంది, మేరలేని దుఃఖమున వారు కడుదీనములైన తమ ముఖములను నావంకకుఁ ద్రిప్పి తలయెత్తి నోళ్లు తెఱచుచు, బెదవులు దడుపుచు డగ్గుత్తికలు పెట్టుచు, నెలుంగులు రాల్పడగా నన్నుఁగూర్చి "ఓ యయ్యా! ఇంతటి ఘోరకృత్యము నెవ్వరైనం జేయుదురా? మాకుమారుం డేయపరాధ మొనర్చెను. సకలధర్మముల నెఱింగిన రాజవై యుండియు తపసులమైయడవుల లోనుండి కాలము గడపెడి వారమగు మాబోంట్ల నిట్లు వెతల పాలొనరించుట యుక్తమగునా? అయ్యో మేము చీకులము అందులము. ఆధారమని నమ్మి పట్టియున్న మాచేతికఱ్ఱను పడఁగొట్టినాఁడవు. న్యాయమా? ఇంక మేమెచటికి బోవుదుము? మాకు దిక్కెయ్యది? నీకు పుణ్యముగలుగ నాశీర్వదించెదముగాని మాయందు కనికరించి యేబాణముచే మా పుత్రునిఁ గూల వేసినాఁడవో దానివలననే మమ్మును వధించి మా

దుఃఖమును జల్లార్చుము. నీబాణాహతిం గూలిన మా ముద్దుపట్టి ప్రాణములు విడుచునపుడు తల్లిదండ్రులమైన మమ్ముఁ దలంచి యేమిచెప్పెనో, ఎటుల నడలెనో యతనిమాటలం జెప్పుము. మాతృపితృభక్తిగలవాఁడును, నిత్యధర్మాచార నిష్ఠాపరుండును, సకల సద్గుణ గణగరిష్ఠుండును తపశ్శీలుండును, పుణ్యప్రియుండును పరమ శాంతుండునునైన యమ్మహాభాగున కిటువంటిగతి సంభవించెనుగదా! ఇటువంటి చావు జచ్చుట కా పరమ యోగ్యుం డర్హుండగునా? ఇతని కీ ఘోర మరణమేల కలిగెను? ఇంక మేము దీనికై యేమని దుఃఖింపుదుము? ఆహా! దైవ మీ తీరున సంకల్పించెగదా! ఎప్పటికైనను లోకమున జనించినవాఁడు చావవలసియే యుండును.

చచ్చినవానికై వగచియుం బ్రయోజనములేదు కాని, అయిన? ఆ చావునకు మఱియొకచొప్పు గలుగకుండెనా? కటా! యతి తుండైన వానికి ఘోరసాయక ఘుతచే చావవలసినట్లు లిఖించిన విధి చెయిదిని గురించి మేమి దుఃఖింపవలసి యున్నది. ఇది యన్యాయము గాదా?" యని చెప్పుచు పనవిపనవి యతని గుణములు వర్ణింపుచు శోకించుచుండి వారిలో మృతకుమారుని తండ్రి నన్ను నుద్దేశించి "ఓయి దశరథుఁడా! వానప్రస్థులం జంపినవో దేవేంద్రు నంతటివాడైనను తత్క్షణమే నాశంబగును. ఇంక నీవంటి రాజగువాఁ డెంతటివాఁడు? ఒక లెక్కయగునా? నీ వెంతటివాడవై యున్నను నీవు చేసిన కార్యమునకు ఫలముగా నీశిరము వేయిప్రక్కలై యుండునుగాని తప్పినది ఏలనఁగా నీవు తెలియక ఈ మహాపరాధముం జేసినట్లు పలుకుచున్నావు. దీనికై విచార భయము లతిశయింపగా పశ్చాత్తాపముఁజెంది క్షమింపఁవేడుచున్నాఁడవు కావున యీదుష్కృత్యముచే గలిగెడి ఫలము నీకు గలుగదయ్యె. ఇంక నీతోడ నేమిజెప్పియుం బ్రయోజనములేదు. సర్వమును భగవత్సంకల్ప ప్రకారము జరుగుచుండును. కాని, ఓయి దశరథుఁడా! మాకొక యుపకార మొనరించి పొమ్ము. ఏమనగా, నీ యంబకముచే మా పుత్రుండెచ్చట నేలఁ గూలియున్నాఁడో యచ్చోటికి త్వరితముగా నంధులమైన మమ్ము దోడ్కొని చని విడువుము, ఇదియ మేము కోరునది" యని పలికిరి. ఆమునిదంపతులిట్లు వేడుకొనుటయు, వారి దుఃఖముఁజూచి మిక్కిలి పరితాపమును బొంది వారి నిరువురం దోడుకొని మునికుమారుని మృత కళేబరము నొద్దకుఁబోయి విడిచి, "పుణ్యాత్ములారా! మృతుండైన మీకుమారుండు వీఁడే, మీముందట భూమిపైఁ

బడియున్నాఁడు చూడుఁ"డని చెప్పితి. అంతట వారు చేతులతో తడవి కొడుకు తనువుఁ గనుంగొని విషాదఁబడి మూర్ఛిల్లి యుల్లంబెఱియగా "హా! యజ్ఞదత్తా! ప్రియనందనా!" యని యెలుంగెత్తి పేర్కొని యేడ్చుచు నిట్లనియె.

"నాయనా! అయ్యో! ఇది యేమి? ఎన్నిమారులు దగ్గఱఁజేరి పిలుచుచుండినను బలుకవైతివి. మాకు ప్రాణము నీవకదా! తనయా! అంధులమైన ముసళ్ళను మమ్ము దిక్కులేనివారిం జేసి శరీరము విడిచినాఁడవే? ఇట్టి స్థితియందున్న నీతనువుం జూచినంతట తొలంగిపోవక నా మేనజీవము లింకను నిలిచియున్నవి. ఇది యాశ్చర్యముకాదా? హా! మా ముద్దుపట్టి కన్నులులేని మాకాధారమవై యుండిన వానిని నిన్ని రాజు నిష్కారణముగా జంపనేమిటికి? నీ వతనికిఁ జేసిన యపకారమెయ్యది? దైవమునకు మే మింతమాత్ర మాధారముఁ గలిగియుండు సముచితము సమ్మతము గాకుండెను. కాబోలు తండ్రీ! నీసద్గుణములును, వినయ వివేకములును, సదాచార సంపదయును, మాయందుగల భక్తిశ్రద్ధలును, మే మెట్లు మఱచి యుండగలము? ఇంకపై మాగతి యెట్లు కావలయును? బాలకా! నీమేన బాణమునాటిన దెచ్చోట" యని పలుకుచు కుమారుని శరీరముఁ దడవి రక్తము గాఱుచున్న బాణక్షతము నామె యెఱింగి "అయ్యయ్యో! హరిహరీ ఇంతటి గాయముతగిలిన నీ వెట్లుల జీవింతువు? నాప్రాణము లింక నిలువవు. చచ్చితి చచ్చితి" నని మరల మూర్ఛిల్లి యొఱిగి కొంత తడవు చేష్టలు దక్కిపడియుండి విధివశమునఁ దెలివినొంది యేడ్చుచుండె.

తత్సమయమున నాతపోధనుండును గొడుకు గుణములం బేర్కొని వర్ణించుచు మహత్తర శోకసాగర మగ్నుండై పలవించి పలవించి యక్కుమారు నుద్దేశించి "తనయా! నీవు పుణ్యశీలుండ వగుటఁ జేసి, వేదవేదాంగ పారగులు, నశ్వమేధాది సమస్తాధ్వర కర్తలును, నానా ధర్మకర్మ నిరతులు నైన యుత్తములకే లోకము గలుగునో యట్టి యుత్తమోత్తమ లోకము నీకుఁ గలుగునుగాక" యని పలికి విధివిహితాగ్ని సంస్కార తిలోదక దానము నొనరించుటయు, నయ్యజ్ఞదత్తుం డొక దివ్య విమానరూఢుండై యంబరమున దివ్యదేహప్రభ లతిశయింపఁగాఁ బొలిచి తలిదండ్రులఁ బేర్కొని యుచ్చైస్స్వనమున "ఓ తల్లిదండ్రులారా! మీకు పరిచర్య జేయుటంజేసి నాకు బుణ్యలోకము గలిగె. మీరింక నన్నుఁ దలంచి వగలం బొగలవలదు. కానుండునది

యవశ్యంబగునుగాని కాక మానదు. ఎట్టుల జరుగవలసి యుండెనో యట్టుల జరిగినది ఇది భగవత్సంకల్పముగాని యొండుగాదు. ఈ రాజువలన దోషములేదు. మీరీతనిఁ గరుణింపుఁ"డని చెప్పి దివమునకుఁ బోయెను.

అంతట సమ్మునీశ్వరుండు నదియున్న దిక్కు మొగంబై నన్నృ నుద్దేశించి "ఓయినృపాలా! మా దేహమున నింక ప్రాణములు నిలువవు. మా పుత్రుండు పోయినమార్గమునం పోయెదము మాకింతటి పుత్రశోకముఁ దెచ్చి పెట్టినాఁడవు కావున నీవును పుత్రవియోగముచే దుఃఖితుఁడవై మృతినొందఁ గలవాఁడ"వని శాపంబొసంగి పత్నీ సమేతుండై ప్రాణములువిడిచె. నేనాతపస్సులకు సంస్కారముగావించి చింతాక్రాంతుడనై యయోధ్య కేతెంచితి ఓకౌసల్యా! తత్ఫలం బిపుడాసన్నంబైనది. ఇంక నేను జీవించుట దుర్లభము. ఎట్లంటివేని యంత్యకాల లక్షణములు పొడముచున్నవి. నేత్రదృష్టి సన్నగిల్లి చీకటులు గ్రమ్ముచున్నవి. యితరులు పలుకుమాటలు వినవచ్చుటలేదు. గుండెల దరుచున్నవి. దేహము విశదమగుచున్నది. కంఠస్వరము హీనమగుచున్నది. అప్పటప్పటికి జ్ఞానము లయమగుచున్నది. ప్రాణములు తిరుగుడు పడుచున్నవి. కావున నేను నిలువదనుట సత్యము, శ్రీరామచంద్రుని లీలాదరహాస వికాస శ్రీకర ముఖా రవిందముం జూచుటకు ప్రాప్తము గలుగదయ్యెగదా! ఏమి చేయఁగలను"? అని పలికి రఘుకులేశ్వరుం దలంచి యిట్లని దుఃఖింపఁ దొడంగెను.

* దశరథుఁడు పరలోక గతుండగుట. *

"హా! కులవర్ధనా! హా! కరుణాకరా! హా! ధర్మవిలోల! హా శ్రీకరా! విజయలక్ష్మీకరా! హా! రామరామా!"యని పేర్కొని యతిశయించిన వ్యాకులము చేవాపోయి తుదకు ప్రాణములువిడిచె. అతని మరణము నెఱుంగఁజాలక కౌసల్యాదేవి నిదురించుచున్నవాఁడని యెంచి పలుకరింపకను కను మొగచియుండె అంత ప్రభాతంబగుటయు వందిమాగధులును దాసదాసీ జనములును వాడుకపద్ధతినివచ్చి స్తోత్రపాఠములు గావించి సందడింపఁ దొడంగిరి. మంగళ తూర్యరవము లొసంగెను. అప్పటికిని దశరథుండు మేల్కొనకుండుటయు లర్హాకాంత లంతః పురమున కరుదెంచి యా మహీపాలుం డున్నతీరు నుపలక్షించి భయాశ్చర్యములు గలవారై డాయంజని యంటిచూచి యూర్పుల రసిగతప్రాణుం డగుట నిశ్చయించి మహా దుఃఖముతో మొగము లడచుకొనుచు రోద

చనము. కైకయుఁ బయి దిగులొంది కౌసల్యా సుమిత్రలు నిద్రదేఱి పతి యున్న చందముఁగాంచి "హా! రాజకుంజరా! హా నాథా!" యని యార్త నాదము మున్నుముట్ట నాక్రందనం బొనరింపఁ దొడంగిరి. అది యెఱింగి వ్యసనాక్రాంతయై కైకయు నచ్చోఁ గడదేంచుటయు కౌసల్యాదుల య్యవస్థఁగాంచి శోకింపఁ బ్రారంభింపగా రామమాత మీఁదఁబడి "ఓకైకా! నీ కోరిక సఫలంబయ్యె, శ్రీరామచంద్రు నడవులకు బనిచితివి. మగనిఁజంపి తివి. ఇంక నీకేమియుఁ గొఱతలేదు, కోరినట్లు సమస్త భోగములు ననుభవిం పుచు సంతోషమున నుండు"మని బలుకుచుండ, యామె వారి పలుకు లకు మాఱాడ వెఱచి తలవాంచి పశ్చాత్తాపయుంబడి విలపించుచుండె. నాసమ యమున కౌసల్య నిజవల్లభు నుద్దేశించి ఓ క్షితీతలేశ్వరా! మహా! సు కృతవంతుఁడవైన నీకిట్టి యవంటి మరణము గలిగెనుగదా! ఆహా! దైవ సంకల్పమున కేమనవచ్చును? నాముద్దుపట్టియైన శ్రీరామచంద్రుని బాసి దుఃఖ సముద్రంబున మునింగియున్న నేను, భవత్సేవ సేయుచునైన కొంత యూఱటఁ జెందవచ్చుఁగదా యని తలంచితిని. అదియును వ్యర్థ మయ్యెను. నేనేమి చేయుదును? అయ్యో! నేనెంతటి పాపాత్మురాలనో గాని నీపుత్రశోకంబు నెఱుంగఁజాలక కపట దుఃఖమును నాముందు కన బఱచుచున్న వాఁడవని తూలనాడితి రవికులశేఖరుండైన రామభద్రు నెడబాసిన దుఃఖము చాలక నిన్ను సయితము కోలుపడితిని వనమున కరిగిన రామచంద్రుండు పితృవాక్య పరిపాలనముఁ జేసినవాఁడనెడి కీర్తి నార్జించెను. నీవన్ననో, భార్యకు చెప్పిన పలుకులు దప్పక వరంబు నొ సంగినావనిన మాట రక్షించుకొనిన సత్యసంధుండవనెడి కీర్తినొందిన వాఁ డవు, ఇపుడు నేను జెందిన ఫలమెయ్యది! వివేకహీననై యనుచిత వా క్యంబులు పలికిన నీ మనంబును నొప్పించుటచే వాడమిన పాపము నొడి గట్టుకొనవలసిన దానినైతి, ఇంక మాకు గతియెయ్యది?" బహుప్ర కారంబుల శోకించుచుండు సుమిత్రాదులు నేడ్చుచుండిరి. అంతట పశ్చాత్తనువిని వసిష్ఠ వామదేవ ప్రభృతులైన పురోహితులును, సుమం త్రాది మంత్రులును, తక్కుంగల గొప్పవారలును వేగిరపాటు గదుర, జనుదెంచి చూచి యా నృపాలుని మరణంబునకు మిక్కిలి దుఃఖించిరి. పిమ్మట గురుశ్రేష్ఠుండైన వసిష్ఠుండు కాలోచిత క్రియావిధానంబుఁజింతిం చి యంతఃపుర కాంతల నుపచార వాక్యంబులచే నూరార్చి దశరథుని దేహంబు చెడకుండునట్లు తైలపక్వంబు గావించి వస్త్రాభరణంబు లలం కరించి సింహాసనంబుపైఁ గూర్చుండబెట్టించి జయంత ప్రభృతులైన

మంత్రులంబిలిచి, ఈమహారాజున కగ్ని సంస్కారాది క్రియలు చేయు టకుగా గిరివ్రజ పురంబునకుఁ బోయియున్న భరతునిఁ దోడ్కొని శీఘ్రముగా రండు తగిన సన్నాహంబుతో త్వరిత గమనంబున నరుగుఁ" డని నియమించెను, వారును నమ్మహాత్ముని యానతిం బ్రయాణంబై చను చుండ వారింజూచి "భరతున కచ్చోట పితృ మరణవార్తఁ జెప్పవల" దని దిట్టము గావించెను.

అయోధ్యా పురంబువిడిచి మంత్రులు బహువేగముగా ప్రయాణముఁగావించి యేడవనాఁడు కేకయ రాజపురంబుఁజేరిరి. అంతకుమున్న సముద్ర మింకిపోయినట్లును, చంద్రబింబము భూమిపైఁ బడినట్లును కల గని యది దుస్స్వప్నంబుగా భావించి యేమి యడరుపుట్టునో యనెడి చింతగలవాఁడై భరతుండు తన స్వప్న వృత్తాంతము నచ్చోట మిత్రుల తో చెప్పుచుండెను.

—* భరతశత్రుఘ్ను లయోధ్యాపురంబునకు వచ్చుట. *—

ఆ సమయమునఁనే యయోధ్యనుండి పోయిన మంత్రు లతనియొద్ద కరిగి నమస్కరించి తమతెచ్చిన యుపాయనంబులు సమర్పించి "స్వామీ కులగురుండైన వసిష్ఠమహర్షి మిక్కిలి ముక్కఅయైన పని గలుగుటచే మిమ్ముదోడ్కొని రమ్మని పుత్తెంచి వచ్చినారము. క్షణమైనం దడ వుఁజేయక ప్రయాణంబై యయోధ్యకు రావలసిన" దని విన్నవించిరి. కారణంబు దెలుపక వారటుల బలుకుటచే భరతుండు కళవళమును బొం దియప్పుడ కేకయాధీశ్వరునియొద్ద కరిగి వృత్తాంతంబుఁజెప్పి యనుజ్ఞ కై కొని వీడ్కొని శత్రుఘ్ను ద్వితీయుండై రథంబెక్కి కదలి యేడవనాఁడ యోధ్యానగరంబునుజేరి తల్లియున్న యంతఃపురంబుఁ జొచ్చి వచ్చు చున్న, తనకుమారుని రాక నెఱింగి, కైక మిక్కిలి యుబ్బున నెదు రుగా చనుదెంచి పుత్రునాలింగనంబుఁ గావించెను.

భరతుండు తల్లికి నమస్కరించి కేకయావనీపతి పుత్తెంచినయన ర్ఘ రత్నాభరణాదు లామె కర్పించి యచ్చటివారి క్షేమము నెఱింగించి యామెనుగని "జననీ! ఈనగరంబు పూర్వమువలెగాక కళాహీనమై వీధు లు పాడుపడినట్లు చూపట్టుచున్నవి. నగరులు సౌస్యమందిరముల చంద ముగా తోఁచెడివి సంతోష నిదానంబులుగాని వినోదంబులుగాని గాన రాకున్నవి. నామనంబున కేదియు విపరీతముగా దోఁచుచున్నది. హృద యంబు కలంగుచున్నది. ఇట్లుండుట కేమి కారణము? సర్వవిధంబుల నందఱును క్షేమముగ నున్నారుగదా! ఎపర్యాసము లెవ్వియుం గలు

నపృగజా! ఉపరికార మలంకార రహితమై యుండుటేలనో త్వరితముగాఁ జెప్పి నాకలంకఁ నివారింపు" మని యడిగెను.

కుమారుని దీర్ఘద్వేషముగాఁ జూచుటయు, కైక యతనిఁ గాంచి "పుత్రకా! ఇచ్చోట నొక విశేషము జరిగినది. ఏమనఁగా, మీతండ్రి రామచంద్రునకుఁ బట్టంబుగట్టఁ బ్రయత్నించెను. అది నేనెఱింగి, తత్పూర్వము మీజనకుఁడు నాకొసంగినట్టుల వాగ్దానముఁ జేసియుండిన రెండువరములునుం గోరి, ఒకటి రామునికిఁ జేయఁదలంచిన పట్టాభిషేకంబు నీకుఁ జేయుటయను రెండవది రాముఁడు పదునాలుగేండ్లు వనవాసము జేయుటకును, నడిగి వైకొంటిని. సంతోషముతో నాతలంపు నెఱింగి తండ్రివాక్యములు సత్యము జేయుటకై రామచంద్రుండు సీతాలక్ష్మణ సహితుండై యరణ్యంబున కేగెను అతం డరిగిన పిమ్మట పుత్రవియోగ దుఃఖమున సహింపనోపక నీజనకుండు మృతినొందెను. తనయా! నీక్షేమార్థముగా పాటుపడి నేను నిష్ఠురములపాలై యెట్లో కార్యంబు సాధించినాను. ఇంక నీకెవ్వడును నడ్డుపడువారు లేరు సంతోషముతో పట్టాభిషిక్తుండవై రాజ్యభోగంబుల ననుభవింపుము, ఇచ్చటగల విశేషం బిదియ" యని తానొనర్చిన మహాత్కార్యంబును నెఱింగించెను.

రెండవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

మూడవ ప్రకరణము.

భరతశత్రుఘ్నులు రామచంద్రుండు వనంబున కరుగుట విని దుఃఖించుట.

తల్లియైన కేకయరాజాత్మజ పలుకులు బలుకఁగానే, రామచంద్రునియం దత్యంతమైన భక్తియుం బ్రియంబునుం గలిగియుండెడివాఁడైన భరతునకుఁ గలిగిన వ్యసనం బింతయని చెప్పశక్యముగాదు. అమ్మహాభాగుఁ డామాటలువిని తటాలున "హా! రాఘవేశ్వరా! సుగుణరత్నాకరా!" యని పేర్కొని పలుకుచు మూర్ఛాక్రాంతుఁడై యొరగెను, శత్రుఘ్నుండును తన యన్నవలెనే యయ్యెను. అయ్యో! పాపము కైక చిత్తంబెప్పుడు కలతనొంది, తానొనరించిన కార్యమునకు సంతోషించి తన కుమారుండును మెచ్చుగలండని సామె తలంచియుండెను. కాని యిప్పుడ

టులగాక విరోధముగా నేర్పడినది. రామచంద్రుం డరణ్యమునకుఁబోవుటను విని నంతట సంతోషించుటకు మాఱుగా, భరతుండు దుఃఖాక్రాంతుఁడై మూర్ఛిల్లుట. జూడగా కైకకు భయముగలిగెను. ధర్మశీలుండగు భరతుం డవ్విధంబున మూర్ఛనొంది కొంతవడికిఁ దెలిసి యత్యుగ్రముఁ కలవాఁడై కన్నులు నిప్పులు రాలుచుండగా కడునుగ్రముగా తల్లి వంకఁ జూచి "ఓపాపాత్మురాలా! పరమ పుణ్యలక్షణ పూర్ణుండును, సమస్త కల్యాణ గుణగణ శోభితుండును, నిష్కళంక మానసుండును. ధర్మస్వరూపుఁడునునైన రఘుకులనాయకుని నరణ్యమునకుఁ బొమ్మనుటకు నీనాలుక యెట్లాడినది? నిరుపమాన సుకుమార సుందర శరీరుండును సకలజన వంద్యుఁడునైన నిశ్చింత నెల్లభోగములు ననుభవించుచుండఁదగిన యాపురుషోత్తముఁ డడవులలో భార్యయు ననుజుండు నందన వెంట దిరుగగా కష్టము లొందుచుండుట కష్టుండగునని నీబుద్ధికిఁ దోచెనా! ఆహా! నీవివేకంబునుగూర్చి యేమనదగును? మహాపరాధం బొనరించిన క్రూరమతివి గదా? అయ్యో! ఓ ఘోరరాక్షసీ! ఎంతపనిఁ జేసితివి? హరిహరీ! ఇటువంటి యకృత్యము మఱియొకటికలదా! మాయన్నయైన రామచంద్రుండు భార్యతోడను, తమ్మునితోడనుం గూడి జటా వల్కలములు ధరించి యడవులలో మునులం జేరి యిడుమలు గుడుచుచుండగా, నే నిచ్చోట రాజ్యభారము వహించి సంతోషముతో భోగము లనుభవించుటకు సమ్మతింపుదునని తలంచితివా? నీ కెట్టుల తోచినది? ఈదుర్బుద్ధి యెట్లు కలిగినది? ఇటువంటి ఘోరకృత్యముఁ జేయుటకు నీవుగాక మఱియెవ్వరైన తెగింపుదురా? పాపచిత్తవైన నీగర్భంబునఁ బుట్టినందుచే యాపాపము నన్నునుం బొందినది, ఇట్లు నీవు చేసినంతట శ్రీరామచంద్రుని ముఖంబును నేనెట్లు చూడఁగలను? ఆ రాజశేఖరుండు నన్నుఁ గని యేమని తలచును? నేను రామభక్తుండ నగుట నెఱింగియుండియు నిట్టి యక్రమకృత్యముఁ జేయఁజెల్లునా! ఓకైకా! అకటా! భవత్కృత్యమువలన రాఘవేశ్వరుని మనంబెంత నొచ్చినదో కదా దీనిక సుమిత్రా నందనుండు నాపై నెంతకోపమును జెందునో, తెలిసినది కాదు. నీనిమిత్తమున నిన్నివిధముల చేటులు పుట్టినవి. నివు కేకేయ రాజునకుఁ గూతురవై యెటుల జన్మించితివో గాని యాలోచింపగా. యతనికి బుట్టఁదగిన దానవు కావు. నిజము కేకయరాజ బీజమునకే జన్మించి యుండినచో నీ కిటువంటి క్రూరగుణము గలుగఁబోదు. భవత్స్వభావము జూడగా రాక్షసులకు బుట్టవలసిన దానవని చెప్పదగును. యేలనో మనుష్యరూప

మునఁ బుట్టితివి. నీయందు దైత్యగుణములు గలవు. లేదేని యంతటి యకార్యముం జేయఁదలంపుఁగొన నొల్లవు. నీవలననే మీతండ్రి మరణమునకు కాల మేర్పడినది. పాపజాతివియు, పతి హంత్రివియునగు నీతోడ మాటలాడ కూడ"దని పలుకుచుండ, శత్రుఘ్నుండునుం దెలివి నొంది కైక చేసిన దోషమున కాగ్రహము నొందియుండెను.

ఆసమయమున నిన్ని యుపద్రవములు గలుగుటకును నిమిత్తమైన దుష్టురాలు మందరవాకిటనుండి భరతుని ప్రసంగమును వినుచుండెను. దాని దుర్మంత్రమువలన సర్వ కష్టములును తటస్థించుట నెఱింగియున్న యచ్చోటపరిచారకజను లామాయలాడి యపుడు పొంచుండి వినుచుం డుటంగాంచి దానికిఁ దగిన దండనఁ జేయింపఁ దలంచి శత్రుఘ్నునియొద్ద కరిగి జరిగిన విషయంబంతయుం జెప్పి "స్వామీ! ఇదిగో పరమ దుష్టశీల ఈమంధర మూలముననే యిన్ని చెడుగులును సంభవించినవి. ఇదియే యంతటికిని కారణమైనది. తానొనరించిన కపటతంత్రము ఫలించు టకు సంతసించి ఇపుడు జరుగుచున్న ప్రసంగమును వినుచు, యేఁబల జరుగునో చూడవలయుననెడి యుద్దేశముతో వాకిట నిలిచియున్న"దని వక్కాణించిరి.

ఆమాటలు విని శత్రుఘ్నుండు దానిం జూచి యత్యంత కోపావిష్టుండై పండ్లు పటపటంగొఱుకుచు, తటాలున లేచి యద్దురాత్మురాలిని పడఁ దన్ని కడ కాళ్ళుగట్టి గిరగిరఁ ద్రిప్పి నేలమోది చంపి, ఇనుమడించిన కోపముతో కాలాగ్నిరుద్రాకారుండై వరనుండి ఖడ్గంబు దూసిపట్టుకొని జళిపించి "యటు తొలంగుడు, పాపచిత్తమైన యీకైక శిరముద్రుంచెద"నని వచ్చుచున్న యామె భయమునొంది గడగడ వడంకుచుండ పరిచారికలు దిగులొంది పఱచి కౌసల్యాదేవి మఱుఁగుజొచ్చిరి.

అపుడు భరతుండు తమ్ముని యుగ్రమునుజూచి, "శత్రుఘ్నా! తమ్ముఁడా! వేగిరపడకు శాంతింపుము. మన మీపాపజాతిం జంపినమెడల మాతృహంతకుల మని యెంచి రాఘవేశ్వరుండు మనమొగములు జూడనొల్లఁడు. దీననయ్యెడి దేమిగలదు? ఈకైక తా నొనరించిన పాపమున తానే పోవునుగాక" యని వారించి యనుజసహితుండై కౌసల్యాదేవి పాదములపైఁబడి మ్రొక్కి మించిన దుఃఖమున రోదనముఁ గావించెను.

—* కౌసల్య భరతునితో నిష్ఠురముగాఁ బలుకుట. *—

"భరతా! కైకజా! నీతల్లి పతిని వేధించి నీకు పట్టంబుఁ గట్టుట



కను రామచంద్రుని నరణ్యమునకు బంపుటకును వరము వేడి తన పట్టిన పట్టువీడక కార్యమును సాధించెను. రాముఁ డడవుల కరుగుటయు తద్వియోగమున దుఃఖితాత్ముఁడై మహీనాథుండు ప్రాణములువిడిచె. ఇంక నీవు నిర్భయముగా నెమ్మదిని రాజ్యాభిషిక్తుండవై భోగము లనుభవింపుము. నీక్షేమమునకై నీతల్లిపాటుపడి కృతార్థురాలగుటం దలంచి యామెను సంతుష్టిని గలిగింపు"మని పలికెను.

నిరపరాధుఁడైన భరతుండు కర్ణకఠోరములుగా కౌసల్యాదేవి పలికిన యాపలుకులువిని మహా దుఃఖమునుఁజెంది కన్నుల శోకబాష్పములు తొలంగుచుండగా దీనవదనుండై "జననీ! ఈవిషయమున నా యందు లేశమైన దప్పులుగలుగదు. ఇందొక్కటియును నే నెఱింగి యున్నవాఁడను కాను. మా యన్నయైన రఘుకులనాథుని పితృసమునిగా భావించి యతని నెంతయు భక్తితో సేవించువాఁడను. నేనా మహాత్మునకు ద్రోహమును కలలో నయిత నెంచువాఁడనుగాను మదీయ చిత్తవృత్తి యా రామచంద్రుం డెఱుంగును. నేనుకైకచేసిన దుష్కార్యమునకు సంతృప్తిఁ బొందినట్టును, రాజ్యాభిషిక్తుండనై పుడమి నేలఁదలంచితిననియు నెంచి నీవిట్లుల బలికెదవని నే నెఱుంగుదును. సందర్భమును బట్టి యటుల తోఁచినను, నాకీ విషయమున నెట్టి సంబంధమును లేదు. ఈ జరిగినవానిలో నేవిషయంబైనను నే నెఱింగియుండుదునేని, లోకస్తుతుఁడైన రామచంద్రున కపకారము నెంచియుంటినేని, యమ్మహాత్మునరణ్యమునకు పనిచి రాజ్యపాలనముఁ జేయుట కానఁజేసి యుండినవాఁడనేని వినుము. లోకమున, బ్రాహ్మణునిఁ జంపినవాఁడును గురుపత్నిం గలసినవాఁడును, సురాపానం బొనరించినవాఁడును బంగారు దొంగిలినవాఁడును యుద్ధమున శత్రువులకు వెన్నిచ్చి యోడి పరుగెత్తినవాఁడును, నెట్టి దుర్గతికిఁ బోవుదురో, యాపాపఫలము ననుభవింపగలవాఁడును, సూర్యచంద్రగ్రహ తారకములును భూమ్యాకాశములును సాక్షిగా నాయందు తప్పులు గలుగదు. తల్లీ! నాయందు కృపాదృష్టులఁ బరగఁజేయుము నీపాదములాన నేనేమియు నెఱుంగ"నని గద్గద స్వరమునఁ బలుకుచున్న యవసరమున "ఓయమ్మా, కౌసల్యా! ఇతనియం దపరాధములేదు. నిష్కల్మచిత్తుండు. రామభక్తుడైన యీభరతుని వాక్యములు సత్యము"లని యాకాశవాణి పలికినమాటలు వినవచ్చెను. అంతట కౌసల్యా సుమిత్ర లక్కుమారునియందు తమకు బొడమియున్న దురభిప్రాయము విడిచి పుత్రవాత్సల్యంబున కౌగలించి రోదనము గా

వింపఁ దొడంగెను. అపు డంతఃపురమున సంకులాక్రందన ధ్వను లతిశ యించుటయు, వసిష్టు డరుదెంచి శాంతవచనముల నూరార్చి దుఃఖము నివారించి దశరథుని దేహముకొద్దకుఁ దోడ్కొనిపోయెను.

భరతశత్రుఘ్నులు తండ్రి కళేబరముంగాంచి శోకాతిరేకమున మూర్ఛిల్లిభూమిపైఁ గొరిగికొంతవడికి తెలివిఁగొందిరంత భరతుండు మెలుం గ త్తి "ఓతండ్రీ! దశరథేశ్వరా! పుణ్యావర్తనా! రాజకుల శిఖామణీ! భవన్నందనులమైన మేమరుదెంచి వేడుచుండ కన్నులువిచ్చి మావంక చూడఁడ వేల? మన్నింపవేల? కేకయావనీనాథుఁడు నీకై పుత్తెంచినబహు మతులివె యున్నవి వీని నంగీకరింపుము నాతోడ సంభాషింపుము కైక కడుపున బుట్టినవాఁడగుటచే భాషింప నర్హుండనుగానని యెంచినాఁడ వా? ఇదే కన్నులువిచ్చి దుఃఖముచే నేలఁబడి పొరలుచు, శోకించుచుం డెడి శత్రుఘ్నునిం జూడుము. ధూళి ధూసరి తాంగుఁడైన యతని నాలిం గన మొనరించి యాదరించి వ్యసనము నివారింపుము, మేము రాము నకు ద్రోహముఁజేసిన పాపాత్ములము కాము అనాదరణీయుల మగుట కేమి కారణము?" అని పలుకుచు పనవిపనవి హాహా కారము లొసంగ రోదనముఁ గావింపఁ దొడంగెను.

వసిష్ఠుం డపు డతనికి తగినభంగిని బోధించి శోకము నివారించి "భరతా! నీవు బుద్ధిమంతుఁడవై యుండియు, పామరుని చందమున వ్య సనమునొందుట పాడిగాదు, శాస్త్ర క్రమమున నీవింక తండ్రి కగ్ని సం స్కారాది క్రియలు గావించుటఁ గడంగు" మని చెప్పెను. భరతుం డమ్మహాత్ముని యాజ్ఞానుసారముగా జరిగించుఁవాఁడై సకల రాజులను రప్పించి వసిష్ఠుఁ బురస్కరించుకొని దశరథుని కళేబరము నలంకరించి సువర్ణ విమానమునఁ బెట్టుకొనిపోయి కౌసల్యాదులు వెంట వచ్చుచుం డగా ప్రేతభూమిం జేరి చితిపై నిడి విక్రమంబున నగ్నిసంస్కారమును గా వించి వేదోక్తమార్గమున తిలోదక దానముఁ జేసి మందిరమున కరు దెంచి జరుగవలసిన కృత్యములు నిర్వర్తించి వసిష్ఠాదుల యాశీర్వాదం బులుపొంది కృతకృత్యుండయ్యె. అంతట వసిష్ఠుండు సకల రాజన్యమం త్రి పురోహిత పౌరజన సమక్షమున భరతునిజూచి "లక్ష్మణాగ్రజా! రాజ్యమరాజకమైయున్నది. కావుననీవింక పట్టాభిషిక్తుండవై ప్రజాపాల నముఁజేయుట కర్తవ్యము, సందేహింపక రాజ్య పట్టంబు గట్టుకొను" మని పలుకుటయు, యా మాటలు శూల ప్రాయములై తోఁచుటయు, మనంబోర్వక మునివరునిగాంచి స్వామీ! సామాన్యులు పలికెడి చం

దమున మా కులధర్మము నెఱింగియు నెఱుంగనట్లు పలుకుచున్నాఁడవు. ఇటువంటి పలుకులు మీరు పలుకవచ్చునా? నేనీమాటలు వినజాల ఇటువంటి కోరిక నా మనమునఁ గలదని మీరు తలపకుఁడు. కైక కడు కొడుకనై పుట్టుట తప్ప నాయందు మఱి యేతప్పునులేదు. కల నిని వచింపకుఁడు. మహాత్మా! జగదేక పుణ్యమూర్తియైన యీ రామచంద్రుని కు దక్క రాజ్యాధిపత్యమునకు మరియొకఁ డర్హుఁడగునే? నేను ప్రయాణంబై చని వెదకి కనుఁగొని పావన గుణాభిరాముఁడైన రాఘువేశ్వరుని ప్రార్థించి తోడ్తెచ్చి సింహాసనాసీనుం జేసి యభిషిక్తునిఁ గావించెదను. నా ప్రార్థన నంగీకరించి రఘూత్తముఁడు రాఁడయ్యేనేని, నేనును మా యన్నవలె తపోవేషముఁ దాల్చి యన్న పాదపద్మములు సేవించుచు వనముననే యుండెద. సత్యమైన నానిశ్చయం బిదియ'' యని దృఢము గాఁ బలికెను.

భరతుని నిష్కళంక భావము నెఱింగి యతని ధర్మయుక్తములైన మాటలువిని సభాసదులు శిరఃకంపంబొనరించి రామచంద్రుని యందత నికిఁ గల భక్తిగౌరవముల నెంతయుం గొనియాడుచుండిరి. అంతట

—* భరతుండు రాముని దోడ్కొని వచ్చుటకై పోవచ్చుట. *—

కైకేయీ నందనుండు నిజ ప్రమాణ వృత్తాంతమును చాటించి సన్నాహంబుఁ జేయించి ముగ్గురు తల్లులును, రాజులును, మంత్రులును, పురోహితులును, వసిష్ఠమునీంద్రుండును, తమ్ముఁడైన శత్రుఘ్నుఁడును వెంట వచ్చుచుండగా సైన్యయుతుండై ప్రయాణంబై పురమువిడిచి చని గంగా తీరముఁజేరి యచ్చోట విడిసెను. సేనలతో భరతుండువచ్చి యట విడిసి యున్న వృత్తాంతమును గుహుఁడు చారులవలన నెఱింగివచ్చి కనుం గొని మహాగ్రహమునుజెంది తనలో ''ఔరా! ఎంతటి యక్రమము? ఎంతటి క్రూరచిత్తుం డనవలయును? ఈదుష్టుండు తన తల్లి చేసిన యకృత్యము నెరవేరుటయు రాజ్యములభించుటతో తృప్తినొందక మత్సరము వహించి! రాజపరమేశ్వరుండైన రామచంద్రుని హింసించుటకై యమ్మహాత్ముం డరణ్యముల నుండుటకు నయితము సహింపక సైన్యముతో యతనిమీఁదికెత్తి వచ్చుచున్నాఁడు. ఇటువంటి పాపశీలుండు గలఁడా? కానిమ్ము. నేనితని గర్వమడంచి మరలించి రామచంద్రునకు గలుగఁ బోయెడి సంకటమును నివారించెదఁగాక'' యని నిశ్చయించి భరతుని సైన్యమును గంగానదిని దాటింప వలదనియు నోడలనుగట్టి యుంచుఁ డనియు నోడ నడపువారలకు కట్టుదిట్టముఁ జేసి తన బలముల నాయత్త

మహారోషించుకొని కోపించి మహోగ్రహచిత్తుండై భరతునియొద్ద కరిగి యతనితో నిట్లనియె.

కైకేయీనందనా! ఇంతవంటి దుష్కార్యమునకుఁ గడంగుట నీకు తగునా? అయ్యయ్యో! పాపము! నీతల్లి చేసిన ద్రోహమునకు గుఱియై తండ్రి పలుకులు సత్యముఁ జేయఁదలంచి తమ్ముఁడును భార్యయుఁగూడి సకల భోగములను విడనాడి మునివేషములు ధరించి యరణ్యవాసముఁ జేయువాఁడై పోయిన ధర్మవర్తనుండగు రాఘవేశ్వరు నంతటనైన విడువనొల్లక యతనిఁబట్టి వధింపఁనెంచి సైన్యయుక్తుండవై పోవుచున్నాఁడవు. న్యాయమని నీబుద్ధికిఁ దోఁచెనా? ఆ రాజకులగురుని నీకు గావించిన యపకృతి యేది? నిష్కారణముగా పతనియం దింత మత్సరము వహించుట యాశ్చర్యముగా గనుపట్టుచున్నది. ఏమి చేయదలంచితివి? ఆ క్రూరాత్మురాలైన కైక గర్భమునఁ బుట్టినవాఁడవుగాన, తద్గుణములు నీకునుం గలిగియుండును. తప్పిపోవునా? ఎంతటి గొప్పసైన్యముతో నుండినను రామభక్తుండనైన నేనచటనుండి యొక యడుగైనను దాఁటిపో విడువనని యెఱింగికొనుము. ఈగుహుం డంతటి దుర్బలుండుగాఁడు సుమా! మదీయ ఘోర నారాచ పరంపరలచే నీసేనల నుఱుమాడి నెత్తురు వెల్లువలు పాఱునట్టుల గావింపక విడునను. ఇటనుండి నీ వేఱు దాఁటిపోవఁ దలంచినచో జయించి యుద్ధమున నన్ను వధించి కానిపోఁజాలవు. అట్టుల చేయఁగలిగినచో కావించి చనుము. సాధ్యము కాదని తోఁచిన దురుద్దేశమును మాని యయోధ్యకు మఱలిపొ"మ్మని రోష తామ్రాక్షుండై కోపసమగ్రుండై పలికెను.

గుహుఁడు చెప్పిన మాటలు విని భరతుం డలుకమాని సస్మితాస్యుఁడై "కిరాతవల్లభా! నేను కైకసుతుండనైనను, ద్రోహబుద్ధిఁగలవాఁడనుగాను. రామున కెపుడును నెట్టికీడును దలంచి యెఱుంగను. నే నమ్మహాత్ముల గురు సదృశునిగా నెంచి సేవించువాడను. ఇపుడు నేనరుగుట రామచంద్రున కపకృతిఁ జేయుటకాదు. వెదకి కనుఁగొని ప్రార్థించి తోడ్కొనివచ్చి పట్టాభిషిక్తునిం జేయుటకై నిశ్చయించి పోవుచున్నాను. ఇది సత్యము నాయందు నీకు గలిగిన దురభిప్రాయము వీడి త్వరితముగా సైన్యమును దాఁటింపు"మని చెప్పిన గుహుండు సంతోషచిత్తుండై దశరథకుమారా! నీతలంపు నెఱుంగలేక నాలోన నన్యథా భావించినాఁడను. నాయపరాధము క్షమింపు"మని ప్రార్థించి శ్రీరామచంద్రుండు విడిసియుండినచోటును అతండు శయనించిన గారచెట్టు మూలప్రదేశమును

పర్ణశయ్యయు, జడలు ధరించిన చోటునుంజూపి చెప్పుటయు భరతుండా ప్రదేశముగాంచి పట్టరానిదుఃఖముఁజెంది విలపించుచు, అపుడు శత్రుఘ్న సహితుండై యచ్చోట తానును జటావల్కలములుదాల్చి గుహునిసహాయమున గంగానది నుత్తరించి యాకిరాతపతిచేఁ ద్రోవ చూపించుకొని యతని వీడ్కొని యటనుండి కదలి భరద్వాజాశ్రమమునకుంజని యమ్మునీంద్రుని సందర్శించి నమస్కరించుటయు, తపోధనుండు భరతునిఁజూచి కోపముఁగదిరె.

—* భరద్వాజుండు భరతునిపై కోపమొందుట. *—

"ఓయి కైకేయా! రాజ్యమును నీకొసంగి మునివేషము దాల్చి కారడవులలో పత్నీయనుజ సహితుండై వసించు రామచంద్రుని యెడ మత్సరించి యాపుణ్యాత్మునకు కీడుఁజేయువాఁడవై సేనాసహితముగా బోవుచున్నా(వు). ఆహా! నీయుత్తమకులమున కేమనవచ్చును? కైకకు సంతానమవుగదా? నీవు లోకనిందకు వెఱఁగు నొందుదువా? ఆ దురాత్మురాలి గుణములేకాదా నీకు పట్టుపడినవి అయిన? నీకాసుగుణాభరణుడు లోబడునట్టి వాఁడగునా? నీకతండు భయముజెంది శరణాగతుండగునా? అంతటి యల్పుఁడా? రాఘవేశ్వరుండు, వేడగా ఇట్టివంటి ద్రోహమునకుఁ గడంగిన నీవు మఱి యేకార్యము నైనను చేయ సంశయించు వాఁడవు కావు. ఇట్టి యక్రమ కృత్యమునకుఁ గడంగిన నీవు తత్ఫలము ననుభవింపక పోవుదువా?" యని కన్నులెఱ్ఱజేసి యుగ్రుండై పలికెను.

మునీంద్రుని కోప లక్షణములు గాంచి మిక్కిలి భయముఁ జెంది భరతుండా తాపసోత్తముని పాదములకు పునః ప్రణామం బొనరించి "మహాత్మా! కోపము నుపసంహరింపుడు. నేనిపుడు రామచంద్రునకు కీడుఁ జేయనెంచి ద్రోహబుద్ధి గలవాఁడనై పోవుచున్నాఁడనని తలంపకుఁడు. మనోవాక్కాయ కర్మములయందు కౌసల్యానందనుని దైవముగను, తండ్రిగను, భావించుచుందునుగాని కలనైనను నాలో ద్రోహచింత గలుగదు. మీ పాదమీద ఇది సత్యము. రవికులచంద్రుని ప్రార్థించి తోడ్కొనివచ్చి పట్టాభిషిక్తునిఁజేసి యా రాజశేఖరుని సేవించుచుండఁ దలంచియే నేను పోవుచున్నాను. మీరు వేఱువిధముగాఁ దలంపక కృపాదృష్టులంగాంచి మార్గంబెఱింగింపుఁ"డని వినమ్రము వేఁడెను.

భరద్వాజ మునిశేఖరుం డవ్విధమునఁ జెప్పిన భరతుని వాక్యములు వినినంతట కోపమునీడి సంతోషచిత్తుండై యతనిని నాటిరాత్రి తనయాశ్రమమున నిలువఁజేసి యతని సతని సైన్యమునకును విందుఁ

గావించి సంతుష్టి నొందించెను. ఆ రేయి మునివరుని యాతిథ్యముచే భరత శత్రుఘ్నులు సంతుష్టులై కాలముగడపి, ప్రభాత సమయమున మేల్కాంచి నిత్య కృత్యములు నిర్వర్తించి ప్రయాణాంబై తపోధనుని యనుజ్ఞ గైకొని యతం డెఱింగించిన దారింబట్టి చిత్రకూటాచలమునకుం బోయెను. సేనాసమేతుండై భరతుండు వచ్చుచుండగా, నట చిత్రకూటమున, లక్ష్మణుండు వెంటరాగా, రాఘవేశ్వరుండు సీతాసహితముగా విహరించుచుండి, తత్సేనా కలకలమును విని, భీతిల్లి నలుగెలంకులకుం బాఱుచున్న మృగపక్షి సముదయములం గని యా దిక్కు మొగంబై దట్టముగా ధూళిరేగి యాకాశము నావరించుచుండుట కచ్చెరువొంది తమ్మునితో తమ్ముఁడా, లక్ష్మణా! ఇటుచూడుము. ఏలనోగాని పెందూళి యెగయుచున్నది మృగములు కలంతనొంది యార్తధ్వనులు సేయుచు పరువిడుచున్నవి. కారణంబెద్దియో తెలియకున్నది కనుగొను”మని చెప్పిన సౌమిత్రి వడివడిగా నొకపొడవైన మ్రాని కొట్టకొన నెక్కి నలుగడలం బరికించి యుత్తరపు దిశనుండి వచ్చుచున్న చతురంగ బలములతోడి మహాసైన్యముం గాంచి బాగుగా తత్ప్రకారము విమర్శించి, తమవంశజులకు చిహ్నములైన ధ్వజ పతాకములు మెఱయుచుండుటం గని “ఓహో! భరతుండు పగఁబూని మముఁబట్టుకొని వధించుటకై యివ్విధమున దళములతోఁ గూడి వచ్చుచున్నాఁడని తనలోఁ దలంచి మహా కోపముతో చెట్టుపైనుండి దిగ్గున క్రిందఁదూకి యన్నయొద్ద కరుదెంచి ‘రఘుకులేశ్వరా! సేనాసమేతుండై పాపబుద్ధియగు భరతుండు మనపై వచ్చుచున్నాఁడు. మన మరణ్యముల నుండుటకు సయిత మతఁడు సమ్మతింపకున్నట్టుల తోఁచుచున్నది. తడవుఁజేయక నీవు కవచము ధరించి బాణాసన సన్నద్ధుండవు గమ్ము. కాదేని జనకనందనం దోడ్కొని కొండ గుహాలోని కరిగియుండుము. ఓ యన్నా నీ శాంతగుణమువలననే యిన్ని విధముల యిక్కట్టులుపుట్టుట తటస్థించెను. ఇంక నేను శాంతచిత్తుఁడనై యుండఁజాల. నే నీ క్షణంబ మదీయ ప్రతాపం బేర్పడగా నెదిరించి యతని ప్రాణంబులం గొనియెదగాక” యని మహోగ్రుండై పలికెను.

భరతుండు వచ్చుట తెలిసినంతట రామచంద్రుండు సుమిత్రాసుతుని కతనిపై గలిగిన యాగ్రహమునుజూచి యదల్చి లక్ష్మణా! ఇది వివేకి లక్షణమని తలంచితివా? నా తమ్ముడవై యుండియు, నింత యజ్ఞానపు మాటలు పలుకుటయు, నీచోక్తులు బలుకుటయు నుచితములగునా? భరతుం డెట్టివాఁడని తలంచితివి. మహాగుణవంతుండు న్యాయ

శీలుఁడు. నీకంటె నెక్కుడుగా నాయందు భక్తియుం బ్రియమునుం గల వాఁడు. అట్టువంటి పరమ యోగ్యునింగూర్చి దురభిప్రాయముతో నీ విట్టుల బలుకరాదు. అతని చిత్తవృత్తి నీవెఱుంగవు. మరల నయోధ్యకుఁ దోడ్కొని పోవుటకే యీ యుత్తమవర్తనుం డరుదెంచుచున్నాఁడుగాని మఱియొక విధముగాదు. వేగిరపాటు వీడి శాంతచిత్తుండవై యుండు"మనినపుడు నమ్మాటలకు భీతిల్లి సుమిత్రాపుత్రుండు లజ్జావనత వదనుండై మాఱాడక మిన్నకుండెను.

—* భరతుండు చిత్రకూటంబున నుండు రామునియొద్దకు బోవుట. *—

అంతఁ గొంతవడి కాప్రదేశమును సమీపించి సేనలనెడ గలుగ నిలిపి భరతుండు శత్రుఘ్నునితోఁగూడి పాదచారియైవచ్చుచు నెదుట రాఘవేశ్వరుండు నివసించు పర్ణశాలనుజూచి యధికమైన దుఃఖముచే మనం బెరియుచుండ తమ్మునితో "అనుజా! శత్రుఘ్నా! విధి చెయిదమున కేమనవచ్చును? రమణీయ రత్న సౌధములలో నివసింప వలసినవాఁడును రమ్య వస్త్రభూషణాంగ రాగాలంకృతుండై యొప్పుచుండ వలసినవాఁడును, సకల జనులచేతను సేవింపఁబడుచు నిరంతరభోగంబు లనుభవింప వలసినవాఁడును, నైన రాజన్య శిఖామణి రాఘవేశ్వరుండు పర్ణశాల యందు జేర్చి దర్భశయ్యపై శయనించుచు, జటావల్కలములు దాల్చి యడవి మృగముతోఁగూడి మునివృత్తిఁ గైకొనియున్నాఁడు. అయ్యో! పరమ సుకుమారమూర్తి కెంతటి దురవస్థ వచ్చినది? క్రూర మానస యైన కైక కడుపునఁ బుట్టిన కారణముచే పుణ్యస్వరూపుఁడైన రవికుల నాయకుఁ డిట్టుల కష్టములు పొందుచుండగా చూడవలసినవాఁడ నైతిని ఈ నా హృదయము వేదన యెట్టుల తొలంగునో తెలిసినది కా"దని పలుకుచు దీనవదనంబుతో పర్ణశాలఁ జేరవచ్చి యట రామచంద్రుంగాంచి యనుజ సమేతుండై పాదపద్మంబులపై సాగిలంబడి దండప్రణామంబులు గావించెను.

రాఘవుండును మిక్కిలి ప్రీతితో భరత శత్రుఘ్నుల గ్రుచ్చి యెత్తి యాలింగనంబుఁ గావించుటయుం బిదంబడి సీతాలక్ష్మణుల కుచితభంగిఁ బ్రణామిల్లి యంత దర్భాసనములపై నాసీనులై యుండ రామచంద్రుండు తమ్ములనుజూచి "తండ్రీ క్షేమముగా యున్నారము?" యని యడిగెను. అపుడు భరతుండు దుఃఖముతో డగ్గుత్తిక యడరుగగా "దేవా! మీరు పురంబువిడిచి వచ్చిన యేడవనాఁడు భవద్వియోగ దుఃఖముచే మన జనకుండు లోకాంతరంబు నొందె"నని పలికి కన్నుల నీరు గార్చెను. శోకాల

ప్రాయంబులైన యీమాటలు చెవులఁ జొరఁగానే రాఘవేశ్వరుండు శోకాతిరేకంబున మూర్ఛాపరవశుండయ్యె. సీతాలక్ష్మణులు మృతినొందిన వానిచందంబునఁ బడియుండిరి. కొంతవడికి కౌసల్యానందనుండు తెలివినొంది తండ్రిఁ దలంచి వాపోవుచుండ భరతుం డమ్మానవ కులశేఖరునిఁ గని. సర్వేశ్వరా! ప్రాకృతుని చందమున శోకించుట నీవంటి పరమవివేక పూర్ణునకుఁ దగునా? శాంతినొందుము. కడచినదానికై వగచుట ప్రయోజనము లేదనుట నీ నెఱుంగని విషయము కాదు. దుఃఖించిన కలుగు ఫలమెయ్యది! శోకంబుమాని శాస్త్ర ధర్మాను సారముగా పితృ ఋణమును దీర్పు"మని బోధించుటయు తెలిసి యది యట్ల కాకయని సీతాలక్ష్మణ సహితుండై పోయి మందాకిని జలంబులందు స్నానం బాచరించి తిలోదకంబు లొసంగి విధి విహిత కృత్యంబులు నడిపి, రేగుబండ్లతో కలిపిన యింగులీయ పిణ్యాకంబులు పిండంబులుపెట్టి కృతకృత్యుండై పర్ణశాల కేతెంచి తమ్ములంబట్టుకొని రోదనంబుఁ జేయుచుండుటయు, చిత్రకూట వాసులైన మును లరుదెంచి వృత్తాంతంబు నెఱింగి యుచితవాక్యంబుల నూరడించి దుఃఖంబు నివారించిరి. అంతట వసిష్ఠుండు కౌసల్యాదులం దోడ్కొనివచ్చుటయు రఘుకులేశ్వరుండు సతీసమేతుండై ముగ్వురు తల్లులకును మ్రొక్కి వారితోడ గూడి ఘోడున రోదనంబుఁ జేయఁదొడంగెను. ఆ యార్త ధ్వనివిని యచ్చోటి మునులు భయంబు నొందిరి. ఆ పర్వతమున విహరించు దేవతలు సయితము చింతాక్రాంతులైరి. ఆ దేవకాంత లధిక వ్యసనంబుచేఁ బొగడుచున్న జగదీశ నందనంజూచి సకరుణంబుగా, "ఆహా! ధర్మనిరతుండైన జనకమహారాజునకు నందనయు, జగద్విఖ్యాతుండైన దశరథావనిపతి కోడలును, పరమసద్గుణాభి రాముండైన రామచంద్రుని దేవియునగు సీతాదేవి యీ రీతిగా కానన వాసముఁ జేయుచు నానా కష్టములు ననుభవించుటకుఁ బాలైనదిగదా! దైవగతి కసాధ్య మెయ్యదిగలదు?" అని పలుకుచు, కైకను వీక్షించి "ఇదె. పాపజాతియైన క్రూరాత్మురాలు, ఈ దుశ్శీల మూలముననే వీరికిన్ని పాట్లు తటస్థించిన" వని పలుకుచుండిరి. వసిష్ఠుండు శాంతవచనంబుల నూరార్చి కొంతవడికి శాంతిఁ బొందఁ జేయుటయు, నచ్చోటి మునులు మొదలగువారును, తమ్ములునుం బరివేష్టించి యాసీనులై యుండ రాఘవేశ్వరుండు కొలువుండగా సభామధ్యంబునఁ గూర్చుండియున్న యన్న నవలోకించి, భరతుం డెంతయు వినయ విధేయత తెసంగ నందఱును వినగా నిట్లనియె.

"మహాత్మా! రఘువీరా! కోసలదేశంబున, నరాజకత వలనఁ గల్గెడి యుపద్రవము గలుగకుండునట్లు చేయఁదలంచుము దేవా! నీవు సర్వజ్ఞుండవయ్యు వివేకహీనుఁడనగు నాపవిత్రనయుక్తైక చెప్పినంత మాత్రమున వేడపడి నీవు పతిసేసిన సహాయుండవై యరణ్యమునకు రాదగునా? క్షత్రియ! యోజింపవలదా? నీవు పాలింపవలసిన రాజ్యమున కష్టమెవఁడు కలఁడని యెంచి విడిచి వచ్చినాఁడవు? ఎవనికి సాధ్యము గును? నన్నును రాజ్యమునువిడిచి వచ్చుటకు నీకు ధర్మమగునా? ఇట్టుల జేయుచేయుట పాడిగాదు. నావిన్నపము నాలించి యయోధ్యకు విచ్చేసి ప్రజాపాలన భారంబును వహింపుము. నీవు పాలింపఁదగిన రాజ్యమును పాలించుటకు నావంటి యల్పునకు శక్యముగాదు. ఆ భారమును నేను మోయఁజాల. ఆ మహారాజ్యమును నీవలన గాక యన్యులకు నిర్వహింప సాధ్యమా? నమ్ము రాజ్యమునకే యేలి మమ్ముఁ బాలింపుము. నా మనవి యంగీకరించక యయోధ్యకు వచ్చుటకు నిరాకరించెదవేని, ఇంక నేనును నవనీకేఁ బోయెదవాఁడనుగాను ఇది నా నిశ్చయము. ఇచటనే ప్రాయోపవిష్టుండనై మిమ్ముఁబోలె యుండెదను" అని పలికి దర్భాస్తరణ శయనుండయ్యెను. అపుడు రామచంద్రుండతనినెత్తి కౌగలించి "భరతా! ఇదియేమి? నీవు బుద్ధిమంతుండవై యుండియు మన కులాచార ధర్మములను దలంపక యిట్టుల బలుకుట వింతగా తోఁచుచున్నది. దశరథనృపాలుఁడు నాయమ్మ కొసఁగిన వరము తండ్రిమాట సత్యముఁ జేయవలదా? చెప్పుము! పితృవాక్య పరిపాలనముఁ జేయవలసినది కుమారునకు ధర్మంబను విషయము నీవెఱుంగనిది కాదు. మనము న్యాయముదాటినవారమై ప్రవర్తించితిమేని లోకులు మనలఁగూర్చి యేమని బలుకుదురో ఆలోచింపుము. బాగుగా యోజించితివా? నేను వచ్చినాఁడను గాని తండ్రి దత్తవచనమును తప్పఁజాలను సుమీ! ఇపుడు చెడిన దేమి గలదు? నావ్రతంబు సమాప్తము కాగానే యయోధ్యకు వచ్చెద. మూర్ఖపు పట్టును విడువుము. నేనును రాక్షసనెడి చింతను మనంబున వధంబును గోరుచుండిన యచ్చట దేవతాముని గణమును రావణ వధంబును గోరుచుండినవారగుటచే రామచంద్రుని పలుకులు తమకు సంతసము గలిగియుండుటయు, నాగతానాగత వృత్తాంతము లెఱింగినవారలై కౌసల్యాతనయుండు చెప్పినమాట లెంతయు సమంజసములై యున్నవని పలికిరి. భరతుం డేమియుం బలుకఁజాలక చింతాక్రాంతుఁడై మొగమువాంచి నేలఁజూచుచుండ యతనితీరు నెఱింగి వసిష్ఠుండు రామచంద్రునిఁగాంచి యిట్లనియె.

—* భరతుండు రామ పాదుకలం గొనుట. *—

"రాఘవేశ్వరా! ఈ భరతుండు నీకు ప్రియభక్తుండు. సదా నిన్ను సేవింప దలచుచున్నవాఁడు? ఇతని చిత్తవృత్తి నీ వెఱుంగనిది కాదు నీవన్ననో భక్తవత్సలుండవు. కావున భవ దాగమనముఁగోరి యింత దూరము నిన్నుఁ దోడ్కొని పోవుటకై వచ్చి నీవు రాననుటచే దుఃఖా క్రాంతుండై యయోధ్య కరుగుట కిచ్చలేకయున్న యీ సుశీలునకు నీవు ధరించు పాదుకలనైన నొసంగుము. వాని నితండు సేవించుచు నీవు మరల యయోధ్యకు వచ్చునంతవరకు నీ కాలము గడపుచుండ గలం"డని చెప్పెను. గురుం డటుల బలుకుటయు సమ్మతించి రామచంద్రుండు తన పాదుకలను భరతున కొసంగి యతనిజూచి తమ్ముఁడా! నీవు కోరినట్లు నచ్చుటకు నేను సమ్మతింప నైతినని వగవకుము. వ్రతమునుదీర్చి మన తండ్రివాక్యమును సత్యముగావించి యయోధ్యకువచ్చెద. ఓటుటనొంది శాంతచిత్తుండవై యుండుము సౌమ్ము బుద్ధిమంతుండవుగాన నీకు విశేషించి చెప్పవలసినది లేద"ని పలుకుటయు చేయునది లేక భరతుండు మఱి యేమైనం బలికినచో యన్న మనము నొచ్చుననెడి భయము గలిగినవాఁడై తదాజ్ఞాను వర్తనము శ్రేయంబనియెంచి శత్రుఘ్న సహితముగా రఘూద్వహునకు ప్రదక్షిణ నమస్కారము లొనరించి యనుజ్ఞఁగైకొని యన్నపాదుకలను తలపైఁబెట్టుకొని వెడలి శత్రుంజయుంబనెడి యేనుఁగుపై నప్పావలనునిచి తానును శత్రుఘ్నుండును వానికిరుగెలంకుల నుండి ఛత్రచామర హస్తులై సేవింపుచు, సకల సైన్య పరివార సమేతముగా చిత్రకూటమును విడిచి చనిచని భరద్వాజాశ్రమముజేరి యమ్మునీంద్రునకు జరిగిన వృత్తాంతమునుచెప్పి నమస్కరించుటయు నతడు సంతోషించి యాశీర్వదించి వీడ్కొలిపెను. అటనుండి కదలి గంగానది యొద్దం జేరెను.

గుహుండు భరతుని రాక నెఱిఁగి సపరివారుండై వచ్చి మ్రొక్కిన యతనితోడ తానుచనుటయు రామచంద్రు డాజ్ఞాపించిన విధమునుం దెలియ పలికి యతని సహాయముచే యీ తరంగిణిదాటి యయోధ్యా నగరమున కరుదెంచి. తల్లుల నంతఃపురమున కనిచి నగరమునకు సైన్యమును కావలిఁబెట్టి రామచంద్రుండులేని యా పట్టణమున నుండనొల్లక సకల జనులకును నిజాభి మతమును దెలిపి వారియనుమతిఁ గైకొని నందిగ్రామమున కరిగి, పరిశుద్ధ స్థలమున నచ్చోట సింహాసనముపై తాను గొనివచ్చిన రామ పాదుకల నిడి పూజింపుచు, రామచంద్రుండే

రాజ్యభారము వహించి యున్నట్లు భావించి యచ్చోటనే యనుజ సహితుండై వసించియుండి యాపాదుకాముఖమున రాజ్యకార్యములు జరిగింపుచు సేవించుచుండెను.

రామభక్తుండగు భరతుని సత్ప్రవర్తనమునుం గాంచి రాజులును, ప్రజలును, సద్గుణ గణనిధియు, పుణ్యశీలుండును, ధర్మజ్ఞుండును నైన యతని ననేకవిధముల స్తోత్రము జేయుచు, తదాజ్ఞాన బద్ధులై రామాగమనమును గోరుచు, కాలము గడపుచుండిరి.

మూడవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

నాల్గవ ప్రకరణము.

—* మునులు రామచంద్రునితో తమకుంగల భయంబు జెప్పుట. *—

అట చిత్రకూటాచలమున రామచంద్రుండును మునులును భరతుండు చనినంతట నానావిషయములం గూర్చియుం బ్రసంగించుచుండిరి. ఆసమయమున తపోధనులు రామచంద్రునకుం దెలియకుండునట్టుల హస్తనేత్ర సంజ్ఞ లొనరింపుచు, రహస్యముగా నొండొరు లేదియో విశేషమునుగూర్చి మాటలాడుకొనుచుండు నవుడు వారి చందముంగాంచి దశరథనందను నాగెరసరుండు వారట్టుల సంజ్ఞలచే నొకరి యభిప్రాయం బొకరు దెలుపుకొనుచుండుటకు కారణం బెఱుంగంజాలక మునివరులం గని "మహాత్ములారా! మీర లెద్దియో విషయమునుగూర్చి విచారించుచున్నట్టుల మీసంభ్రమ చేష్టితమువలన దెలియవచ్చుచున్నది. ఏమి కారణము? దేనిదగూర్చి యాలోచించెదరు? నావలనగాని, నాతమ్మునివలనంగాని జనకనందన వలనగాని మీకు మేము చేయు సపర్యలం దేమేనియు లోటు వాటిల్లెనా? మాయందు మఱియేదైనం దప్పుగలిగెనా? కరుణించి వచింపుడని వినయమున నడిగెను.

రామచంద్రుం డట్టుల నడుగుటయు, తాపసోత్తము లొకరి మొగము నొకరు చూచుకొనుచు మిన్నకున్నవారిలో వృద్ధుండైనవాడు దాశరథింజూచి "కౌసల్యానందనా! మేము రహస్యముగా మాటలాడుకొనుచుండినది నిజమేకాని అది మీకు సంబంధించినది కాదు, ఆవిష

యము వేము. కేవలం నపరాధము గలిగెనని మేము తలంచుచున్న వారముగాము. సకల కల్యాణ గుణాభిరాముండవైన నీయందుగాని, సీతాలక్ష్మణులయందుగాని యిసుమంతయు దప్పులు గలుగదు. కలుగునా? ఆ సందేహమును నీవు చెందవలదు. మఱి మా త్రోయుప్రిపాటునకును, నాలోచనకును గారణమేమనగా చెప్పెద వినుము. ఈ యరణ్యమున రాక్షసు లెక్కుడుగాగలరు. వారెప్పుడును నలుగడల దిరుగుచు, మునుల గష్టములపాలు చేయుచుందురు. ఈమునీశ్వరులా క్రూర రాక్షస బాధలం దప్పించుకొనుటకై యుపాయమును విచారించుచున్నారు, ఓయి రామా! రావణుని తమ్ముడు ఖరుండనెడి వాడొకడున్నాడు. వాడు కడుబలవంతుడు పరాక్రమమున నద్వితీయుడు మాయావి. దుశ్శీలుండు బహుళ రాక్షస బలముతోడ నద్దురాత్ముండు జనస్థానంబను ప్రదేశమున వసించుచున్నాడు వాని యాజ్ఞావర్తులై దుష్టరాక్షసులు సదా మునుల బాధింపుచు, సత్క్రియావిధులు జరుగనీయక నే భంగముల విఘ్నములాపాదిల్లఁజేయుచు, ఘోరమార్గముల జల్లార్చుచు స్రుక్స్రువాదులం బాఱవైచుచు, ఘోరరూపములుసూపి వెఱపించుచు ప్రాణుల హింసింపుచు, హవిర్భాగముల శోణితంబు తలుపుచు, మఱియుం దోఁచిన చందమున నేగుచుందురు, ఇది కారణముగా నివ్వోటును విడిచి యుండెడ కరుగుటకై వీరిపుడు నాతోడ నాలోచించుచున్నారు. ఇదియు మేము సంభాషించుకొనిన విషయము. ఓరామా! ఇచ్చోటికి కొంతదూరమున నేక పురాతనంబైన తపోవనముగలదు. అది కందమూల ఫల సమిత్కుసుమ సమృద్ధంబై నివసించుట కెంతయు దగియుండును. మేమచ్చోటికిఁ బోవుటకు నిశ్చయించితిమి. ఇది దుష్టరాక్షస సంచార యుక్తంబగుటచే భార్యతోడను తమ్మునితోడనుం గూడి నీవిం దొంటరిగా వసించుట మంచిదికాదు. నామాటవిని నీవును మేమరిగెడిచోటునకు మా వెంటరమ్ము" అని పలికెను. మునుల భీతిని ఱింగి రాఘవేశ్వరుండు ధైర్యమునుబూని వారిని పోనీక నిలువరింప వలయునని ప్రయత్నించినను వారు రాముని మాటలు వినక తగు సమాధానముఁజెప్పి యతనిచే డఁబుఱచి యచ్చోటనుండి వెడలిపోయిరి. అంతట రామచంద్రుడును నచట నివసించుట కష్టములేనివాఁడై తనలో "మునివరులందఱును నీ వనమునువీడి దవ్వు దవ్వులంబోయిరి. వేడుకగా మరగి తిరుగుచున్న జింకలల్లులు మొదలైనవియుం గనుపట్టుటలేదు. భరతుండు వచ్చి తండ్రి లోకాంతర గతుండగుట చెప్పినది మొదలు నాచిత్తంబ

పరిమిత వ్యాకులాయత్తంబై కళవళించుచున్నది. ఇట్లు కలతనొందిన నేనుమాటలాడుటకు సయిత మెవ్వరును లేక యుండగా యీ శూన్య వనములలో నుండుట సమ్మతముగా నుండకున్నది. సీతా లక్ష్మణులకును నాకు వలెనే యిచ్చోటనుండుట యిష్టము లేనట్లున్నది భరతుడు సైన్యముతో వచ్చినప్పు డేనుంగులు, గుఱ్ఱములు వేసిన లద్దిచేతను, త్రొక్కుడు చెత్త కుప్పలచేతను నిది యసహ్యమైన స్థలముగా నేర్పడినది.

—* రామచంద్రుం డత్రిమహాముని యాశ్రమంబుం జేరుట. *—

ఇపుడు నేనును నిచ్చోటువిడిచి, మఱి యెచ్చటికైనం బోవుటయ కర్తవ్యముగాం దోచుచున్నది" యని విచారించి చిత్రకూట శైలమును విడిచి సీతాలక్ష్మణ సహితుండై యత్రి మహాముని యాశ్రమంబున కరిగి యమ్మునీశ్వరునకు నమస్కరించెను, తపోధనుండు రామచంద్రుని వృత్తాంతంబు దెలిసికొని యతనికి నానావిధంబుల నుపచారము లొనరించి యాతిథ్యంబొసంగి మిక్కిలి యాదరించి, రఘుకుల శేఖరునింగాంచి "ఓ యిరామా! అండె, వృద్ధురాలైన మదీయపత్ని యనసూయ యున్నది. భవదీయ సతియగు జనకనందనను యీపుణ్యవర్తన నారాధింపం బంపుము. అనసూయ యసామాన్య మహిమాన్విత సుమీ! అనసూయ యం బనెడి వ్రతంబు నాచరించుటచే యదియ నామధేయంబుగా నేర్పడినది. మఱియు నీసాధ్వి యొనర్చిన యద్భుత కార్యము లనంతములు, అవి సర్వ జగత్ప్రసిద్ధములై యుండును. ఇటువంటి యుత్తమురాలిని సేవించి యాశీర్వాదము బొందుట భూపుత్రికెంతయు నావశ్యకమై యుండు" నని చెప్పెను రాఘవుండు మునిమాటలు విని జానకీదేవినిజూచి "సీతా! వింటివిగదా మునీంద్రుని మాటలు, మహాత్మురాలైన యనసూయాదేవిని సేవించి యామె కరుణవడయు"మని చెప్పెను. సీతాదేవి యధికసంతోషమును భక్తియు నతిశయింపంగా యామెయొద్ద కరిగి నమస్కరించి, అమ్మా! నేను జనకరాజనందన"నని పలికి తన వృత్తాంతంబు సర్వమునుం దెలిపి "తల్లీ! నీకు క్షేమంబకదా"! యని యడిగిన యామెసంతసంబున సీతతో "జనకి రాజపుత్రీ మాకు కుశలంబకాని నీతండ్రి మొదలగు వారలకును మామవంక వారలకును క్షేమంబేగదా! నీవు పరమ పతివ్రతా శిరోరత్నంబవు, సూర్యుని ఛాయయుంబోలె పతినీడక యనుసరించి వర్తించుచుందువు నీయట్టి యుత్తమురాలగన లోకమున మఱియొకర్తు కలుగదు. ఏకాంతనివాసంబే దైవంబని యెంచి సదా పతిని సేవించుచు నతనితో డిదియ లోకంబని దృఢనిశ్చయముగలదై సత్కార్యము లా

సంచరించుచుండునో యట్టి పాపాత్మురాలు యుపవాసములం బునీతముచేసి, యుత్తమగతియుం బడయును.

—* అనసూయ సీతకు పతివ్రతల ధర్మంబు చెప్పుట. *—

అమ్మా నీకు తత్ప్రకారము చెప్పెదను వినుము. పతివ్రతయైన యువతి తన వల్లభుండు తనయందు ప్రీతిగలవాఁడై యున్నను, కాకపోయినను, నతనియందు దృఢభక్తి కలిగి యనుకూలవతియై యుండవలయును. చెడు నడవడి కలవాఁడై యున్నను, నిర్ధనుండై యున్నను, నతనయందు దోషమును గణనఁ జేయకూడదు. బంధుండును, గతియు, దైవమును నతండేనియని భావింపవలయును. ఏకాంతలు ప్రపంచమున తమ పతులకు వ్యతిరేకముగా ప్రవర్తించుచు వారిదోషములఁ దలంచి రోతఁ జెంది యప్రియ మానసలై యుండుదురో యట్టి యువిదలు శాశ్వతముగా నధోగతిని బొంది నరకబాధల ననుభవింపుచుందురు. అమ్మా! మానవతులు నీవలె పతినే నమ్మి కొలుచుచు నిహపరముల యందు సమస్త సౌఖ్యములు ననుభవింపుదురు. సుమీ!" యని పలుకుటయు సీత యామెకు మ్రొక్కి "జననీ! మాతల్లివలన మున్ను పతివ్రతా ధర్మములు వినియుంటి పదంపడి మాయత్త కౌసల్యాదేవియుం దద్విధముల నెఱింగించె. ఇపుడు నీవునుం జెప్పితివి. ఇట్టి పద్ధతులకు వీడక పరదైవముగా భావించి కలలోనైనను నేమరక యుత్తమ గుణాకరుండైన రాఘవేశ్వరుని సేవించుచుందును. తదన్యం బెద్దియు నామనంబున కింపుగా"దని పలుకుటయు నామె సుగుణ సంపద కనసూయ మిక్కిలి సంతుష్టినొంది "అరుంధతి సావిత్రి రోహిణి ప్రభృతులైన పుణ్యాంగనలు తమ పాతివ్రత్య మహిమచేతనే జగత్ప్రసిద్ధి గాంచి సకలజన మాననీయలైరి. నీవును వారితోడ సరిచేయఁదగిన దానవేయని తలంచుచున్నాను. సాధ్వీ! నీప్రవర్తనమునకు నేను మిక్కిలి సంతోషమును బొందితి, నీకెయ్యది ప్రియంబగునో యావరము నొసంగెద నడుగు"మని యనెను. అంతట సీత మహాభక్తితోఁ లేచి హస్తములు ముకుళించి నిలిచి యుండఁగా అనసూయ యిట్లనియె.

"ఓతన్వీ! ఇదిగో! యొక కుసుమము నిచ్చెదఁ గొనుము. ఇది ధరియించిననో సకలకల్మషములుం దొలంగిపోవు"నని చెప్పి వెలలేనిసొమ్ములును వస్త్రములును పావనంబైన యాకుంకుమమును మహాప్రీతితో జనకనందన కొసంగెను. వాని నామె కైకొనినపంతట కూర్చుండ నియోగించి "కోమలీ! రాజశేఖరుండైన రామచంద్రుండు నిన్ను పెండ్లాడ

వృత్తాంతమును సూచాయగా వినియున్నాను గాని వివరముగా నెఱుంగను. తద్వర్తమానమంతయుఁ జెప్పవలసినదికా కోరుచున్నా"నని యడుగుటయు సీత సంతసించి రామచంద్రుండు విశ్వామిత్రునివెంట మిథిలానగరమునకు వచ్చి తన తండ్రి మెచ్చునటుల హరుని విల్లును విఱుచుట యాదిగా సకల వృత్తాంతములునుం దెలియపలికెను. సీత చెప్పినదంతయును విని సంతోషించి "అమ్మా! నీవు మిక్కిలి పుణ్యవతివి నీకును నీ పతికిని సకల శుభములును గలుగునుగాక సూర్యాస్తమాన సమయంబగుచున్నది. నేనొసంగిన కుంకుమమును ధరించి నీవింక నీపతియొద్దకరుగు"మని యానతిచ్చుటయు జానకి యామెను నమస్కరించి కుంకుమము ధరించి దానివలన నవశోభ యొసంగగా రామచంద్రునియొద్దకు వచ్చి యనసూయ దేవియొద్ద జరిగిన వృత్తాంతంబంతయుం జెప్పుటయు రామభద్రుండు సంతోషచిత్తుండయ్యె. నాఁటి రేయి వారచ్చోట గడపి సూర్యోదయంబగుటయు నృపశిఖామణిప్రయాణంబై యత్రిమహర్షి చరణములకు మ్రొక్కి యనుజ్ఞ వేడుటయు తపోధనుండు రామచంద్రుని దీవించి "హేరామా! ఈ వనమున దుష్టరాక్షసులు విశేషముగా సంచరించుచుందురు. కావున జాగరూకుఁడవై చనవలయును. ఇచ్చటి మునులు ఫలకుసుమములకై పోయెడి మార్గమున నీయడవిదాఁటి యరణ్యమునకుఁ బొమ్ము జాగ్రతసుమీ!" యని యానతిచ్చి యనిపెను.

—* రామచంద్రుండు దండకారణ్యము ప్రవేశించుట. *—

రఘుకులనాయకుండు పూర్వోక్త ప్రకారమున నత్రిముని యాశ్రమము విడిచి సీతాలక్ష్మణ సహితుండై యచ్చటచ్చటం గల విశేషములను సీతకుంజూపి చెప్పుచు చనిచని ముందట సిద్ధులు మునీంద్రులును వసించు తపోవనములు, నిర్మలాంబు పూరితములైన పెక్కు తటాకములు గలిగినదియు దట్టముగా వృక్షలతా గుల్మములు గలిగినదియు పుష్పఫలములు సమృద్ధముగా గలిగియుండునదియునైన దండకారణ్యముఁగాంచి యందు ప్రవేశించెను. అచ్చోట వసించు మునులు వారిరాక నెఱింగి చనుదెంచి తమకు నమస్కరించిన రాఘవేశ్వరు నాశీర్వదించి "మీర లీదినమిచ్చోట నిలిచి మావలన నాతిథ్యము గైకొనవలసిన"దని బహువిధములఁ బ్రార్థించిరి. వారు వేడికోలు నంగీకరించి రఘుపల్లభుండు వారివెంట జనుటయు మునిశ్వరులు మహాసంతోషముతో యథోచిత సత్కారములం బరితృప్తులంజేసి రామచంద్రునింగాంచి మిక్కిలి వినయముతో నిట్లనిరి.

దశరథనందనా! ప్రజలకు రాజుగా నుండువాఁడు పూజనీయుండును మాన్యుఁడును, శిక్షించువాఁడును, గురుండును, శరణ్యుండును శాసించువాఁడును, ధర్మవేత్తయునగునని శాస్త్రజ్ఞులు పలుకుదురు. రాజు దేవేంద్రునియందు నాలవభాగము మహిమనుపొంది భూపతియై ప్రజాపాలనం బొనరించును. తత్కాలమున సకల భోగములు ననుభవించుచు, నృపతి తన పురమున నుండినను లేక యరణ్యమున నుండినను నొక్కటియే! ఎచటనుండినను వతని యధికారము తన యేలుబడికి లోఁబడిన ప్రజలపైఁ జెల్లుచుండునుగాని లోపముగలుగదు. తనరాజ్యమందలి జనులను రక్షించుటకును శిక్షించుటకును, రాజునకు సర్వాధికారములును గలిగియుండును కావున, నీవిప్పుడయోధ్యయందు లేక యుండినను నీయధికారమున కేలోటుయును లేదు మే మందరము నీ పాలనకు లోబడి యుండువారము. మమ్ము కృపాదృష్టులంగని సంరక్షించు భారము నీపై నుండుట నిశ్చయము. మాకు కష్టములు గలుగకుండులాగునఁ జేసి పాలింపు"మని యభినందించి పలుకుటయు, వారి నాదరించి రాఘవేశ్వరుండా రాత్రి యచట నిలిచి మఱునాఁడు వారివలన మార్గమును దెలిసికొని ప్రయాణంబై బహుతర మృగపక్షి సంకులంబై దుర్గమంబుగా నుండు మహాదరణ్యముఁ జొచ్చిపోవుచు, నటనటంగల మునుల యాశ్రమములుగాంచి యచ్చోటికిపోయి, మొక్కి వారిచే యతిథి సత్కార్యములు బొంది, యందందు నొక్కొక్క రాత్రినిలిచి కడవుచు, చనుచుండి యిసుకచల్లిన రాలని మఱియు దట్టమును భయంకరమునైఁ యడవింజొచ్చి మార్గము వెనరసికొని సీతయుం లక్ష్మణుండు దన యడుగుల నాశ్రయించి వచ్చుచుండగా నరుగుచుండెను.

—* శ్రీరాముఁడు విరాధుని జంపుట. *—

నిర్భయుండై రాఘవుఁడివ్విధమునఁ బోవుచున్న సమయమున నరణ్య మధ్యమం దొకచోట ముందట పర్వతమువంటి గొప్పదేహమును భయంకరములైన గొప్పకన్నులను. నిడుదలైన కోఱపండ్లును, విశాలమైన నోరునుం కలఁవాఁడునుం, శూలాయుధము చేతబట్టుకొని యున్న వాఁడును, నగు విరాధుండనెడి ఘోరరాక్షసుం డొకం డెదురై వచ్చుటఁగాంచెను. సీతా రామ లక్ష్మణులంజూచి యా నిశాటుండు కఠోర కంఠస్వరముతో గర్జించెను.

ఆ రాక్షసుండు తత్పూర్వము తాను చంపిన మృగములను గొందఱుగట్టి తన శూలాయుధమునకుఁ దగిలించి బుజముపైఁ బెట్టుకొని, ఇరు

వంకల దవుడలనుండి వెలికి దోచు కోఱలు మెఱయుచుండగా, నుగ్రదృష్టులు గలిగి గుండ్రముగానుండు ప్రచండ సూర్యబింబ సదృశములైన కన్నులను గిరగిరం ద్రిప్పుచు, గర్వాతిరేకమున కహకహార్భటులు లొనరించుచు, బిరభిర జాయంజనుదెంచి తటాలున జానకిదేవినిం బట్టుకొని వేగిరపాటుతో పద ఘట్టనముల భూమి యదుగుచుండగా రామచంద్రుని ముందువచ్చి బిగ్గరగా నార్చి మహోగ్రత తామ్రాక్షుండై యదలించి భయంకరముగా నిట్లనియె.

"ఓరీ! మనుజాధమా! మీరెవ్వరు? అస్త్ర శస్త్రములు దాల్చియున్న మిమ్ముంజూచి నేను భయమొందెడివాడను కాను. నాపేరును మీరు వినినదిలేదు కాబోలు, ఇపుడు తెలిసికొనుడు. నేను విరాధుండనువాడను. నన్ను మార్కొనగలవాడు లోకమున నొక్కండును లేడు నిరంకుశముగా నేనీ యరణ్యమున సంచరింపుచు, నేను సంతతము నిచ్చోటి మునుల హింసించి భుజించి సంతుష్టి నొందుచుండువాడను, మీరును మునునివలె గనుపట్టుచున్నారు. ఈక్షణంబ మిమ్ముం జంపి మీనెత్తురు గ్రోల్చెదను విడువను. మీచందమును చూచిన నిజమైన మునులని తోచకున్నది మీకీ స్త్రీరత్నం బేమిటికి? కానిండు నాచేత చిక్కినపిమ్మట తప్పించుకొనుటకు మీకు సాధ్యముగాదు. ఇంక మీచావు నిశ్చయం"బని పలికి మఱియుం గర్జించెను.

ఆ దుష్ట రాక్షసునిచే పట్టువడి గడగడ వడంకుచు భయాకులమానసయై వాపోవుచున్న జనకనందనను కనుంగొని వాని యత్యాచారమునకు కలంగి రామచంద్రుండు దీనాననుండై సుమిత్రానందనునిజూచి "తమ్ముడా దుష్కాలముగదా యిది; చూడుము! ఆహా! శత్రుభయంకరంబైన బాణమును, విల్లును నాహస్తమునం గలిగి, నామేనం బ్రాణములుండగానే నాకన్నులయెదటనే జనకరాజ నందన కిటువంటి దుర్దశసంఘటిల్లెగదా! అయ్యో! పరమసాధ్వియు, సుగుణ రాశియు, పుణ్యశీలయు, ధర్మాత్ముండైన జనకరాజునకు పుత్రియు, జగత్ప్రసిద్ధుండైన దశరథావనీశ్వరుని కోడలునైన సీత కిటువంటి కష్టము వాటిల్ల వలసినదేనా? కటకటా! దనుజునిచేబట్టువడి, యబలయుం గోమలియు నైన జానకి యెట్టుల భయభ్రాంతయై దుఃఖించుచున్నదో గంటివా? నేనీకాంత శోకమును జూచుచుండజాలను. ఇంతకంటె మించిన వ్యాకులమేది? ఈయన్యాయ మన్యాయము. ఇపుడే నేను ప్రాణములు విడిచెద. రాజ్యత్యాగము, తండ్రిచచ్చుట, బంధువియోగము దుష్టాసుర వాసంబైన

యరణ్య ప్రవేశము నొక్కట కూడి యలంచినది చాలక దైవము వైదేహిని సయిత మెడబాయునట్లు చేసెను. ఈ మహాదుఃఖమును నేనెట్లు భరింపఁగలను? ఛీ! ఈజన్మమేమిటికి?'' యనిపలికి కన్నులనీరుగాఱ వగచుచున్న యన్న వాక్యములు విని సౌమిత్రి మహా క్రోధరుణిత లోచనుఁడై, 'వేడి నిట్టూర్పు లడరగా నుగ్రరూపముఁదాల్చి అన్నా! ఏల శోకించెదవు'' నాత్రాణం గనుము. ఇప్పుడనే నీదుష్టాసురునిం ద్రుంచెద, ఆనాఁడు భరతునిపై నామనంబునఁ బొడమిన కోపము నీవడంచుటం జేసి నాలోనఁ గుములుచున్నది. ఆయాగ్రహఫలము, నిపుడీ క్రూరుండనుభవించునుగాక. నిరుపమాన శరలాఘవ పరాక్రమ శోభితుఁడవైన నీకీ యత్యంత తాల్పుఁడైన రాక్షసుం డెంతటివాఁడవని యెంచి వీనింగని సామాన్యుఁడైన మనుజుని చందంబున వగచెదవు? నాపరాక్రమంబుఁ జూడు''మని పలికి వింట శరంబు సంధించియత్యుగ్రముగాఁ బ్రయోగించిన యాభయంకరాశుగం బాక్షణంబ సప్తసాయకములై తటాలున వాని పక్షముదాఁటి గుండెలు జీల్చుకొనుచు వీఁపున వెడలెను.

అంత విరాధుఁ డమితాగ్రహము నొంది భయంకరముగా నార్చుచు, కన్నులఁ బెనుమంట లెగయుచుండఁగా పండ్లుపటపటంగొఱుచు తనచేఁగలయుగ్రశూలమును గిరగిరఁ ద్రిప్పి "ఓరీనీప్రాణము లింకదీయక విడువనని విసరివైచెను, ఆశూలాయుధం బధికరయమున సౌమిత్రి కభిముఖముగా వచ్చుటంగాంచి రాఘవేశ్వరుండు త్వరితముగా వింట బాణమును సంధించి యాశూలమును మూఁడు తునకలగునట్లు ఖండించె, అంతమానక, కఠోరంబైన మఱియొకసాయకమును వానిపక్షము నాఁటునట్టుల నడరించె, అందువలన విరాధుండు మిక్కిలి నొచ్చి నోరుఁ దెఱచి యార్చుచు పైకేఁతెంచుటయు రఘువీరుండు నిజ భుజాబలం బేర్పడ దివ్యాస్త్రములైదు వెండియు వాని యురము నగులవేసెను. ఆశరములవలన జలించియు జంకక విరాధుం డుద్ధతుండై చంకఁబెట్టుకొనియున్న వైదేహిని భూమి పైడించి యార్బటింపుచు దీర్ఘములును బలీయములునునగు బాహువులంజూచి రాజనందనులఁబొదివిపట్టుటకడరుటయు రామలక్ష్మణులు తప్పించుకొనుటకునువలనుగాక వలలోఁ దగుల్కొనిన సింహముల క్రియ వాని బాహువుల నడుమ జిక్కువడి నిలిచిరి. అపుడా దుష్టుండు గర్జిల్లుచు యిరుచంకలనిరువురను నిరికికొని పోవఁదొడంగెను. రామచంద్రుం డేమిచేయుటకుం దోచక తనలో "కానిమ్ము వీఁడు మమ్మెచోటికిఁ గొనిపోవునో యది తెలియును గాక'' యని తలంచి మిన్న

కుంకుటయు, దైత్యుచేఁ జిక్కికొని పోబడుచున్న రామలక్ష్మణులం గాంచి సీత యత్యంత శోకముఁజెంది మూర్ఛిల్లి నేలవ్రాలెను. ఆమె నస్థితిం జూచినంతట రఘునాయకుండు మహా కోపమును జెంది మిక్కిలి వాడిమిగల ఖడ్గమున వానిఁభుజము దెగవేయుటయుఁ రెండవ బాహువును సౌమిత్రి ఖండించె. అంతవాఁడు తద్బాధకోర్వజాలక మహోన్నతంబైన సాలవృక్షము కరణి నేలఁగూలెను. కూలియును వాఁడు భయంకరముగా నఱచుచు నట వృక్ష మృగ సముదయములు చదియ బొరలి పొరలి వచ్చుచున్న ఖడ్గప్రహారముల దశరథాత్మజులు వానిని ఖండించి యింక వీఁడు పోలియుఁగాక యని విడుచుటయు, ప్రాణావసాన సమయమున విరాధుండు రఘునందనుంగాంచి "వీరాగ్రేసరులారా! మీర లెవ్వరు? ఎచ్చటికి కేగెదరు? ఈ యరణ్యమున కేలవచ్చితిరి?" యని ప్రశ్నించెను. రామచంద్రుండు కనికరించి తమ వృత్తాంతము సర్వమునుం జెప్పి "ఓయీ! నీవెవ్వండవు! భవచ్చరిత్రంబు జెప్పుమని యడిగినవాఁ డిట్లనియె.

—* విరాధుండు తన వృత్తాంతమును రామునితో చెప్పుట. *—

"దశరథనందనా! నేను కుబేరుని సేవించుచుండిన వాఁడను. గంధర్వుఁడను, తుంబురుండనెడి పేరుగలవాఁడను. రంభయం దత్యంతమైన యనురాగముఁ గలవాఁడనై యాలతాంగిఁగూడి క్రీడించుచు తనుఁ గొలుచుట మఱచుటయు ధనదుం డలిగి శపించెను తత్కారణమున నిట్టిఘోరాకృతివిఁ గలవాఁడనైతిని. నేను ప్రార్థింపగాఁ కరుణించి "ఎవని శరాహతిచేద నీవు నేలఁగూలుదువో, యానాడు శాపంబు దీఱు"నని యక్షేశుం డనుగ్రహించెను. అట్టిసమయం బిపుడుసిద్ధించె. నీవల నా శాపము తొలంగినది. ఇంక నేను నా తొంటి గంధర్వత్వమును పొందెదను. రాఘవా! ఇచ్చోటి కర్ధయోజనము దూరములో శరభంగుడను మహాముని యాశ్రమము గలదు. ఆ మహాత్ముఁ డచట తపో విభూతిఁగలవాఁడు. అతఁడు మిమ్ము సర్వవిధముల నాదరించును. అచ్చోట మీకు సకల సౌఖ్యములు నొనఁగూడఁగలవు. కావున యచ్చోటికరుగుట క్షేమకరము, మీరు ప్రయాణంబగుటకు పూర్వము నాకొక యుపకృతిఁ గావించి పోవలయునని కోరుచున్నాను. ఏమనగాఁ నాదేహ మొకచోట భద్రముగా పూడ్చి మీ రరుగవలయును. అటుల చేసితిరేని నాకు గంధర్వత్వము సిద్ధించును. కరుణించి యటుల గావింపుఁ" డని చెప్పి ప్రాణంబులు విడిచెను.

ఇట్లు సహోదరుని సహాయమున శ్రీరామచంద్రుండు విరాధుని జంపి నిర్జీవుఁడైన వాని దేహమును బూడ్చుటకు లక్ష్మణుని నియోగించిన లక్ష్మణుఁడు ఖడ్గమునఁ ద్రవ్వి యందా కళేబరమును బడవైచి పూడ్చెను. జంబుకాదులు మొదలగు జంతువులు పెకలించుటకు సాధ్యము గాకుండునట్లుగ రాళ్లను మన్నును దిట్టముగాఁబూడ్చి యన్నయొద్ద కరుదెంచె. పిమ్మట వారలిరువురును సీతయొద్ద కరుదెంచి మూర్ఛిల్లి యున్న యామెను తేర్చియనంతర రామభద్రుండు అనుజా! ఈ యరణ్యము దుష్ట రాక్షస సంచార యుక్తంబై యుండునదిగా. కనుపట్టుచున్నది. మన మిచట నివసించుట క్షేమము కాదు. కాఁబట్టి మనము మునులు చెప్పిన యా శరభంగముని యాశ్రమంబునకుఁబోయి నేఁడచట గడపి పిదప కర్తవ్యమునుగూర్చి యోజింతముగాక" యని పలికి జనక పుత్రిని సంతోషమును బొందించి కదలి యమ్మహాముని, చంద్రునిం జూచు కోరిక యతిశయింపగా చని తదాశ్రమంబు జేరి యచట, రంభాద్యప్సరలు వింజామరలు వీచుచుండగా నాహ్లాద మొందుచున్న వానిని వేయు తెల్లని గుఱ్ఱములుగట్టిన రథము నెక్కి యిరువదియైదు వత్సరముల ప్రాయ మొప్పు దేవతలు గొలుచుచుండ, ధవళ తపత్ర చామరము లుల్లసిల్లగా వేయుగన్నులు మెఱయు శరభంగుని స్వర్గమునకుఁ గొని

—* రామలక్ష్మణులు శరభంగాశ్రమంబున కరుగుట. *—

పోవుటకై దేవేంద్రుఁ డిచ్చోటికి వచ్చియుం రామచంద్రుని యాగమనంబును విని కలయు నెంచినను యమ్ముని యింద్రుని వెంట నరుగుటకొల్లక నిలిచియుండగా, యట్టి మహాత్ముని గాంచిపోవక రామచంద్రుండు సమీపించుటయు, నింద్రుండును వెడలి స్వర్గంబున కరిగె.

రామలక్ష్మణులు శరభంగ మహామునికిఁ బ్రణమిల్లుటయు తపోధనుండును సంతసంబున వారి కతిథి సత్కారంబులు గావించి సుఖాసీనులంజేసి 'రామచంద్రా! సురేశ్వరుండు నన్ను పరమ తపోలబ్ధంబైనయుత్తమలోకంబునకుఁ దోడ్కొని పోవుటకై వచ్చిన నేను భవదాగమనంబెఱింగి యాతిథ్యం బొసంగి నిన్ను సత్కరించు కోరికచే నరుగక నిలిచితి అఖిల లోక పూజ్యుండవైన నిన్ను పూజించుటకంటె గర్తవ్యంబెయ్యది గలదు? రఘుకులవల్లభా! నీవేది కోరినను మదీయ తపో మహిమచేఁ గల్పించి నీకు సమర్పించెద. వాంఛితంబుఁ దెలుపు" మని కడుప్రియంబు గదురబలికెను, రామచంద్రుండు నామాటలకలరి మునిశేఖరా! మీదయ మాయందు గలుగుటయ చాలును. దానికంటె మించిన దేమి

గలను? ఎప్పుడు మాయందు దయ మీకు గలిగెనో సకల శుభములును మాకు గలిగినట్లే యగును. ఏదియుం గొఱతయుండదు. మహాత్మా! ఈ యరణ్యమున మేము నివసించుట కర్హమైన సలమయ్యేదియో యు తింగించినయెడల మేమచ్చోట నిలిచి యటనుండు మునుల సేవింపుచుం డెదము అనువైన చోటుం జెప్పు"డని యడిగిన ముని యిట్లనియె,

"ఈయరణ్యంబున మహాత్ముండగు సుతీక్ష్ణుండను మునియున్న వాడు. మీ రతనియొద్ద కరిగితిరేని మీకు తగిన నివాసస్థలం బతండు చెప్పును, ఇదిగో! ఈ సమీపముననుండెడి నదినిదాటి కొంతదూరము పోయినయెడల మీకతని యాశ్రమము గోచరించును. ఆటకుజనుం"డని పలికి వీడ్కొలిపి శరభంగు డగ్ని ముఖంబున సింద్ర సదనమున కరిగె, రఘువంశుడు మునివరుండు చెప్పినచొప్పున వాహినినిదాటి నానావిధ పుష్ప సౌరభంబులతో కూడినదియు, సమస్త మధుర ఫల భరితానేక హయుక్తమును మనోజ్ఞమునునై విరాజిల్లుచున్న యత్తపోవనముం బొడగని దరియంబోవుటయు, రామచంద్రుల రాక నెఱింగి యచ్చోట వ సించు తపస్వులు పరమ హర్షముజెంది యెదురుగా చనుదెంచి సీతా లక్ష్మణ సహితుండై తమకు మ్రొక్కిన కౌసల్యానందనుని దీవించి కొని యాడి "ఓరఘుకులేశ్వరా! ఈయరణ్యమున క్రూరులైన రాక్షసులు లె క్కకును మమ్ము నానావిధముల బాధించుచుండగా యుపేక్షించి యుం డుట నీకు ధర్మమగునా? మమ్ము సంరక్షింపవలదా? అయ్యో! వారివ లన మేము పడుచున్న కష్టములు లెక్కించుటకు శక్యముగాదు. దీనుల మైన మాయడరుం దీర్పు"మని వినయముతో ప్రార్థింప వారి దైన్య మునుమాచి చెప్పినమాటలు విని శ్రీరామచంద్రుండా సాధుజనులకుం గలుగుచున్న కష్టమునదలంచి మిక్కిలి దుఃఖించి వారినిఁజూచి "మునీం ద్రులారా! చింతింపక యూరడిల్లి యుండుడు దైత్యు లెచటనుండురో యాప్రదేశముల కరిగి వారిని పీచమడంచి మీ బాధలు దీర్చి సంతోష చిత్తులం గావించెద. పరమ పుణ్యులరైన మీకు మేలుచేయుటకంటె మించిన యావశ్యకంబైన కార్యమునాకు మఱియొకటి గలుగ"దని పలి కిన రామచంద్రుని మాటల కమ్మునులు సమ్మతము నొంది ధైర్యమును జెంది రప్పుడు భూపుత్రి వారి ప్రసంగము ముగిసిన పిమ్మట పతిని సమీ పించి రహస్య భాషణముల విషయమున నిట్లనిరు.

ప్రాణేశ్వరా! నీ వీ మునుల కొనరించిన వాగ్దానమువలన నామ నమున భయము గదురుచున్నది. అకారణముగా దుష్టరాక్షసులతో

వైరమునకుఁ గడంగుట యుక్తమగునా? విరోధమునలన నెట్టివారికిని దుఃఖము సంభవించును వలనని వైరమును దెచ్చుకొని పోరుటవలన లాభము కాదుకదా! అదియునుగాక హింసాకృతము ధర్మ విరుద్ధమ గుట నెఱింగియు దానికి బూన నేమిటికిని? ఏమిన్యాయము? హింసవలన పాపము సిద్ధించునని పెద్దలు పలుకుదురు. దీనికి దృష్టాంతముగా నేను

—* సీతా రాక్షస వైరంబువలదని రామునితో చెప్పుట, *—

వినియున్న యితిహాసం బొండుగలదు. దాని నాకర్ణింపుము. మున్నొక మునివరుండు ఘోరతపముఁ గావించుచుండగాఁ దేవేంద్రుడు విఘ్నముఁ జేయఁదలంచి రాజా కృతిందాల్చి యమ్మునీంద్రునియొద్ద కరుదెంచి "స్వామీ! యొక కార్యార్థమై నేనొక చోటికి కరిగివచ్చెద. అంతవరకును ఇదే; యీనాఖండమును మీయొద్దనుండనిండు మరలివచ్చి గైకొనెద" నని ప్రార్థించి యావాలును తాపసోత్తమునిచే నొసంగెను. పరోపకార చింతగల యమ్ముని యొల్ల ననఁజాలక పట్టణముం గైకొనుటయు కపట ధరావరుం డచ్చోటువిడిచి చనియె. అతఁడు పోయినంతట మునివరుం డూరకుండఁజాలక యాకత్తివాడిమి నరయుటకై తీగెలును, చెట్లరెమ్మ లునుం ద్రెంచుట కారంభించెను. క్రమమున నట్లే చేయుచుండ నతని కాదుర్వ్యసన మధికమైన నాటికి తపశ్చింత సయితమువీడి జీవహింస కారంభించి దుర్దశను బొందెను. ఇట్లని యొక వృద్ధ విప్రుండు చెప్పగా వినియున్నాను. వైరమువలన కోపమును కోపముచే హింసయు దాని కతమున దుఃఖమును సంభవించుట సిద్ధము. ఇందు నీవెఱుంగని విష యం బొకటియునులేదు, నీవు ధర్మజ్ఞుండవు! దయాపరుండవు. ఈవన ము దపము గావించుకొనుచు కాలము గడపనెంచి వచ్చినవాఁడవు. వృథా పరులతోడ విరోధమేల? దానవులు నీకేమి కీడు గావించిరి? వారిజోలిఁబోవుట యుక్తముగాదని నాబుద్ధిఁ దోచుచున్నది నీవుచెప్పగల దాననుగాను. అయినను తోచినట్లు పలికితి" ననిన రామచంద్రుండామె చెప్పిన హితమునకును. తనయందుగల భక్తికిని, ప్రియమునకుఁ సంత సించి యాదరమున తన్వీ! నీవాక్యములు న్యాయములైనవియ కాని ధర్మపద్ధతిని బాగుగా నెఱింగిన దాననై యుండియు నివ్విధమున బలు కుటం దలంచిన నామనమున నాశ్చర్యము బొడముచున్నది. దుష్టులను శిక్షించుటయు శిష్టులను రక్షించుటయు రాజులకు పరమ ధర్మముగాదా! అట్టుల నైనను ఈపరమ సాధువులైన మునులను నానా బాధలునొందిం చుచున్న క్రూరులైన నిశాచరులఁద్రుంచి నేనీ మునులను రక్షింపకుండిన

యెడల నారాజత్వ మేమిటికి? ఈకార్యమును చేయుట ధర్మము కాదని యెవడు చెప్పగలడు? ఇందువలన మన కేమియుఁ గీడుకాని పాపముగాని పొసంగదు. దీనినిగురించి నీవు చింతింపవల”దని యొడంబడం బలికియా ముని బృందముతోఁగూడి సుతీక్ష్ణముని పాలికరిగి మ్రొక్కిన యాతపోధనుండు వికసిత ముఖుండై రాఘవేశ్వరుని దీవించి ప్రీతిమెయిం గౌఁగిటఁ చేర్చి యతిథి పూజల సంతుష్టిని గావించెను.

రఘువరుండు మునివలన నాదరింపఁబడి నాఁటిరాత్రి యతని తపోవనమున నుండెను. మఱునాఁడు సూర్యోదయం బైనంతట మునులందఱు రామచంద్రునియొద్ద కరుదెంచి స్తోత్రము గావించి తమతమ యాశ్రమములకు నొక్కొక్కనాఁడు విలువఁ బ్రార్థించి తోడ్కొని పోయిరి. వారి యిష్టానువర్తియై సతీసోదర సహితుండై కౌసల్యా నందనుండును నట్లన గావించి వారి మనంబులు సంతుష్టి నొందించెను. కొన్ని దినములీప్రకారముగా ముని జనాశ్రమంబులనుండి వారిని సేవించుచు, పెక్కండ్రు దుర్మార్గులైన రాక్షసుల వధించి తపస్సులకు సంతోషముఁ గలిగించుచుండెను,

—* మందికర్ణిక మహాముని చరిత్రము. *—

రామచంద్రుం డిత్తెఱంగున మునులంగూడి సంచరించుచుండి యొకచోట నాకాననమున నొకనాఁ డొక యోజనము వెడల్పును పొడవునుంగలిగిన కొలంకునుగాంచి చేరువ కేగి, యందుండి మనోజ్ఞమంజుల సింజితములును వీణావేణు నిస్వనములును వినవచ్చుచుండుటయు విస్మితుఁడై తత్పరిభావము నెఱుంగఁజాలక యటకు చేరువంగలుగు ధర్మభృత్యుండను ముని యాశ్రమమున కరిగి యా మహాత్మునకు నమస్కరించి యతనివలన సత్కృతుండై “మునీంద్రా! ఈవనమున వచ్చునప్పుడొక యద్భుతము గంటిని. సమీప స్థలంబైన యావిశాల జలాశయమునుండి తూర్య గీత నిస్వనమును వినఁబడుచుండ వింటిని. అందు మనుష్యు లెవ్వరును గానబడరైరి, అట్టుల మంజుల స్వనము లందుండి వినవచ్చుచుండుట కేమికారణము? ఏదియో గొప్ప విశేషము గలిగియుండవలయునని తోఁచుచున్నది కరుణించి యావృత్తాంతమును నెఱింగింపుఁ”డని ప్రార్థించెను ధర్మభృత్యుండు రామునిఁజూచి. “దశరథరాజనందనా అందెల్లపుడును నటువంటి ధ్వనులు వినవచ్చుచుండును సుమా! అది యాశ్చర్యకరమును విశేషమునైన విషయమే! దానిం జెప్పెదనువినుము. మాండకర్ణియను మునీశ్వర శేఖరుండు తన తపో మహిమచే జలాంత

ప్రాసాదమున దివ్య భవనమును గల్పించి యందు సదా వినోదమున నచ్చరలంగూడి క్రీడావిహారములను సలుపుచుండు. ఆ కాంతామణుల కంఠనాదములును, గీతములును వారివలన బ్రయోగింపఁబడు వాద్యరవములును నెల్లప్పుడును మనోహర ధ్వని వినవచ్చుచుండును. అమ్మునీంద్రుని కేవలతపఃప్రభావ మెంతలగలిగినదియు నెఱింగించెద నాకర్ణింపు'' మని యిట్లని చెప్పఁదొడఁగెను.

''ఓ రాఘవా! ఇట్లనుటకుఁ గారణమేమనఁగా, ఇమ్మునీంద్రుండు వాయుభోజనుండును, శిలాశయనుండునై పదివేల సంవత్సరము లత్యుగ్రముగా తపముఁ గావించె. అప్పుడగ్ని దేవుఁడాదిగాఁగల దేవప్రముఖులు గూడి ''ఇతఁడు మనలో నెవ్వనిదైన నొకని పదవినిఁ గైకొనఁ గలండు. ఇప్పుడే దీని కుపాయముఁ జింతించుట మే''లని యోచించి యైదుగు రచ్చరల నతనియొద్దకుఁ బనిచిరి. ఆ రమణీమణులు తమ చాతుర్యము పెంపున మునివరుని మదనతంత్ర వినోదముల కెలయించిన వారల యాటపాటల నానందించుచు నిజ ప్రభావ నిర్మితంబైన యీ సరోవరమున నున్నవాఁడు. ఈ కొలనికిఁ బంచాప్సరసంబను పేరు పరగుచున్నది. అవనితల వీణాగాన ధ్వనులెల్లప్పుడు నిందుల వినవచ్చుచుండును సుమీ!'' యని చెప్పిన రఘుకుల వల్లభుండు సంతోషించి మ్రొక్కి యత్తపోధనుని వీడ్కొని యరిగెను. పిమ్మట సీతాలక్ష్మణ సహితుండై వనంబున నచ్చటచ్చటనుండియు మునుల యాశ్రమములకు క్రమక్రమముగాఁ బోయి పదునైదు దినములు, నొకమాసము, రెండు నెలలు, మూఁడుమాసములును. నాలుగు నెలలును, నొక్కొక్కచోటనిలిచి, మహాత్ములైన తపోధనుల సేవింపుచు, వారివలన ననేకములైన పుణ్యపురుషుల చరిత్రములను వినుచు, దుష్టులను రాక్షసులఁజంపి మునిసత్తములకు భయమును నివారించుచు, నదులు కొలఁకులుంగల చోటులను, కొండలయందును, బహుమృగకుల సంకులంబైన యరణ్యప్రదేశములందును, విహరించుచు, సకల పథములను మునులను తోషింపఁ గావించుటకు. నటనట, పర్ణగృహముల నిర్మించి నివసించుచు, మధుర ఫలాదులందెచ్చి ఋషి కుమారులకుఁ బెట్టి తృప్తిఁ బొందించుచు, నిట్లు వనవాసకాలమునందు పదిసంవత్సరములు గడపెను.

పిమ్మట జానకీపతి వెండియు సుతీక్ష్ణ మహాముని యాశ్రమమున కరిగి యతనిచే సేవింపఁబడుచు నా యాశ్రమమున నమ్మహాత్ముని యాదరణకుఁ బాత్రుఁడై కొన్నినాళ్ళుండెను. పిదప నొకనాఁడు తపోధనునిఁ గాంచి ''మునిప

ల్గఘా! స్వామీ! పరమేష్ఠికి సమానుఁడును, సగర్వశ మహిమాన్వితుఁడును, లోకస్తుత పవిత్ర చరిత్రుఁడును నైన యగస్త్య మునివరుని సందర్శింపఁ గోరిక కలిగినది. ఆ పుణ్యస్వరూపుఁ డెచ్చట తపముఁ జేయుచున్నాఁడు? అతని యాశ్రమం బిచ్చోటున కెంతదూరమున నుండును? దయమ్మీరఁ దెలియ బలుకుఁడని యడిగెను.

సుతీక్ష్ణుండు సంతసించి "రామచంద్రా! కల్యాణ గుణధాముఁడ వైన నిన్ను మౌనిశ్రేష్ఠుండగు కుంభసంభవుని యొద్దకుఁ బనుపవలయునని నాలో తలంచుచుంటిని, అమ్మునీంద్రు నవశ్యము నీవు దర్శింపవలయుం జుమీ! నాతలంపుప్రకారముగానే నీవును గోరియున్నావు. రాఘవేశ్వరా! పరమ తపః ప్రభావ శోభితుండై వినుతికెక్కిన యామునిని దలంచినను, సంస్తుతించినను, చూచినను సకల పాతకములును, జంఝానిలముచే మేఘ పుంజమునుంబోలె పటాపంచలై పోవును. సముద్ర జలమునంతయు నరచేతఁగొని పానముఁ జేసినవాఁడును, మిన్ను ముట్టఁ బెరిగిన వింధ్య పర్వతమును నేల మట్టమగునట్లు గర్వమడంచినవాఁడును దేవేంద్ర పదవిఁ గొంది నిరంకుశముగా గొప్పమీరఁ బ్రవర్తించిన నహుషుని సర్పమగునట్లు శపించినవాఁడును, మునులను మోసగించి తినుచున్న యిల్వల వాతాపులను రాక్షసుల మ్రింగి జీర్ణమగునట్లు చేసినవాఁడును, దక్షిణపుదిక్కున సకల దేవతలకును తానొక్కండె తులయై నిలిచినవాఁడును, నైన యా కుంభజుని మహిమను వర్ణించుట కెవ్వనికి సాధ్యము కాదు." అని వినుతించి "రామా! ఈయరణ్యమున క్రూరులైన రాక్షసులు సంచరించుచు సదా మమ్ము బాధించుచున్నారు. ఆ దుష్టులను సంహరించి మాకష్టములను నివారింపుము. ఇదిగో! దివ్యములైన బాణములును, విల్లును, ఖడ్గమును నొసంగుచున్నాను, కైకొను"మని పలికి వానిని ప్రియంబెసంగ, నిచ్చి యగస్త్యాశ్రమమునకుఁ జను మార్గమును దెలియఁజెప్పి వీడ్కొలిపెను.

నాల్గవ ప్రకరణము ముగిసెను.

సుఖవిరేచనమాత్రలు.

ఇవి శ్రేష్ఠమయినవి. బిడ్డలకు 1-2 మాత్రలను పెద్దవారలకు 3 మాత్రలను పుచ్చుకొనిన సుఖముగా 2-3 మారులు విరేచనములై అజీర్ణవాయువ జలుబు జ్వరము మొదలగువాటిని హరించును. సీసా 1-0-0

యస్. వి. గోపాల్ అండు కో., 63, కృష్ణప్పనాయకన్ గుంటవీధి, మద్రాసు.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

ఐదవ ప్రకరణము.

పూర్వోక్త క్రమమున సీతాలక్ష్మణ సహితుండై నరఘుకుల శేఖరుండు సుతీక్ష్ణుండు చెప్పిన త్రోవ్వన ప్రయాణంబై పోయి నాలుగు యోజనముల దూర మరిగినంతట ముందట నొకవనమునుంగాంచి సౌమిత్రిం జూచి "లక్ష్మణా! అదిగో! మనకెదుట గోచరించు వనమును జూచితివా? అదియ సుతీక్ష్ణ మునివరుండు చెప్పిన యగస్త్యాశ్రమ మందున్న యతని తమ్ముని మాశ్రమము దాపున కరుదెంచితిమి. మహానుభావుండైన ఘటసంభవుని తమ్ముని సందర్శించి ధన్యులమగుదుము. తపోధనశ్రేష్ఠుండైన యగస్త్యుని ప్రభావం బద్వితీయమైనది. ఇచ్చోట మున్ను జరిగిన వృత్తాంతమును విను" మని యిట్లనియె.

మున్ను ఇల్వలుండు వాతాపియనెడి పేరులు గలిగిన యన్నదమ్ము లిరువురు క్రూర నిశాటు లీవనమున సంచరింపుచు పాపబద్ధులై బ్రాహ్మణహింసఁ గావించుచు చిత్రమైన కపటతంత్ర మొనరించు చుండిరి. ఎట్లనగా. వారిలో పెద్దవాఁడైన యిల్వలుఁడు వాతాపినితనతమ్ముని మేకరూపముఁ దాల్చునట్లుచేసి తాను బ్రాహ్మణవేషముధరించి, విప్రులను భోజనార్థ మా మంత్రణముసేసి కపట వేషమునజంపి దాని మాంసమును వడ్డించివచ్చిన మహీసురులకు వడ్డించి వారు భుజించినయైనంతట భుక్తశేషమును దినుటకై పిలిచినట్లు 'వాతాపీ శీఘ్రముగా ర'మ్మని పిలుచును. ఇల్వలుండిట్లుల పిలువగనే బ్రాహ్మణుల యుదరముల మాంసరూపమునఁ జొచ్చియున్న వాతాపి నిజాకృతిఁదాల్చి వారి పొట్టలుజించి వెలువడి వచ్చును మహీదేవులు మృతులగుటయు యథేష్టముగా నన్నదమ్ము లిరువురు వారి. మాంసములను భుజించి సంతుష్టి నొందుచుండుదురు, ప్రతిదినమును నయ్యిరువురు నిట్లే చేయుచుండిరి. వారి కపటమును నెఱుంగఁజాలక విప్రులు బెక్కండ్రా దుర్మార్గుల కెరయగుచుండిరి. ఈవృత్తాంతమును మహాత్ముండైన యగస్త్యుండు విని దైత్యుల దారుణ మాయాకృత్యము నెఱింగి వారున్న యాశ్రమమున కేదియుం దెలియని వాని చందమునఁ జనుదెంచె. ఇల్వలుం డతనిఁ బూజించి, భోజనమునకు నిలిపి, వాడుక ప్రకారము కపటవేషమును

వధించి యాగఫలముఁ బెట్టెను, దానిని కుంభజుండు భుజించి హస్తపాద ప్రక్షాళనం బాచరించి వచ్చినంతట, ఇల్వలుఁడు తమ్ముని నెప్పటిరీతిగాఁ బిలుచుటయు మునివరుండు తమచేతితో పొట్టఁదడవుచు, జీర్ణించి పొమ్మని పలుకుటయు, వాఁడు వెలువడి రాఁజాలక జీర్ణించె. అంతకుంభజుం డిల్వలునిఁ జూచి "ఓరి దుష్టాత్మా! మీరు చేయుచున్న మాయను నే నెఱుంగుదుం జుమీ? ఏల పిలచెదవు? నీతమ్ముఁడు జీర్ణంబయ్యె. నింక వచ్చుట యెట్లు? ఈలాగు సాధుజనుల హింసించుచుండిన మీకు తగిన శిక్షఁ గావించుట యావశ్యకంబగును, నీసోదరుండు నశించె, ఇంక నీవును నాశమగుదువుగాక" యని పలికి యత్యుగ్రదృష్టులు వానిపైఁ బరగించిన తక్షణంబ యిల్వలుండు భస్మంబయ్యె ఇటుల నయ్యిరువురు రాక్షసులను బొలియించిన ఘటోద్భవుని తమ్మునిఁ జూచుట మన కభ్యుదయ హేతువగు"నని తద్వృత్తాంతమును ప్రసంగింపుచు తదాశ్రమముఁ జొచ్చి యగస్త్యాజునిఁ గని ప్రణమిల్లిన యమ్మునీంద్రుండు బహువిధముల వారలసత్కరించె. ధరాసుతా లక్ష్మణులతోడ దాశరథి నాఁటి రేయి యచ్చోట గడపి, మఱునాఁటి ప్రొద్దుపొడుపున, యా తాపసోత్తముని యనుమతిఁగొని పైనంబై కదలి యగస్త్యాశ్రమముఁ గదియ సేతెంచి యవ్వనమునందలి కుసుమ పరిమళ మిళితంబైన వాయువులు పైనొలయుచుండగా నానందముఁ జెంది లక్ష్మణునితో "తమ్ముఁడా! కుంభసంభవుని యాశ్రమముఁ జేరితిమి. ఆహా! ఎంత రమణీయముగాఁ గనుపట్టుచున్నదో గనుము. ఇచ్చోట జాతి వైరములేక సకల జంతువులును గలిసి మెలంగుచుండుట యత్యద్భుతము ఈ వనముననుండి తపమాచరించుచు మనుజులు, యక్షగంధర్వసిద్ధ విద్యాధర గరుడకిన్నర ప్రముఖ దేవ శరీరధారులై విమానములపై స్వర్గమునకుఁ బోవుచుండుదురు. ఇమ్మునిశేఖరునిఁ గొలుచుటకొరకై సంతతమును దేవగనము లరుదెంచుచుండుదురు. ఇట్టి విశేషము లన్నియు నసామాన్యమైన యగస్త్యుని ప్రభావముచే గలిగి, యద్భుతంబై గనుపట్టుచుండును, ఇమ్మునీంద్రుని సామర్థ్యముం జెప్పెదను వినుము. వింధ్యపర్వతము మేరువుతో పగబూని సూర్యమండలము పొడవునఁ బెరిగి రవి మార్గమునకు నిరోధము గలిగించుటయు దేవతలవలన ప్రార్థితుండై యమ్మునివరుండు లోకహితార్థముగా తాను దక్షిణ దిక్కునకు వచ్చుచు తత్పర్వతమును భూమిమట్టమునకు సరిగా క్రుంగులాగున చరణాంగుష్ఠముచే నదిమెను. అది మొదలు వింధ్యము పెఱుగ వెఱచియుండు, మన కెంతయు క్షేమకరము,

వనవాస శేషమును జేసి మునివరుని సేవించుచు నిచ్చటనే యుంటి కడ పటకుఁ దలంచినాడను. లక్ష్మణా! త్వరితముగా నీవుముందు చని మన రాకను తపోధనున కెఱింగింపు మా"మ్మని పలుకుటయు సౌమిత్రి రయమున నడిచి యాశ్రమ ద్వారమున కరిగి యటఁ దోఁచిన మునికుమారు నొక్కనిం బిలిచి తమ నామములును. నాగమనమునుం జెప్పి మునికులేశ్వరున కెఱిగింపు మనియెను.

ఆ మునికుమారుండు త్వరితముగా చని యగ్నిహోత్రి గృహమున నుండు తపశ్శీలు న త్తపోధనుంగాంచి "స్వామీ! దశరథ రాజనందనుండైన రాఘవేశ్వరుండు భార్యయు ననుజుండును వెంటరా నరుదెంచియున్నాఁడు. ఆశ్రమద్వారమున నిలిచి తమ రాక నెఱిగింపుమని పంచినాఁ"డని విన్నవించెను. అగస్త్యుండు శిష్యునితో "రామచంద్రుండచట నిలువనేల? వచ్చుట కతని కాటంకమెయ్యది. శీఘ్రముగాబోయి తోడ్కొని ర"మ్మని పనిచెను. ఆ శిష్యుండును బిరబిరంజని లక్ష్మణునిం దోడ్కొని రామచంద్రునిఁ జేరబోయి, "రఘుకులనాయకా! రమ్ము మునివరుండు మిమ్ము శీఘ్రముగా దోడ్కొని రమ్మని చెప్పినాఁ" డని పలికి వారల వెంటబెట్టుకొని పోయెను.

రామచంద్రుం డాశ్రమముఁ బ్రవేశించి మునీంద్రునియొద్ద కరిగి యనుజ సహితుఁడై నమస్కరించెను సీతాదేవియు మ్రొక్కెను. అపుడు మునిశ్రేష్ఠుడు రామలక్ష్మణులను మహా సంతోషమున నాలింగనముఁ జేసి జనకజ నాదరించి యుచితభంగి మర్యాద లొనరించి యుపవిష్టులం జెసి కుశలంబడిగి శిష్యునింగాంచి "ఓరీ! ఈరామచంద్రుఁడు దేవతల కంటె నధికుండు. ఇతనిఁ బూజించుట వేల్పుల బూజించుటకన్న నధికమగు కార్యము నీవు త్వరితముగా చెఱువునందు మిగిలియున్న హోమశేషమునుదెచ్చి యీ పురుషోత్తమునకుఁ బెట్టు" మని యాజ్ఞాపించిన వాఁడట్లేగావించె. తపస్వి రామునిఁగని "దశరథనందనా! అతిథియింటికి వచ్చినపుడు శక్తివంచనలేక కలిగినవట్టుంబెట్టని పాపచిత్తుండునరకమున తన మాంసమును తాను భుజించుచు ఘోరదుఃఖము లనుభవించునని పెద్దలు చెప్పుదురు, కావున నిన్ను సంతుష్టునిఁ జేయుట యావశ్యకము. ఈ హోమ శేషముఁగొను"మని చెప్పి యుక్తవిధిం బూజించి. యమోఘంబైన ఖడ్గమును, విష్ణు సంబంధమైన శరాసనమును, నక్షయ తూణ యుగమును, నొసంగిన పిమ్మట "రాఘవేశ్వరా! మఱియు నీకుకావలసిన వానిని గోరుమిచ్చెద" నని చెప్పెను.

జనకజాప్రియుండు సంతసించి "దేవా! భవత్కృపా సమృద్ధివలన నన్నియుం గొదువలేక యుండగా కోరవలసిన దెద్దికలదు? ఏదియును లేదు. కాని మాయందు కృపాదృష్టులు నెఱయఁజేసి, మేము నివసించుటకు యుక్తమైన స్థలమును జెప్పుడు చాలును. నేను మీచెంతనే నివసింపఁ గోరియున్నవాఁడ" నని వేడుటయు, కుంభజుండు సంతోషించి "రామచంద్రా! ఇచటికి కొంతదూరమున గౌతమీతీరమున పంచవటం బను పేరుగల వనంబొకటియున్నది. ఐదు గొప్ప మఱ్ఱిమ్రాకు లుండు చోటు గావున యావనమున కట్లు నామము కలిగెను. మీరు నివసించుట కది యెంతయుం దగినచోటు అచ్చోటికేగి యవ్వనము వసింపుఁడు పొం"డని దీవించి మార్గముఁ జెప్పి వీడ్కొలిపెను.

—* జటాయు దర్శనము. *—

అంతట రామలక్ష్మణులు సీతాసహితులై యవ్వనమువిడిచి పంచవటమున కరుగుచుండు సమయమున నెదుట మార్గమున, పర్వతము వంటి గొప్ప శరీరమును, గండభేరుండాది పక్షులను సయితము చీల్చి కబళింపఁజాలిన ముక్కును బాల సూర్యబింబమునుం బోలిన గుండ్రని యెఱ్ఱ కన్నులును, వజ్రాయుధమునకు తుల్యములై గోళ్ళునుం గలిగి యత్యాశ్చర్య కరముగా గనుపట్టుచున్న పక్షి నొకదానిని చూచిరి. మిక్కిలి పెద్దదైన యాపులుగు రామచంద్రుని, తనదాపునకు వచ్చుచున్న వానినిజూచి "ఓరఘునందనా! నేను మీతండ్రికి సఖుఁడను అరుణ పుత్రుండ. నాపేరు జటాయువు. నామిత్రుని పుత్రులగైన మిమ్ముఁ జూచుటఁజేసి యెంతయు సంతోషంబుఁ గలిగె" ననియెను.

ఇట్లు పలికిన యాపక్షిశ్రేష్ఠుని మాటలు విని యలరి రామలక్ష్మణులు డగ్గఱి సముచితాలాపంబుల నప్పతంగపుంగవునిం గొనియాడిరి. జటాయువు ప్రియంబు మీఱగా దాశరథింజూచి "రామా! సద్గుణధామా! అరువది వేలేండ్లు నిరంకుశుండై భూమిఁ బాలించిన మీతండ్రి నెనరలేని మిత్రుండనగుదును. అమ్మహా నాయకాగ్రణి నందనులరైన మిమ్ము తత్సమానులుగాఁ దలంపక నేను మఱవంగలనా? ఎప్పుడుగాని నేనేకార్యమును, నాకుదెలియక దశరథావనీశుండు చేసి యెఱుంగఁడు. నాతోడ నాలోచించి నా సమ్మతమునుగైకొని నాయోజనప్రకారముగా సతంతమేమిచేసినం జేయుచుండెను. ఇపుడు మిమ్ముచూడగానే ప్రాణతుల్యుండైన నాసఖుని దశరథక్ష్మాపతిని దలంపు జేయుఁ సమయము తటస్థించినది. పరమపుణ్యులైన మీదర్శనముచే నాకెంతయు క్షేమవచ్చుచు

న్నాఁడు. ఓరామా! మీరిటకు విచ్చేయుట మదీయ భాగ్యవిశేషమని భావించెదను. ఏమి కావలయునో యేమిచేయవలయునో తెలియఁ జెప్పుము. దుర్గమంబులైన కొండ శిఖరములనెక్కి చూచఁగోరియున్న నిమిషమున మిమ్మందఱఁ గొనిపోయెద. లేక జానకీదేవి కావలిగా యుండుటకు నిలిపి మీరెట కేనియుం బోయినను, జాగ్రతగాఁగాచియుం డెదను, మఱి యేమిచెప్పినం జేసెదను ఆజ్ఞాపింపుము. మీకు వలయు కృత్యంబులు జేయుటకంటె మించినపని వేఱొండు లే''దని పలికెను.

కౌసల్యాసుతుండు సంతుష్టుండై యావిహంగవరునకు తనయందు గలిగియున్న భక్తికిని ప్రియంబునకును సంతోషించి, జనక సఖుండైన యా జటాయువును పూజించి తదీయ జన్మప్రకారము నెఱుంగఁదలంచి యడుగుటయు. నప్పక్షి రఘువీరునకు తన వృత్తాంతంబుఁ దలంచి యిట్లని చెప్పఁదొడంగెను.

—* జటాయువు తన జన్మప్రకారము రామునితో చెప్పుట. *—

''దశరథాత్మజా! మదీయ జన్మప్రకారము వినఁగోరి యడిగితివి గాన చెప్పెదను వినుము. సృష్ట్యాదియందు పదునెనమండుగురు ప్రజా పతు లుదయించిరి, వార లెవ్వరనగా, కర్దముఁడును, విక్రీతుఁడును, శేషుండును, సంశ్రయుండును, బహుపుత్రుండును, స్థాణుండును, మరీచి యు, నత్రియు, గ్రతువును మహాబలుండును, బులస్త్యుండును, బులహుం డును, ప్రచేతనుండును, దక్షుండును, నాంగిరసుండును, వివస్వతుండును నరిష్టనేమియుఁ గశ్యపుండును, ననువారలు వరుసగా జన్మించిరి. అంత దక్షున కఱువండ్రు మహితలు జన్మించుటయు వారిలో పదమువ్వురు కన్యలను గశ్యపుఁడు పరిగ్రహించె. తక్కినవారలత్రో కొండఱును, ధర్ముం డును, కొండఱుఁ సోముఁడును నను మహాపురుషులు వరించిరి, కశ్యప పత్నులైన పదమువ్వురికిని గ్రమంబుగా, నతిదియు, దితియు, దను వును, గాళియు, నరిష్టయు, గపిలయు, సురసయు, సురభియు, వినతయుఁ, గద్రువయు. వ్యాఘ్రియు, క్రోధవశయు, దామ్రయు, ననునామంబులు గలిగియుండెను, వారలలో నదితి కాదిత్యులును, రుద్రులును, దితికి దై త్యులును, దనువున కశ్వగ్రీవుండును, గాళికి నరకకాలకులును, గంధర్వు లకు నప్సరసలును, నరిష్టకు సిద్ధులును, గపిలకు రథాంగంబును, ననంబులుఁ బుట్టి లుదయించిరి. సురభికి రోహిణియు గంధర్వియు, క్రోధవశకు మృగమ దయు, హరియు, భద్రదయు, మనుష్యను, భూతయుఁగపియు, దంష్ట్రియు,

శ్వేతయు, సురసికురనియు, వనస్పతియు, వనస్పతికి, వృక్షలతా వీరున్మాతలు ముప్ఫురును, తామ్రకు శ్యేనియు భాసయు, క్రౌంచియు, ధృతరాష్ట్రియు, శుకియునవెడి కూతులునుం బుట్టిరి. కద్రువకు నాగసహస్రంబులుదయించె సురసకు నేకశిరంబులగు సర్పంబులు నూఱుకలిగె వినత కరుణుండును, గరుడుండును నను విహంగప్రముఖు లుదయించిరి. అందు శ్యేనికి నరుణునకును, సంపాతియనువాఁడును, నేనును గలిగితిమి. నేనును గనిష్ఠుండ. నానామంబు జటాయువని మున్నచెప్పితి. కకుత్స్థ వంశాగ్రణీ! ఇది మదీయ జన్మప్రకార''మ్మని వివరంబుగాఁ జెప్పిన రాముండు సంతుష్టినొంది యాపక్షిపతిని ప్రియోక్తుల సమ్మానం బెలర్పఁ బొగడి వీడుకొని కదలి దట్టమైన చెట్లును లయ గుల్మాదులునుం గలిగి వినోదంబుగా నొప్పుచు కన్నుల పండువుఁ గావించుచున్న పంచవట స్థలంబునకుం బోయెను.

ఇట్లుచేరి యట నొక రమ్యప్రదేశంబుఁ జూచి తమ్మునితో ''ఓ లక్ష్మణా! ఇచ్చోట ననుకూలంబైయున్నది. కావున త్వరితంబుగా పర్ణశాల నొకదాని నిర్మింపుము. వనవాస శేషంబు నిచ్చోటనుండి గడపుద''మని చెప్పిన సౌమిత్రియు సమ్మతించి యనువగు తరుశాఖలు ఖండించి, లతలు రజ్జువులుగాఁ బెనచి చాతుర్యం బెలర్ప రమ్యంబుగా శాల నిర్మించి, పూరిలను పైకప్పు గావించి చూపిన రామభద్రుం డానంద మొందెంది తమ్మునిఁ గౌఁగలించి, సీతాసహితుండై యా పర్ణశాలయందు వసించె. తత్సమీపమున తనకుగా వేఱొక్క శాలఁగట్టి యందు లక్ష్మణుండు తానుండి సదా సీతారాముల నేమఱక సేవించుచుండెను.

ప్రతిదివసంబును,సుమిత్రాసుతుండు మంచి~~నీరును~~, మేలైన ఫలంబులును, జనకనందన కోరిన పుష్ప లయచయంబులునుం దెచ్చి యొసంగి యన్నకును, వదినెకును సంతోషంబు గలిగించుచుండ, తత్కాలము రామచంద్రునకు మనంబున వనవాస క్లేశ మావంతయు లేక, సీతా సహితుండై విలాసంబున కాలంబుఁ బుచ్చుచుండె.

ఈప్రకారము కొన్నిదినంబులు జరుగుటయు, నొక్కనాఁడు రాఘవేశ్వరుండు లక్ష్మణునిఁబిలిచి ''తమ్ముఁడా! మీావదినెకు నేఁడు త్వరితంబున నంచి ఫలంబు లారగింపఁ దెచ్చియిమ్మ''ని చెప్పిన యతం డన్నకు మ్రొక్కి కదలిపోయి యటనట ఫలార్థంబు సంచరించుచుండె. అందు తత్పూర్వం బొకచోట విద్యుజ్జిహ్వుండను రాక్షసుని కొడుకు జంబుకుమారుఁడనువాఁ డొక వెదురుగుబురు మధ్యంబుననుండి ఘోర తపంబుఁ

జేయుచున్న యెఱింగి దేవేంద్రాదులు వానికి ప్రియంబుఁ జేయువారై భయంకర చంద్రహాసంబు నొకదానిని బుత్తెంచిన దానిని వాఁడు గ్రైకొననోల్లక యచ్చోఁ బడవైచి యుండుటయు నవ్వాలు లక్ష్మణుండు గాంచి కైకొని దాని వాఁడిమి నరయుటకై యచ్చోట లతావృక్ష సముదయంబు ద్రెంచుచుండె.

తత్సమయమున నవ్వనవాసులైన మునులు కొందఱా విధంబుఁ జూచి ప్రసన్నముఖులై సౌమిత్రియొద్దకుఁ జేరవచ్చి "ఓయన్నా! ఫలయుతంబులును, కుసుమ భరితంబులు నైన యీవృక్షలతాదులఁ ద్రుంచుట యుక్తంబుగాదు. వాఁడిఁ బరీక్షింప వలసియున్న యదిగో? ఎదుట నుండెడి వెదురుపొద నొక్కవ్రేటునఁ దెగి కూలునటుల వేయుము. అందువలన దానిరీతి తెలియు"నని మునీంద్రులు చెప్పిన వల్లెయని లక్ష్మ

—* లక్ష్మణుండు జంబుకుమారునిఁ జంపుట. *—

ణుండు తన కరంబుననుండు నూతన చంద్రహాసంబులు జరిపించి, ప్రచండబాహుదండం బెత్తి యవ్వెదురు పొద నొక్కవ్రేటునం బడ నఱికిన, యాతపోధనులు మెచ్చి యతనిం గొనియాడిరి. సౌమిత్రి తాను నఱికిన వెదురుపొద నడుమనుండి తెగిపడిన రాక్షసునిం గని మునీశ్వరుండని తలంచి దిగులొంది "అకటా! పుణ్యశీలుండైన తాపసోత్తముని జంపి, పాపంబుఁ గట్టుకొంటి. ఏమిచేయుదును? ఈ వృత్తాంతంబు వినియన్ననాపై నెంతకోపమును జెందునోకదా?" యని దుఃఖాక్రాంతుఁడై యేమియుఁ దోచక ఫలంబులుకొని రఘునాయకునియొద్ద కరిగి మ్రొక్కి దీనాననుండైయున్న యతని తీరుంగాంచి రామచంద్రుం డాలింగనము గావించి "తమ్ముఁడా! నీవు నేఁడు ఖిన్నుడవై విన్నఁ బోయియుండుట కేమికారణము? చెప్పి నాసంశయమును నివారింపు"మని యడిగిన యతండు జరిగిన తెఱంగు విన్నవించెను.

ఆవృత్తాంతమును విని రామచంద్రుండు కటకటంబడి "లక్ష్మణా! అయ్యో! ఘోరపాతకంబు సిద్ధించెనే! ఇది బాయు విధంబెట్లు? ఏమిచేయుద"మని మిక్కిలి విచారమును బొందుచున్న సమయంబున వారియొద్దకు మునులు కొందఱు వచ్చి రామచంద్రునుం డనుజ సహితంబుగా మ్రొక్కిన వారి నాశీర్వదించి వారిచే పూజింపఁబడి యాసీనులగుటయు, దాశరథి యమ్మహాత్ములంగాంచి. మునివరులారా! నాతమ్ముఁ డెఱుంగక ప్రమాద వశంబున నొక తపోధనుని వధించె. మీర లనుగ్రహించి తత్పాతకం బితని బొందకుండునట్లు చేసి మృత్యువొందైన తపస్వి జీవించు

నట్లు ప్రాణంబు లొసంగు''దని ప్రార్థించెను. అన్నృపకుల శిఖా వచనంబులు విని యమ్మునులు మందస్మిత వదనులై రఘునందనుని గ్గని నిరి. "మహీరకుల వల్లభా! దీనికై మీరు విచారము నొందవలదు. సౌమిత్రిచే దునిసినవాఁడు తాపసేంద్రుడుగాఁడు. వాఁడు క్రూరుండగు రాక్షసుండు, వాని వృత్తాంతమును జెప్పెదను వినుమ''ని యిట్లని చెప్పం దొడంగిరి.

—* మునులు రామునకు జంబుకుమారుని తెఱంగుఁజెప్పుట. *—

"రాఘువేశ్వరా! విద్యుజ్జిహ్వుం డనువాని కుమారుండు జంబు కుమా రాభిధానుండు మహాక్రూరుండు. తన తండ్రి పగదీర్చుటకై దేవేంద్రుని గూర్చి యఖండిత తపంబును సలుపఁదొడంగె. అత్తపంబున కింద్రుండు మెచ్చి సాంద్రద్యుతీ భాసురంబగు చంద్రహాసంబును బనిచిన నైగొల్లక "మదీయ తపంబున కిదియో? యొసంగుట. ఈ పట్టంబేమి టికి?'' యని వాఁడు దానిని నిరాకరించె. యదిగాంచి ఈ లక్ష్మణుండు దానింగొన ఫలవృక్షంబుల దునుముచుండుటయు మేము చూచి యా రాక్షసుండున్న వెదురు గుమింజూపి వానిని చంపిచువారమై యగ్గుమిం ద్రెంపుమని పురికొల్పితమి. ఇతండు మాచెప్పిన చొప్పున నటికి యా వెదురులతోడ తెగిన ముని వేషధారియైన యా దనుజునిఁగని తపసి యని యెంచి భయదుఃఖంబు లతిశయించపగా వేగంబున సీతయొద్దకువచ్చి తద్వృ త్తాంతంబు దెలియఁ బలికె. ఈమహాకార్యంబుఁ జేయుటవలన నిత నికి మిక్కిలి పుణ్యంబు సంభవించె. అవంతయుఁ బాపంబుఁలేదు. మీ రింక వగవకు''డని దెప్పి దుఃఖమును తొలంచి నిజాశ్రమంబులకేగిరి.

అంతట జంబుకుమారుని తల్లియు, ఘోరరూపిణియు క్రూరచిత్త యున్నైన శూర్పణఖ యనునది వాడుక ప్రకారంబునభోజనంబుఁగొని వై శంబ చనుదెంచి నెదురు పొదతోడ తెగిపడియున్న కొడుకుంజూచి, సువ ర్ణముఖియై మహా దుఃఖముతో "హా! నాముద్దుపట్టీ హా! జంబుకు మారా! కటకటా? నిన్ను నిష్కారణంబుగా ఖండించిన దుండగుఁ డెవ్వఁ డోకదా! మానవ్రతంబుఁబూని. తండ్రినిఁజంపిన వారిపై పగఁదీర్చుకొను టకై దృఢనిష్టం దప మాచరించుచున్న నీ విటుల దెగిపడి యుండుటం జూచి నంతట నామనం బెటులనోర్చును? ఈపుత్రశోకంబు నెటుల భరిం పఁగలను? ఇటువంటి క్రూరకృత్యంబున కొడిగట్టిన దుష్టాత్ముని ప్రాణం బులను గొనినంగాని నా హృదయాంతర తాపంబు శాంతింప''దని యేడ్చి యార్భటింపుచు మునిజను లున్నచోటి కరుదెంచి, కన్నుల నిప్పులురు

లఁగా మహాకోపదృష్టుల వారలంగని పండ్లు గొఱుకుచు "ఓదుష్టులారా! అక్రమంబనక నాకుమారునిఁ జంపినవాఁ డెవ్వండో నిజముఁబల్కుఁడు! చెప్పకుండినచో మిమ్ముందఱ నొక్కసారిగ నీ క్షణంబున వధించెద విడువ"నని బెదరించుచు సమీపించుటయు భీతినొంది మునులు గడగడ వడంకుచుండ, వారిలో నొక్కండు ధైర్యంబు నవలంబించి దానికిట్లనియె.

ఓ శూర్పణఖా! మేమెవ్వరమును నీకుమారున కేకీడును జేసిన వారముగాము. మాపైఁ గనలెంద నేమిటికి? నిరపరాధులమగు మము జంపవచ్చుట న్యాయమగునా? ఎవఁడో బలాఢ్యుండును శూరుండునునైన రాజకుమారుం డొక డీవనంబున కరుదెంచి సంచరించుచుండిన నీకుమారుని ఖండించి పోయెను. వారించుటకు శక్తులము గామిచే తద్వృత్తాంతమును చూచుచుండి నీతోడ బలుకఁదలంచి యుంటిమి. అతని గాని యతఁడు పోయినచోటును గాని మే మెఱుంగము. ఇంకను నమ్మహావీరుం డిందే యెటనైన నుండనోపు"నని చెప్పెను. అతఁ డవ్విధమున బలుకుటయు నాగ్రహావేశంబున యాశూర్పణఖ "యా రాజనందనుం డెవండో కనుగొని వానిని వధించెదఁగాక" యని యెంచి గహనంబంతటం దిరిగి వెదకుట కారంభించెను.

ఈరీతిగా వెదకుచు రామచంద్రుడున్న పర్ణశాలను సమీపించి వచ్చి తత్పూర్వము లేని పర్ణశాల యచ్చోట క్రొత్తగా నిర్మింపఁబడి యుండుట గని యాశ్చర్యమొంది చేర నరిగి యందు సీతాదేవితో సరస సల్లాపంబు లాడుచున్న రామచంద్రునిఁజూచి, తామర రేకులం బోలు విశాల నేత్రములును. వెడద యురంబును, దీర్ఘములైన బాహువులును

—* శ్రీరామలక్ష్మణులు కడకు శూర్పణఖ వచ్చుట.*—

చంద్రబింబ సదృశంబైన ముఖంబును నీలమేఘమువంటి దేహచ్ఛాయయుం, గోమలాంగకంబులునుం గలిగి, చిత్రజ సన్నిభుఁడై యొప్పుచున్న రాఘవేశ్వరు రూపంబునకు మెచ్చి, యెంత తడవు చూచుచున్నను తనివి గలుగకున్న, విస్మయావహచిత్తయై తనలో "మాయురే! ఇదిగదా చక్కదనము. ఇతనికి సమానుండైన పురుషుండు ముల్లోకముల వెదకినను మఱియొకఁడు గలుగఁడు. బాగుబాగు! చక్కగా వికసించిన తామరపూవు రేకులవలె కన్నులును, రేయింబగలును కళాహీనంబుగాక ప్రకాశించు చంద్రబింబమునకు సాటిఁజేయఁదగిన నెమ్మోమును, నును పారి నిగ్గారి తనకు దిక్కరుల తుండములవంటి బాహువులును, నిండ నీలమణుల కాంతిని ధిక్కరింపఁబోలిన తను కాంతియుం గలిగి నయనాభి

రాముఁడై యొప్పుచున్న యీపురుషోత్తముని సొబగు వర్ణించుట కెవరికి సాధ్యమగును?" అని పొగడి డగ్గఱి వినయంబుతో "ఓయి సుకుమార శరీరా! నీవెవ్వఁడవు? నీపేరును కులంబును వినుటకు ప్రియంబు గదిరేఁ గావున వచింపు"మని ప్రార్థించె. జానకీప్రియుండా రక్కసింజూచి తన వృత్తాంతమంతయు వివరముగాఁ జెప్పెను.

ఆ సమాచారంబును విన్నంతట యది రామునితో 'రాజనందనా! నీ యుదంతంబును జెప్పినాఁడవుగదా! ఇంక మద్వృత్తాంతంబు చెప్పెదను విను"మని యాపురుషశ్రేష్ఠుని గాంచుటచేతను, మాటలాడుటచేతను, మనంబున కామ మంకురింపగా గొప్పతనంబును జెప్పి యతని లోఁగొను తలంపున నిట్లనియె.

"భుజా! బలపరాక్రమ సామర్థ్యంబులచే శత్రు భయంకరుఁడై ముల్లోకములను జయించి దేవతలచే వెట్టిఁగొనుచు సకల భోగములను ననుభవించు చుండువాఁడును, మహాప్రతాపవంతుఁడును, లంకాపురాధినాథుఁడును, నైన పంక్తివతనునకు నేను సోదరిని. నాపేరు శూర్పణఖ ఓ రామచంద్రా! స్త్రీలచిత్తములు చంచలములుగదా; ఇటవచ్చి నీసౌందర్యమును చూడగనే నామనంబున నెనలేని మోహాము జనించినది దాపనేల? కలిగిన మాటను చెప్పెదను. నీపై వలపుఁగొంటిని. కావున మదీయ ప్రియుండవై నాకోరికఁ దీర్పుము. నన్ను గూడితివేని నీకు మిక్కిలి మేలగును. ఈ వనంబున జనస్థానమనుచోట నా యన్న ఖరుండను వాఁడొకఁడు నివసించుచున్నాఁడు, అతఁడు మహా పరాక్రమవంతుఁడు, బహుళ సేనాసమేతుఁడు ఆదైత్య శేఖరుండు నన్ను చేపట్టిన నిన్ను గని మరదివని యెంచి చాల నీకు సహాయముఁ జేయును. నీవిచట నిర్భయంబుగా సంచరింపవచ్చును నీ భార్యయైన దీనిని విడువుము. ఛీ! ఇది నీకు తగినదికాదు? కుమారియుం జెడి పయునై దీని సంబంధము నదలి యన్ని శుభలక్షణంబులం దనరిన నన్నుగూడుము. నీవంటివాని కిటువంటి కొఱమాలిన దుర్లక్షణములు గలది యాలగుట కేవలముహీనతగాయున్నది. నేను దీనినిజంపి భక్షించెద. నేనన్ననో, నీమనంబున కేమాపు ప్రియముగా నుండునో యట్టి యాకృతిఁదాల్చి నిన్నే సంతోషమొందుదట్లు చేయుచుండుదును. నాతోడ మదనకేళిఁ గూడినప్పుడు నీకుం గలిగించెడి యానందం బెట్టిదియో యెఱుంగుదువుగాక ఇచ్చట మన మిరువురమును సురతకేళిని దేలవలయుచనినచో యే కాంతస్థలమత్యావసరముగదా! ఇపుడన్ననో, నీ తమ్ముఁడొకఁడు మనకు దాపురించియున్నాఁడు

నీవిని సోదరుండని యెంచి కరుణచూపవలదు. నేను నీవిని సముచితము వధించెదను. అంతట మనతోనుండు తీరును, స్వేచ్ఛా విహారంబున కను వగును. నాకూట కష్టపలుకక మోహోద్వత్తచిత్తనై ప్రార్థించుచున్న నన్ను మన్నించి మదీయ వ్యామోహంబు నడంచి నీవును ననుపహాన సుఖంబు ననుభవింపు''మని వలపుతోడి చూపులొప్పఁ బలుకుచున్న యామదనిశాత్మ మాటలువిని, రఘువరుం డుల్లగిల్లి దానితో ''ఓ మగువా! నేను భార్యనుగలవాఁడను. ఇదె చూచుచున్నావుగదా! ఒకతెయుండగా వేఱొకతెం గోరుట న్యాయముగాదు. ఈ సుందరాంగిం జంపుటయు నక్రమము. మిమ్మిరువురనుంగూడి యుండినచో యెట్లును మీకిరువురకును మత్సరము కలుగక తప్పదు. నీవంటి మంచిదానికి సవతిపోరు గలిగించుట సమ్మతము గాకున్నది. కార్యవిధానముఁ జెప్పెదను వినుము. నీవు మిక్కిలి మోహమునుగొని వచ్చినప్పుడు నిన్నుఁ నిరాకరింపరాదుగాన, మత్సదృశుండును, చతురుండును, యౌవన వంతుఁడును నైన నాతమ్ముఁడు భార్యలేనివాఁడై యున్నాఁడువితలనీయొద్ద కేగికోరికఁ దీర్చుకొనుము పొమ్మ''ని చెప్పెను.

రామచంద్రుం డటుల బలుకుటయు నవి పరిహాసోక్తులని యెఱుగలేక యాచెడిప సత్యంబయని నమ్మి బిరబిర లక్ష్మణునియొద్ద కరిగి తన యభిప్రాయంబును, రాఘవేశ్వరుండు చెప్పినమాటలుం దెలియబలికి 'ఓ సుకుమార సుందరాకారా! వలచివచ్చిన యాఁడుదాని కోరికందీర్పక నిరాకరింపకూడదు. మిక్కుటమైన మోహంబనెడి యురిలో దగులువడి తత్తఱించుచున్న నాపరితాపంబు దొలంగులాగున నాతోడఁగూడి మదనకేళిం దేలించి యానంద మొందింపుము. క్షణము తడవోనరించినను, నేనింక నోర్వఁజాల''నని బత్రిమాలుచున్న దాని పలుకులు విని లక్ష్మణు తలయూఁచి తనకు పట్టరాని నగవును ప్రయత్నంబున నడంచుకొని ''ఓ సుందరాంగీ! ఇది యెంతటి వెఱ్ఱితన మనవలయును? లోకంబునం గల పురుషులలో శ్రేష్ఠుండును, రూపమందును, జాణత్వమందును, నధికుఁడును నైన రామచంద్రుం డుండగా, నీ వతనివిడిచి నాయొద్ద కరుదెంచుట యొప్పునా? నే నమ్మహాత్ముని సేవకుఁడను. ఇటువంటినన్నుఁ గూడినచో నీవును నతనికి దాసివై యుండవలయును గాని, ఇసుమంతయు నీకు గౌరవము కలుగబోదు. నీయంతటి యుత్తమ కాంత యగౌరవస్థితిని జెందుట యనిన నగుబాటు గదా! ఇసీ! తగిన చందముగాదు. రామునకు నీపై ననురాగము లేదని తలంచితివి గాఁబోలు. అతఁడు నిన్ను నాయొద్దకు

బనుచుటకు కారణము నీవు గ్రహింపఁజాలవైతివి. నేను తెలిసికొంటిని. ఏలననగా, నిన్ను తా నటునిటుంద్రిప్పి నీ నడుమును, కులుకులును, తళుకు బెళుకులునుం జూచి సంతసించుట కొఱకై యిట్లు ప్రవర్తించెను. ఈమె కక్కుతీఱును. ఈ కన్నులయందమును, ముఖ విలాసమును, మేని కాంతియు, లోకంబున మఱే యే యువతిగలదు? ఇటువంటి లావణ్యనిధినైన నిన్నా రామచంద్రుండు విడుచునా? నిన్ను చూచినది మొదలు నీ వలపునఁజిక్కి రామభద్రుండు తపించుచుండును సుమీ! వైళంబ నీవతనియొద్ద కరుగుము. నీవింక నాకు వదినవైతివి, తడవుజేయక పోయి యా గుణ రత్నాకరుంగూడి నీకోరికం దీర్చుకొను''మని నమ్మబలికెను.

లక్ష్మణుని మాటలు నిజములుగాఁదలంచి శూర్పణఖ యత్యానందమునుబొంది కులుకుచు మరలి రామచంద్రునియొద్ద కరుదెంచె. అటులవచ్చిన యావికృతాంగిం జూచి జనకరాజనందన పకపకనవ్వె. తన వంకఁజూచి యామె నగుటకు శూర్పణఖ మిక్కిలి కోపమునుజెంది రామచంద్రునితో "సుందరాంగా! చూచితివా! ఈ దుస్స్వభావ యువతి గానెంచి నన్నుచూచి నవ్వుచున్నది. అపుడే దీని సవతి మత్సరమును జూపుట కారంభించినది. భళీ? ఇటువంటిది మనకేమిటికి? దీనినిపుడేచంపి బక్షించెదను. పిమ్మట మన కేకష్టమును నుండదు. ఇరువురమును నిష్ట వినోదములం దేలుచుండ వచ్చును. నీవింక నేమియు నడ్డుమాట పలుక వలవ'' దనిచెప్పి, కొఱవులభంగి మండుచున్న కన్నులనుండి నిప్పులు రాలుచుండగా నోరుందెఱచుకొని చూచుటకు భయంకరముగా సీతను


—* లక్ష్మణుండు శూర్పణఖ ముక్కు చెవులం గోయుట. *—

మ్రింగుటకై డాయఁ జనుదెంచె. దాని యుగ్రాకృతింగని భూపుత్రి భయమున మైవడంకుచుండ పతి మఱుగుఁజొచ్చిన, యొయ్యన రామచంద్రుం డొక్కచేతితో యామె రెట్టంబట్టుకొని రెండవకరముతో యా రాక్షసిని చెంతకుఁ జేరనీక పట్టుకొనియె. ఆలాగు పట్టినను నిలువక యది మహాక్రోధముతో జూచుచు గ్రుడ్లు గిరగిరం ద్రిప్పుచు సీతను మ్రింగ నుంకించుచున్న. దాని దుశ్చేష్టితమునెఱింగి రామభద్రుండు సౌమిత్రిం బిలిచి "తమ్ముఁడ! క్రూరులును దుర్మార్గులునునైన వారలతో పరిహాస ములాడు టెంతయుం జేటును దెచ్చుననుట నిశ్చయము. చూచితివా! ఈ నేరము మనయందే యున్నది. ఎగతాళికై మనము పలికిన పలుకులవలన నిపుడు జనక తనయకు కీడుమూడున ట్లేర్పడె శీఘ్రముగా నిటురమ్ము. ఈ దుష్ట[illegible] దీని - ప్రాయశ్చిత్తము చేసినంగాని -

యిది శాంతినొందదు. దీని నింక విరూపింజేసి యనుపు" మని యాజ్ఞాపించెను.

సౌమిత్రి త్వరితముగావచ్చి మిక్కిలి కోపముతో శూర్పణఖను బట్టుకొని తన చేతివాలుతో, బిరబిర దానిముక్కును చెవులునుంగోసి "దురాత్మురాలా! నీయందము ముందటికన్న నిపు డెక్కువ య్యెనది. ఇంక నిట నిలువక బో" మ్మని పలుకుటయు, దుష్టచారిణియైన శూర్పణఖ యవ్విధమున భయమునొంది యరణ్యమున ప్రతిధ్వని జనించులాగున నేడ్చుచు, నోజను, కాలమేఘము చాడ్పున మీఁదికెగసి, రయమునబోయి, జన స్థానముఁజేరి, యట పెక్కండ్రు దనుజులు గొలువఁగా నిండుకొలువున్న తన యన్నయగు ఖరాసురుని ముందట నేలపైఁబడి పొరలుచు కడు దీనముగా రోదనముఁ గావింప దొడంగె. అతండు చెల్లెలి తీరుంజూచి యచ్చెరువునొంది, క్రోధ తామ్రాక్షుండై "సోదరీ! ఇట్టి దుస్థితి నీకేల కలిగినది? ఇటువంటి పాటు నొనరించినవాఁడెవ్వఁడు? నీవు నాచెల్లెలవనుట నెంచక, మదీయ ప్రతాపము నెఱుంగక, లయకాలుని కోఱలు మీటినట్లును, పురాంతకుని మూడవకన్నుఁ నటకాలన్ని నట్టును నీకిట్టి, యపకృతిఁ గావించి మదీయంబైన యాగ్రహమున కెవ్వండు పాత్రుం డయ్యెను? ఆదుష్టాత్ముఁ డెవ్వండో త్వరితముగా నెఱింగింపు. సపుత్ర మిత్రముగా వాని నిప్పుడ పొరిగొని నీసూడు నివారించెద తడవుఁజేయక వాని పేరుం జెప్పుము. పిమ్మట వాని దుర్గతిం జూతువుగాక" యని యడిగెను.

దుశ్శీలయైన శూర్పణఖ కన్నులనుండి జాఱుచున్ననీఱును నాసాకర్ణములనుండి కాఱుచున్న నెత్తురునుం గాలువను గట్టుచుండగా నేలఁబడి పొరలుటచే మెనుధూళిఁ బ్రుంగియుండగా, తన యన్న చెప్పినమాటలువిని రోదనము వీడి దుఃఖం బడంచుకొని కూర్చుండి, గద్గద కంఠరవముతో జరిగిన వృత్తాంతమును విశదీకరించి, సీతా రామలక్ష్మణులు పంచవటమున నుండుటంజెప్పిన విని ఖరుండు మండిపడి, యంత శూరాసురులైన పదునల్గురు భయంకర రాక్షస వీరులంబిలిచి "పంచవట స్థలమున నిరువురు రాజకుమారులు నొక్క యువతియును వచ్చి నివసించి యున్నవారట మీ రచ్చోటికరిగి నాచెల్లెలి కంతటి భంగపాటుఁ గావించిన యాదుష్టులను వధించి మీరిమెకుప్రియము నొనరింపుఁడు. శీఘ్రముగా జనుం"డని యాజ్ఞాపించుటయు రాక్షస వీరులు పదునల్గురును



శూర్పణఖ ముక్కు చెవులు గోయుట.

గదలి శూర్పణఖ దారిఁజూపునదియై ముందు జనుచుండ, దాని పిఱుందన నడచి రామలక్ష్మణు లున్నచోటి కరుదెంచిరి.

కొంతదూరమున వచ్చునప్పుడే రఘువల్లభుండు శూర్పణఖ వెంట వచ్చుచున్న దైత్యులం జూచి సౌమిత్రిం బిలిచి వారి నతనికిఁ జూపి లక్ష్మణా! కంటివా? మనచే పరిభవింపఁబడి యిచ్చోటనుండి పోయిన పాపాత్మురాలైన రక్కసి తనవారియొద్ద కరిగి వారిని మనపైకిఁ దోడ్కొనివచ్చుచున్నది సుమా! మనమింక నూరకుండఁ గూడదు ర"మ్మని విశిఖములును. చాపమునుం బుచ్చుకొని, సీత వెఱఁగొందునని తలంచి యాదైత్యులు పర్ణశాలయొద్దకు వచ్చుటకు మున్నుగానే కొంతదూరము వారి కెదురుగాఁ జని "ఓ రాక్షసులారా! మీరిచ్చోటి కేల వచ్చితిరి? మీకు ప్రాణాపేక్ష గలిగియున్నచో మరలి మీయున్నచోటునకు శీఘ్రముగా నరుగుఁడు. నా పలుకులు వినక యుద్ధమునకు బూనుదురేని మీరింక బ్రతికి పోవఁజాలరు. మొదట జెప్పితిని, మీ యిష్టం" బని చెప్పెను.

—* రాముఁడు ఖరుండు పుత్తెంచిన దైత్యుల జంపుట. *—

ఆ రాక్షసుండు రామచంద్రుని పలుకులను లెక్కసేయక మహోగ్రముగా నార్చి యదలించి "ఓరి నరాధమా! రామా! నీవెంతటివాఁడవు? లోక భయంకరుండైన ఖరాసురుని పలుపోరులు జయమొందఁ జేసి యతని మన్ననకు పాత్రులమై విఖ్యాతినిఁ జెందియున్న మాకు నీవు లెక్కింపఁ దగినవాఁడవా? దేవతలు సయితము మమ్ముఁ జూచిన భయమొంది గడగడ వడంకుదురు. నీసామర్థ్యమును పరాక్రమమును నెట్టిదియో చూచెదము గాక"యని బింకపు మాటలు బలుకుచు డాయ నరుదెంచి యట్టహాసములును, పెడబొబ్బలును, సతిశయింపగా తమ చేతులంబట్టియున్న శూలములం ద్రిప్పి ప్రయోగించిరి.

ఇవ్విధమున పదునలువ్వురును నొక్కసారి పదునాలుగు శూలములు నైచుటయు, దాశరథి పదునాలుగు కత్తివాతి యమ్ములఁ నిగిడించి యా శూలముల నన్నింటిని ఖండములుఁ జేసి నేలఁబడునట్లు గావించెను. తమ యాయుధములు తునియుటయు, వార లాగ్రహమునించి, వెండియుం జండకాండములను ప్రయోగించుచున్న చూచి వానినెల్లం దునిమి యతిశయించిన కోపమున జానకీపతి యత్యుగ్రములగు పదునాల్గు బాణము లేక కాలమున యా దనుజులపైఁ బఱపిన వానిచే తూలి వార లొక్కమాఱుగా, దేవేంద్రుని వజ్రాయుధముచే ఱెక్కలు తెగి నేలఁ

కూలిన పర్వతముల చందమునఁబడి నోళ్ళనుండి నెత్తురులు గాఱుచుండగా ప్రాణములు విడచిరి.

అంతట శూర్పణఖ తన యన్నచేఁ జంపఁబడిన రాక్షసవీరులు నేల కూలుటంగాంచి భయముఁబొంది యార్చుచు బిగ్గఱ రోదనముఁ జేయుచు ప్రచండ వేగమునఁ బఱచిపోయి ఖరుని ముందరనిలిచి వెక్కి వెక్కి యేడ్చుచున్న చెల్లెలింగాంచి యతం డాశ్చర్యమంది "పడతీ! ఇది యేమి? మరల నిట్టుల నేడ్చుచు వచ్చితివేల? నీకు పరిభవము గలిగించిన వారిగర్వము నడంచుటకై మిక్కిలి బలీయులం బంపినాఁడనుగదా! వారు నేను చెప్పినట్లు చేయలేదా? ఇచటనుండి పోయినంతట నచ్చోట నెట్లు జరిగినదియుం దెలియకున్నది వారలేమైరి? ఏమిచేసిరి? ఊఱట నొంది శోకము నడంచుకొని జరిగిన వర్తమానము నెఱింగింపు" మని యడిగిన యా దుష్టచిత్త యన్నంజూచి "అయ్యో! ఏమిచెప్పుదును? నీవు పనిచిన పదునలుగురు శూరులను నొక్కసారిగా యా రాజన్యుండు వాడి తూఁపులఁ బ్రయోగించి నిమిషకాలమున నేలఁబడఁ గూల్చెను. ఇంక నీ వెందఱను బనిచినను ప్రయోజనములేదు. కార్చిచ్చుపైఁ బడిన మిడుతల పగిది సమ్మనుజేంద్రుని బాణార్చులచే భ్రమ్మగుదురుగాని బ్రతుకఁజాలరు. ఓ అన్నా! అతఁ డద్వితీయ పరాక్రమవంతుఁడు. సామాన్యులతని నెదిరించుట కష్టము. త్వరితముగా నీవే కదలి చని శక్తిగలదేని యా రాజనందనులఁ బరిమార్చి, నాకు గలిగిన పరిభవ దుఃఖమును మాన్పుము. చాలవైతివేని యింక నీ వీ జనస్థానమున నుండక మఱి యెట కేనియుం బొమ్ము. ఉండినందున కలిగెడి లాభమెయ్యది? అదియును గాక నేను నూతనమైన వృత్తాంతముం దెలిసికొంటిని. ఏమనగా, అయోధ్యాపతియైన దశరథుండను రాజునకు వారు నందనులఁట. రామ లక్ష్మణులనెడి యభిధానములు గలవార లిరువురును రాక్షస వధార్థముగావచ్చి యున్నారట. ఆ రాజపుత్రులు సామాన్యులుగారు.

నీప్రాపు తమకు గలదనెడి ధైర్యముతో దైత్య వీరులు గర్వమున బోయిభ్రమ్మగ్గిరి. నేనన్నో యిట్టుల నవమానితనై దుఃఖించుచున్నాను తోడఁబుట్టిన దాననైన నాయందుగలప్రీతిచేతనైనను నీవు వారిని మార్కొనవలదా? ఊరక నిరుపయోగ ప్రసంగముఁ జేయుచుండిన గలిగెడి దేమియున్నది? ఇంతవరకును నీవు మహాశూరుండవని యెంచుచుంటినిగాని నీ శక్తి యత్యల్పమగుట నిపుడు తెలిసికొంటిని. కాదేని యిరువురు మనుష్యులకు వెఱచి వారిని సంహరింప లేక నీవిట్టూరకుం

దురువా? దానవుల వధించుటకొఱకే వచ్చిన యీరాజపుత్రులు తాము వచ్చిన పనినిచేయక యిన్నికుండుదురా? పేద మునులపై చెలరేగి వారివి నానాబాధలును బెట్టుట యొకటియకాని నీవలన మఱియెయ్యెడిదొక్కటియునులేదు. లోకనయని జడదారుల నలంచు నీపరితాపము మహాశూరులైన దశరథనందనుల ముందుచెల్లునా? అది వట్టితలంపు నీశక్తియు సాహస విక్రమములును నిపుడు స్పష్టమయ్యె. సర్వమునుం దెలిసికొంటిని. ఇంక వేయి మాటలాడినను నేమిలాభము? అయ్యో? నేనెవ్విధమున దిక్కులేనిదాననై తినిగదా నాగతియేమి కావలయును? ఇట్లు దుఃఖించి యవమానమునకు లోనై చావవలసిన దానినేగాని వేఱు మార్గము లేదయ్యె. ఏమి చేయుదును? ఆడుదానిని తోడబుట్టిన దానిని యీతీరున భంగపరచిన మనుజునకు వెఱచి వానికిందగిన శిక్ష జేయ జాలనివాఁడు లోకమున నీవుదక్క మఱి యొకాంత సహోదరుండు యిన్నకయుండును? ఎవ్వనిమనం బెరియకుండును? కటా! ఇట్లైతిగదా! ఈస్థితిలోనుండు దుఃఖాక్రాంతను నన్నుఁజూచుచున్న నీశౌర్యము? నీ బల మెంతమాత్ర మనవలయును?" అని శోకించిన ట్లింతయుం దనయన్నకు రోషము బుట్టునట్లు పలికి గట్టిగా రోదనముం జేయుచు నేలంబడి పొరలుచున్న, చెల్లెలింజూచి మహా కోపమునుఁబొంది కన్నుల నిప్పులొలుకగా బొమలు ముడిపడుచుండగా క్రోధాధిక్యమున మైజుమర్వగా, పండ్లు పటపట గొఱుకుచు కాలావసరాంత కాకారుండై ఖరుండు శూర్పణఖ కిట్లనియె.

"ఏమీ! అక్కవా! ఇట్లు శోకింపనేమిటికి? నీకు దిక్కులేక పోయినదా? ఎంతమాట బలికితివి? నీయన్ననైన నాముందట యీరాముఁడు నిలువగలఁడా? వాఁడెంతటివాఁడు. వాఁడెవ్వఁడు! ఇంద్రాది దిక్పాలకులలోనను గరుడ గంధర్వ విద్యాధర ప్రముఖులైన వారిలోనను, నెవ్వనికి సాటియైనవాఁడని తలంచితివి? అట్టివంటివారలు నయితము మదీయ నామస్మరణ మాత్రమున వెఱచి పాదాక్రాంతులగుచుండుట నెఱుంగవా? చూడలేదా? ఇంక నీశోకముఁ జాలింపుము, త్వరితముగాఁబోయి యీ మనుష్యాధములంద్రుంచి నీకు సంతోషముఁ గలిగించెదను లెమ్ము లె"మ్మని చెప్పిన యీచెడిపెరక్కసి యీ పలుకుల కలరి ఖరునితో అన్నా! త్రిగజ ద్విఖ్యాత పరాక్రమో పేతుండైన పంక్తి పదనుండు భవత్సహాయముఁ గలుగుటచేగదా? సకల దేవతలను నిర్జించి దిగ్విజయముచేసి కీర్తి ప్రతిష్టలు గడించె. తలంచిన యెడల నసాధ్య

మైన కార్యము. నీకేదియును లేదు. ఎదురులేని కడిమిమెఱసి యెంతటి మహత్కార్యమైనం జేయగలవాఁడ వనుట నే నెఱుంగనే? వైళమున యీ మనుజాధిప సూనుల గర్వమునడంచి విజయమును బొందు”మని యనునయించి పలికెను.

అంతట ఖరుండు తన తమ్ముఁడును సేనాపతియునగు దూషణుఁ డను వానిఁబిలిచి “యిప్పుడతని మాయా వర్తనులును, కాలమేఘ కాంతులును, ధైర్య శౌర్య బల సాహస విక్రమములఁ బేరునొందినవారును నైన మొనగాండ్రగు పదునాలుగువేల సంఖ్యగల రాక్షసులకు సకలవిధా యుధాది సాధనములతోడ సిద్ధము గావించి యొక రథమును పన్నించి సైన్యయుతముగాఁ గొనిరమ్మని యాజ్ఞాపించిన వాఁడు నిజాగ్రజుని మాటవొప్పున సర్వ సన్నాహములును గావించి వచ్చి తద్వర్తమాన మెఱిగించె,

ఖరుం డంత సమర సన్నద్ధుండై చనుదెంచి, సువర్ణమయమును, రత్న ఖచితమును, రమణీయ పతాక శోభితమును, బహుతర నానావిధా యుధ యుక్తమునగు రథం బారోహించి, తమ్ములైన దూషణ త్రిశి రులును తమ తమ తేరులెక్కి యక్కజముగా బలములంగూడి యత్యు త్సాహమున వెడలుటయు, మేటిరక్కసులు దనకు చుట్టునుం గాపుగా వచ్చుచుండ, యీసేనకు ముందు శూర్పణఖయుం బోవఁదొడంగె.

—* ఖరాది రాక్షసులు రామునితో యుద్ధమునకై వచ్చుట. *—

ఆ సమయమున భూమి కంపించె ఖరుని బలముల కెదుట గుడ్ల గూబ లరచుట కారంభించె. రక్తవర్షము గురిసె, పిడుగులు పడఁజొచ్చె చుక్కలురాలె, సూర్యునకు చుట్టును పరివేషం బేర్పడియె. పట్టపగలు నక్షత్రములు గనుపట్టఁ దొడంగె. టెక్కెముపై గద్దగూర్చుండె. ఉన్న ట్లుండి ధ్వజము విఱిగిపడెలె, రథమునకుఁ గట్టిన గుఱ్ఱములు మ్రొగ్గె, నలుదిక్కుల నెఱ్ఱగాను గ్రమ్మె. ఆకాశమున చిత్రరూపములతో మేఘ సముదయముతోఁచె. ఎదురుగాలి వీవసాగె, వఱదులు పాపోవుచుండె. చీకటులు గ్రమ్ముకొనియె. ఖరుని యెడమకన్నును నెడమభుజమును నద రఁజొచ్చె. నతని కన్నులనుండి నిష్కారణముగా నీ గారఁ దొడంగె. మఱియు నిట్లు మహోత్పాతములు దోఁచుచున్న నాచుచు, జడియక నవ్వుచు, వీరాగ్రేసరుండైన యతండు వానిని గణింపక రాక్షసులతో యిట్లనియె.

"దైత్యులారా! ఈదుర్నిమిత్తము లెన్ని దోఁచిననేమి? వీనినిగని వెఱచి నేను మరలిపోవుదునా? క్రూరములైన నా బాణము లాదశరథుని కొడుకులపైఁ బ్రయోగించినపు డిసుములనే చుక్కలు పడఁగలవు. మృత్యువునకు సయితము మచ్ఛరములు మృతిని గలుగఁజేయును. ఐరావతము నెక్కి దేవగణములతోఁగూడి యింద్రుండు వజ్రాయుధమును పూనివచ్చినను, యుద్ధమున నాచే జచ్చును, ఇటువంటి ప్రతాపవంతుఁడనైన నాముందట నరు లెంతటివారు?" అని వీరాలాపములు సెలంగ ఖరుండు సమరకేళీ కుతూహలమున, శ్యేనగామియు, పృథుగ్రీవుండును, యజ్ఞశత్రుండును విహంగముండును, దుర్జయుండును, కరవీరాక్షుండును, పరుషుండును, కాలకార్ముకుండును, మేఘమాలియు, మహామాలియుఁ సర్పాస్యుండును, రుధిరాశనుండును, ననెడి పన్నిద్దరు మేటిరక్కసులు కెలంకులను, త్రిశిరుండు ముందటను, వెనుక దూషణ పురస్సరముగా, స్థూలాక్షుండును, మహా కపాలుండును, ప్రమాథియు, ననువారును జనుదేరగా నడచి పంచవటికి వచ్చుటయు, తత్సైన్యములను దవ్వులంగాంచి రామచంద్రుండు సౌమిత్రిం బిలిచి "లక్ష్మణా! చుప్పనాతి ప్రబల సైన్యముం దెచ్చుచున్నది. ఘోర సంగ్రామము ప్రవర్తిల్లంగలదు. జనకనందన యుద్ధమును గాంచిన వెఱగుపడును. కావున నీవు సీతం దోడ్కొనిపోయి సమీప పర్వతగుహలో యుండుము నేను వీరిని నాశము గావించెద. సంగరాపేక్షతో మఱి యేమియు నడ్డము పలుక వలదు పొ"మ్మని చెప్పిన సౌమిత్రి భూపుత్రినిఁ దోడ్కొనిపోయి పర్వత గుహలోన నామె నుండఁ జేసి తాను ధనుర్ధరుండై రక్షించుచుండె.

ఐదవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

ఆఱవ ప్రకరణము.

ఖరాసురుండు ప్రబల సైన్య సహితుండై యివ్విధమున వచ్చుటయు రాఘవేశ్వరుండు ధనుర్బాణములు ధరించి మార్కొని రాక్షస దళముపై నడరి కొండలంబోలు గజ సమూహములను, మేఘ పటలి

—* శ్రీరాముఁడు రాక్షస సైన్యంబుల నుఱుమాడుట. *—

వంటి తేపలును, సముద్ర తరంగముల కెనయైన తురంగములను, మ
దించిన దంతావళముల వంటి వీరభటులనుం బిలిచి చెండాడుటయు
దైత్యులు వివిధాస్త్రములును కుంత, తోమర, పాశ, ఖడ్గాది సాధన
ములనుం బ్రయోగించుచుండ వానినెల్లం దుత్తునియలు గావించి, మఱు
ప్రాకుసించియు, మర్మముఁగాడ్చియు, శిరములు ద్రుంచియు నంగములు
ఖండించియు, బడల వడంజేయుచున్న దాశరథి ముందు నిలువఁజాలక
రాక్షసులు చెదరి నలునంకలకుం బోవుచుండ, దద్విధముఁజూచి ఖరుండను
ముందువచ్చి రఘునాయకు నెదిరించి పోవఁదొడంగె,

అప్పుడు రామచంద్రుండు విజృంభించి నిజ ప్రతాపం బేర్పడ
ప్రచండ మార్తాండుని కైవడి వెలుంగుచు, రయము మెఱయ, మేటి
రక్కసుల నుక్కడఁగించి. పోరమున నెదిరించిన. త్రిశిరుజంపి, దూషు
ణుని రూపడంచి, ససైన్యముగా ఖరుని సంహరించి వృత్రాసురుని సం
చిన పురందరుని చందమున జయముతోనుండుచున్న తేజరిల్లు దేవ ముని
గణములు దుష్టాత్ముఁడైన ఖరుండును వాని యనుచరులు మడియుట
కెంతయుం బ్రమోదమునుజెంది రఘుకులాధిపునిం బొగడి యాశీర్వదిం
చిరి. పిమ్మట సీత లక్ష్మణులు నతనిం జేరవచ్చిన వారలతోడ గూడి
పర్ణశాల కరుదెంచి యిష్ట వినోదములనుండె.

కౌసల్యా నందనునిచే పూర్వోక్త ప్రకారమున రాక్షసబలముల
మడియుటయు, హతశేషులు దిక్కుఱి నలుదిక్కులకుం బాఱిపోవుటయు
నందు చావక తప్పించుకొనిన యకంపనుం డనువాఁడు భయాకులమానస
సుండై శీఘ్ర గమనముల లంకాపురమునకుఁ బోయి దశాననుని

—* అకంపనుండు రావణునకు ఖరాదుల వృత్తాంతంబుఁ జెప్పుట. *—

జూచి మ్రొక్కి యిట్లనియె. "లంకేశ్వరా! దశరథుండను వానికొడుకులు
రామలక్ష్మణు లనువారు తండ్రి పంపున నయోధ్యనుండి వచ్చి దండకా
టవిఁజొచ్చి పంచవటమున పర్ణశాల గట్టుకొని వసించుచు, శూర్పణఖను
ముక్కు సెవులంగోసి, సకల సైన్య యుతముగా ఖరదూషణ త్రిశిరుల
సంహరించిరి, మునులకు, ప్రియం బొనరించువారై రాక్షస సంహారము
నకుఁ గడంగ యెదురులేని కడిమిమెఱసి వర్తించుచున్నారు. వారిలో
పెద్దవాఁడైన రాముఁడనువాఁడు నిరుపమాన పరాక్రమవంతుఁడు. బహు
శాస్త్రవేది, యతని నెదిరించుటకు పురహరాదులకైనను శక్యముగాదు
జనిన పది యతిశయోక్తి కానేరదు. నిరుపమాన శౌర్య సాహసుఁడైన

మన ఖరదూషణ త్రిశిరులను పదునాలుగువేల రాక్షస వీరభటులను, రథ గజ తురంగములతోడ నతం డొక్కండె రూపు మాయించె. నీ వారింజంపి యపకృతిం గావించిన యా రామునిపై పగదీర్చుకొనం దలంతువేని యతని నెదిరించి యుద్ధముం జేసి జయించుట కష్టముగాని యొక యుపాయమునం బొలియింపవచ్చును. ఎట్లనగా, రాముని వెంట వచ్చి యున్న యతనిభార్య మిక్కిలి చక్కనిది. ఆ సుందరాంగి నెట్లైనను మోసపుచ్చి నీవు హరించినయెడల, భార్యను గోలుపోయిన దుఃఖమున రాముండు పొలియంగలండు. అతని తమ్ముండును తన యన్నవలె తానునుం జచ్చును. ఇదియ తగిన యుపాయము. ఇటులచేసి నీ యనుజుల జంపిన విరోధమును వారియాత్మలకు శాంతిగలుగఁజేయు"మని చెప్పెను ఖరాదుల మరణ వృత్తాంతమును విని రావణుండు దుఃఖించి రామునిపై మహాగ్రహమును బొంది "బళీ! ఆరాముం డెంతటివాఁడు? మదీయ పరాక్రమ సామర్థ్యముల నెఱుంగఁడు గాఁబోలు. మంచిది వానికి దగిన ప్రాయశ్చిత్తముం జేసినంగాని మదీయ చిత్తమునకు శాంతి గలుగదు. అకంపనా! నీవు చెప్పిన యుపాయము కడు మేలైనది. యుద్ధముం జేసి గానిం జెందుటకన్న నిది సులభమైన మార్గము. నీవునాయందు మిక్కిలి భక్తిగల మిత్రుండవగుటను, ఇట్టి మంచి నెరవుం బలికితివి. ఇపుడె యా రాముని దేవిం దెచ్చుటకు తగిన యత్నముం గావించెద"నని యతని పొమ్మని తాను తన మిత్రుండును, మాయావర్తనుండునునైన మారీచుని యింటికరిగి యతనిచే సత్కృతుండై, ఖరదూషణ త్రిశిరులు మడియుటయు, తత్ప్రతి క్రియగా రాముని దేవిందే దలంచుటయుం జెప్పి తత్కార్యమునకు సహాయముగా తనవెంట రావలసినదిగా కోరెను.

తద్వృత్తాంతమును విని మారీచుండు వెఱపునుబొంది "రావణా! నీ యత్నమును విడుము. ఆ రాముని నే నెఱుంగుదును. అతని సామర్థ్యం బద్వితీయమైనది. ఇంద్రాది దేవతలు సయిత మతనికి సమానులు గారు. వృథాప్రయాసమేగాని నీకిటుల జేయుటవలన లాభము గలుగదు. ఖరాదుల నొక్కండె నిర్జించుటవలననే యవ్వీరుని పరాక్రమము నెఱుంగవచ్చును. కడచి [illegible] లేని విరోధమును దెచ్చి పెట్టుకొననేమి కతన? నా మాటలు విని కోపము నుపసంహరించి స్వస్థచిత్తుండవై యుండుము. ఈపని నీకు క్షేమకరముగునది కా"దని పలువిధంగల హితము చెప్పి, రామచంద్రుని దివ్యాస్త్ర పాండిత్యమును మహిమయు, ప్రతాపమునువర్ణించి, కొనియాడి శాంతచిత్తుని గావించుటయు, దశముఖుం డ

తని వాక్యమువలన కోపముపేక్షి తన యత్నమును మాని మందిరమున కరిగి నెమ్మది నుండెను.

అట్టి సమయమున మహా బలవంతులైన ఖరదూషణాదులు బలములతోడ సంగర భూమిం గూలుటంగాంచి శూర్పణఖ యత్యంత భయ విషాదముల మనము గలంప తల్లడిల్ల, చేయునదిలేక తద్వృత్తాంతమును లోక విద్రావణుండైన రావణున కెఱింగింపనెంచి మహా నాదమున రోదనముం జేయుచు పాఱతెంచి లంకాపురముసొచ్చి, మంత్రులును, రాక్షస వీరులును గొలువ బేరోలగముననున్న పంక్తి ముఖుని కొలువునకుంబోయి తన వికృత రూపమునుగని రాక్షసులెల్లరు నాశ్చర్యమును బొందుచుండగా నేడ్చుచు రావణునింజూచి పరుష భాషణముల నిట్లనియె.

"రావణా! నీవు నీప్రియ మంత్రులతోంగూడి యివ్విధమున సంతోషమున నుండిన యంత్రియ చాలును, తక్కిన నీవారెవ రెట్టులబోయినను విచారింపవుగదా! వారెట్లులబోయినను యాజోలి నీకేమిటికి! భోగ ప్రియుఁడు స్వజనుల కష్టసుఖములను విచారింపుదుడు? అయ్యో! మాబోంట్లకు దిక్కెవ్వరున్నారు? కైలాసము నెత్తిన నీ భుజాబలము పెంపును, ముల్లోకములందునుం జెల్లుచుండు నీ యాజ్ఞయును, దిక్కులెల్లను గెలిచిన నీవిఖ్యాతియు, సంతతము నిండియున్న నీపేరు ప్రతిష్టలును, వమ్మైపోవగా, నీసోదరినైన నన్ను మనుజుఁ డొక్కఁడివ్విధమున పరిభవించి దుఃఖ మొందించినది చూచుచు, వాని నాము మడఁగింపక యున్నకున్న వాఁడవు, నీ పరితాప మేమిచేయుటకు? నీకు చెల్లెలనని చెప్పకొనుట కేః నాకు లజ్జగాయున్నది. అకటా? ఎక్కఁడియున్న, యెక్కఁడి తోడబుట్టువు రెవ్వరి కెవ్వరు గలరు? ఇందుకుండియు నాగతి యిట్లైనదిగదా!" యని యేడ్చెను.

వికారరూపముననున్న సోదరింగాంచి రావణుం డధికమైన కోపమును వ్యసనముజెంది "చెల్లెలా! దుఃఖము నడంచుకొనుము. ఎవండు నిన్ను పరిభవించి యిట్లుల జేసెనో వానిం జెప్పుము. ఆ దుర్మార్గుని గర్వము నడంచి వానిరూపు మాయఁజేసి నీకు సంతుష్టిఁ గలిగించెద" నని యడిగెను. అప్పుడది యన్నతో, "లంకేశ్వరా! సదా భోగముల నలవాటుపడి తగినవారల బనిచి వేగు లరయకున్న కారణమున నిట్టి దుఃఖములెల్ల గలుగుచున్నవి సుమా! విను"మని, రామచంద్రుండు సీతా

లక్ష్మణసహితుఁడై దండకారణ్యమున కరుదెంచి పంచవటియందు నివాసం బేర్పరచుకొని, మునిజనులకు ప్రియము జేయువాఁడై దైత్యసంహారముఁ జేయుచుండుటయు, తానచటికిపోయిన తన ముక్కు చెవులు గోసి విరూపఁ జేయుటయు, తద్వృత్తాంతము నెఱింగి వారల సంహరించుటకు ఖరాదులుపోయి బల సహితముగా మడియుటయుం జెప్పి "రావణా! ఆడుదాననని యారాముఁడు కరుణించి నన్ను చంపక విడిచిపెట్టిన కతన బ్రతికివచ్చి వృత్తాంతమును నీకుఁ జెప్పఁగల్గితిం జుమీ? అతనిప్రతాపమును, నస్త్ర ప్రయోగ కౌశలమును నత్యధికమైనది. ఎదిరించి యుద్ధముఁజేయుటకు సాధ్యముకాదు. ఆరాముఁ డొనరించిన యక్రమమునకు ప్రతిక్రియఁ జేయఁ దలంతువేని యతని భార్యను త్రిలోక సుందరియైన సీతనుదెచ్చి యిష్టభోగముల ననుభవింపుము, ఆ దుఃఖముచే నతండును వాని తమ్ముఁడును ప్రాణములు విడువఁగలరు. నా మనమునకు సంతుష్టి గలుగుట మాత్రమేగాక, నీకును నిదియొక మేలుకార్యముగా గలదు" అని బోధించెను.

తన చెల్లెలు చెప్పిన యుపాయమున రావణుండు మిక్కిలి సంతోషించి మోహవశుండై యట్లే చేసెదనని శూర్పణఖకు తృప్తి గలుగంబలికి, మంత్రులతో యోజించి, విక్రమించి రామునితో పోరు సల్పుటకంటె వంచనోపాయమున సీతం దెచ్చుటయు కార్యంబని నిశ్చయించి కొలువువిడిచి రథ మాయత్తముఁజేసి తెమ్మని సూతున కాజ్ఞాపించి,

—* రావణుండు సీతను దెచ్చుటకై పోవుట. *—

వాఁడటుల గావించుటయు, సకలాయుధ భరితంబైన యాకాంచన రథం బారోహించి, ప్రచ్ఛన్న మార్గమున వెడలి వియన్మార్గమునఁ బోవుచు, సముద్ర మధ్యమునం దచ్చటచ్చటంగల యనేకద్వీపములు గనుంగొనుచు నొక్కచోట బహు విహంగకుల సంకులమును, విటప పాళికాక్రాంతనోదోంతరాళమును నగు నొక్క పురాణ వటోత్తమము సూతునకుం జూపి "సారథీ! తొల్లి గరుడుం డమృతమునకుఁ బోవుచుండ గజకచ్ఛపముల భక్షించుటకు శతయోజన విశాలంబైన దీని శాఖపై వాని నిడుటయు భారమున గాకొమ్మవిఱిగె. అంత నక్కొమ్మయందు తలక్రిందుగా వ్రేలుచు తపముఁ జేయుచున్న వాలఖిల్యాది మునులాక్రోశించుటయు విని తచ్ఛాఖను క్రిందఁ బడనీయక పైనవే యుండు గజకచ్ఛపసహితముగా చరణములతో దృఢముగా బట్టుకొని, జవమున తండ్రియైన కశ్యపుని పాలి కరిగి యావృత్తాంతముఁ జెప్పిన యమ్మహాత్ముఁడు

తచ్ఛాకనుండి దిగునట్లు వాల ఖిల్యాదులం బ్రార్థించిన వారట్లచేసిరి. అంత సువర్ణుండు జనకుని పనుపున యా శాఖను నిషాద మండలమున నైచి, హిమాచల తటమున గజకచ్ఛపములం బెట్టుకొని రక్షించి చనియె. ఈమహా వృక్షమునకు పేరు సుభద్రము''అని చెప్పుచు పోయి పోయి మారీచుని యాశ్రమము సొచ్చి రథముడిగ్గి జటావల్కల ధారి యైయున్న యతని యొద్దకుంబోయెను. మారీచుండా రాక్షసేశ్వరుని తగిన భంగి మర్యాద లొనరించి సుఖోపవిష్టునిం జేసి ''లంకేశ్వరా! ఇంతలో క్రమ్మఱ వచ్చిన కార్యమెయ్యది? యేమి విశేషమో యెఱిగింపు'' మని యడిగిన రావణుండు శూర్పణఖ చెప్పిన వృత్తాంతం బతనికి సవిస్తరం బుగా దలంచి యంతయుంజెప్పి నిజోద్దేశము నెఱింగించి'' మిత్రమా! ఆ రాముఁడు నా చెల్లెలిని పరిభవించి ఖరదూషణ ప్రముఖుల నిరవశే షముగాఁ జంపి, నిఖిలలోక జయుండనైన నా కింతటి యెగ్గు గావించి నాడు. కాఁబట్టి యా క్షత్రియాధముని భార్య నపహరించి యా దుఃఖ ముచే యతండు కృశించి చచ్చునట్లు చేయఁదలంచితి. దీనికి నీవుసహా యుఁడవు గావలయును మాయా విద్యలయందు నిన్ను మించగలవాఁడు లోకమున నింకలేఁడు నీవు కడుసమర్థుఁడవు. ఏలాగున యారాముని వంచించి యతనిభార్యను గొనిరాదగునో దానిని యోజించి తగినయుపా యము జింతించి మదీయ యత్నము సఫలము గావింపు''మని పలుకుట యు, మారీచుం డతని పలుకులువిని మేను వడంకగా, గుండెలు తల్లడిల్లు చుండ నాలుక తడియాఱ మైజమటలూర, మించిన భయమున నోట మాట వెడలక కొంతవడి పెదవులు దడపుచు నట్టెయుండి ప్రయత్నము న తొట్రుపాటు నొక్కింత యడంచుకొని దీనాననుండై యిట్లనియె.

—* మారీచుండు రావణునకు హితంబుఁ జెప్పుట. *—

''ఓయిరావణా! ఇంతకుమున్ను నేను చెప్పిన మాటలను మఱచి నీవు మరల వచ్చుటఁ దలంపగా మిక్కిలి యాశ్చర్యముగా యున్నది. ఆ రాముండు సామాన్యుండని భావించి యిట్టి తలంపుఁ గొంటివని తోచుచున్నది. అతఁ డద్వితీయ పురుషుండు. అసదృశ పరాక్రమ వంతుఁడు, బహు శాస్త్రవేది, యా మహాత్ముని శక్తి నేను బాగుగా నెఱింగియున్నాను. విశ్వామిత్రుఁడు యాగముఁజేయు కాలమున నేను ను సుబాహుండును విఘ్నం బొనరింపఁ బూనుటయు. నొక్కకోలన సు బాహుంద్రుంచి మఱియొక్క శరమున నన్ను సముద్ర మధ్యమునం బడునట్లు చేసెను. ఇది యతని పిన్ననాఁటి కార్యము, ఇపుడన్ననో లా

వును నేవునుం గలిసియున్నాఁడు. అతనిం జెనకిగాని, యేదేనియు నపకృతిం జేసికొని బ్రతికివచ్చుట దుర్లభ కార్యము. ప్రభువులుగాయుండు వారియొద్ద దుష్టులచేరి సమయోజితములైన మాటలుచెప్పి వారి తలంపును మార్చుచుందురు. అట్లే యెవ్వఁడో యనుకూల శత్రుండు నీకిటువంటి బుద్ధి గలుగునట్లు చేసెనని తోఁచుచున్నది. కామవశుండవై నీవును హానివృద్ధుల నెంచనైతివి. ఇది లగ్గుగాదు దేవతలు వెట్టిచేయుచుండగా సకల భోగములను ననుభవించుచు, రాజ్యమును నెమ్మదిని పాలనముఁ జేయుచుండ లేక దురాలోచనఁ గావించి, రాముని సత్వము మానుష సత్వముగానెంచి యతని దేవిం జేకొనఁదలంచి వచ్చినాఁడవు, అయ్యో! రాక్షసకుల వినాశకాలము సమీపించినది కాఁబోలు. దేవ ప్రార్థితుఁడై శ్రీమన్నారాయణుండు దశరథుని సుతుండై జనియించి కైకేయి వరము నెపముగా రక్షోవధార్థం బరణ్యమునకు వచ్చియున్నాఁడు. ఇది నీవెఱుంగకున్నాఁడవు. లోకమంతయు గబళింపఁగల ఖరాదుల నొక్కఁడ చంపుట నెఱింగియు, నతనితోఁడ పగసేయ దొడఁగుట కంటె యవివేకముగలదా? కాలము దీఱిన రోగి కౌషధము లెవ్వియుం బ్రయోజనముగా నట్లు నాబుద్ధి నీకు హితముగాఁ దోఁచకున్నది. ఇందువలన నీకు మేలు గలుగనేరదు. కార్చిచ్చుపైఁ బడఁబోవు మిడుతల చందమున మన మా రాముని కెగ్గుచేయఁ బోవుటయని తలంపుము. సౌఖ్యమున నుండఁ గోరితివేని మిన్నక లంకాపురమున కరిగి యెప్పటి చందమున నెమ్మదినుండుము. దురాలోచన చేయవల''దని పలికిన దశకంఠుం డతని మాటలు రుచింపక మహా దాగ్రహమునుజెంది యుగ్రముగా నిట్లనియె.

''ఆహా! మారీచా! హితుండవని సహాయము గోరివచ్చిన, నన్ను సంతసింపఁ జేయుటకు మాఱుగా నరాధముండైన యారాముని పెద్దఁ జేసి త్రిలోక భయంకరుండగు నాప్రమోల నీలీల నిర్భయముగా బలుకక సాహసించి హితోపదేశము గావింపఁ దొడఁగితివి. భళీ! నిన్నేమన వచ్చును! ఖరాదులఁజంపి, శూర్పణఖ నవ్విధమున పరిభవించిన యా దురాత్మునికి ప్రతిచేయక నేను దుర్బలుని చందమున నూరకుందునా! మారీచా! నీ హితోక్తులను నేను విననొల్లను. నాయిష్టానువర్తివై నాకు సహాయము జేసితివేని నిన్నెంతయు సమ్మానముఁ గావించి మన్నించెద. అటులగాక నీతు లాడుచుంటివేని మదీయ ఖడ్గధారచే నీ ప్రాణములు గొనియెదను. ఇంతియకాని యారాముని భార్యం దెచ్చు తలంపు విడువఁజాల''నని తెంపున బలికిన విని మారీచుండు తనలో ''ఇసీ! వీడు

మరాత్ముండవు! వీనికి చెడుకాలము సమీపించినది. కావున హితోక్తులు చెలువు కింపుగావు. ఇట్టివానిచేఁ జావనేమిటికి? ఈ రాముని వలనఁ జచ్చిన పుణ్యలోకము గలుగు"నని యెంచి మారుమాటాడక బయలుదేర ప్రయాణా భిముఖుండయ్యె.

అంత వారిద్దరును రామాశ్రమమునకుఁ బోవుచుండు మార్గ మున రావణుండు మారీచునితో "నీవు మదీయ ప్రధాన మిత్రుండవు, మహాత్ముండవు. ఈ కార్యము సిద్ధింపఁ జేసితివేని నీకు నారాజ్యం బున నర్ధభాగము నిచ్చెదను"నని చెప్పి రాముని మోసగించుటకును సీతం దెచ్చుటకును ననేక విధము లైన మాయోపాయముల నుపన్యసించుచు పెక్కు దేశములు గడచి చని దండ కాటవిం జొచ్చి నానాతరు శోభితం బైన పంచవటీతీరమున రథావతరణము జేసి "మిత్రమా! ఇంక నీవు మన వచ్చిన కార్యమును గూర్చి తగు తెలుంగున యుక్తిగావించి కార్య సిద్ధి గొందింపు"మని మారీచుని నియోగించెను.

-*మారీచుండు మాయాకురంగం బై రామాశ్రమంబునకుఁ వచ్చుట.*-

అపుడు మారీచుఁడు వైడూర్యమువంటి మోమును తామర రే కులం బోలు చెవులును మణిశిలాకలం బురణించు కొమ్ములును, ఇంద్ర నీలముల కెనయైన గొరిజలను, చంద్రబింబ కాంతి దనరు పొట్టయు, బం గారపు కేసరమువలె నొప్పు రోమరాజియు, గలిగి చూచుటకు మిగుల వింతగానుండు మాయ లేడి యాకృతిందాల్చి సీతారాములున్న పర్ణ శాల ముందుజని, యట సంచరించుచుండెను. ఆ సమయమున పూవులుగో యుచు నచ్చోట దిరుగుచున్న సీతాదేవి యామృగమునుజూచి యా శ్చర్యమునుబొంది ః దాని యందము నెంతయు మెచ్చి రామలక్ష్మణులం బిలిచి వారి కా మృగమును జూపుటయు కాంచి వారును నత్యాశ్చర్య మును బొందిరి.

సౌమిత్రి దాని చందముఁ గనినంతట తనలో సంశయ మొంది "ఔరా! ఇటువంటి వింతమైన లేడిలోకమున నెందైన నుండునా? ఇది రాక్షస మాయగా నోఁపు నిజమైన లేడిగా"దని యెంచి యన్నతో "రా ఘువేశ్వరా! ఇచ్చోట దైత్యులు పెక్కువిధముల మాయలు జేయుచుం దురు. దీనింగనగా నిజమైన లేడియని తోచకున్నది దుష్టాత్ముఁ డైన రాక్షసుం డెవ్వఁడో మనల నేమరించి చిక్కులఁబెట్టుట కై యీరూపము నుదాల్చి వచ్చినట్లున్నది. వేగిరపడి దీనినిఁ బట్టదలంపకు"మని చెప్పెను. ఇట్లు లక్ష్మణుండుబలుకుచుండగా జానకీదేవి పతిగొమ్మద్ద కరుదెంచి యిట్ల

నెను. "ప్రాణేశ్వరా! ఈమృగం బెంత సుందరముగా యున్నదో గనుము. దీనిని జూచినప్పటినుండి నా మనమున దీనిపై నధికమైన కోరిక పుట్టుచున్నది. నిన్ను నియమింపఁగల దాననుగాకున్నను, నాకీ సారంగముపై నొడమిన ప్రీత్యతిరేకముచే యడుగుచున్నాను. ఎట్లయిననుదీనినిఁబట్టి తెచ్చి నాకొసంగు,"మని మిక్కిలి యాసక్తయై వేఁడుటయు, నామె యడుగంగల యనురాగ విశేషమునకు మెల్లన నవ్వుచు రామచంద్రుఁ డయ్యువిద దనకు సంతోషము గలిగింపఁ దలంచి "కాంతామణీ! ఇది యెంతటిపని? యొక్కింత తడవు సైరించి యుండుము. పట్టియిచ్చెదనని దాని వంకఁ జని జూచుటయు, జనకనందన నాథునితో "హృదయేశ్వరా! ఈలేడి ప్రాణముతోఁ జిక్కక గుంటుబెట్టి పట్టువడకున్నచో బాణాహతిం గూల్చియైనం గొనిరమ్ము దానిచర్మంబైనను నందముగా నుండుటచే నుపయోగించు" నని చెప్పెను.

అయ్యవసరమున సౌమిత్రి విన్నఁబోయి తనలో "అయ్యో! ఇంతటి వెఱ్ఱితనముగలదా? ఇది యసురమాయగా నుండునని తలంపక మాయన్నకీసారంగమును పట్టుకొనుతలంపు జనించె, నామాటలులెక్క సేయక జనకజకు ప్రియముఁ జేయువాఁడై యికార్యమునకుఁబూనుచున్నాఁడని వగచి రామచంద్రుండు తలంచిన కార్యమునకుఁ విఘ్నముగాఁ బలుకనోడి మిన్నకుండె. అపుడు రఘువరుండు తమ్మునిఁ బిలిచి "లక్ష్మణా! మీవదినెమిక్కిలి యపేక్షతో తనకీమృగమునుబట్టి యిమ్మనుచున్నది. విల్లు నమ్ములు దెచ్చియిమ్ము. నేను మరలివచ్చువరకును భూపుత్రి నేమరక చూచుచుండు,, మనిన లక్ష్మణుం డన్నతో రామచంద్రా! ఇది రాక్షస మాయయేగాని మృగముకాదు. ఇటువంటిది భూలోకమున నుండఁబోదు. ఇంతవు పూర్వము బంగారు లేడి నెచ్చటనైనఁగంటిమా? ఆఁడువారలు చపలమతులు, వారి పలుకులు విని మంచి చెడుగుల నెంచక నే కార్యమునకు బూనరాదు. ఇపు డీపనికి పోవల వ"దని పలికెను,

—*శ్రీరాముఁడు మాయలేఁడినిఁ బట్టఁబోవుట. *—

అని యిట్లు సౌమిత్రి చెప్పుటయు, రామమూర్తి యతనిఁజూచి "తమ్ముఁడ! భూపుత్రి యేదికోరిన నది తెచ్చి యిచ్చుచుంటిని, దాని వలన నయోధ్య లోవలెనే సంతోష చిత్తయై వరించుచున్నది. ఆపుడాసఁ గొని యామృగమును దెచ్చి తన కిమ్మనిన, నిరాకరించుటయెట్లు? అది నిజముగా సారంగమే యైనచో నెట్లునుం బోనీయక తెచ్చి జనకజ

కొసంగి సంతుష్టి నొందించెద. అటులగాక నీవుచెప్పిన చందమున రాక్షసుఁడె యీ రూపము ధరించి వచ్చి యున్నయెడల హరించి మునులకు సంతోషమును గలిగించెద. ఎట్లను లాభమేయగును. నీవు జాగ్రతగా యుండుము,, మని చెప్పి విల్లును నమ్ములుం బుచ్చుకొని కురంగమును సమీపించి పోయిన, యది నిలువక దాఁటునువేయుచు, చిక్కి నట్లుండి తప్పించుకొని పోవుచు పొదలు దూఱుచు, పిల్లుమేయుచు; కుప్పించి యెగిరి దుముకుచు, తలయెత్తి బెదరుచూపులు జూచుచు, చాలదూరం బెలయించి కొనిపోవుటయు రామచంద్రుండు దానిచేష్టల కాశ్చర్యమును బొంది యది ప్రాణముతోడఁ జిక్కదని నిశ్చయించి వధించు తలంపుల శరములు వింట సంధిచి పట్టిగి గుఱిచూచి ప్రయోగించెను.

—*శ్రీరాముఁడు మాయాకురంగమును వధించుట.*—

అస్త్రవేగము తగులుటయు నక్కురంగము ప్రాణము భరింపనోపక బిగ్గఱ హా! సీతా! హా! లక్ష్మణా! యని యఱచి రాక్షసరూపమును బొంది నేలఁగూలి ప్రాణములను విడిచెను. నేలకూలి చచ్చిన మారీచుని ఘోరాకారమును జూచి రఘువరుండు విస్మయించి తనలో “ నా తమ్ముడు చెప్పినది తార్కాణముగా నేర్పడినది. ఈదురాత్ముండఱచిన ధ్వనినివిని, సీతాలక్ష్మణులెంతల భయమును బొందిరో, ఏమిగాఁ దలంచిరో తెలిసికొనరాదు. మాయామృగ కృత్తిధరించి యీరక్కసుం డింత దూరము నన్ను గొనివచ్చినాఁడు. ఇక్కడ నేను వచ్చినంతట దైత్యులా నాతమ్ముని నెవ్విధమున మోసగింతురో, ఏమిచేసిరో,, యని వగచి త్వరిత గమనమున పర్ణశాలకు ప్రయాణాన్మైై పోవఁదొడంగె.

అట పర్ణశాల యందున్న సీతాదేవి తమ్ము పేర్కొని యఱచిన యార్తనాదమును విని కలతనొందిన చిత్తముతో సౌమిత్రింబిలిచి దీనవదనయై “ మరది! ఆయార్తధ్వనిని వింటివిగదా! అది శ్రీరామచంద్రుని నాదముగా తోచుచున్నది. ఒంటరియై కురంగమును వెంటఁ దగిలిపోయెను. ఏమియుపద్రవము సంఘటిల్లెనో తెలియలేదు. హాలక్ష్మణా! హా లక్ష్మణా! యను శబ్దము స్పష్టముగా వినవచ్చినది. ఇంక క్షణమైనను తడవు చేయరాదు. శీఘ్రముగాఁబోయి మీయన్నను రక్షింపుమిరమ్ము. లక్ష్మణా! నాహృదయము భయముచే తల్లడిల్లుచున్నది,, యని తొందఱ పెట్టెను. ఇటుల కన్నుల నశ్రుపూరములు గ్రమ్మగా దీనివాక్యమున మాటిమాటికిని వేగిరించుటయు, వివేక ధనుండైన రామానుజుండు చెదరని ధైర్యము గలవాఁడై! నాతల్లీ! వదినె! నీవు భయమును బొందవద్దు

మాయన్న కేకీయును గలుగదు? హరిహరాదులు సయితమా మహా త్మును నెదిరింపజాలరు. అతని కేభయమును గలుగునట్లు చేయువాడు లోకమున లేడు. ఆధ్వని యెవ్వఁడో రక్కసుండు డొక్కఁ డరచుటయు కాని వేఱుకాదుఁ దీనికై నీవు మనమున చింతింపవలదు, ధైర్యమున నుండుము. ఇంకఁ గొంతసేపునకు రామచంద్రుండు డిచ్చటికి రాగలం" డనియెను.

సీత కతని మాటలచే ధైర్యమును కలిగినదికాదు. ఆమె మిక్కిలి దిగులుతో" లక్ష్మణా! ఇపుడు నీవాలస్యము చేయకుము. రామచంద్రున కెద్దియో సంకటము కలిగియుండునని తోఁచుచున్నది. నాయెడమకన్నులును యెడమభుజమును నదరుచున్నవి. శీఘ్రముగాపోయి యాయన్నవిషయ మెద్దియో కనుగొనుము. ఎంతయో కష్టము కలిగినగాని యారఘుకులుఁ డిట్టుల పిలువఁడు, నా మనమున తల్లడిల్లుచున్నది సుమా!" యనుటయు నిం ఘిరుండు చలింపక "అమ్మా! ఏల తొందరపడెదవు. నిప్పునకు చెదలంటని విధమున మా యన్న కే సంకటమునుం దొడరదు? తాలిమి వహింపుము. అమ్మహాత్ముండు సామాన్యుండుగాఁడు. వేగిర పడి నేను నిన్ను విడిచిపోవుట న్యాయముకాదు. తాను వచ్చునంత వర కును జాగ్రతగాఁ గాచియుండ వలపినదని నన్ను నీకు గావలి యుంచి పోయెను. ఒంటరిగా నిన్ను విడచిపోయినచో రామచంద్రుండు నాపై కినుక బొందును. ఇంచుతడవు శాంతచిత్తవై తల్లడుముడిగి యుండినచో రాఁ గలఁడు. రామచంద్రున కేదేనికీడు దొడరనేని ముల్లోకములుం దలక్రిందులగును. సూర్యచంద్రులు గతితప్పుదురు అట్లెప్పుడును గలు గనేరదు. ఆధ్వని రాక్షస మాయవలన గలిగినదిగా కాని వేఱుకాదు. మిన్నకుండుము,, మని చెప్పెను.

—*సీత లక్ష్మణుని నిందించి పలుకుట.*—

సౌమిత్రి పలికిన మాటలువిని యతని స్థిరచిత్తమును గని యమితి దైన దుఃఖమును దిగులును చిత్తముఁ గలఁపగా సీత కోపముఁజెంది స్త్రీస్వభావమునకు తార్కాణముగా యుక్తాయుక్తములం దలంపక గద్గద కంఠవముతో" ఓయి లక్ష్మణా! నేను మించిన దిగులు గలిగి చెప్పిన, నామాటలుం ద్రోసి యసురగ బొల్లకున్నాఁడవు. శాంత వచనములు పలికి నన్ను నీవిట్లూరడించుటకు గడంగినాఁడవు. ఇది యోగ్యలక్షణం బగునా? సవతికొడుకుల కెంతైనం గడుణకలుగునా? విరోధమునే తలం తురుగాని మేలుసెంచరు. సవతి పుత్రునకంటె మించిన పగవాఁడు గలు

గాఁడని నీతిమంతులు చెప్పుచుందురు. అది యిపుడు నీయందు తథ్యమైనది. కాదేని యన్నకు సంకటము గలుగు టెఱింగియు నీవంటి ధైర్యముతో నిట్లుండుదువా? దాయాదులకు మంచిబుద్ధులేల గలుగును? నేను ప్రియముగల తమ్ముఁడనని పలుకుచు కపట వినయములు చూపుచుండి యొకఁడు రాజ్యంబంతయును గైకొని యీరీతి వడవులలో నల్లాడునట్లు చేసెను. నీ వన్ననో నాప్రియవల్లభుని చావును గోరుచున్నాఁడవు. ఆలోచింపగా రామచంద్రుండు మరణింపవలయు, పిమ్మట నీవు నన్ను చేపట్టవలయుననియుం దలంచియున్న రీతిగా దోఁచుచున్నది. పాపాత్మకా! అట్టుల నెప్పుడును జరుగదని తలంపుము. జగద్విఖ్యాతచరిత్రుండైన నా నాథుండు పొలిసెనేని యప్పుడ నేను నిలువున నీఱైపోవుదునే గాని నీముఖము నైనఁ జూచుదానను గాను. ఇది సత్యము నీ దురపేక్షను విడువుము" అనియెను.

కర్ణకఠోరములైనట్టి సీత పలుకులు విని సౌమిత్రి హరిహరీ! శివశివా!" యని రెండుచేతులతో చెవులను మూసికొని యామె మాటలచే మిక్కిలి దుఃఖమును బొందినవాఁడై, మేను వడంకుచుండ దీనవదనంబుతో కొంచెము తడవు యోచించి యామెను మ్రొక్కి చేతులు మోడ్చి నిలబడి "జననీ! నా చిత్తవృత్తి నెఱుంగలేక తోఁచినట్లు పలుకుచున్నావు. నిన్ను పరదేవతవనియు, తల్లివనియు, గురుపత్నివనియు నీ పాదంబులు సేవించు సేవకు నిర్విఘ్నంబున కఠోర వాక్యంబులు బలికి నొప్పించుట న్యాయమగునా? ఇట్టివంటి మాటలనినంతట నేను క్షణమైన నిచట నిలువతగునా? ఇంక నేను పోయెదను. ఘోరరాక్షస మృగసంకులంబైన యీ యరణ్యము భయంకరమైన దగుట నీ వెఱింగినదానవే కదా! జాగ్రతగా యుండుము. ఇచ్చోట నీకు పంచభూతములే కాపగును. తల్లీ! నేను బోవుచున్నా" నని చెప్పి మ్రొక్కి కదలి దృష్టియందని వరకును మాటిమాటికిఁ బర్ణశాల దిక్కునకు మరలి చూచుచు రామచంద్రుం డరిగిన మార్గంబు ననుసరించిపోయెను.

లక్ష్మణుం డరిగినంతట జనకసుత పర్ణశాలఁ జొచ్చి రఘువల్లభున, కెట్టి కీడునుం గాకుండుటకై దేవతలను బ్రార్థించుచు, రాకా గమనంబునకు నిరీక్షించుచుండెను.

ఆఱవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

పదవ ప్రకరణము.

భూపుత్రి పర్ణశాలయందొంటరిదైయున్న సమయంబున, ముఖంబున విభూతిరేఖలును, శిరమున జడముడియు, హస్తంబుల దండ కమండలువును కావివస్త్రములును, మెడయందు తులసిపూసల దండయుండదనరగా, సమయము వేచియున్న దశాననుండు సన్యాసి రూపమునుదాల్చి పర్ణశాలవాకిట కరుదెంచి 'హరిహరీ' యని పలుకుచు, భిక్షార్థియై వచ్చిన వాని చందమున నొప్పనిలిచి యటునిటుం దొంగితొంగి చూచి,

—* రావణుండు సన్యాసివేషంబున సీతకడకు వచ్చుట. *—

పర్ణశాలలోపలిభాగంబునఁ గూర్చుండి "అయ్యో! యీకురంగం బిచ్చోటికేల వచ్చెను? వచ్చెనుబో, దానినిపట్టి యిమ్మని నేను నా నాథుని నడుగుటకు బుద్ధి పుట్టనేల? నాకు ప్రియంబు చేయువాఁడై గూడాడక నావిధం జేలపోయెనుఁ బోయెనుఁబో, త్వరితముగా మరలి రాక తడయు నేమిటికి? ఆ యార్తనాదం బేల గలుగవలయును? సుగుణవంతుఁడైన మఱఁది నవ్విధంబున నొవ్వరాని యాపాపంబు నొడిగట్టుకొని యతని నేల పొమ్మని త్వరచేసితిని? అకటా! ఏమిగా నున్నదియో కదా!" యని చెక్కుటద్దంబులఁ జేర్చి కన్నులఁ గాఱుచున్న దుఃఖ బాష్పములఁ బైఁట చెఱఁగున నొత్తుకొనుచు దీనవదనయైయున్న సీత సౌందర్యమును గనుకొని యత్యంతాశ్చర్యంబుఁ జెంది మోహాక్రాంతుఁడై పంచ శర కుసుమభాణంబులు హృదయంబు గలంప తత్తరింపుచు, ధైర్యంబు డింది యసదృశ లావణ్యాతిరేకంబున నొప్పుచున్న యామెను వర్ణించుచుచుండ, సీత యటుమరలి వాకిట నిలిచియున్న కపట సన్యాసినిఁగాంచి "ఎవ్వరో, పెద్ద లరుదెంచి వాకిట నిలిచియున్నవా"రని యెంచి కన్నీళ్లు తుడుచుకొని దిగ్గనలేచి, భయభక్తివినయంబు లెసంగ బిరబిర పూజా ద్రవ్యంబులు గొనివచ్చి తృణావృత కూప సన్నిభుండైన యా మాయ సన్యాసి కర్ఘ్యపాదము లొసంగి పూజ గావించెను.

ఆ కపట వర్తనుండైన రావణుం డెఱుంగని వాని చందంబున యామెను గని "ఓ కాంతామణీ! ఎవ్వరిదానవు? పూర్వం బెచ్చటనుంటివి?

సి శరీరం బీవనవాస క్లేశంబుచే గుందఁ జేయుటేల? ఇప్పుడీవుల చింతాకుల మానసవై యేల కలంగి యున్నదానవు? నీ వృత్తాంతంబును జెప్పు"మని యడిగెను.

ఆ మాయకాని కపట ప్రవర్తనము నెఱుంగని యా సాధ్వీమణి నిజమైన సన్యాసియే యను తలంపుతో, తన వృత్తాంతమును దెలుప నెంచి భక్తివినయంబు లొప్పగా, సర్వంబును దెలియబలికి "మహాత్మా! నా విభుండును మఱఁదియు నొక కనకమృగంబును దఱుముకొని పోయి యున్నారు. కొంచెము తడవు విశ్రమింపుఁడు. వారు రాఁగలరు. నా విభుండు మీకు సత్కారంబు గావించును యిప్పటికి వచ్చుచుందురు పోయి చాలసేపు కడచినది. నన్నిచ్చోట నొంటరిగా విడిచి, యాలస్యముగా వార లెచ్చోట నుండువారు కా"రని ప్రార్థించెను.

అంతట రావణుం డామెనుజూచి నిజవృత్తాంతముఁ దెలుపనెంచి యిట్లనియె.

—* రావణుండు సీతతో తన వృత్తాంతముఁ జెప్పుట. *—

వనితాశిరోమణీ! నీయొక్కయు, నీపతియొక్కయు, తెఱంగు నెఱుఁగ జెప్పితివి. సంతోషము గలిగినది. నీయందు గలిగిన ప్రియాధిక్యతవలన నీకు మదీయ వృత్తాంతము నింకఁ దెలియఁబలుకఁ దలంచి నానే, నే నెవ్వాఁడనో, నా బలంబును శక్తియు, నెట్టివియో వినుపించెద నాకర్ణింపుము కోమలాంగీ! నన్ను సామాన్యునిగా నెంచవలదు. సుర జ్యేష్ఠుండైన బ్రహ్మకు నేను మనుమడను, నాతండ్రి మహానుభావుండగు విశ్రవసుండును, బంగరముతోడను, రత్న సముదయములతోడను నిర్మింపఁబడిన చిత్ర విచిత్ర కల్పనా విశేషములతోఁ గూడిన మహోన్నత హర్మ్య గోపుర ప్రాకారాదులుగలిగి, యమరావతికిని సయితము నలంతి యనిపింపఁ జాలిన మహా దలంకార యుక్తమై యొప్పునదియు, సముద్ర మధ్యంబున విలసిల్లు చుండునదియు నగు లంకాపురంబు నా నివాసస్థానము, నేను రాక్షసేశ్వరుండను, త్రిలోక భయంకర పరితాప తేజోబల సహితుండను, నన్ను గనిన దేవేంద్ర ప్రముఖులు భయభ్రాంతులై దాగుచుందురు. నాపేరు రావణుండు.

ఒకింత నాప్రతాపం బెట్టిదియైనదియు, నీకు సంతోషము గలుగుటకై జెప్పెదను వినుము. సుందరాంగీ! నేను, కోపించితినేని మృత్యువునకు మృత్యువును గలిగింపుదును. అగ్నిహోత్రునకు వేడిమిచూప తపింపఁజేయుదును. యమునకు యముడనై శాసింపుదును. సూర్యుని

కంటె తేజముగలవాఁడనై యతని తేజంబును మాయింపుదును ఇంక కుబేరునకును, పురందరునకును' పవనునకు మొదలుగాఁగలవారల నెల్లరను మించి భరింపుదును. నన్ను నెదిరింపఁ జాలినవాఁడు మూఁడులోకముల లోనను నొక్కఁడైనను లేఁడు. నేను నిరంతరానంత భోగంబుల ననుభవింపుదు. ఏకోటనుండినను, కిన్నర సుందరాంగులం దెచ్చి వారిఁగూడి సుఖించుచుండువాఁడను. విశాలనయనా! మదీయ గౌరవ పరాక్రమములను. ఇంతటివాఁడనైన దేవుని నీకోర్కెల కటుల వచ్చుటకు కారణమెయ్యది యని యడిగెదవేమో. నీ విలాసంబును. సౌందర్యంబును, లక్షణంబులను, నక్షత్రములుగా విని. నీపై మోహముఁగాని. మనోభవుని పూవుటమ్ములకు గురియై నలఁగి విలువ తరముగాక నీయొద్ద కరుదెంచినాఁడ. నాయందు నీకటాక్ష దృష్టులను బర్వఁజేయుము. ఓవనితా! యెందరో యువతులు నాప్రియంబునకు పాత్రులైనవారు కలరు. కాని, నీ రూప లావణ్యములను వినినంతట వారిపైగల ప్రీతి తొలఁగినది. కావున యా యతివల నొల్లక నీయొద్దకు వచ్చినాఁడను. నా ధైర్యమును చూడుము. భవత్సంబంధమైన మోహము నన్నీదశకుఁ దెచ్చినది. వేయి మాటలేమిటికి? కామునిబాణములకు గురియైన నేనింక నిన్ను గూడక వుండినచో జీవింపఁజాలను. కరుణించి నన్నుదక్క నేలుకొనుము. ధన్యునిఁ జేయుము.

జనకపుత్రీ! దడవుఁజేయక నాతోడ నడుగుడెమ్ము. వచ్చి రమణీయోద్యాన వనాంతర నికుంజములందును, వికసిత నివారవింద కల్హార శోభిత మద మధుకర నికర ఝుంకార కలితంబులైన కొలంకులందును, అత్యంత శృంగార విలసితోత్తుంగ కృత్రికాచల సానుప్రదేశములందును బహుతర ప్రకాశమాన, సువర్ణ మణిగణ నిర్మిత నానావిధాలంకార రాజిత హర్మ్యములయందును, విహరింపుచు, నన్నుఁగూడి లంకాపురంబున సకలైక భోగంబులు స్వేచ్ఛగా ననుభవింపుము. సౌఖ్యానుభవ పాత్రమైన భవచ్ఛరీరం భిక్షుకంబైన కష్టములొంది కృశించుటకు కర్హమైన దగునా? అయోగ్యుఁడైన వానితోఁగూడి యీరీతి క్లేశములు నొందుచుండ నేమిటికి? ఇంక నీవా రాముని జోలివీడి నా వెంటరమ్ము. అన్యమైన యాలోచనఁ జేయకు'' మని మోహాయత్త చిత్తుండై మఱియుం దన గొప్పతనమును గూర్చియు. నైశ్వర్య భోగంబులను గూర్చియు, పరితాపంబును గూర్చియు వర్ణించి యా సాధ్వీరత్నమును లోఁగొనుటకు ప్రయత్నించి పలికెను.

ఇవ్విధమున జెప్పిన రావణునిఁజూచి జనకసుత కోపమును భయమును నతిశయించి మేనుపదురుచుండగా, కలంగిన చిత్తంబుతో "ఓయి రావణా! నీమాటలు వింటిని? గొప్ప వంశమునఁ బుట్టినవాఁడవుగా నెఱుంగవచ్చెను. బ్రహ్మకు మనుమఁడనంటివి. దేవతా శ్రేష్ఠుండైన యా కమలసంభవుని వంశంబున జనించిన వాఁడ వయ్యు ధరబధంబుఁ దలంపక పరాంగననైన నన్నుఁగని యిట్టుల బలుకఁజెల్లునా? తలంపగా నీకు వివేకము లేనట్లున్నది. రామచంద్రుని వయోధికుఁడనియు, అల్పుఁడనియుం జెప్పితివిగాని యా మహాత్ముని శక్తి నించుకయైనను నీ వెఱుంగవు. తెలిసియుండిన యిట్లు పలుకుదువా? రఘుకుల వర్యునకును నీకును, హస్తికిని మశకమునకును, నెంత యంతరమో, యంతటి వ్యత్యాసము గలదని తలంపుము: రావణా ప్రచండ ప్రతాప కలితుండైన రఘువీరుని కరకార్ముక నిర్ముక్త క్రూర నారాచంబులచేఁ బొలియుటకే యిట్టి బుద్ధి నీకు గలిగినది కాఁబోలు. ఓసీ! రావణా! ఆహా! ఎంత మోసముఁజేసినాఁడవు? నీ మాయాకృతింజూచి భ్రమసి నిజమైన సన్యాసియని తలంచి నిన్ను బూజించితి. ఇటుల చేసినదే గొప్ప నేరమైనది. నాయొనరించిన యీ పాపకార్యంబు కతన నీవిటువంటి యనర్హ వాక్యంబులను బలుకఁ దొడంగితివి. ఇట్లాడుటఁ దలంపగా, రామచంద్రుని దారుణ కార్ముక నిర్ముక్త క్రూరాస్త్రహతిం గూలుటకే యీ దుర్బుద్ధి నీకుఁ గలిగెనని తోఁచుచున్నది. వివేకహీనుఁడా! రాఘవేశ్వరుని నెవనిగాఁ దలంచితివి? బ్రహ్మరుద్రేంద్రాదులను సయితము నతిక్రమింపఁజాలిన తేజో బలపరాక్రమములు గలవాఁడని యెఱుంగుము. మహాబలియుతులైన ఖరాదుల గతి యెట్టులైనదియు వినలేదా" అటువంటి విక్రమాఢ్యుఁడును, లోకపూజ్యుఁడును నైన మహామహుని సతిని నన్నీరీతిగా బలుకుటయు నీకు చెడుకాలము సమీపించుటచే కలిగిన దుర్గుణముకాని యన్యముకాదు. ఖరముఖ్యుల రీతిగానే, నీవును భస్మీకరింపఁబడుట నిశ్చయము. నిశాటాధమా! చేఁజేత విషంబుఁ గొనిఁ గ్రోల దలంచుచున్నావు. ఇది నీకు మేలుకాదు. బ్రతుక దలంచితివేని యచ్చోటువిడిచి రాఘవేశ్వరుని కంటఁబడక శీఘ్రముగాఁబొమ్ము. ఇంక నిచ్చోట బ్రేలుచు నిలువవలదు. రిత్తగా చావనేమిటికి? ప్రాణంబులు దక్కించుకొను"మని క్రోధావిష్టయై తిరస్కరించి పలికెను.

ఇటుల సీతాదేవి చెప్పుటయు దశవదనుండు సక్రోధంబుగా నవ్వుచు నామెనుచూచి "సీతా! నీపలుకులు వినగా నెంతయు నవ్వువచ్చుచున్నది. నే నెట్టివాఁడనని యెంచి యివ్విధమున పలికెదవో దెలియ

లేను. ఆరాముఁడే గొప్పవాఁడని యెంచియుండెదవు కాఁబోలు అతఁడు నాకు మనక తుల్యుండు సుమీ! నా ప్రతాపంబు నెఱుంగవుగావున నీవీ విధముగాఁ బలికెదవు. ఆదిశేషుని కోరలనైనను బెఱికి వైచుటకును, గగనంబు నఱచేత ద్రేయుటకును, దిగ్గజంబుల దంతములు విఱచుటకును, కులపర్వతముల గోటనెగుర మీటుటకును, సముద్ర జలంబుల పుడిసిలించుటకును, లోకంబుల చేతిలోనికిఁ దెచ్చుట కునంజాలిన నాయ త్రైలోక్య భయంకరుండైన పరాక్రమశక్తి ముఖుని ముందటనా? యిట్టి [illegible] పలుకుట, ఛీ! ఏ తెఱఁగి వెఱ్ఱితనాన వలయును? రాముఁడనియు నీమగఁడనియుం జెప్పి నన్ను వెఱపింపఁ దలంచితివి కాఁబోలు. వానికా? నేను వెఱచుట, చాలుచాలు ఇంక నీమాటలు వినుము. దేవేంద్ర ముఖ్యులచే వెట్టిగొనుచుండెడి నాయెదుట నల్పుఁడైన నీ మగని యా మానవాధముని నింతగ వర్ణింపవలదు. ఆ హీనపరాక్రముఁ డెంతమాత్రమని యెంచితివి? ఇట్లు నన్నుఁజూచి నాశక్తి యెట్టిదైయుండునో గ్రహింపు" మని చెప్పి, పదితలలును, ఇరువదిచేతులును నొప్పగా సర్వతోభయానకంబైన నిజస్వరూపమునుదాల్చి నిలిచెను. ఈ ప్రకారము తోచినవాని భయంకరాకృతిగాంచి మైథిలి మూర్ఛాక్రాంతయై ధరణిపైఁ బడియెను.

—* రావణుండు సీతను దొంగిలించుకొని పోవుట. *—

అపుడు రావణుండామెను బొదివిపట్టి తన రథంబుపై నిడుకొని గగన పథంబున లంకాభిముఖుండై పోవుచున్న, కొంతతడవున కయ్యిందుముఖి తెలివినొంది, దిక్కులు గలయఁ గనుంగొని, దనుజుం డొనిపోవు చుండుట నెఱింగి, భయంబును శోకంబును నతిశయింపఁగా, "ఓ ప్రాణ వల్లభా! రాఘవేశ్వరా! ఇదే రాక్షసుండొకఁడు పదితలలును నిరువదిచేతులును గలిగినవాఁడు భయంకరాకారుండు నన్నుఁబట్టి చెఱఁగొని పోవుచున్నాఁడు. వీఁడు రావణుడట. ఓ రాజ కులశేఖరా! త్వరితముగా వచ్చి నన్ను విడిపింపుము. తమ్ముఁడా! లక్ష్మణా! తేరు వేగముగాఁబోవుచున్నది. శీఘ్రముగా జనుదెంచి నన్నువిడిపింపుము. బుద్ధిలేనిదాననై నిన్ను దారుణమైన మాటలాడి నొవ్వఁజేసి తత్ఫలంబు ననుభవించుటకు పాత్రనైతిని రామచంద్రా! వీఁడు నన్నెచటి గొనిపోవునో తెలియలేదు. అబలనగు నేను దిక్కులేని దాననై చిక్కువడి వాపోవుచున్నాను ఆలస్యముఁజేయుటకు సమయముగాదు. నన్ను రక్షింపుము అయ్యో! ఇది యేమిపాపము! ఆర్తనైన నన్ను రక్షించుటకెవ్వరును రారైరి. నామొర నాలింపకున్నారు. ఓ దిక్పతులారా! మీరైన నడ్డపడి వీని గర్వము

నడంపరాదా? ఇంక నేనేమి చేయుదును? ఓ రఘువంశ సాగర సుధాకరా! నృపాలచంద్రా! రామచంద్రా! దురాత్ముండు నీవు లేని సమయమున వచ్చి నన్ను గొనిపోవుచున్నాఁడు. ఈ క్రూరుని భవదుగ్ర శిలీముఖంబులఁ ద్రుంచి, నన్ను వీనిబారినుండి తప్పింపుము. లక్ష్మణా! నీవు సద్గుణనిధివి. నిన్ను వినరాని మాటలనిన కారణమున మహాపాపము నన్ను చుట్టుకొనునది, అవివేకినైన నా పలుకులను మదినుంచక, మీయన్నను గొనివచ్చి యీ యసురుని పోతరంబు నడంపుము. ఓ దైవమా! ఇపుడు నా సంకటమును నివారించువా రెవ్వరును గానరాకున్నారు. "ఓరీ దుష్టాత్మా! పుణ్యశీలుండైన రాఘవేశ్వరుని దేవినిఁ గొనిపోవుట యుక్తమా!" యని నోరెత్తి యొక్కఁడుం బలుకకున్నారు. మదీయ వృత్తాంతమునైనను బోయి నాపతి కెఱింగింపరాదా ఎవ్వరికిని నాపైని కనికరము గలుగదయ్యెనా? ఓ మేఘములారా! మీరైన బోయి నా ప్రాణవల్లభునకు మదీయ దుర్గతిఁ జెప్పుఁడు. ఊరక చూచుచుండెద రేమి కటకటా! నేనేమి చేయుదాన"నని బహుప్రకారముల నాక్రందనముఁ జేయుచు, నాలుగు దిక్కులుం జూచి "ఓ పావన గోదావరీ! ఈ నిశాచరుండు నన్నుఁ గొనిపోవుటను నీవైనను, రఘుకులనాథున కెఱిఁగింపుము. ఓగిరి శ్రేష్ఠుఁడ! మాల్యవంతా! రాజసింహుండైన రామచంద్రునకీ వృత్తాంతమును నీవైన దెలుపుము, ఓ జనస్థాన మహీరుహములారా! మీరైనను మదీయ వల్లభునకుఁ దెలుపుఁడు. ఓ దండకారణ్య వాసులైన మునులారా! నా పాటును దశరథరాజ నందనాగ్రేసరునకు మీరేనియు నెఱిఁగింపుఁడు. ఓ సురులారా! యక్షులారా! గంధర్వులారా! సిద్ధులారా! పుణ్యాత్ముఁడైన రామభద్రుని దేవినైన నన్ను విడిపించి పుణ్యముఁ గట్టుకొనుఁ"డని పెల్లుగా నాక్రందనముఁ జేయుచుండెను.

ఆరోదన ధ్వనిని విని జటాయువనెడి పక్షిశ్రేష్ఠుండు మహాగ్రహమును జెంది "ఓ సాధ్వీమణీ వెఱవకు, నేనున్నాఁడ నిన్నుఁ గొనిపోవుచున్న దురాత్ముని దంచి చెండాడి నిన్ను విడిపించెద"నని పలుకుచు, రెక్కల యురువడిచే ప్రచండమారుతము వీచుచుండ, భయంకరములైన కోపముతోఁ గూడిన యెఱ్ఱని కనులును, మృగంబులను వచ్చి భక్షించుటచే రక్తసిక్తంబులైయున్న క్రూరనఖంబులును, పర్వతోపమాకారములు, కఠోరమైన ముక్కును దనరగా ఆవ్వాన నెగసివచ్చి యతిత్వరితముగాఁ బోవుచున్న దశవదనుని నడ్డగించెను.

—* జటాయువు రావణునితోఁబోరి నేలఁగూలుట. *—

మహా బలవంతుఁడగుట జటాయు నివ్విధమున నడ్డపడి "ఓరి రావణా! నేనుండగా రామచంద్రుని దేవి నక్రమముఁ గొనిపోవుట నీకు సాధ్యమగునా? ఎచ్చటికి కేగెదవు? బ్రతుకవలయునేని యీపుణ్యావతిని డించి ప్రాణములు రక్షించుకొనుము. కాదేని నీమేని కండలు చించి నిన్ను యమ సదనంబున కనుపక విడువను. ఇంక నొక యడుగుదూరమైనం గదలనివ్వను. పాపాత్మకా! త్రిభువన వీరుండగు రామచంద్రుని పడతి నపహరించుట నీకు న్యాయమూ! ఎటుల బ్రతుకఁగలవు? ఛీ బుద్ధిహీనుఁడా! ఆమెను విడిచిపెట్టుము. కాలకూటమును మ్రింగినవాఁడెవఁడు జీవించును! ఓరీ! ఉక్కుగుండును మ్రింగిన దో యది జీర్ణమగునా! సూది మ్రేటునకు మెరుపర్వతము విఱుగునా? ఆటుల నా రాఘవుని దేవుని హరించినదో పరమ పతివ్రతా శిరోరత్నమైన యీయామె నీకుదక్కునా! దుష్టమతీ! ఇది యేమి యుక్తకార్యమని చేయఁ దలంచినాఁడవు? ఇసీ నాశమగుటకే యిటువంటి దుర్బుద్ధి నీకు కలిగినది కాఁబోలు. తడవుఁజేయక జనక నందనను విడిచిపొమ్ము, నీ హితము నెంచి చెప్పిన నామాటలు వినక నిరాకరించితివేని పిమ్మట నీవు చచ్చుట నిశ్చయము. నిన్ను నేను విడువను"

అని పలికిన యా మాటలకు సరకుజేయక పంక్తి ముఖుండు తేరు తొలఁగిం తోలుకొని పోవుచున్న కినుకమించి జటాయువు వానిపైఁగవిసి క్రూరములైన తన వాఁడిగోళ్ళతో వాని శరీరమును వ్రచ్చియు, ముక్కునం బొడిచియు ఱెక్కలతో మోదియు రక్తధారలు గారునట్లుచేసి మిక్కిలి నొప్పించుచు, రథమును గదలనివ్వకున్న దశాననుం డాగ్రహించి తీక్ష్ణములైన బాణములం బ్రయోగించి జటాయువును బహుగతుల నలంచెను. ఇట్లు పక్షీంద్రుండును దానవేంద్రుండును నొండొరుల పెనువు ఘోరముగాఁ బోరుచుండ యాసమర ప్రకారముగాంచి మింట వేలుపులు జటాయువు పరాక్రమము మెచ్చి యంతయుం గొనియాడుచుండిరి. తత్సమయమున రావణుం డాగ్రహముమించి మహోగ్రములైన శర పరంపరలను విరామము లేకుండ భంగిఁ బరగించి విహంగ శ్రేష్ఠుని బడలుపడఁజేసి మఱియు నొక్క దివ్యాస్త్రమున సక్షంబులు ద్రెంచి మైనుండి నెత్తురులు ప్రసవించుచుండ కండలు వెలికురుకం గొట్టుటయుఁ జటాయువు సత్వంబుడింది ఱెక్కలుదిగి ధరణిఁగూలె, అతని తెఱంగు జూచి జనకతనయ బెగ్గడిల్లి "పక్షీంద్రుఁడా! అయ్యో! నా నిమిత్తమున

నిష్ఠురవిగవా! ఇంక గతి యేమియున్నది" యని పలుకుచు శోకించు చుండ య్యామెంగొని దశాస్యుండు తన విజయమునకు సంతోషించి సింహనాదం బొనరించుచుం బోవ దొడంగెను.

పుణ్యవతియైన సీత వాని నుద్దేశించి "ఓరి రావణ పాపాత్మా! మృత్యువుతో చెరలాట మాడినట్లు, రామచంద్రుని దేవియైన నన్నుం గొనిపోవుచున్నాడవు. ఇది నీకు శ్రేయస్కరము కాదు. నీకు చావు సిద్ధము. దుర్బుద్ధివీడి నన్ను విడిచిపొ"మ్మని చెప్పుచున్న యామె వాక్యము లాలింప కరుగుచున్న వానింజూచి భూపుత్రికి గొడరిన కష్టంబును దలంచి వనదేవతలును, మునులును, తాము విడిపించుటకు శక్తి లేనివారలై మిక్కిలి దుఃఖించుచుండిరి. దిశలందగా, హారామా! రామా యని పలుకుచు జనకజ యాక్రందించుటం దద్వన మృగములును విని దుఃఖమును బొంది పైనరుగుచున్న రథము నీడ ననుసరించి పోవుచుం డెను. అఖిల భూతచయములును నాక్రోశమును జెందెను. బ్రహ్మదేవుం డావృత్తాంతము నెఱింగి, ఇంక దశముఖునకు వినాశకాలం బరుదెంచెనని నిశ్చయించెను. ఎంత చెప్పినను, తన వాక్యములు లెక్కచేయక గొని పోవుచున్న దైత్యపతింజూచి, సీత మహాక్రోధముతో తనలో "అయ్యో! ఈ పాపవర్తనుండు నన్ను విడువక కొనిపోవుచున్నాడు. వీనికి నాశకాలము సమీపించినది. మదీయవృత్తాంతము, రామచంద్రుండును, సౌమిత్రియు నెట్లు నెఱుంగుదురు? వారి కెవ్వరు జెప్పెదరు? ఏమిగానున్నదియోగదా!" యని చింతిల్లి, "ఓరి రాక్షసాధమా! మాయపన్ని, నాపతి నేమరించి మ్రుచ్చుదనమున నన్ను గొనిపోవుచున్నాడవు, ఇసీ! ఇది యేమి పౌరుషము? ఏమి గౌరవము? శౌర్యవంతుడవై యున్న మత్పతి వచ్చుపరకు నుండి యుమ్మహాత్మునితోపోరం జయించుకొని రావూడదా? అధమాధముండవు గావున నీవిట్ల చేసినాడవు. నీకు శౌర్యమెక్కడిది? సత్యమెక్కడిది? ఆచటనే యుండినచో యిప్పటికి రఘువీరు శరానలమున నాహుతివై పోయెడివాడవే. పిరికి పందవుగానగాన నన్ను దొంగిలి తెచ్చినాడవు. దుర్మతీ! నీకు కాలము సమీపించినది. కావున దుర్బుద్ధి యిట్లు కలిగినది. ఖరదూషణ ప్రముఖుల పదునాలుగువేల రాక్షసుల వధించుటవలననైనను రామచంద్రుని శక్తి నీకు గోచరింపలేదా? ఆ రాజశేఖరుని బాణాహతిం గూలునపుడుగాని యతని పరాక్రమము నీ వెఱుంగజాలవు. కపటవర్తనా! అనతికాలముననే నీవు నీల్గి పోగల"వని బహువిధముల నిందించుచుండ నాదొడక ఖలతం.

—మొంగొని. నదులు, వనములు, దుర్గములు పట్టణములు గడచిపోవుచున్న సమయమున నొక్కచోట యరణ్య మధ్యమునం గల యున్నత మహీధరముపై నైదుగురు వానరులు నిలిచి చూచుచుండుటం గని సీత బంగారున తన మైఁగల భూషణములుదీసి, పైట చెఱంగును జించి యందు వానిని ముడిచి తనవంకఁ గనుచూచిన యా వానరుల ముందు పడులాగున మూటను పడవైచె, తన కొఱకై వెదకుచువచ్చిన రామ లక్ష్మణుల కొకవేళ వారలు నిజ వృత్తాంతము జెప్పుదురని నిశ్చయించెను. సీతచే నైవఁబడిన యామూటలు తనముందు పడుటయు, నటనుండినవానరుల సుగ్రీవుడనెడి కపివరుండు దానినిఁ గైకొని, దాచియుంచుమన్లు చెప్పి తక్కిన వారిచే నొసంగెను.

—* రావణుఁడు సీతను లంకయందుంచుట. *—

రావణుండు సీతతోఁడ సముద్రముఁగడచి లంకాపురముసొచ్చి నివసశాలైయున్న భూపుత్రుని డించి త్రిజట యనుదానిని రావించి, దానితో నిట్లనియె. "ఓ త్రిజటా! మేలైన సొమ్ములును, వస్త్రములును, పుష్ప చందనాదులును, మఱియు నెవ్వి గోరినను యీ తరుణీమణి కొసంగుము. తెలివిలేనివార లెవ్వరును జేరి మాటలాడనీయకుము. ఎప్పుడుగాని మీరీ కాంతామణితో పరుషవాక్యము పలుకవలదు, అప్రియములు చెప్పకూడదు మిక్కిలి భక్తితో సేవింపుచుండుడు. జాగ్రతగా రక్షింపు"డని యాజ్ఞాపించిన యది యామెను దోడ్కొని యంతఃపురంబున కరిగె. అంతట దశవదనుండు యోజించి మిక్కిలి పరాక్రమవంతులైన రాక్షసుల నెనమండుగురంబిలచి "శూరాగ్రేసరులారా! మనుష్యుఁ డొకఁడు జనస్థానమునకు వచ్చి ఖరదూషణాది రాక్షసులఁ ద్రుంచి యా ప్రదేశము నరాక్షసము గావించెను. అది యెఱింగినది మొదలు నా చిత్తము వ్యాకులపూరితమై వానిని వధించినంగాని మఱియొక తెఱంగున మది కుదురుపడదని, మఱియు చింతఁగలవాఁడనై యున్నాను. మీరద్భుత పరాక్రమ కలితులలైన మీరే యా నరాధముని వధించి, నాకు సంతోషమును గలుగఁజేసి మీరు జనస్థానమందే యుండుడు. జాగ్రత్తసుండీ!" యని చెప్పినవారలు దండ ప్రణామము లాచరించి యచట నిలువక సదర్పము లెసంగ జనస్థానమున కరిగిరి.

అంతట రాక్షసేశ్వరుండు మహా సంతోషముతో, సీతను దలంచి మదనబాణ పీడితమనస్కుండై యలంకరించుకొని వేగిరపాటు గదురగా మున్ను నామెను నుంచునట్లుచేసిన 'రమణీయ' మందిరమునకేగి, యుండు

పులుల గుంపులో చుట్టఁబడిన లేడి పదిగి రాక్షసస్త్రీ పరివేష్టితయై మహా దుఃఖముతో కన్నులనీరు కాలువలుగట్ట నేడ్చుచు చెక్కిట చేయిఁజేర్చి, దీనవదనయు, నధోముఖియు, కళారహితయు నగు రాముని దలంచి పరితపించుచున్న యాలతాంగిఁజూచి, తమక మగ్గలింపగా, కుండికోరిక నీడ్చుకొనెడి యుద్రేకంబుతో చేరనరిగి, పలుకరించి మోహంపుమాటల నిట్లనియె.

రమణీమణీ! ఏల చింతిల్లుచున్నావు? నా దివ్య భవనములును, నాకుంగాల ధర, ధాన్య రత్న, కాంచన, పనస, వస్తువాహనంబులును, దాసదాసీ ప్రముఖ జనంబులును, మహత్తరమైన మదీయ యైశ్వర్యమును, సొమ్ములును, సర్వంబునుంజూడుము. ఇచట నేదేనియుం గొఱంతి యుండునేమో విమర్శింపుము. కమలలోచనా! ఈకలిమి కెల్లను నీవేయధీశ్వరివి, ఇవి యన్నియు, నీయవియ యంతఃపురాంతరమే కాదు! ఎందఱో కాంతలు మదీయ ప్రియంబునకు పాత్రులై యున్నవారో. వారందరును నీకు దాసీజనులుగా నుండగలరు. నేనును నీ దాసుఁడననిగా తలంపుము. ఇవి యొకటియు. నసత్యముకాదు. నీకు నాపై ప్రియము గలిగెనేని యంతియ చాలును. మఱి యెంతటి సౌఖ్యముగాని నేను లక్ష్యముఁ జేయకొల్లును, నీతోడిదియ లోకము, నీవే నాప్రాణధనము ఇందుముఖి మన మిరువురమును విలాసముమీరగా, ఇసుక నేలలయందును, వనాంతరములందును, పొదరిండ్లయందును, గిరిసానువులందును, గుహలయందును, పూఁపుఁదోఁటలయందును, విహరింపుచు, రత్న సౌధములతో హంసతూలికలపైఁ జేరి సల్లాపము లాడుచు, కనులాకరముల జలకేళి సలుపుచు. ఇచ్ఛావినోదంబులంగూడి మదనతంత్ర కుతూహలం బలిశయింపగా బెనంగుచు నానందంబున సుఖంబులనుభవింపుదము. ఈయౌవనము స్థిరముగాదు. దీనిని వ్యర్థముగాఁ బోఁగొట్టుకొన నేమిటికి? ఇపు డనుభవింపవలసిన సౌఖ్యమును పోఁగొట్టుకొని పిమ్మట చింతించిన ఫలము గలుగునా? కాఁబట్టి నన్నుఁగూడి కామకేళీ సుఖములు లనుభవింపుము. ఇంక నీవా రామునిపై దలంపుఁ బెట్టుకొనవలదు. గాలిని బట్టుకొనుటయు, నిప్పు మ్రింగుటయు, కాలాంతకుని గెలుచుటయు, నెటుల సాధ్యముకాని కార్యములో యట్లే యీ లంకాపురంబుఁ బ్రవేశించుట కెవ్వరికిని తరముగాదు. ఇంక నిచ్చోటి కారాముఁడెట్లు రాగలఁడు? నీవు పూర్వజన్మకృత దుష్కృతమునకు ఫలముగా నింతవరకును వనవాసముఁజేసి నానా కష్టములును బొందితివి, ఇంక సుకృత ఫలముగా

నన్నుఁగూడి యిచ్ఛాభోగంబుల ననుభవింపుము. ఇచ్చోటనీకు గావల
సినవన్నియు సిద్ధముగా సమృద్ధిగా యున్నవి. భూషణాంబరాదులను వల
సినట్లు గైకొని ధరించి యలంకరించుకొనుము దేవతలుగాని, యక్షులు
గాని, రాక్షసులుగాని, నను నెదిరింపఁజాలరు. ఇంక రాముఁడెంతవాఁడు
మనుష్య మాత్రుఁడును, దుర్బలుఁడును, రాజ్యహీనుఁడును నగువాఁడా?
లంకాపురమునకు వచ్చి నన్ను జయించి నిన్నుఁదోడ్కొనిపోవును, వ్యర్థ
మైన నీయడియాసలువీడి నాతోఁడగూడి భోగింపుము. కలికీ! వేయి
మాట లేమిటికిగాని, పూర్ణముగా నేను నీకువశ్యుండనైతిని. ఇది సత్య
ము. నీకు మ్రొక్కెద గరుణింపుము నీ పాదములు నాతలపై బెట్టి
నను సమ్మతమే నోచుటకు సంసిద్ధుఁడనై యున్నాను. తడవుఁజేయక
మిక్కిలి వలపుఁగొని యలయుచున్న నన్ను చేపట్టి నాతాపము నివారిం
పు''మని బతిమాలుదొడంగె.

—* సీత రావణుని తిరస్కరించి పలుకుట. *—

ఆమె ''ఓరిమదోదగ్రమానసా! రావణా! పుణ్యాత్ముఁడైనదశరథ
రాజన్యుని పుత్రుండును ధర్మ నిరతుఁడును నిరుపమాన శౌర్య, ధైర్య
పరాక్రమ యుక్తుండును, లోక పూజ్యుండునునైన రామచంద్రుని ధర్మ
పత్నినగు నన్ను పతివ్రతను మోసమునఁ దెచ్చినోటికి వచ్చినమాటలు
వదరుచున్నావు. ఇది నీకు క్షేమకరము కానేరదు! నీలంకయు, నీవును
నేలఁ గలసిపోవు కాల మాసన్నమైనది. నీవు నశింపఁగలవు. ఇంతలో
నిక్లేల తుఱింగెదవు ''పాపాత్మా! నన్నుగొనివచ్చు సమయమున నాపతి
యుండియున్నచో ఖరాదులం ద్రుంచిన వాఁడి శరముచే నీతలలు జక్కాడి
సేయుండును. అప్పుడది తప్పినది. ఒకో! దేవాసురులచే చావు గలుగ
నట్లు వరంబుఁ గొంటినని గర్వపడుచున్నాఁడవు, అది వ్యర్థము ఎట్టి
వరము గొందియున్నను నిన్ను రఘువేశ్వరుఁడు చంపుట నిశ్చయము
ఇంక నీవు బ్రతుకఁజాలవు. త్వరితముగా తమ్మునితోడ గూడివచ్చును.
నిన్ను వధించును. సురాసుర లక్షమైనను నీవు జీవించుటకల్ల. ఆ రామ
చంద్రుం డలిగెనేని విశాలాక్షుండైన నెదుర నిలువ సాధ్యముగాదు.
అల్పుండవగు నీబలమును, శౌర్యమును నమ్మహాత్మునకు లెక్కయగునా?
రాక్షసాధమా! ఛీ! నీముఖమును చూడకూడదు. నీభయంకరాకార
మునుచూచి వెఱచి మూర్ఛిల్లియున్న నన్ను స్మృతిలేనిదానింబట్టి తెచ్చి
నాఁడవు. దుర్వృత్తా! మంత్రపూరితంబైన యజ్ఞవేది చండాల వాకిటి
యందుండుట యెట్లో యట్టుల నీచుండవైన నీయొద్ద రథముపై నుంటిని

ఇది నేను నేఁజన్మమునఁ జేసిన దోషమో తెలియదు. ఇట్టివంటి మోస కారినైన నీతోడఁ బెక్కుమాటలు పలుకుచుండుట సాధ్వినైన నాకర్హ్వం బుగాదు. నాయెదుట నిలువకుము. ఇపుడే నేను ప్రాణములు విడుచు టకు నిశ్చయించినాను. హీనమతీ! నీవు చెడఁగల వింక నావలికి బోయ్యన్ని వాని కష్టముగా చేత నొక తృణమును బట్టుకొని మహాకోపం బును దుఃఖమునుం గలదియై పరుషముగా బలికిన, విని, తనకోరిక నెర వేఱునని యెంచుచున్న రావణుండు నిరాశుఁడై యనుగ్రహించి రాక్షస స్త్రీలంజూచి "ఓ దను జాంగనలారా! మీరలీ సీతంగొన్ని యశోక వనమున కరిగి యందు బెట్టుకొని, సామ వచనములచేతను, తర్జన భర్జ నోక్తులచేతను, బోధించియు, బెదరించియు, నాశలుచూపియు, మీమీ సామర్థ్యములు తేటపడ నన్ను వరించునట్లు చేయుఁడు దీనికై మీకు పండ్రెండు నెలలు గడువ నొసంగియున్నాను. ఈవత్సర కాలములోపల మీరు చెప్పినట్లు వినక నన్ను నిరాకరించెనేని, నిర్దయగా మీరు వధించి భాగించుకొని భక్షింపుఁడు. సంశయింప వలసిన కారణ మేమియు నిమ్మాట మీకుఁ గలుగదు. గొనిపొం"డని యాజ్ఞాపించి యచ్చోటువిడిచి పోయెను. అంతట భయంకర రూపిణులైన నిశాట స్త్రీలు జనకనందన నశోకవనమునకుఁ గొనిపోయి, యనువైన చోటఁజేర్చి, రావణుం డాజ్ఞ చేసిన చొప్పున బోధించుచుండిరి. సీత వారి పలుకులు చెవుల నిడి యాదరింపక, నిద్రాహారములు లేక రామచంద్రుని మనమున ధ్యానిం చుచు, కృశీభూతాంగియై వగచుచుండె.

—* రామచంద్రునియొద్దకు సౌమిత్రి వచ్చుట. *—

ఇక్కడి వృత్తాంతం బిటులనుండుగా. యచట నరణ్యమున దాశ రథి మారీచుని వధించి. రాక్షసుం డొనరించి మాయాకృత్యమున కచ్చెరువొంది జనకనందన జూచు తలంపున వచ్చుచుండ, నక్కలు మార్గమున కష్టమై కూయఁదొడంగె అది గని యటుల నమంగళకర ముగా నవి యఱచుటందలంచి, తనలో "అయ్యో! దుశ్శకునములగు చున్నవి. కారణము తెలియ లేదు, దురాత్ముండైన రాక్షసుండు కూలు నపుడు బిగ్గఱగా పేర్కొని యరచిన కూతను విని సీత యెంతభయముఁ జెందెనో, లక్ష్మణుం డేలాగు దిగులొందెనో, వారి కెట్టికీడు మూడెనో, వారి కేసంకటమును గలుగకుండవలయు"నని తలంచుచు త్వరిత గమ నమున పర్ణశాలకు వచ్చుచుండెను. అపుడు వెండియు ననేకములైన దుర్నిమిత్తములు పొడకట్టుచుండుటయు సంశయాకుల మానసుండై కలంగి

యింతదూరము వచ్చినంతట, మిక్కిలి ఖిన్నుండై యెదురుగా వచ్చుచున్న సౌమిత్రిం గాంచెను.

ముఖమున దైన్యము తాండవింపగా నడుదెంచిన తమ్ముని గౌగలించు రామభద్రుం డిట్లనియె "తమ్ముడా! నేను తరుముకొని వచ్చినది మాయకాడైన రాక్షసుండుగాని నిజమైన మృగముకాదు. అయినను కురంగము నన్ను గాలహరణ మొనరించిన నలిగి బాణింగూల్చితి. ఆంతమాయ తొలంగ దనుజుండు ప్రాణములువిడిచె. అది చూచి నేను మరలి వచ్చుచుండగా పెక్కు దుశ్శకునములు కనుపట్టెను. నీకును సీతకు నేమి యుపద్రవము కలిగెనో యనెడి చింతతో బిరబిర వచ్చుచున్నాను. ఇంతలో నీవు యెదురైతివి. అయ్యో! ఒంటరిగా జానకిని డించి రాదగునా? ఏల వచ్చితివి? ఆ కోమలికే యాపదలు గలుగునో కదా! దిగులు బుట్టుచున్నది. లక్ష్మణా! ఏదో విపరీత మేర్పడునట్లు తోంచుచున్నది. ఇది చూడుము నీవు భూపుత్రిని విడిచివచ్చితివి. ఇపుడు నా యెడమకన్నును యెడమభుజమును నదరుచున్నవి. హృదయమున నేమో సంకటము కలుగుచున్నది. ఇంకనెట్లు పిక్కుమృగ దుష్టరాక్షస సమృద్ధంబైన యీ యరణ్యమున నయ్యబల యేమి చేయగలదు? ఏ క్రూరజంతువైనం జంపియుండునో, లేక రాక్షసుం డెవ్వండైనంగొనిపోయి యుండునో, యెట్లయ్యెనో, యేదియునుం దోంచలేదు. భయ మంకురించుచున్నది, నేను రాజ్యమునువీడి యరణ్యములకు వచ్చుచుండగా, నన్ను విడిచి యుండలేక కష్టములను లెక్కింపక నా వెంట వచ్చినది.

— * లక్ష్మణుండు సీతను విడిచి వచ్చుటకు రాముఁడు చింతించుట. * —

అటువంటి ప్రియముగలప్రియను జనకనందన కడకు గలుగుటకు దామనం బోర్వను. తమ్ముడా! భూమిజ క్షేమమునుం జెప్పుము. ఆ సాధ్వీకిని నాకును, నే కారణమునైనను నొక్కింత యెడబాటు గలిగెనేని ప్రాణములు పోయినట్లె తెలంపుము జుమీ! ప్రాణతుల్యయైన సీత లేకున్నచో రాజ్యమును, భోగభాగ్యములును నాకేమి జేయుటకు చెప్పుము? మదీయ సంతోషముల కెల్లను మైథిలియే యాధారము. అటువంటి యాచాన కేమైన నడకు గలిగినచో నేను నిర్వహింపజాలను. నేను ఖరాదులను సంహరించి నంతట చెడిపోయిన శూర్పణఖ తనయన్నయైన దశాననుకడ్డ కలిగి యేమేనియుం గుట్ర చేసినచో యుండునుగాని, యని యూరకుండునది కాదు. అట్టి సమ్యక్ నేని రావణుండు దుష్టులైన రాక్షసులను బంపక మానఁడు. వానిచే పనుపబడి దైత్యు లడ

దెంచి యేమైన నుపద్రవముఁ గలిగించి యుండుదు రేమో యనెడి సందేహము నామనమున నంకురించుచున్నది. నేను వచ్చునంతవరకును మీవదినెను జాగరూకత గలిగి రక్షించుచుండుమని చెప్పి వచ్చితినిగదా! ఇంచుకైనను నీవు వెఱువక యీ యుగ్రాటవిలో నొంటరిగా నుండఁజేసి యిటు రావలసిన నిమిత్తమెయ్యది? ఆలస్యముజేయక వచ్చినవిధ మెట్టిదియో వచియింపు" మని తొట్రుపాటు తోడ నడిగెను.

—* లక్ష్మణుం డన్నతో తన రాకకు కారణంబుఁ జెప్పుట. *—

ఈ ప్రకరముగా కౌసల్యా నందనుండు సీత విషయమునుదలంచి దిగులొంది యడుగుటయు, లక్ష్మణుం డన్ననుజూచి "రామచంద్రా! వినుము నీచేఁగూలిన మృగా కారుఁడైన రాక్షసుం డవిధమున బిగ్గఱగా నఱచుటయు, యారావంబును విని జనకనందన బెగ్గలమంది నన్నుబిలిచి "లక్ష్మణా! రాఘువేశ్వరుం డీ మృగము వెన్నంటిపోయి తడవైనది యెవ్వ డెన్ననో, హా! లక్ష్మణా! హాసీతా! యని మనల నేడ్చి పిలిచెను. ఆన్నపశేకరునకు యేమేనియీ సంకటము సంఘటిల్లియుండును. కానిచో నల్లేలచీఱును? ఇంక నీవు తడవుచేయరాదు. త్వరితముగాఁబోయి భ్రాతృవాత్సల్య మేర్పడ నీయన్నకు సాయముఁ జేయుము. ఆకుంఠిత విపత్తి మొదలు నామనంబు తల్లడిల్లుచున్నది. రామచంద్రునిం జూచునంతవరకును, నేను ధైర్యమువహింపఁజాల. పొమ్ము"పొమ్మని త్వరపెట్టఁజొచ్చెను. ఆమె మాటలకు నేను చలింపక "అమ్మ! దేవతలకంటెను నధికుఁడైన కకుత్సకులవర్యున కెట్టి యాపదయుం గలుగదు. ఆమహానుభావుఁ జేరికి నజేయుండు. అటువంటి పరితాపవంతుఁడు తానొకనివలన నొక యాపదఁజెంది యత్యల్పుఁడనైన నన్ను తనుకు రక్షణముగా రమ్మని పిలుచునా? ఇవి యేమిమాటలు? మూఁడు లోకములలోను, రామచంద్రుని నెదురింపగలవాఁడు లేడు. అతని కెట్టి కీడునుం గలుగదనుట నిక్కము. కుడు నీమనమున దీనికై దిగులుఁ జెందవలదు. ఈరావము దుష్టుండైన రాక్షసుండెవనివలననో గఱిగినదియ కాని రామచంద్రునిచే బిలుచుటగాదు. ఇంచుకతడవు ధైర్యమును నుండితివేని మీయన్న రాఁగలం" డని చెప్పి మఱియుం బలుతెఱంగుల నామెకు బోధించినను, నామాటలకు శాంతి నొందియుండవలసిన దానికి మాఱుగా, యామె మిక్కిలి శోకాక్రాంతయై, నేను తడయుట కోర్వక నొచ్చుచు పొమ్మని నన్ను మఱి మఱియుం త్వర సేయ నారంభించెను. కంటి యనేనామెతో "తల్లి! ఇటుల దుఃఖించెదవేల? ఇపుడేది చెడినది? శాంతమతివై యుండుము మా

యన్న పోవునపు డచ్చోట నిన్ను జాగ్రతగా రక్షించుచుండుటకై నన్ను నియమించి చనియె. ఇట్టితెరిని యువతినైన నిన్నీ ఘోరాటవిలో నొంటి గావిడిచిపోయిన న్నాపై కోపము నొందకుండునా. భీతిమానుమ మని పలికిన, యామె నామీద నదికమైన యాగ్రహమును బూని, "ఓయి సుమిత్రానందనా! అన్నచేటు నెఱింగియు, నేను పొమ్మనినం బోవక దై ర్యమున నున్నవాడవు దాయాదులకు కరుణయుండునా? అన్న లేకున్న యెడల నన్ను చేపట్టవలెనని దలంపుగొని యున్నవాడవు కాంబోలు. నను గవయుటకు నీకు సాధ్యమగునా?" యని మఱియుం జెప్పరాని కఠో రవాక్యములు బలికెను. ఆమాటలు విన్నంతట నచ్చోట నిలుచుటకు మనంబొల్లక, దైవంబుపై భారమువైచి నిన్నుగానవచ్చితిని ఇది జరిగిన వృత్తాంతం"బని విన్నవించెను.

సౌమిత్రి ఉపరికారము చెప్పినవిని రఘుకుల వల్లభుం డతనిగాంచి "తమ్ముడా! నీవు గొప్పతప్పుజేసినాడవు. నాశక్తి యెట్టిదియో బా గుగా యెఱింగియుండు వాడవయ్యు, స్త్రీయగుటచే యోచినాశక్తిరహి తయై మీవదినెనిన్ను నిందింపగానే, నాదికై కోపమొంది యొక్కతెను డించి రావచ్చునా? సీత మాటలతోడ సంబంధము నీ కేమిటికి? చెప్పు ము. నాయాజ్ఞ ప్రకారము నీ వచటనుండక వచ్చినది నేరము కాదా? ఒకవేళ యా మాటలువినుట నీకు కష్టముగాం దోచినచో యచ్చోటు వీడి యంతలంతల నైన యుండి రక్షింపవలయునుగాని యిటుల రాదగు నా? మనలనే యిట్టి మాయలు వన్ని మోసగించుచున్న రాక్షసు లింక నయ్యబలను గికురింపక పోవుదురా? ఇప్పటికి క్రూరులు భూమికను కొని పోవకుండుదురా? అయ్యో! బలు సంకటము తటస్థించినదిసుమీ? మాయా మృగాకృతి ధరించిన యాపాపాత్ముడైన దనుజుండు ప్రాణము విడుచునపుడు సయితము తన దుర్గుణము వీడక యటుల మిమ్ము పేర్కొని యఱచిచచ్చెను. ఆహా! వాని చాతుర్యము నేమని చెప్పవచ్చును? అటుల కూతపెట్టి యెన్నికష్టములు గలుగజేసెనో చూచితివా! ఇంక క్షణ మైనందడయరాదు. శీఘ్రముగాబోయి జానకిని శుభస్థితినుండు బా విగా గన్నుల జూచినగాని నా మనసము నిలువదు రమ్మ"ని పలుకుచు, మిక్కిలి విచారముతో కదలిపోవుచుండి దుర్నిమిత్తము లనేకములు దోచుచుండుటయు గాంచి తమ్ముడా! ఈ దుశ్శకునములు చూడుము, నాలోన సందేహమును, భయమును గలుగుచున్నవి. ... పల్లవు నీడు

మూఁడునో, తెలియకున్నది" యని యతి రయముతో జనస్థానమున కేగి పర్ణశాలఁ జొచ్చిచూచెను.

—* రాముఁడు పర్ణశాలయందు సీతంగానక విలపించుట. *—

సీతాదేవి లేమివే, యా పత్రకుటీరము కళాహీనమై, చంద్రుండు లేని రాత్రివలెను, శారికలేని పంజరమువలెను కమలములులేని కొలంకు వలెను, దీపములేని మందిరమువలెను, పూఁదీవియలులేని వనమువలెను ముక్కులేని మొకమువలెను కోకిలములేని మానివలెను, సూర్యుఁడు లేని పగలువలెను, వాడువాఱి యుండెను. అట్టి యాపర్ణశాలంజూడ గానే రామచంద్రుని యుల్లము జల్లుమని, ఒడలు వడంకగా దిగులును వ్యసనమును నగ్గలింపగా, నలుగెలంకులుంజూచి యామె జాడ, గానక, వెలుగడి, తిరుగడి చోఁటులన్నియుం గలయ వెడవెడ యూర్చుచు వెదక నారంభించెను. ఆమె జాడగా గానబడకుండుటయు మఱియు దిగులొంది తనలో "ఇది యేమివింత? సీత యడుగుల జాడయే కనఁబడకున్నదీ. ఎందరిగినది? నాకొఱకై తానును వెదకుచుం బోయియుండునా? లేక భయమున ద్రిమ్మరిన, మృగములు భక్షించియుండునా? కాదేని యెవఁడైనం గొనిపోయి యుండునా? ఏమైనది" యని తలంచి శోకభాష్పములు కన్నుల జాఱుచుండగా, నందందుం జని చూచుచు పిలుచుచు, గాన రాకున్న వివశుండై ప్రలాపించుచు, వనమునందలి వృక్షలతా గుల్మ ములను, మృగపక్షి చయములను నడుగుచు భ్రమా కులచిత్తుండై జన కజ తన ముందటనుండిన చందమునఁ దోఁచిన సంతసింపుచు, ప్రేమా ధిక్యతచే, బయలు కౌఁగలించి, సీత లేమికిఁ గుందుచు, బహువిధములం దలంచి యడలుచున్న యన్న రీతి జూచి సౌమిత్రి దుఃఖాక్రాంతుఁడై యిట్లనియె.

"అన్నయ్యా! ధైర్యమువీడి యిటుల చింతాసాగర మగ్నుండవై పరితపించుటచే లాభ మేమిగలదు? శోకమువలన దుడుగుము. జనక రాజనందన యెందైనం గొలనికిఁ బోయినదియో, పూవులుగోయుటకై పోయెనో, లేక మన మానసము లరయుటకై యెచ్చోట నేనియు దాగి యున్నదో గాక, మనము నలుకెలంకులను వెదకి, కానరాదయ్యెనని నిరాశఁ జెందఁదగునా? ఇంకను నియ్యరణ్యముఁ గలయ వెదకుము. మనల నకరించి పరిహాసమునకై చాటుమాటుల నెటనేని యుండిన నుం డవచ్చునని తోఁచుచున్నది" యని చెప్పి యతని దోడ్కొని కానన మున వెదకుచు కొంత దవ్వేగి చని చూచి యెంతను నామె పొడగాన

రాకుండుటయు శాంతవచనములు పలుకుచుం జనుచున్న సమయమున జానకి వానితమ్మునితో, లక్ష్మణా! మందాకినీ, జనస్థానములం, ప్రస్రవణగిరిగాను ప్రదేశములను వెదకితిమి. ఎందును గానరాకున్నది. ఇంకం గొంతతడవు సీత కనబడకుండె నేని మదీయ శరాగ్ని నీ యరణ్యంబంతయు భస్మీకరించెద''నని పలుకుచు, మఱియుం గొంతదవ్వు చని యొక్కచోట జానకీదేవి ధరించియున్న పుష్పదామము బడియుండం ''కాంచితివా! ఇది యిచ్చోటి కెట్లు వచ్చినది? సీత యిందే యేవంకనో యుండవలయుంగావునా!'' యని చెప్పి యాతురతతో నలుదిక్కులం గనుంగొనుచు చనుచు, ముందట నొక్కెడ సీత యడుగులును, రావణుని యడుగులును నుండుటంజూచి యవి సౌమిత్రికిఁజూచి ''చూడుము! లక్ష్మణా! ఇవి భూపుత్రి పాదచిహ్నములు ఇవి దనుజుని యడుగుల జాడగా దోఁచుచున్నది. కాఁబట్టి రాక్షసుం డెవ్వఁడో సీతను గొనిపోయి యుండును ఇదియే నిశ్చయము. నాయొద్ద జానకి యుండఁగా కన్నెత్తిచూచుటకైనను యముఁడు సయితము సాహసింపఁజాలఁడు. ఇప్పుడు నేనులేని కారణమున నిట్లుతటస్థించినది ఈయడుగుల జాడ యిచ్చట మాత్రమే కనబడుచున్నది. మఱి కానవచ్చుటలేదు. దనుజుం డేదిక్కునకేగెనో యెటుల గొంపోయెనో యది తెలియకున్నది, మన మింక యారక్కసుండు పోయిన దిశను తెలిసికొని యావంక నడుగవలయు''నని దుఃఖింపుచు గద్గద రవమున, బలికి యా పాదముల గురుతును లక్ష్మణుండు జూచి, యన్న చెప్పినట్లు యుండుటయు దిగులుగొంది తత్తరిల్లుచు, కార్యము తెఱంగు వూహించి శోకాకులుండై తల్లడ పాటునుంజెంది తపించుచున్న రామచంద్రుని నూరార్చుటకు, దలంచి యతనికి ధైర్యమును గలిగించుటకుం దగిన మాటలు పలుక దొడంగెను,

ఏడవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

ఎనిమిదవ ప్రకరణము.

సీతాదేవి నన్వేషించుచు, రామ లక్ష్మణులు వనాంతరములఁజొచ్చి పోవుచుండఁగా, రఘుకులేశ్వరుం డా యిందువదన వియోగముచేతఁగ

గిన యుపాయకరమైన వ్యసనమును సహింపలేక యామె గుణములును, చేష్టలును, పలుకుచు, తనయందు గలిగియుండిన ప్రీతియుందలంచి, యంతంతకు నెక్కుడగుచున్న చింతచే వెతఁబొందుచుండుటంగాంచి, సౌమిత్రి యాపుణ్యశీలునకుఁ గొదవిన మహాదుఃఖమున కెంతయు మనమున నొచ్చి "రాఘవేశ్వరా! ఇట్టులనీవు చింతాసాగర మగ్నుండవై యుండగా నేనుచూచి సహింపఁజాలకున్నాను. ధైర్యవంతుఁడవై యుండియు నజ్ఞుని చందమున చలించుట యుక్తమగునా! కార్యము తప్పి వచ్చినపుడు దానికిఁ దగిన వెరవు నరసికొనవలయును గాని చింతించినచో ప్రయోజన మేమియున్నది. శోకింపకుము, ఎట్లయినను ప్రయత్నించి జానకి పోయిన తెఱంగు దెలిసికొని యామెను గనుఁగొనుటకు తెరవు నూహించుట కర్తవ్యముగాని, ఇది శోకించుటకు సమయము గా"దని చెప్పిన విని రామచంద్రుం డతని కిట్లనియె.

"లక్ష్మణా! నీవు చెప్పెడి పలుకులు నిజములేయైనను, యెంతచిక్కబట్టినను నాహృదయ పరితాపం బించుకయు నడంగకున్నది. జానకిపై నాకుఁగల ప్రేమపాశము నన్ను పలువిధముల నలంచి శోకసాగర మగ్నునిఁ గాంచినది. ఏమిచేయుదును? నాదుఃఖము నూచిక కనికరించి యే వేల్పులుగాని మునులుగాని మఱి యెవ్వరుగాని మదీయ మనోహరిణియగు మిథిలేశ సుతందెచ్చి యివ్వకున్నారు. పోయిన తెఱఁగైనఁ జెప్పకున్నారు. ఆహా! ఏమిచిత్రము నాప్రియ సహృదయా భూపుత్రి లేకుండినచో, నేనీ లోకమున జీవించియుండియుం బ్రయోజనములేదని తలంచుచున్నాను. ఆ సుందరాంగి యరిగిన చొప్పును దెలుపుట కొల్లని యీ ప్రపంచమందలి భూతకోటిని నిర్మూలించి మదీయ మహోగ్రశరాగ్నిచే త్రిలోకములును నాశ మొనరించి పిమ్మట ప్రాణములుతొలంగెదను" అని యుగ్రుండై పలికి వింట బాణము సంధించి లోకములేర్చి భస్మీకరించుటకు యత్నించినంజూచి వారింపుచు సౌమిత్రి యమ్మహాత్మునితో యిట్లనియె,

—* సౌమిత్రి రాముని కోపంబును శాంతిఁ నొందఁజేయుట. *—

"రాఘవేశ్వరా! శాంత స్వరూపుఁడవైన నీవింతటి కోపోద్రేకమును వహించినాఁడవేల? అకటా! నీవు కోపించినచో లోకము లెట్లు మనగలవు? లోక శరణ్యుండవును, లోక త్రాణుండవును, లోకేశ్వరుండవునునైన లోక హితార్థముగా దుష్టరాక్షస భంజనమునకుఁ గడంగి యవతరించిన పరమపురుషుండవు ఇటుల నలుకఁబొందినచో నివారించ

గలవా రెవ్వరున్నారు? స్వామీ! లోకము రక్షించుటకు బదులుగా సంహరింపఁబూనుట న్యాయమగునా? అదియునుఁగాక, తప్పుజేసినవానిని దండింపవలయునుగాని నిరాపరాధులను నీవంటి ధర్మవర్తనులు శిక్షింపఁ దలంపుదురా! సీత నెవ్వఁడో రక్కసుండు గొనిపోయెనని వానిపై బొడమిన కోపమున ప్రపంచమును దహింపఁదగునా? నిర్దోశ జీవ తతిని నిర్మూలముఁజేయుట ధర్మమగునా! ఎవఁడపకృతిఁ గావించెనో, వానిని వెదకి గనుంగొని శిక్షించుట కర్తవ్యముగాని, ఇట్టుల చేయుటకాదు. నా విన్నపము నాలకించి యీ యుద్రేకమును జాలింపుము, దేవా! మనము ప్రయత్నము విడువక, గిరులు, వనములు, నదులు, బిలములు, సముద్రములాదిగా, వెదకి, సీతను హరించినవానిని గానకపోయినను, దేవముఖ్యులు వాని తెఱంగు దెలుపకుండనను, నమ్ముపిమ్మట భవదీయ నిశ్శాత సమాన బాణాన లార్చుల లోకములు దహింపుదువుగాక. మొదటనే యిట్టుల చేయుట యోగపద్ధతి గానేరదు. విజ్ఞుండగువాఁడు కార్యాకార్యముల తెఱంగునెంచి యర్హపథము ననుసరించిన శుభంబగునని పెద్దలు పలుకుదురు. ఎవఁడు పొడమిన తన తీవ్రకోపంబు నడంచి ధర్మయుక్తంబులుగాని పనులకుఁ దొడరుటను వీఁడి వర్తించునో యతం డెంతయు నుత్తమపురుషుండని యభిజ్ఞుల మతము. కావున నీ యాగ్రహంబు
నుత్తమపురుషుండని యభిజ్ఞుల మతము. కావున నీ యాగ్రహంబు నుపశమించి కార్యంబు తెఱంగు నాలోజింపుము. సీతానిమిత్తమున నజ్ఞుని భంగి దుఃఖించుట యుచితంబుగాదు. మన మెవ్విధముననైనను, సీతాపహరునిం గనుంగొని పరిమార్చి పుణ్య గుణోపేతయగు సీతం గొని వత్తము. మఱియొక విధమున నేదియుం దలంప వల''దని చెప్పెను. రాఘువేశ్వరుఁడుతమ్ముని పలుకులు విని యతని సమంజసవర్తనోద్దేశము నకలరి, యుద్రేకంబు నడంచి లోక సంహారోపక్రమణ భావంబునువీడి విల్లెక్కుడించి యతనితో యిట్లనియె.

''ఓయి లక్ష్మణా! నీవు మిక్కిలి బుద్ధిమంతుఁడవు. నీ పలుకులు నామనంబున కెంతయుం దృప్తికరములై యుండును. కాఁబట్టి యెట్టుల చేయఁదగునని నీవు చెప్పెదవో యట్టులనే చేసెదను. ఇపుడు మన మొనరింపవలసిన దేమి? ఎక్కడికి పోవుదము? ఎచ్చోట వెదకుదము? జనకజను గనుంగొనుటకు మనము చేయదగిని యుపాయం బెయ్యది? తప్పికారింబు నెఱిగింపు''మనుఁడు, వివేక ధనుండైన లక్ష్మణుండు యోజించి ''రఘుకులేశ్వరా! ఇంకను మన మీ జన స్థానారణ్యంబునంగల గిరి

మున్గవన భీరాగులందు వెదకుట మంచి"దని చెప్పిన నత్తెయుని యనుజ సహితుండై యుండు ...యము పోవుచున్న చెఱకొక్కచోట రావ ణ ఖడ్గాహతిచే ...దెగి, నారుణాత్మజ గాత్రుండై కదలలేక కృ త్రపాపిరిత్తో ...జటాయువు ... పర్వతోన్నత దేహ... ... యప్పక్షి ... విలుశరంబు సంధించి యతి కోపానల దీప్తలోచనుండై రామచంద్రుఁ డిట్లనియె లక్ష్మణా! చూచి తివా! వీఁడొక రక్షసుఁడుగా నుండునని తోఁచుచున్నది. మహీసుత నపహరించినవాఁడు వీఁడుగానే యుండవోపును. ఆ యబలం దెచ్చి మ్రింగి, మన రాకనుచూచి యవిజ్ఞాతంబుగ పక్షిరూపమును దాల్చియున్న వాఁడుగా కనుపట్టుచున్నది. తీక్ష్ణములైన శరంబులచే వీని ప్రాణంబులఁ గొనియెదను" అని పలికి శర ప్రయోగంబున కుపక్ర మించుటయు నెఱింగి జటాయువు హీనస్వరంబుతో, డాయవచ్చి రాము చంద్రునకు వినవచ్చు నంతటి కంఠరవంబున "ఓ రామా! రామా! ఆర్త శరణ్యా! పుణ్యస్వరూపా! నేను జటాయువును. మీతండ్రియగు దశర థేశ్వరునకు ప్రాణ సఖుండను, నాపై భవత్కృపాదృష్టులు ప్రసరింపఁ జేయుఁడు నాస్థితి యిట్టుల నగుటకు కారణంబుఁ జెప్పెదవినుము" మీరు లేని సమయంబున, లంకాపురాధిపతియగు దశాననుం డరుదెంచి మహీ నందనను చెఱగొని పోవుచుండగాఁ జూచి నేను వాని నరుగనీక రథం బున కడ్డంబుచని. వాని రథంబును విఱిచి కవచంబుఁ జించి మేనుచిల్లులు పడంబొడచి నఖంబుల వ్రచ్చిబాధించుటయు, వాఁడు భూపుత్రిని డించి నాతోడ పోరొనరించి, నేను నుంత బడలుటయు ఖడ్గంబుచే నా పక్షం బులు దెగవ్రేసి రయంబున జానకిని నెత్తికొని గగన పథంబున లంకకుం బోయె."

అని చెప్పుటయు, నప్పులుగులఱేని పలుకులు విని రామ విభుండు సౌమిత్రితో "వింటివా! తమ్ముఁడా! ఆహా! ఎంతటి కష్టకాలము వచ్చి నది? దైవతంత్రము కన్యథా జరుగదుగదా! రాజ్యము తొలంగుట, తండ్రి మృతుండగుట, గహనవాసము సంప్రాప్తమగుట, జనకజ యెడ బాయుట, మొదలగు దుఃఖములన్నియు నొండొంటి ననుసరించి తటస్థిం చుటయు నది చాలక, అయ్యో! మన తండ్రికి ప్రాణసఖుండైన యీ పక్షివరుండు నాపక్షమున దుష్ట రాక్షసునితో పోరి ఱెక్కలు తెగిపడి యుండుటంగననా, మఱియొక వ్యసనమున్ను ముంచి వేసినదిగదా! ఏమి చేయుదును?" అని వగచి ధనుర్బాణంబులు క్రిందబడవైచి జటాయు

వుం జూచి "విహంగోత్తమా! నాకొఱకై నీవిట్టి యాపదను బొంద వలసిన వాఁడవైతివి. ఆ పాపాత్ముఁడైన దైత్యాధముఁడు సీతం గొని యేదిక్కునకరిగెను?" యని యడిగిన మాటవిని శోకాతిరేకంబున పుడమిపై బడియె. లక్ష్మణుండును నట్లనె పడి కొంతవడికి తేఱి శోకంబు నడంచికొని రోదనంబుఁ జేయుచున్న యన్నం గని యతని పాదములకు మ్రొక్కి "రాజశేఖరా! శాంతింపుము. భవద్వియోగంబునఁ దాళ్వఁజాలక మనతండ్రి లోకాంతరగతుండయ్యె. భరతుండును రాజ్యభారము వహింపుమని ప్రార్థించిన, జనకుని వాక్యంబులు సత్యంబులగునట్లు వనవాసంబును విడచి యయోధ్యకరిగి రాజ్యపాలనంబును గావింపఁ బూనునట్లు వాగ్దానంబును జేసి చనాఁడవుగదా! సీతం బడసి మరలి పురంబునకరిగి భవదాగమనంబును గోరుచున్న పౌరులు, మంత్రులు, తల్లులు, సోదరులు మొదలుగాఁగల వారికి సంతోషముఁ గలిగించుటకు యత్నింపుము విరక్తిఁబొంది యిట్టివిధంబున దుఃఖించుట నీవంటి యుత్తమపురుషునకుఁ దగిన పద్ధతిగా" దని పెక్కు తెఱంగుల బోధించిన దెలివిఁ జెంది రామచంద్రుండు జటాయువుం గనుంగొని, "పక్షివల్లభా! ఆ రాక్షసుని వృత్తాంతమును వానిచేఁ బట్టుపడిన సీత నన్నుఁ జూచి పలికిన పలుకులను సవిస్తరముగాఁ దెలియఁజేయుము" అని యడుగుటయు, జటాయువు హీనస్వరంబున, గన్నుల నీరుగార్చుచు నిట్లనియె.

"సముద్రమధ్యంబున లంకాపురంబను మహాపురంబు గలదు. దానిని పాలించువాఁడు, మహా బలవంతుఁడును నైన రావణుండనెడి రాక్షసనాథుండు చనుదెంచి జానకిం గొనిపోయె. ఆలంకాపురము దక్షిణము దిశయందుండును. కాఁబట్టి మీరు యామ్య సముద్రమందలి యవ్వారంబునకరిగి యా ఖలుని సంహరించి భూసుతం గొని రావలయును. రామచంద్రా! నీవు దుఃఖపడవలదు. అనతికాలంబున నీకు సీత లభింపగలదు. ఆ సాధ్వితోఁగూడి యయోధ్యకరిగి పట్టాభిషిక్తుండవై సకల విధంబుల రాజ్యభోగంబులు ననుభవించెదవు. ఇది సత్యము నేనింక ప్రాణంబులు భరింపనోప మీ దర్శనంబు గలుగుటచే ధన్యుండనైతి"

—* శ్రీరాముఁడు జటాయువున కగ్ని సంస్కారంబుఁ జేయుట. *—

నని పలికి ప్రాణంబులు విడిచెను. అదిగాంచి రామచంద్రుండు తమ్మునితో "లక్ష్మణా ఈ పక్షీంద్రుం డుపకారముఁ జేయుటకు వచ్చి రావణునితో ఘోరయుద్ధం బొనరించి నేలంగూలి మృతినొందె. ఇవ్విధంబును జూచిన నామనంబున సీత పోవుటకంటె నధికంబైన దుఃఖముపొడ

ముచున్నది. ఈ విహంగేంద్రుండు దశరథుని సఖ్యుండగుటవలె మనకు పూజ్యుండును మన్ననీయుండును గాన. ఈ పక్షి సత్తమునకు అగ్ని సంస్కారము మొనర్చుట నా కర్తవ్యంబు. చితి సిద్ధముఁజేయుము'' మనిన, సౌమిత్రి యగ్నిమథించి తెచ్చిన నయ్యిరువురుఁ బట్టి యెత్తి జటాయువుఁ జితిపై నిడిరి. అపుడు రామచంద్రుండు వహ్నినిడి, "నా కొఱకై పోరి ప్రాణములు విడిచి, నాచే దహింపఁబడిన యీ పక్షీంద్రుండు నా యనుజ్ఞ నుత్తమలోకములఁ బొందునుగాక'' యని పలికి దహించి, యనన్తరము ... పి, తదీయ మాంసఖండంబుల పచ్చిక కడిమి పెట్టి, జటాయువునుఁ దలంచి దర్భాసంతతముగాఁ బిండముపెట్టి విధ్యుక్త క్రమమునఁ బ్రేతకృత్యముఁ దీర్చి, గోదావరి నదిఁ గృతస్నానులై యా పక్షికి జలముల ధారోదకంబిచ్చిన, మహా పుణ్యాత్ములైన రాఘవేశ్వరులవలన సత్కృతుండైనందునను, రణ హతుండగుటచేతను, జటాయువు, పుణ్యగతి నొందిన, యత్యంత ప్రశస్తమగు పుణ్యలోకము గనెను.

అంత రామలక్ష్మణులు సూర్యాస్తమయంబగు నంతకు మగుడి తమ శాల కరుగుదెంచి సీతఁ దలంచి శోకసాగర మగ్నులై యుండి యా రాత్రి కడపి, వేకువయు, లేచి యా శూన్యగృహము విడిచి, శరచాపములు ధరించి సీతాన్వేషణము చేయుచు, పశ్చిమాభిముఖముగా దిరిగి జనస్థానమును దాటి మూఁడు క్రోశముల దూరముపోయి, క్రౌంచవనిగాంచి ప్రవేశించి, బహుతర పక్షిగణాన్వితమును, నానావిధ పుష్ప ఫలశోభితమును, వివిధమృగ నివస సంచార యుక్తమును నగు నా వనముఁ గని, యందు సీతను వెదకి, తమసా నదిం జేరవచ్చుటయు తత్సమీపస్థలిని, ముందట, నూర్ధ్వకేశియు, లంబస్తనియు, నుగ్రగంధియు దుందుకుక్షియు, ఘోరస్వరయు, నగు భయంకరాకార యొక్క రక్కసింజూచి, దాశరథు "లీ ఘోరరూపిణి యెవ్వతయో'' యని తలంచుచుండ, నది త్వరితముగా వారలఁ జేరవచ్చి ఘటాలున సౌమిత్రి కరము బట్టుకొని, విస్మయముగ్ధుఁడైన సౌమిత్రిని వెలికి దీయుచుండ, నగుచు "ఓ సుందరస్వరూపా! అయోముఖియను పేరుగలదానను. నేను రాక్షసస్త్రీని నీసొగసుఁగాంచి నిన్ను మోహించితిని నాయకునిగ నంగీకరించి నాతోఁగూడి నదీ తీరములఁ దేలుపు''మని ప్రార్థించెను. లక్ష్మణుం డాదానిఁ బట్టి యసహ్యపడి "ఛీ! తొలఁగి పొమ్మని చేయివిడిపించుకొని పాయఁద్రోచిన యది పోవక మోహావశయై యెండయుం జేరవచ్చుటయు

దాని సాహసముఁగని, నానా కర్ణ స్తవములుగోసి " నీవు మిక్కిలి సౌందర్యవతి వైతివి. ఇట్లు జేసినఁగి గని వలపుఁ బొందుదును. ఇంక వచ్చిన పనిఁ బ్రయత్నిం సించెను. అది యొడలంతయు నెత్తురుచేఁ దడియ జాలక వ్రాలుచు, సోలుచు, సొక్కుచు, తూలుచు, నార్చుచుం గొంత దూరము పఱచి నేలఁగూలి ప్రాణములు తొఱఁగెను, అయోముఖి చచ్చుటయు. రామలక్ష్మణు లారావము పుట్టిన దిక్కునంగల వనముఁ జొచ్చి యది యెయ్యదియో యని తలంచుచు పోవుచుండఁగా వారి ముందట నొక పర్వతమువంటి స్వరూపము గనుపట్టెను. వారలాక సమూలాగఁ జూచి, చక్రాకారమగు కన్నును, వనమృగ మాంసభక్షణ నిమిత్త ము రక్తసిక్తంబై యొప్పు దంష్ట్రాకరాళ వక్త్రంబును యోజన దీర్ఘ బాహువులను, భయంకరాననంబును, దారుణాకృతి యుగళంబును వృష

—* రామలక్ష్మణులు కబంధునిఁ గాంచుట. *—

భమువంటి కంఠముగలవాఁడునైన యా మహాకాయునిఁ జూచి వారొక ఘోర నిశాచరుఁడని యెంచి తద్రూపమును గని యచ్చెరువొందుచుండ, కబంధ దేహుండైన యా రాక్షసుండు, రామలక్ష్మణుల విలోకించి భయంకరముగా నార్చి యోజన దీర్ఘములైన బాహువులచే నవ్వీరులనిద్దరను, రాహుగ్రహము గ్రహించు సమయమునం బోలె పొదివి యదల్చి పట్టుకొనుచు, "ఓరి మానవాధములారా! విండ్లు నమ్ములుఁ బట్టియుండుటం గని నేను వెఱతునని తలంచితిరా? ఇంక మీరెట్లు తప్పించుకొని పోవనేర్తురు? నాచేఁ జిక్కినవానికి బ్రతుకేది? కాలుని బారి నుండియైన తప్పఁ గావచ్చును గాని, నా వలన విడిపించుకొను సాధ్యముగాదు. మిమ్మిప్పుడు మ్రింగెద''నని యుగ్రముగాఁబలికి యురువ్రను చేరఁబట్టి నోటియొద్దకుఁ జేర్చుచుండ, దుఃఖాక్రాంతుండై సౌమిత్రి యన్ననుజూచి రఘునేశ్వరా! ఎట్లును నీ దురాత్ముండు మనల విడువఁడు. వీనిచేఁ జిక్కికొంటిమి విడువఁబడఁజాలము. కాఁబట్టి నీ విప్పుడన్ను వీని కర్పించి నేను భక్షింపఁబడుచున్న సమయమున నీవు తప్పించుకొని పొమ్ము. నా ప్రాణములుపోయి నీవు శరణైన నయోధ్యానగరిని స్వైరంబుగ బ్రతికియుండఁగలవు. అదియ చాలు''నను పలుకు విని రఘువీరుండా తమ్ముని పలుకులకు మనమున నవ్వుచుండి సముచితముగ నూరడించి వక్త్రంబుఁ దెఱచి మ్రింగుటకు సమకట్టుటంగని మహాశౌర్యవంతులై వారు ముందు ఖడ్గముఁగొని తటాలున వాని భుజములఁ దెగనఱకుటయు, పిదప

యదనని రెండవ బాహువు సౌమిత్రి తెగనేసె, ఇట్లు బాహుద్వయ
మున్ దెంచి రాక్షసుని పట్టు విడిపించుకొనిన పిమ్మట వాఁడు, భయంకర
ముగా నఱచుచు, నెత్తురుంబొరలుచు, మహాశైలము కరణి, సర్వోచ్చటి
వృక్షములు నేలఁ గూలునట్లును, మృగపక్షి గణములు కలతినొందున
ట్లును భూమిపైఁ గొంతతడవు గిరగిరం దిరుగుచుండి, యనంతరము దశ
రథ నందనులంజూచి "అసమాన శౌర్య ధనుల్రైన యోధపు నీయు
లారా! మీరెవ్వరు? ఈవనమున కేల వచ్చితిరి?" యని యడిగెను.
వానింజూచి రామచంద్రుండు కనికరించి తమ వృత్తాంతము సర్వమునుం
దెలియపలికెను. తమ వర్తమానము నెఱింగించి యంతట లక్ష్మణుఁ
వానింగని "ఓయీ! అోమ్ముల కన్నులుగలవాఁడవై మేనసంటికి నోరును
భయంకర శరీరమును నొప్పఁగా, కబంధరూపమున నుండెడి నీ వెవ్వఁ
డవు? నీయుదంతమును జెప్పు"మని యడిగెను,

వాని చరిత్రమును విని యంతట యారాక్షసుండు సంతోషమును
జెంది "దశరథాత్మజులారా! పరమ పుణ్యస్వరూపులరైన మిమ్ము జూడ
గని ధన్యుండనైతి. ఇంక మీ కృపావిశేషముచే మదీయ శాపముదీఱ
దివ్య స్వరూపమును ధరించెదను ఇట్టివంటి యసహ్యపు ఘోరరూపము
నాకుఁ గలిగిన నిమిత్తము జెప్పెదను. కరుణా సహిత చిత్తులరై యవధ
రింపుఁడు" అని చెప్పఁదొడంగె.

—* కబంధుఁడు తన వృత్తాంతము రామలక్ష్మణులతో చెప్పుట. *—

"అయ్యలారా! ఇది మహాద్వయం కృతాపరాధ ఫలముగఁ బడ
సిన రూపము, నా పూర్వపు పేరు దనువు కాంతి యందు చంద్రునిని,
తేజమున సూర్యుని, భోగముల నింద్రుని ధిక్కరించి మహదైశ్వర్యసుఖ
ముల ననుభవింపుచు, తపముచే పరమేష్ఠిని మెప్పించి కామరూపమును
చిరంజీవిత్వమును వరములుగాఁగొని గర్వించి హింసారతిని వర్తించు
చుంటిని, ఒకనాఁడు స్థూల శిరుండనెడి ముని యాశ్రమమున కరిగి ఇట్టి
వికృతాకారముదాల్చి యమ్ముని నెదుట దిరుగుచుండఁగా, అతఁడు
నన్నుచూచి మదీయ కపటవర్తనము నెఱింగి యలిగి "ఓరీ! నీవు యిటు
వంటి రూపమున నుండుట నంతయుం బ్రియముగానెంచి ఈ యాకృతిం
దాల్చినాఁడవు. కావున నింక నీ వీ వికారముతోడనే యుండుము. నీ
గర్వమునకు కడిది ఫలము ఇదే"యని శాపంబొసంగె. అంత నేను భీతిల్లి
తపోధనునకు నమస్కరించి "స్వామీ! నా యపరాధమును క్షమించి శాపా
వసానము నను గ్రహింపు"మని ప్రార్థించిన కనికరించి "అయోధ్యాపతి

యగు దశరథ రాజనందనులు ఈ బాహువులు ద్రుంచివేయుదురు సీకు శాప ము దీఱిగలదు వారిచే నీ దేహము దగ్ధము గావింపఁబడినేని భవ త్పూర్వ స్వరూపము సంఘటిల్లఁగల”దని యాదేశించె.

పిమ్మట నేను దేవేంద్రుని మొద్దకేఁబోయి యాగ్రహమునకుఁ బలి చేసి, యతఁడు నుగ్రుఁడై నన్నీ వజ్రాయుధముచే నూరువును, కాళ్లును, తలయు పొట్టలోనికి కడువంగునట్లు వ్రేసిన నేను చింతించి ప్రాంతీయంబు నెత్తిగా, “శక్తి పీడిత బ్రతికి యుండవచ్చెదను గాక” యని పలికిన నాపు వజ్ర మును. ఇక మీఁద గన్నులును గుఱ్ఱము నొసట జేసి, యోజనాయత ములైన బాహువులనొసంగి పోమ్మనుటయు, నాఁటిగోలె నేను యరణ్య మునను దొరకుచు ఈ దన్నుఁగ సంచరించుచుండినను, సింహ, వ్యాఘ్ర, సైరి, శైనాది జంతువుల మదీయ బాహువులచేఁ బెనఁచిపట్టి భక్షించుచు నెద్దకాలమున నిండియు నిల్లు పడియున్నవాఁడను. నేను రాక్షసుండ, ఇది భవతీయ చరిత్రము పావనాకారులైన మిమ్ము బొగడను భాగ్యము నేటికి సమకూరెనని పలుకుటయు, రామచంద్రుండు తమ్ముని జూచి “లక్ష్మణా! ఇతండు పెక్కు వత్సరములను డీ యుండున్నవాఁడు కావున దశాననుని యెఱింగియుండునని తోఁచుచున్నది. వాని వృత్తాం తంబడిగి తెలిసికొంద” మంచుబలికి కబంధునితో “ఓయీ! మేము జన స్థానమునను౦డగా మమ్ము గిఱిరించి పంక్తిముఖుండు జనకనందనంగొని పోయె. వాని యున్నచోటును, నడటికి పోదగిన మార్గమును, మొద లుగాఁగల విషయములు దెలియఁజెప్పుమా!” యన్న వాఁడు “రామ చంద్రా! ఈ స్వరూపమున నేను బాధ నొందుచుండగా నేనేదియు బలుక, జాల, సూర్యాస్తమానమునకు లోపల నా యంగాతినున్నను దహిం చితిరేని, నాపూర్వరూపముఁ బొందుదును. అప్పుడు నాకు జ్ఞానమును నధికంబై పూర్వోత్తర విషయములు మనోగోచరములగును. అంతట సర్వమునుం జెప్పెద. శీఘ్రముగా నీ దేహము దహింపుఁ” డని పాణములు విడిచిన, రామలక్ష్మణులు కట్టెయలుపేర్చి వానిపై కబంధు దేహమునిడి మధనానలమున దరిగొల్పిన, యాతని శరీరము దగ్ధంబాయ లయు నప్పుడు దివ్యవస్త్ర మాల్యాభరణ భూషితమూర్తియై సర్వాంగ ములు శోభిల్లి, ఆకాశమున నప్పుడు సాక్షాత్కరించి, దివ్య తేజ మున దశదిశలు వెలుఁగ మింట నిల్చి కబంధుండు రామచంద్రునితో నిట్లనియె;

—* దివ్యస్వరూపుఁడైన కబంధుఁడు రామున కుపాయంబు చెప్పుట *—

"ఓ రాఘవ వేశ్వరా! ఇంతకు పూర్వము నీవు నన్నడిగిన విషయము మును గూర్చి చెప్పెదను వినుము. మహా సత్త్వవంతుఁడును లంకాధిపతియు రాక్షస నాయకుఁడును నగు పంక్తిముఖుఁడు మీరు లేని సమయమున వచ్చి మోసగించి సీతను దొంగిలించుకొని లంకకుఁ బోయెను. అతండు జేయ పరాక్రమ వంతుఁడగుటచే నిరాయాసముగ దరిని జయింపఁజాలరు. బలవంతుఁడైన రావణుని సహాయము గలిగిన గాని యీ కార్యము మీకు సాధ్యమగునదికాదు. దీనికి నేనొక యుపాయము చెప్పెదను. ఆకర్ణింపుము. ఇచటికి కొంతదూరమున ఋష్యమూకమను పర్వతంబొకటి కలదు. కిష్కింధకు పతియైన వాలియను వానర రాజుచే తరుమఁగొట్టఁబడి యతని తమ్ముఁడు సుగ్రీవుండనువాఁడు నలుగురు మంత్రులతో వెడలివచ్చి యాకొండపై వాసముఁ జేయుచున్నాడు. అతఁడు కడు బలవంతుఁడు కృతజ్ఞుఁడు, మఱియుం గామరూపి, యతని వానర బలగంబెక్కుడుండఁగలదు. అచటికిబోయి నీ వతనితో సఖ్యముఁ జేయుము. సుగ్రీవుఁడు మిక్కిలి పరాక్రమవంతుఁ డగుటచే నీకు సహాయము గావింపఁగలఁడు. అయ్యగచర శ్రేష్ఠుని యుండఁగాఁ గాని రావణుని మదంబడఁచుటకుఁ గడంగుము. సుగ్రీవుండు దేశ కాలజ్ఞుండు వాలివలన భీతిచేఁబోయి సకల దేశములంజూచి యందందుగల విశేషము లెఱింగి వచ్చినవాఁడు. కావున మహావీరులైన వానరులంబనిచి ఎక్కడనున్నను రావణుని గృహంబున సీతం దెప్పించి నీకు సమర్పింపఁ గలండు. కౌసల్యానందనా! అతని సహాయముచే నీకుఁ తప్పక మేలు కలుగును. దశాననుని సాధించి సీతం గైకొన్నాని నీవు సంతోషముతో నయోధ్యకుఁ బోవుదువు, ఈమార్గమున పడమరగా నడిచి నానావిధ ఫల భరిత బహుతర వృక్ష సముదయముల వలనను, రమణీయ పుష్ప లతా వితానములవలనను శోభిల్లు వనములం జూచుచు, నందందు గావలసిన ఫలములు దాల్చి భుజింపుచుం జని క్రౌంచ బక బలాహాకాది విహంగముల తోడను, కమల కల్హారాది పుష్పముల తోడనుం గూడి విరాజిల్లుచుండు పంపా సరోవరముకొద్ద కరిగి యట విశ్రమించి తత్సమీపమందు ఋష్యశృంగమునందు సుగ్రీవునితో సఖ్యముఁ జేయుము. కార్యసిద్ధియయ్యెడు. నింక నేఁగు"డని పలికి రామలక్ష్మణులచేత ననుజ్ఞాతుండై సూర్యసంకాశ తేజోవిరాజితంబైన దివ్యరూపముతోడ కబంధుండు నాగలోకమునకుం బోయెను.

అంతట దశరథనందనులు కబంధుండు సెప్పిన చొప్పున కొంత దూరముపోయి యటకొక కొండగాంగని దాని సమీపమున నారాత్రి వసించి మఱునాఁడు ప్రొద్దు పొడుపునఁ గదలి యటనుండి పశ్చిమాభిముఖులై చాల దవ్వు నడిచి పంపాసరోవర పశ్చిమ దేశముఁజేరి యచ్చోట, బహు

—* రామలక్ష్మణులు శబరీ యాశ్రమంబునకుఁ బ్రవేశించుట. *—

కుసుమ ఫలభరిత తరు విలసితంబైన శబరీ యాశ్రమముఁగని, యందు సొచ్చిన వారి రాకఁగాంచి శబరి యెదురుగా నరుదెంచి కృతాంజలియై నమస్కరించిన రామచంద్రుం డామెతో నిట్లనియె.

"పుణ్యచరితసీ! నీకు విఘ్నము లెవ్వియుం గారయక తపముం జేయుచు, విజితేంద్రియ వృత్తిఁ గైకొని, కుసుమములఁ బూజింపుచు, సుఖమున నుండెదవా? అప్పుడప్పుడు సూర్యచంద్రాదులు నీయొద్దకువచ్చి నీవలన పూజలు గైకొని పోవుచుందురా?" యని యడుగుటయు, నామె భక్తియు, వినయమును దొప్పగా "స్వామీ! భవత్కృపా విశేషమునం జేసి సర్వమును భద్రంబగు నీ శుభదర్శనము గలుగటచే నేను తపస్సిద్ధినిఁ బొందితిని. దేవా! వినుము మీరు చిత్రకూటమున వసించి యుండగా? కొందరు ఋషు లిచ్చోటికి వచ్చిరి. భక్తితో నేను వారి నర్చించిన యుమహాత్ములు సంతుష్టులై నన్నుఁగని "శబరీ! భవ్యస్వరూపులైన రామలక్ష్మణు లొక నిమిత్తమున నిచ్చోటికి రాఁగలరు. వారి రాక నిరీక్షించుచుండి నీ మహాత్ముల నర్చించి వారి కృపగొంది పుణ్యలోకమున కరుగు"మని యాదరమున నాదేశించిపోయిరి. అదిమొదలు మీకొఱకై మేలైన ఫలవర్గములు సమకూరి మీరాక కెదురుచూచుచుంటిని. నా పురాకృత పుణ్య విశేషమున నేఁడు మిమ్ముఁ గనుఁగొను భాగ్యము గలిగినది నాయందు కరుణించి నావలన పూజగొంది దే

—* శ్రీరాముఁ శబరిం గరుణించుట. *—

వోసంగు ఫలాదులు స్వీకరించి నన్ను ధన్యతఁ బొందింపుఁ" డని ప్రార్థించెను. రామచంద్రుం డాతపస్విని వేడి కోలున కంగీకరించి, యామెవలన పూజలు గైకొని యనుజ సహితుండై నన్యఫలములను గైకొని సంతుష్టిఁ బొంది "తపస్వినీ! మున్ను నీ ప్రభావంబును దనుజుండు చెప్పగా వింటిని యిప్పుడు ప్రత్యక్షముగా కనుగొంటిని. నీవు మహా పవిత్ర చరిత్రవు, సుశీల బత్యధికంబైనది" యనిన నామె రఘుపుంగవునిజూచి "రామచంద్రా? యీ యరణ్యమున మతంగ వనంబను పుణ్యస్థానం బొందుగలదు. అందు జంతువులకు జాతి వైరములేదు అదంలి మునుల

మహిమచే యచ్చోట దేవతా పరిచితంబైన వేదిక కలిగియున్నది. పె క్కు నాళ్ళకు పూర్వ మావేదియందు నొక గృహము నిర్మించుకొని, మర్త్ను లవ్రుల జ్వాలనుని వర్ధించి బహుళంబుగ హోమము గావించిరి. తద్ధోమ మెట్టిదియోగాని యచట దర్భ లెండకుండుటయుం బున్నవిట వాడకుం డుటయు గాంచుము. మరి వృద్ధులైన యామునీ శ్వరులు బహుళ తీర్థ వాస ములచే స్రుక్కినవారగుటచే, తీర్థస్నానమును సలుపలేక సప్తసాగర ములనుండి, నా తీర్థములన్నియు దమయొద్దకే వచ్చుటయు, వార లు స్నానంబొనరించి, తాము కట్టిన వల్కలముల నచ్చోటనే బెట్టి దివ మున కరిగిరి. రఘువల్లభా! ఆ వల్కలము లవిగో! యున్నవి నాడంమ మహాత్మా ఏ మ్మునీశ్వరుల సేవకురాలగాన, వారికి శుశ్రూషసేయు వారలున్న పుణ్యస్థానమున నీ కళేబరమును విడిచి పోవం గోరెద. నను జ్ఞయొసంగు''మని ప్రార్థనగావించి రామలక్ష్మణులచేత ననుజ్ఞాతయై తన్ను నగ్ని హోత్రునకు నాహుతిజేసి, యాశబరి గురువులున్న స్వర్గలోక మునకు దివ్యమూర్తితోడ చనియె.

ఇవ్విధమున శబరి యేగుటయు నాశ్చర్యమొంది రామభద్రుండు తమ్మునితో ''చూచితివా! శబరీ ప్రభావము! లక్ష్మణా! ఈ యాశ్రమ మున మునులు సప్తసముద్ర తీర్థములను రప్పించి యధిక తపము సలి పిరి. ఇటువంటి పుణ్యస్థానమున జేరి పితృ తర్పణం బొనరించి కృతా ర్థులమైతిమి. ఇది వర్ష శతములైన నుండ నర్హంబైన పుణ్యస్థలము. కాని మనము కార్యాసక్తులమగుటచే నిలువ వలనుగాదు. ఋష్య మూ కాచలమునకుం బోయి రవిసుతునితో సఖ్యము జేసి సీతాన్వేషములకుం బ్రయత్నింపవలసి యున్నది'' యని పలికిఁ బ్రియాణంబై పోయి ముందట తాలతక్కోలహింతాళ రసాల సార నందన వటప్రముఖా నేక మహావృతమును, బహువిధ పుష్పితలతా సందోహ విరాజిత తీర్థ భాగమును, కమలహల్లక కల్హారమంజురంజితమును, నిరంతర చం

—* పంపా సరోవర వర్ణనము. *—

చరీక నికర ఝుంకారనినాద కలితమును, నానావిధ జలవిహంగ సముద య కోలాహల సమన్వితమును, రంగత్తరంగ సంచయ శోభితమును, ప్రవిమలాంభః నరిపూర్ణమును నైరమణీయముగా నొప్పుచున్న పంపా సరోవరమునుగాంచి, తదీయ విలక్షణతా విశేషముల కచ్చెరువు నొం దుచు జేరంబోయి యచ్చోటంగల శృంగారమును కన్నుల పండువుగాం గని దాని సౌభాగ్యమును వర్ణించి మెచ్చుచు, తత్సమయమున రామ

చంద్రుండు సీతం దలంచి తద్వియోగ దుఃఖమును సహింపఁజాలక, లక్ష్మ
ణునితో నయ్యోధ విశేషముల వర్ణించి పలుకుచు, జనకనందన సేనికత
మునఁ దాఁ బొందుచున్న విరహ వేదనాతిశయమును దెలుపుచు, వగచు
చున్నంగని, సౌమిత్రి యన్నకు సంభవించిన శోకములం దలంచి లోలోన
మిక్కిలి వగపుఁజెంది, చక్కని చేతుంగేల నొరడిలఁ బలికి "దేవా! వివే
కవంతుడవైన నీవిట్లు శోకించుట కార్యముగాదు. ఓర్పుఁగైకొని, ధైర్యము
విడువక త్వరితముగా సుగ్రీవుని యొద్దకుఁబోయి యతనితోడ చెలిమిఁజే
యుటయు ప్రధానమని నా మన్నని చెప్పిన, లక్ష్మణుని మాటలకు సమ్మ
తించి రామచంద్రుండు ఋష్యమూకమునకు బయినంబయ్యె. అంత
వారలు పంపాసరోవరమును దరించి కొంతదూరము చని, ఎదుట, గరుడ
గంధర్వ కిన్నర ప్రముఖ దివిజ గణములు సంచరించు చుండునదియు
సింహ వ్యాఘ్ర ఋష సారంగ సైరిభ కిటి శరభాది మృగముల
కునికి పట్టయినదియు, పల్లవ, కుసుమ ఫల భరిత తరు సముదయ యుక్త
మహోన్నత శృంగ విరాజితమును, విమల శీతలాంబు సరిన్నిర్ఝర సహిత
మును, మహా రమణీయమును నగు ఋష్యమూక పర్వతమును చూచి
యన్నరవరోత్తములు సంతోషచిత్తులై తత్సమీప ప్రదేశమున విశ్ర
మించి కర్తవ్యమునుగూర్చి యాలోచింపుచుండిరి.

ఎనిమిదవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రామ వనవాసము

వచన కావ్యము.

తొమ్మిదవ ప్రకరణము.

రవిసంకాశ భాసుర తేజులును, కార్ముక బాణ కృపాణధారులను
మహా విక్రమాఢ్యులునైన రామలక్ష్మణులు ఋష్యమూకము చేరువ
విశ్రమించియున్న సమయమున ఋష్యశృంగ పర్వతముపై మంత్రి చతు
ష్టయ సహితుడై యున్న సుగ్రీవుండు వారలంజూచి మంత్రులతో "అదె

—* సుగ్రీవుండు రామలక్ష్మణులంగని భయంబుఁ జెందుట. *—

చూచితిరా! ఘోరశస్త్రాస్త్ర పాణులై మునివేషములతోనున్న యా
యిరువురును వాలిపంపున కపట వేషమునుదాల్చి మనకు కీడుచేయువారై

వచ్చియున్నట్లు తోఁచుచున్న యది. ఇపుడు మన మేమి చేయుద”మని వెఱపుఁజెంది చెప్పిన వారును రామలక్ష్మణుల ముని వేషధారులఁ గాంచి భయభ్రాంతులై “వనచరేశ్వరా! ఇంక మనమిచ్చోట తడవు నిలుచుట మేలుకాదు. మఱి యెటకైనఁబోవుటయు కర్తవ్యంబని చెప్పి యత్తిరయ మున పరుగెత్తి యన్యవనమునకుం బోయియుండిరి. తత్పూర్వము వారి యొద్ద లేక యెందేనియుం బోయియుండిన హనుమంతుడపుడు వారలఁ జేరవచ్చి రవినందనుంగని “కపివల్లభా! ఇచ్చటి కేల వచ్చినాఁడవు? నీ కింతటిభయం బెవ్వరినిఁ గనుటచేఁ గలిగినది? యని యడిగినవాడు కార ణము నెఱింగించుటయు “ఓహో! ఈ కారణముననా? వెఱచి వచ్చితివి. ఆ యిరువురును వాలిచేఁ బంపఁబడి వచ్చినవారు కారు ఎట్లనఁగా, పూర్వ మువలె వాలి యిపుడు నిన్నుఁగూర్చి విరోధమును సాధించుచుండుట లేదు. కావున నతఁడు పనిచిన వారలని తలంచుట వట్టి భ్రమయే కాని వేఱుకాదు. నీవు బాగుగా యోచనఁజేయుడు పెక్కుతలంపున లేని ... మునుకొని తత్తరిల్లుచున్నాఁడవు. భయము విడువు” మనిన సుగ్రీవుఁ ... నాత్మజుఁజూచి “హనుమంతా! నీవు ధైర్యమున నిట్లు పలుకుచున్నా డవు గాని నా మనమున సంశయము తొలంగకున్నది. వాలి నాయెడ నధికమైన పగఁ బూనియుండుటచే, నాకుఁ గీడుచేయు తలంపున కపట ... నాయము లెన్నియైనం దలంచునుగాని యూరకుండువాఁడు కాడు. ఎ ... మెను రాజులను నమ్మకూడదు. తమ కప్రియులుగా నుండువారి నేయుపా యముచేతనైనను వారు తెగఁజూచుచుందురు. కాఁబట్టి నమ్మి యేమఱి యుండరాదు. బుద్ధిమంతుఁడు శత్రువిషయమున కడు జాగరూకుఁడై యుండవలెను. నీవు ఎన్నివిధములఁ జెప్పినను నా సంశయము తొలం గదు. నేను నమ్మజాలను, ఇట్లే నమ్మి యేమఱియుండి ప్రాణము మీఁ దికి వచ్చినపుడు కష్టములొందఁ బాలగుటకంటె ముందుగనే యప్రమ త్తుఁడైయుండి రానున్న యిక్కట్టులను తప్పించుకొనుట శ్రేయస్కరము. అయినను నీవింత దృఢముగాఁ బలుకుచున్నాఁడవు. కావున వారియొద్ద కరిగి, వారలెవ్వరో, ఈప్రదేశమునకు వచ్చిన కారణం బెయ్యదియో యడిగి, వారిమాటలవలనను, ప్రసంగములవలనను, నేర్పున కేలరూపును దెలిసికొనుము. నిజముగా వారలు మునులే యైయున్నచో, తగినవిధ మున సమ్మానము నొనర్చి మనకు క్షేమముగలుగ నాశీర్వాదములు గైకొనిరమ్ము” ... మ్మని చెప్పిన హనుమంతుం ... డట్ల యగుఁగాక యని

యనుజ్ఞఁ గైకొని రామలక్ష్మణు లున్నయెడ కరుదెంచి, వారింబ్రియో క్తుల నగ్గించుచు నిట్లనియె.

—* హనుమంతుండు రామలక్ష్మణులతో సంభాషించుట. —*

"మహాత్ములారా! అసమాన తేజోవిరాజితులును, సకల శుభలక్ష ణ శోభితులును, ఆజానుబాహులును, రమణీయ రాజలక్షణ సమన్వితు లును, పుణ్య స్వరూపములఁ జెన్నొందుచున్న వారలును, ధనుర్బాణ ధరులును నైన మిమ్ముఁ జూడఁగా నీ ప్రపంచంబంతయు నేలఁదగిన వార లని తోచుచున్నది. ఇటువంటి సర్వగుణాభిరాములైన మీరు జటా వల్కలములు ధరించి యీపర్వత పరిసర ప్రదేశమునఁ దిరుగుటకుఁ గార ణమెయ్యది? మీరెవ్వరు? ఎచ్చోట నుండువారలు? ఇట్టి సంగతులు సవిస్తరముగ కనియక మీ వృత్తాంతము నెఱిగింపవలయు నని ప్రార్థించుచున్నాను. భవ్యమూర్తులారా! సుగ్రీవుండను వానరాధిపతికి నేను ముఖ్య మంత్రినై యుండువాఁడను. వాయుపుత్రుండను హనుమంతుండనెడి నామముగల వాఁడను. మా ప్రభుండైన రవిసుతుండు తన యన్నయైన వాలితో ని రోధించి యతనివలన భీతిచే మంత్రులం గూడి చనుదెంచి యీ ఋష్య మూకాచలముపై వసించి యున్నాఁడు. ఇప్పుడు మీరు మీరిచ్చోటికి వచ్చి యుండుటం గాంచి, మీతోడి సఖ్యము నెరపుటకుఁ దలంచి మీ వృత్తాంతం బరయుటకై నన్ను మీయొద్దకుఁ బుత్తెంప వచ్చినాఁడ కాబట్టి కరుణించి మీ రిచ్చోటికి వచ్చిననిమిత్తమును మీ వృత్తాంతమును దెలుపుఁ"డని యడిగెను.

అతని పలుకులు విని రామచంద్రుండు మందస్మిత వదనారవిందుఁ డై తమవృత్తాంతమును నెఱింగించుటకు సౌమిత్రి నాజ్ఞాపించిన యతండు హనుమంతునిం గని "ఓయి కపికుల శ్రేష్ఠుఁడా! వినుము. అయోధ్యాధి పతియగు దశరథ మహీపతికి మేము నందనులము ఈ మహాత్మునికి నేను తమ్ముఁడను, ఇతని పేరు రాముఁడు నానామము లక్ష్మణుండు ఒక కారణమునఁ దండ్రివాక్యము సత్యముసేయుటకై, ఈపురుషోత్త ముఁడు సతీసహితముగా, నేను వెంట వచ్చుచుండఁగా వనవాసమున కరు దెంచి యచ్చోట వసించియుండఁగా రాక్షసుం డొక్కండు మోసగించి, ఈ రాజన్య శిఖామణి భార్యయగు సీతం గొనిపోయిన, యామె జాడఁగా నక మేము వెదకుచు వచ్చుచుండఁగా, నొకచోట మునిశాపమున రాక్ష సుండై యున్న దనువను వాఁడు మముఁ గాంచి మహాత్ములారా ! మీరు ఋష్య మూకమునందుండు సుగ్రీవునియొద్దకు జేరిన యతనివలన సర్వ

విషయములను మీరెఱుంగ గలరు పో”యని చెప్పిన సంతసించి సుగ్రీవుని సఖ్యముఁగోరి మేమిచ్చోటికి వచ్చితిమి. మేము పురమునుండి వచ్చినపుడే యిట్టి మునివేషములు దాల్చితిమి. ధైర్య, శౌర్య, గాంభీర్యాది లక్షణములు గలవాఁడయ్యు రామచంద్రుఁడు భార్యా వియోగ దుఃఖము సహింపఁజాలక మిక్కిలి శోకించుచున్నాఁడు. ఇప్పుణ్యశీలుని దుఃఖమును నేను చూడఁజాలక వగచుచున్నాఁడ” ఇది మావృత్తాంతం బని” చెప్పిన లక్ష్మణుఁ గనుగొని హనుమంతుం డతని నూరార్చుచు నిట్లనియె.

—* శ్రీరామ సుగ్రీవులకు హనుమంతుండు సఖ్యంబుఁ జేయుట. *—

“సుమిత్రా కుమారా! సుగ్రీవుం డన్నయైన వాలితో యుద్ధముఁ జేసి చేవచెడి యతండును దనవారలని గోల్పడి రాజ్య భ్రష్టుండై పట్టణమువిడిచి సంపదలు తొలఁగ, వనములందును దుర్గములందును నానా కష్టముల ననుభవించుచున్నాఁడు. ఈ సమయమున నతనికి మీతోను సులభముగానే సఖ్యము కలుగును, మీరును నతండును స్నేహముగల వారలై కలిసియుండినయెడల యెంతటి కార్యమైనను నవలీల జరుగును. కపిబలముల సహాయముతో రవిసుతుండు మీకు తోడ్పడఁ గలండు. అతుల నద్యోనేని ధారుణియెల్లను సాధింపవచ్చును సంశయింపవలసినది లే”దని చెప్పిన సంతోషించి, లక్ష్మణుఁ డన్నతో “నేను చెప్పినమాటలకు సమ్మతించి యీ హనుమంతుఁడు మనకు సహాయుఁడగుటకు సిద్ధముగా నున్నాఁడు. కావున మిత్రుని దనుపకను మనకును త్వరితముగానే సఖ్య మేర్పడఁ గల”దనుటయు, ముదము ద శ రామచంద్రుండు హనుమంతుని సంభావించి “హనుమంతా! సుగ్రీవుండు సూర్యపుత్రుండు, మేము నినవంశ సూర్యవంశ సంభూతులము కావున మాకు సూర్యునివలన సంబంధముగలదు, మా యిద్దరములము మైత్రిగలవార మై యుండుట యుక్తమే యగును. నీవు మాకు నతనికి సంబంధమును గలిగింపు” మనుటయుఁ సంతసించి రాజనందనులు కృతకార్యసిద్ధులని యెంచి వారలం దోడ్కొనిపోయి కైలాసగిరి భాగమున ఋష్యమూకోట యెడ గలుగ నిలిపి తానరిగి సుగ్రీవునిఁ గాంచగని రామలక్ష్మణుల వృత్తాంతముఁజెప్పు, వానరేశ్వరా! నీతోడి సఖ్యమున కారఘుకులుఁ గోరి యిచ్చటికి వచ్చితి కృతార్థుండ వైతివి. ఆ రామచంద్రుండు ధర్మజ్ఞుండును, కృతజ్ఞుండును, సత్యసంధుండును, పితృవాక్య పరిపాలకుండును, సుగుణ బలపరాక్రమ సహితుండును, నాశ్రిత వత్సలుండును, గావున నీమనోరథ సిద్ధి కాఁగలదు. నిన్నుఁగను

గొన నేతెంచిన యమ్మహానుభావుని నభివందన పూర్వకముగా సంభా
వింపు"మని చెప్పిన హనుమంతుని వాక్యములకు సంతోషించి, తనలో
వాలివలని భీతి తొలంగినట్లు నిశ్చయించి సమ్మదంబెసంగ హనుమంతు
నితోఁగూడ నేతెంచి రామలక్ష్మణులఁ బొడగని భయభక్తి వినయము
లతిశయింపగా వారి పాదారవిందములకు నమస్కరించి కృతాంజలియై
రామచంద్రునిఁజూచి "నరేశ్వర శేఖరా! నీదు విజయ ధర్మ సత్య పరా
క్రమాదులను పవన సుతుండు చెప్పగా విన్నాఁడను.

—* శ్రీరాముఁడు సుగ్రీవునితో సఖ్యంబుఁ జేయుట. *—

చూచినంతట సర్వమును సత్యంబగుట నెఱింగితి. భవదీయ శుభ
దర్శనమువలన నాకిఁక రాజ్యవిభూతి సిద్ధించుట నిశ్చయము. వానర
బృంద సహితముగా, నీతోడ సఖ్యముఁ జేయవలయునని దృఢముగా
బుద్ధిపొడముచున్నది, రామచంద్రా! నమ్మికబుట్టుటకై యిరువురము
ప్రమాణ మొనరింపవలయు"నని రామచంద్రుని చేయిఁబట్టుకొనిన య
తండు సుగ్రీవు నాలింగన మొనరించె. అంతట లక్ష్మణుం డగ్నిమథించి
తెచ్చి పెట్టిన రామ సుగ్రీవు లిరువురుం బ్రదక్షిణ మొనరించి వహ్నిసా
క్షిగా నిష్కళంక చిత్తములు గలవారలై సఖ్యముఁ జేసిరి. ఇట్లు హుత
వహునిసాక్షిగా సఖ్యంబొనరించి యంతట యది కానందమున పరస్పర
ముఖా వలోకములు సేయుచుండి రప్పు డర్కజుం డర్కవంశ భవునితో
"కకుత్స్థకులవరేణ్యా! ఇంక నీవు వగవ వలదు. భవదీయార్ధాంగ లక్ష్మి
యగు మహీసుత దేవలోకముననుండినను, పాతాళమున నుండినను, లేక
సముద్రములోనుండినను వెదకితెచ్చి నీకు సమర్పించెదను. సంశయింప
కుము. రామచంద్రా! మఱియొక విశేషము నాకర్ణింపుము సీతాదేవిని
రావణుండు గొనిపోవుచుండగా నేనును నామంత్రులును నీ కొండపై
విహరించుచుండి యామెను చూచితిమి. "హా రామా! రామా! హాల
క్ష్మణా! దుష్టాసురునిచేతఁజిక్కుపడి నేనుబోవుచున్నాను త్వరితముగావచ్చి
నన్ను రక్షింపుఁడని పలుకుచు రోదనముఁ జేయుచుండెను. ఆ సాధ్వీ
మణి దీనాలాపములు విని మిక్కిలి జాలిఁజెంది మే మందరము నట్టె
కనుచు నిలిచియుండగాఁ దన భూషణములు పైఁట చెఱఁగునఁజుట్టి మూ
టగట్టి మాముందు పడునట్లు వైచెను. ఆమూఁట గైకొని నేను భద్ర
ముఁజేసి యున్నవాఁడను, అది తెమ్మనినఁ గొనివచ్చెద" నని చెప్పిన
రఘువల్లభుండు తెప్పింపుమని చెప్పెను.

-* సుగ్రీవు డిచ్చిన భూషణో త్తరీయంబులు గని రాముండు వగచుట. *-

అట్లు రామచంద్రుం డాజ్ఞాపించుటయు, సుగ్రీవుండు తానేపోయి పర్వతగుహంజొచ్చి యందు భద్రముగాఁ దాచియున్న సొమ్ములమూటం గైకొని వేగమునవచ్చి యమ్మహీపాలుని ముందుబెట్టెను. ఆసొమ్ములును వస్త్రమునుం జూడగానే రఘుకులుండు మహా శోకమునఁ గన్నుల భాష్ప ధారలు గురియుచుండగా సల్లన మూర్ఛిల్లి కొంతవడికిఁ దెలివిఁ బొంగి వాని నక్కునం జేర్చియు ముద్దు బెట్టుకొనియు జనకజయందుఁగల యత్యాతంబైన ప్రేమచే యామె తనముందట యున్నవిధంబు భ్రమించి పలువిధంబుల సంభాషించుచు బరితపించుచుండి యెట్టకేలకు మనంబు పదిలపరచుకొని పరమ సాధ్వీరత్నంబైన యా కోమలాంగి నవ్విధంబున కపటోపాయంబుచేఁ గొనిపోయిన రక్కసుని దుర్వర్తనంబును దలంచి యధికమైన కోపావేశంబు గలవాఁడై రవిపుత్రునింజూచి "ప్లవగేశ్వరా! ఆ రాక్షసాధముండు దానిఁ గొని యెచ్చోటికిఁ బోయినదియు మీరెచ్చట చూచినదియు వాఁడు నివసించు స్థలంబును సర్వమును వివరముగాఁ దెలింగింపుము. ఖలుండైన వాని నస్మదీయ భయంకర బాణానల జ్వాలలచే భస్మీకరించెదను. నాచేఁ జచ్చుటకొఱకే వాని కిట్టి దుర్బుద్ధి గలిగినది. ఇంక వాఁడు బ్రతుకఁ జాల"డనిఁ మహోదగ్రుండై పలికిన కపీశ్వరుండు కోపాటోప శమనముగా నిట్లనియె.

"రాఘవేశ్వరా! యుద్రేకమును వేగిరపాటును నడంపుము. జానకీదేవిం గొనివచ్చుటకుఁ దగిన ప్రయత్న మొనరించెద నగచర బల సమన్వితుఁడనై యరిగి పంక్తికంఠుని సంహరించి భూపుత్రింగైకొనిదిగంత విశ్రాంతంబైన కీర్తినిఁ దాల్చుము. ఇంతలో నింత వేగిరపడ నేమిటికి? మైథిలినింగురించిన చింతను మానసమునఁ దొలంచి ధైర్యముఁ బాదుకొల్పి కర్తవ్యముఁగూర్చి యోజింపుము, దుఃఖమునకు చిత్తమునఁజోటి నొసంగరాదు. దానివలన సకల కార్యములకును భంగము వాటిల్లును. శోకమగ్నునకు సుఖము గలుగనేరదు. కాబట్టి సర్వార్థ సాధకంబైన ధైర్యమును విడువకుండుట యుత్తమపక్షము. సఖుండనైన నావాక్యము లాదరించి, చింతను వీడియుండుము. అనతికాలమున నెల్ల కార్యములును ననుకూలమ్ములై ప్రవర్తిల్ల గల"వని చెప్పిన యతని వాక్యములు విని రామభద్రుండు మనమునఁ దొడరిన కోపమును తాపమును ఆవేశమును శోకమును నడంచి శాంతిల్లి "మిత్రనందనా! నీహితోక్తులచే మదీయ చిత్తము వికసించినది. నీవు చెప్పినట్లు కోపశోకములు విడిచితి

ఇంక సీతం దెచ్చుట యెట్లో రోషమున నక్కసుని సంహరింపఁ గలనో దీనికై మనకేమి చేయవలెనో చెప్పు"మని యడిగెను.

ఇట్లు చెప్పి వెంటయు రాఘవేశ్వరుం డతనిఁగని రవినందనా! నీకే దేవియుఁ గోరికగలదేని చెప్పుము. అది యెట్టిదైనను గొనసాగించి నీకు సంతోషమును గలిగించెద నిన్ను సంతుష్టి నొందించుటయే నాకు ముఖ్యమైన కర్తవ్య"మనిన కీశపతి ముదమంది రామచంద్రున కిట్లనియె. "దేవా! భవాదృశ భవదీయ వచన సుధాధారలు నాకర్ణముల కెంతయు నానంద మాపాదించుచున్నవి. నీవును నేనును నొక్కటియై చేసెడి యే కార్యమునకును భంగము వాటిల్లదు. దేవలోకమునైనను తృణలీల సాధింపఁగలము. సౌహార్ద సఖ్యము గలుగుటం జేసి, మిత్రులయందును, నా బంధువులయందును, ప్రతిష్ఠ జెందినవాఁడనైతిని. నేనెంతయు ధన్యుఁడను, మఱియుం బూజ్యుఁడను రామచంద్రా నన్ను నేను పొగడుకొనరాదు. గాని, అయినను జెప్పెదను. నేను నీకు తగిన మిత్రుఁడను క్రమముగా యితరులు చెప్పగా విని నీవు మదీయ యోగ్యతా విశేషములను తెలిసికొనఁగలవు. నీ వంటి యుత్తమోత్తమ పురుషునితోఁ జేసిన చెలిమి వలన నాబోంట్లు కృతార్థులగుదురు. ఇంక నాకోరిక లన్నియు ఫలించినట్లే తలంచుచున్నాను" అని పలికి యటఁ జని యొక్క సాలతరు శాఖ విఱిచివైచి దానిపై రఘువల్లభునిఁ గూర్చుండఁజేసి చెంత దానును గూర్చుండె. అంతట నాంజనేయుండు మఱియొక కొమ్మందెచ్చి లక్ష్మణుని దానిపై నాసీనుంగావించె. ఇట్లందఱుం గూర్చుండి నంతట సుగ్రీవుండు కన్నులనుండి దుఃఖ బాష్పములు రాలుచుండఁగా, దీనవదనుండై రామునితో నిట్లనియె.

—* రామునితో సుగ్రీవుఁడు నిజవృత్తాంతముఁ జెప్పుట. *—

రవికులనాయకా! మదీయ చరిత్రమును జెప్పెద కృపజేసి యవధాన మనస్కుండవై యాకర్ణింపుము. కిష్కింధా పురాధిపతియైన వాలి యనువాఁడును నేనును, నన్నదమ్ములము అతఁడు నాపై పగఁబూని దయా దాక్షిణ్యములును ధర్మాధర్మములునుం దక్కి క్రూరబుద్ధితో నాభార్యను నపహరించుకొని, నన్ను పురమున నుండనీక వెటలఁగొట్టె మహాబలవంతుం డగుటవలన యతనికి వెఱచి నా మంత్రులతో వచ్చి నేనీ ఋష్యమూకాద్రిపై జేరి చెప్పరాని కష్టములపాలై దుఃఖించుచున్నాను. నేఁటికిని నాకష్టములు దీఱు సమయమువచ్చినదనెడి తలంపుగలిగినది. మహీవల్లభా! నాయందు కృపకలవాడవై నాదుఃఖమును

విచారింపవలయు. ఇదియె నాకుంగల కోరిక" యని చెప్పి శోకించెను. అతని దుఃఖముఁగని కరుణామయుండైన రామచంద్రుండు మనము గరఁగి కనికర మతిశయిల్లఁగా నాతనితో "వానరేశ్వరా! చింతింపకుము. పరుల కుపకారముఁ జేయవలసిన విధమును నేనెఱుంగుదు. పరమ సఖుఁడవైన భవన్మనోదుఃఖము తొలఁగించుట నాకు కర్తవ్యముగాదా? అతి దారుణములును పరవీర నాశకరములును నైన మత్సాయకము లదే నీకెన్నఁ డపకృతిం జేసెనో ఎవఁడు నిన్ను కష్టములును దుఃఖమును నొందించెనో యా దుశ్శీలుండైన వాలిని దునిమి నీక్లేశము నివారించెదను. ఇంక దీనికై నీవు మనమున చింతింపకు" మనిన సంతసించి సుగ్రీవుండిట్లనియె.

స్వామీ! మా వాలి యెన్నండును నాజిం జగదేక వీరుండు మహా బలశాలి మహోన్నత శైలములను సైతము మవలీలఁ బూవుల చెండ్లనువలె నింగికెగరవేయుచుండును. అతని సామర్థ్యము దెలియుటకై యొక దృష్టాంతముం జెప్పెద వినుము. అసదృశ బలాఢ్యుండైన దుందుభియనెడి పేరుగల రక్కసుండు తనతోడ నెదిరించి నిలిచి పోరఁగల మేటి వీరుల లోకముల గానక గర్వించి హిమవంతునియొద్ద కరిగి "పర్వతోత్తమా! రమ్ము! నాయొక్కయు నీయొక్కయు బలాబలము తెలియంగవలయు. సమరకాంక్షిచే వచ్చితి"నని పిలిచిన హిమవంతుండు వాని జయింపఁగల శక్తి తనకుఁ గలుగమిఁ దలంచి వానిచే తనకు వెఱపు లేకుండుటకును పరునిచే వానిఁ జంపించుటకు నుపాయముఁ జింతించి "దుందుభీ! నీవు మహాబలశాలివగుటచే నేను పోరునకు శక్తుఁడఁగాను, యుద్ధము గోరుదువేని కిష్కింధకుఁజని తన్నగరాధీశుండైన వాలికి ప్రియంబైన మధువనమును జొచ్చి చీకాకు పడఁజేయుము. అది యెఱింగివచ్చి యతండు నీతో కయ్యముఁ జేయఁగలఁడు. ఆవాలి యొకండు దక్క యన్యులెవ్వరును నీతోడఁ బోరఁజాల"రని చెప్పిన సంతసించి వాఁడు రయమునఁ జనుదెంచి హిమవంతుండు చెప్పినట్లు గావించుటయు నది యెఱింగిపోయి పురందర నందనుండైన వాలి రక్కసునితో పోరి వధించె. పర్వతోపమానమైన యాదనుజుని కళేబరమును వాలియో నేనో దక్క యన్యులు కదల్పఁజాలరు. అటువంటి శక్తి సామర్థ్యములు గల వాలిని జంపుట సులభ సాధ్యమైన కార్యము గానేరదు. అతఁడీ చొప్పటఁగల యేడు తాటిమ్రాకుల నొకలనతి లాఘవమున నొక చేతితో నొక్కసారిగా దూసివైచుచుండును. అవిగో! అవియు యా

వ్యక్తమాయెను, అప్పుడు రామచంద్రా! సాలముల నేడింటి నొక్క టమ్మున నేలఁగూల్చిన నీవే వాలిని జంపుదువనెడి నమ్మకము నాకున మున కలిగెనని రామచంద్రుని స్తుతియించెను. రాముఁడు బాణముఁ బ్రయోగించి సాలవృక్షము లేడింటిని పడవేసె. అదిగని సుగ్రీవుం డాశ్చర్యముఁ జెంది యప్పటికి వాలి నేలఁగూలుట నిక్కంబని తలంచి రామభద్రుం గాంచి కొనియాడుచు నిట్లనియె.

స్వామీ! యొకక నిమిత్తమున పరుని రాజ్యమును నేను పాలించుటవలన వాలి కోపముఁగొని నాభార్య నపహరించి నను పురి వెడల నడిచి నిరంకుశుండై నాతఁడు రాజ్యసుఖంబు లనుభవించుచున్నాఁడు. ప్రాణమునకంటె నెక్కుడైన నా ప్రాణేశ్వరి కలుగక నా మనసు కుందుచున్నది. ఇవ్విధమున నేను కష్టముల పాలై వగచుచున్నాఁడ ఏమిచేయుదును? కష్టసుఖములు గలిగినప్పుడు తెలిసికొనువాఁడే సఖుండని పలుకుదురు. నీవు నా ప్రియ సఖుండవగుటచే జరిగినది జరిగినట్లు చెప్పినాఁడను" అనెను.

—*సుగ్రీవుండు రామునకు వాలియును దనకుఁగల వృత్తాంతంబుఁ జెప్పుట*—

సుగ్రీవుని మాటలయందు తనకు కలిగిన కష్టముల చెప్పుటయు విని కటకటంబడి రామచంద్రుం డతనిం గని "కపీశ్వరా! నీ యన్నయైన వాలికిని నీకును విరోధము సంభవించిన విధంబెట్లు? అతని కంతటి కోపము నీపైఁ గలుగవలసిన కారణం బెయ్యది? తద్విషయమును వివరముగాఁ దెలియఁబలుకుము. నేను విన్నంతట యతని బలం బెట్టిదియో తలపోసి తగిన యుపాయముఁ దలంచి వధించి నీకు సంతోషమును గలిగించె"దని పలికెను. ఆ పలుకులువిని యచ్చట నుండిన వారలును, సుగ్రీవుండును ప్రమునిత చిత్తులై, రామచంద్రుని స్తుతించిరి.

పిమ్మట సుగ్రీవుండు తనకును వాలికిని విరోధము కలుగుట కారణంబైన వృత్తాంతమును దెలుపఁ దలంచి యిట్లని చెప్పందొడంగె. "రఘుకులేశ్వరా! వినుము. మా తండ్రి రాజ్యము పాలించి మృతినొందిన పిదప మంత్రులు వాలికి పట్టముఁగట్టిరి. అతండు రాజ్యాభిషిక్తుండై వానరకులాధిపత్యముఁబూని పాలించుచుండె నేనన్ననో, యతనికి దాసుఁడనై, చెప్పిన కార్యములను క్రమముఁదప్పక కావించుచుంటిని. ఇట్లు కొంతకాలము గడచినంతట స్త్రీసంబంధంబైన యొకవిరోధముచే దుందుభియను రాక్షసుని పెద్దకొడుకు మాయావియనెడి వాఁడు పురము నెల్లడను నిద్రించుచుండఁగా నిశీథ కాలమున, కిష్కింధా నగర

ద్వారమున కడదెంచి భయంకరముగా నఱచుచు, [illegible] తల్లడిల్లఁజేసి తనతో యుద్ధముఁ జేయుటకు రమ్మని [illegible] పిలచెను. మహాసత్త్వసహితుఁడై యారక్కసుని పలుకులు విని [illegible] కోపముఁ గొని వాలి వానితో సమర మొనరింపఁబూని పోవుచుండఁగా [illegible] భార్యలును నేను నడ్డముసొచ్చి పోవలదని వారించితిమి. [illegible] హంబుచే మా పలుకుల నాదరింపక వాలి మమ్ము [illegible] వానిపై కురికెను. అపుడతనికి సహాయముగా నేనును, [illegible] మాయావి మమ్ము నిరువురిం గాంచి భీతిల్లి [illegible] కాని వాలి వానిని విడువక తఱుముచు బోవఁగా నేనును, [illegible] వచ్చుచుంటిని. రాక్షసుం డవ్విధమున [illegible] పర్వతమున గల్గిన [illegible] బిలముఁ జొచ్చెను.

అపుడు వాలి నాతో వచ్చుచున్న నన్నుఁగని, [illegible] వధించి మరలి తాను గుహ వెలువడి వచ్చువరకును, ఈ ద్వారంబున గాపుగా నుండవలసినదిగా దిట్టముఁజేసి యుగ్రుఁడై [illegible] ప్రవేశించెను. నేను బిలద్వారమున నప్రమత్తుఁడనై కావలి యుంటిని గాని యెన్ని దినంబులున్నను, నతఁడు రాఁడయ్యె. [illegible] సంవత్సరము కడచెను. అంతట బహుళంబుగ [illegible] బిలద్వారమునుండి [illegible] వచ్చె. [illegible] నుండి యధికముగా నెత్తురు [illegible] ప్రవహించుచుండఁ [illegible], నేను వివేకహీనుఁడనై వాలి మృతినొందెనని [illegible] నచో మాయావి నన్ను నయితము వధసేయునని [illegible] పెద్ద రాయిం దెచ్చి యాబిలద్వారంబును మూసి, విధిక్రమముగా వాలికి తిలోదకంబు లొసంగి వ్యసనాక్రాంతుఁడనై పురంబునకు వచ్చి తద్వృత్తాంతము చెప్పిన మంత్రులు మొదలుగా [illegible] యరాజకము బగునని యెంచి, నన్ను రాజ్యాభిషిక్తునిఁ గావించిరి.

నేను రాజ్యపాలనముఁ జేయుచుండఁగా, వాలి మాయావిం జంపి గుహవాకిట నేను బెట్టిన రాయిం ద్రోచి [illegible] వచ్చి, ప్రభుండనై యున్న నన్నుఁగని కనుఁజెంది నాయమాత్యులఁ బట్టి బంధించుటయు, నపు డతని సంహరించుటకుఁ దగిన బల సహాయముఁగల వాఁడనై యుండియు, నేను ధర్మపథముఁ దొలంగి నడువనొల్లక నమస్కరించి యున్న తండ్రికి సమానుఁడనుట నెంచి, జరిగిన వృత్తాంతంబు సర్వమును సత్య

ముగా నివచించి "అగ్రజా! నేను కోరి యీరాజ్యముఁ గైకొనలేదు. అ
రాజకంబగునని యోచించి మంత్రిముఖ్యులు నాకు పట్టముఁగట్టిరి. నీ రా
జ్యమును నీవ గైకొనుము. నేను నీ సేవకుఁడనై వర్తింపఁ గలవాఁడ"
నని వినయముగఁ బ్రార్థించిన. యతండు నాపలుకులు నమ్మక తన కప
కారము దలంచిన వానినిగా నిశ్చయించి నన్ను కనికరములేక కట్టిన
పుట్టములతో పురము వెడలఁగొట్టించి నా ప్రియసతిని సయితము తాన
గైకొనియె. అంత నా వియోగమున కోర్వని యీమంత్రులంగూడి
వచ్చి నేనీ ఋష్యమూకముఁ జేరి కాలముఁ గడపుచున్నాఁడను. ఇప్పర్వ
తము మీఁదికివాలి రాఁజాలఁడు. అతనికి శాపము గలదు. అది యెఱింగి
యున్నవాఁడ నగుటచే నిచ్చోట నిర్భయముగా నున్నవాఁడను.
అతనికి శాపముగలిగిన కారణము జెప్పెద నాకర్ణింపుము, అది
యెట్లనగా.

—* సుగ్రీవుఁడు దుందుభి వృత్తాంతముఁ జెప్పుట. *—

వేయిమదపుటేనుంగుల బలముఁగలవాఁడు దుందుభియనెడి రాక్ష
సుండొకఁడు మహాగర్వితుండై యుండెను, వాఁడొకనాఁడు సముద్రునియొద్ద
కరిగి తనతో యుద్ధమునకు రమ్మని బిలిచెను. సముద్రుఁడా రక్కసునియు
ద్రేకముఁజూచి మంచిమాటలతో తాను సంగరమునకుఁ జాలమిఁ జెప్పి,
"రాక్షసోత్తమా! హిమవంతుఁడు కడు బలాఢ్యుండు అతనితోఁడఁ
బోరు"మని పలికెను. వాఁడు మంచుకొండకరిగి హిమవంతుని పోరు
నకుఁ బిలిచిన యతండు వాని గర్వము నడంపనెంచి "శూరాగ్రేసరా!
నీతో ననిఁ జేయుటకు నేను శక్తుండనుగాను, కిష్కింధకుబోయి వాలి
తో యుద్ధముఁ జేయుము. నీకు సమానుం డతండొక్కఁడే కల"డని
పలికి పొమ్మనుటయు, మహోన్మత్తుండైన యా యసురుండును కిష్కింధకు
వచ్చి, పెల్లుగా నార్చి గర్జిల్లిన వాలి చనుదెంచి వాని తలంపు నెఱింగి,
మిక్కిలి కోపముచెంది తొడరి యన్నిశాటునితో పోరి నిజ బలసామ
ర్థ్యములు మెఱయగా వానిని వధించి, యాకళేబరమును కాలితో
నెగఁజిమ్మిన యది యీ ఋష్యమూకమునఁ దపముఁ జేయుచుండిన
మతంగముని ముంగటఁబడి యమ్మహాత్మునిపై శోణితము చిందినటయు
నలిగి యది వాలిచేసిన పనియగుట నెఱింగి, "మదాశ్రమమున నిట్లు
చేసిన వాలిని ఋష్యమూకము నెక్కినవాఁడు వాని శిరము వేయిప్రక్క
లగుఁగాక" యని శాపమొసంగె. అది కారణముగా వాలి యిప్పర్వత
మును జేర వెఱచుచుండును. ఈ వృత్తాంతము నెఱింగియున్న కతన నే

నిచ్చోటికివచ్చి యతనివలన బాధలొందక నిర్భయుండనై యున్నాఁడను" అని చెప్పి మఱియు నిట్లనియె,

"రాఘవేశ్వరా! దుందుభి కళేబరం బదిగో! యున్నది చూడుము. వాలికాలఁ జిమ్మినపుడు నుచ్చటబడి యది యట్లేయున్నది. దానిని నీవు కాలితో నెగర మీటిత్రోవేని వాలిని జంపగలవనుట నాబుదికి దృఢముగాఁదోఁచు"ననిన రామచంద్రుం డారాక్షస కళేబరమును తృణమునుంబోలె మూఁడు యోజనముల దవ్వున బడులాగున నెగరఁజిమ్మె. అంతటితో సుగ్రీవుండు సంతుష్టినొందక "రఘునాయకా! బుద్ధికిస్థైర్యము గలుగుటకై నేనడుగుదానికి కోపమును బొందకుము. ఈదుందుభి శరీరము మాంసశోణితముతో నుండగా వాలి చిమ్మెను. అపుడు కడు భారముగానుండెను. ఇపుడన్నదో శుష్కించినది తేలికయైనది. దీనినిఁ జిమ్ముట నామనమున కాశ్చర్యకరమై యుండ లేదు. ఇదిగో! శాలవృక్షములు, ఈయేడింటి నొక్కశరమున నొక్కసారియ ద్రెళ్ళవేయుము. అపుడు నిన్ను వాలికంటె యధికుఁడవని నమ్మె"దననుడు నవ్వుచు, రాఘవేశ్వరుం డతండు కోరిన చందమున నయ్యావనిజములం గూల్చె అదిగని సుగ్రీవుం డాశ్చర్యమునొంది "రామచంద్రా! ఇప్పుడు నాలోని సంశయమంతయుం దొలంగినది. ఆవాలిగాని మఱి లోకత్రియమున నెవ్వఁడుగాని నిను గెలువఁజాలడనుటఁ దెలిసికొంటిని. నీవు అద్వితీయ పరాక్రమ కలితుండవు. నిరుపమాన శక్తి యుక్తుఁడవు నీమహిమ వర్ణింప నలవిగానిది. భవత్కృపా విశేషమున వాలిచే గలుగుచున్న భయముతొలంగి, సౌఖ్యమును బొందగలనని నమ్ముచున్నాను, నాకు కష్టదినములుపోయి మంచికాలము వచ్చుటవలన జగన్నుతుండవైన నీ వరుదెంచుటయు నితోడ సఖ్యము గలుగుడయుం దటస్థించె" నని చెప్పెను.

అతని పలుకులకు కౌసల్యాపుత్రుండు సంతోషించి "వానరేశ్వరా! తడవుచేయక నీ యనుచరులంగూడి కిష్కింధకు ప్రయాణముఁ జేసి తానును పక్కన వానరులును నతని వెంటఁదగిలి కిష్కింధాపురమునొద్ద కరిగి నొక చోట దట్టముగా చెట్టుపెరిగి యున్నయట నిలిచి "రవినందనా! నురుగున నేనిచటనుండెద నీవు పోయి వాలిని సమరమునకుఁ బిలిచి, యతని నాదృష్టి పథమునకు వచ్చువట్లు చేయుదుము. అతలిని వధించి నీమనోరథ సిద్ధిగావించెదనని పలుకుటయు ముదంబంది సుగ్రీ

వుండు కిష్కింధా నగరద్వారము కడకుం బోయి, పెల్లుగా భయంకర లీలనార్చె.

—* వాలి సుగ్రీవుల ప్రథమ యుద్ధము.

ఆ ధ్వని సుగ్రీవుం డార్చుటచేఁ గలిగినదిగాఁ గుఱుతించి వాలి కపితుండై చనుదెంచి మహోగ్రమూర్తిగా మయిబెంచి యతనిం దాఁకెను. అప్పు డయ్యిరువురకును సంగరం బతిఘోరముగా బ్రవర్తిల్లుటయు, నొండొరులు జయకాంక్ష యతిశయింపగా నెదిరియెడ సవ్యాపసవ్యములం దిరుగుచు, పెనంగుచుండిరి. ఆ సమయమున వనాంతముననుండి పొంచి వారి సమరము చూచుచున్న రామచంద్రుం డయ్యిరువు రన్నదమ్ములు నొక్కరూపున నుంటచే వాలియనియు, సుగ్రీవుఁడనియు నేర్పడ నెఱుఁగఁజాలక శర ప్రయోగముఁ జేయుటకు శంకించుచుండఁగా యుద్ధలోలుండై బలాధిక్యంబుచే మించియున్న వాలిని జయింపఁజాలక సుగ్రీవుం డతనిచే మిక్కుటముగా దెబ్బలు దిని సత్వహీనుండై, పలువతెరము గాక మేనరక్త ధారలు గాఱుచుండఁగా పాఱిపోయి, ఋష్యమూక పర్వతము నెక్కెను.

అంతట లక్ష్మణ హనుమదాదులతోఁ గూడి రఘునాయకుండు సుగ్రీవునియొద్ద కరుగుటయు, కపివల్లభుం డమ్మహీపాల శేఖరునిఁ గాంచి, “ఓయి రామచంద్రా! వాలి బలమునకు వెఱచి యతని నెదిరింప లేక యిందు కాలము గడపుచున్న నన్ను పురికొల్పి యవ్వాలిని జంపునట్లు నమ్మఁబలికి యతనితోడ పోరాటమునకుఁ బంపినాఁడవు. అయ్యో! నేనును చావునుండి బ్రతికివచ్చినదియే యతిశయము, అన్యాయముగా నమ్మించి నను జంపింపఁ దలంచితివి. ఇది న్యాయమగునా? ఇట్టులు నసత్యముఁ బలుకదగునా?” యని ఖిన్నుండై పలికిన విని రఘువరుం డతనితో “వానరేశ్వరా! నాపై నలుకనొందకుము నేను మిన్నకుండిన కారణమును జెప్పెదవినుము. నీవును వాలియుఁ బోరుచుండగా శర ప్రయోగమునకు దొడరితిని గాని గొప్ప సంశయ మొకటి కలుగుటచే యట్టుల చేయుటకు సాహసింప జాలనైతి. ఏమనగా, నీవును నతండును, నించుకయు భేదము లేనివారలై యొక్కరూపుగా, యున్నందున, నిన్ను తెలిసికొని వాలిని జంపుటకు సాధ్యము గాకపోయినది. ఎట్లు చేయవచ్చును? నీవే యోజింపుము. ఒకవేళ పొరపాటుల నీవే వధింపబడినచో నేమి కావలయును? ఈప్రకారముఁ జేయుటకు బదులుగా కీడు చేసినవాఁడ నగుదునుగదా! అదియునుగాక మన యత్నమంతయును జెడిపోవకుండునా?

కాబట్టి వేఁరుపడి గుఱుతింపఁ జేయరాకయి యున్నది మానుకొంటిని. ఇప్పుడేదియు చింతింపఁబోవలదింక, నన్నుఁ గనుము" అని యామాటలఁబలికి లక్ష్మణుఁ జూచి "తమ్ముఁడా! నాగర సమయమున సుగ్రీవుని నేనెఱుంగుటకు చిహ్నముగా, నీవొక వనలతా పుష్పహారము దెచ్చి దానిని తెచ్చి వెట్టు" మని యాజ్ఞాపించెను. తక్షణంబ సౌమిత్రి యన్న చెప్పినట్లు గావించెను.

రామచంద్రుని పలుకులు సత్యములుగాఁ దోఁచినందున సుగ్రీవుండు తనమనంబునఁ బొడమిన ధైర్యమును మోమునఁ దెలిపి "దేవా! ఇంక కర్తవ్యంబెట్టిది? అనుచు నడిగెను. "వనచర వల్లభా! భయంబు నొందక నే జెప్పినట్లు పోరాటము గడతేర్పుము. ఈ ఘోరశత్రుని వధించెదను నామాట నమ్ముము" మనుచు సంతోషించి. మరల కిష్కింధకుఁ బ్రయాణం బయ్యె. అతని వెంట రామలక్ష్మణ హనుమత్ప్రముఖులుం బోయిరి. రాఘవేశ్వరుండు పూర్వమునందుఁ బలెనె వృక్షంబుల చాటున నిలిచి సుగ్రీవునకుఁ గొన్నిచెప్పెను, అతండును ధైర్యముతో కిష్కింధా నగరద్వారమున నిలిచి యార్చెను. ఇట్లు పెల్లుగా నార్చుచున్న యింద్ర

—* వాలి సుగ్రీవుల ద్వితీయ యుద్ధము. *—

నందనుండు రోషభీషణాకారుండై యధికోగ్రంబైన మూర్తితోడ నిజనికేతనంబు వెడలి కాలి మరలనని వచ్చుచున్న సమయంబున భార్యయగు తారయనునది యడ్డగించి పతితో నిట్లనియె.

"ప్రాణేశ్వరా! నాపలుకు లాదరించి, ఇపుడు రవినందనునితో పోరుటకుఁ బోవుటను మానుము. ఏమువలననగా, నీచే సర్వాంగంబున మోదులంబడి యలసి వెఱచి పాఱిపోయిన యతండిపుడు భయంబుదక్కి మరలివచ్చి నిన్ను మాఱొడ్డని పోరుటకెంచుటం దలంపగా నిన్ను జయింపఁగల మహాఘనుఁడెవఁడో యతనికి సహాయుండై వచ్చియుండుననిఁ దోఁచుచున్నది. కావున యిట్టి సమయంబున సుర్యానజసుతుని మీఁదికిఁబోవుట లగ్గుగాదు. అంగదునివలన నేను వినినదేమనగా, అయోధ్యాపతియగు దశరథుని నందనుండు కపిపుత్రునకు సహాయముఁజేయునట్లు వాగ్దానముఁ జేసివచ్చెనఁట, అట్టులనయ్యెనేని నీకు జయంబు గలుగనేరదు. ఆరాజసుతుండు జగదేక వీరుండు. నీవుగాని మఱియెవ్వరుగాని యతనిజయింపఁ జాలరు, ఇపు డూరకుండుటయే మేలు? అని చెప్పిన యాపలుకులు దలంచి వాలి యొక్కింత చింతించి భార్యతో "తరుణీమణీ! నీవు పలికిన హితంబునకు సంతసించితిని గాని, సుగ్రీవుని గర్వంబడంపక విడుచుట

మాత్రము నాకు సమ్మతముగాదు. సిగ్గులేకపోయి మఱియొకని సహాయమును వాఁడు కోరినట్లు నేను కోరెడివాఁడనుగాను. అదియును గాక రామునకు నేను చేసిన యపకృతి యుద్ధియుఁగలుగదు. ఇతఁడు నాకపకార మేలచేయును? నాతోఁబోరాడి యోడి పఱుగెత్తి పోయినవాఁడు మరలివచ్చి యుద్ధముఁజేయఁ బిలిచినపుడు పోవకుండుట వీరధర్మము కానేరదు. నేను వానివంటి పిఱికిపందనుగాను సుమీ! దీనికై నీవు చింతింపవలదు. వాని గర్వము నడంచినగాని నా మనంబునకుఁ దృప్తి గలుగఁబోదు. నీవు నీయంతఃపురంబున కరిగి నిబ్బరంబున నుండు''మని చెప్పి అతి కుపిత మానసుండై నగరంబు వెలువడి చనిచని రవిసుతుం డాకెను.

ఆ సమయంబున నయ్యన్నదమ్ములకు తొల్లి జరిగిన దాని కంటె నతి భయంకరముగా యుద్ధంబు ప్రవర్తిల్లె. ఉత్సాహంబును మత్సరంబును, రోషంబును, జయాభిలాషయు, నంతంతకు మీఱుచుండగా వాలి సుగ్రీవులు పోరదొడంగిరి. వారిసమర ప్రకారంబున కాశ్చర్యంబుఁ జెంది, మింట దేవతలును, భూమిపై వనచరులును నట్టిచూచుచునందె వనికి జయంబు సిద్ధించుటయు నిశ్చయింపలేక తమకుఁదోచినట్లు మాటలాడుకొనుచుండిరి. ఈప్రగారము కొంత తడవు పోరాడినంతట క్రమక్రమముగా సుగ్రీవుని బలంబు తఱుగఁజొచ్చెను. వాలి విజృంభించి యతనిఁగొట్టి బడలు వడంజేయుటయు, మిత్రాత్మజుండు సత్యంబుడింది డిల్లపోవుచుండుటయు రామచంద్రుండు గాంచి "ఓహో! కార్యము చెడునట్లున్నది. ఇంక తడవుఁజేసినచో వాలిచే రవిసుతుండు నిహతుం డగుట నిశ్చయ''మని యెంచి తటాలున వింటబాణంబుసంధించి వాలిపైఁ ప్రయోగించెను. ఆక్రూరాస్త్రంబు దాకుటకు మిత్రనందనుండు వేళ్ళు తెగి కూలిన వృక్షంబు చందంబున నేలపైఁ బడియెను. అతఁ డట్లుపడుటయు రఘుకులవల్లభుండు చనుదెంచి యతనిముందు నిలిచెను. అంతట వాలి రామచంద్రునిగని "ఓరామా! నేనుపరునితోఁ పోరుచుండగా, ఏమఱు

—* రాముని శరంబుచే వాలి నేల గూలుట. *—

పాటున నుండిన వాలిని నన్ను చాటుననుండి యక్రమంబనక కూలనేసితివి. అయినను సంగ్రామంబునఁ బడినవాఁడ నగుటచే నా మరణంబును గూర్చి నేను చింతింపను. గాని మిక్కిలి ప్రియకరుండైన నా ముద్దుపట్టియైన యంగదుని విడిచి పోవలసివచ్చెనే యని చింతిల్లుచున్నాను'' అని చెప్పి దుఃఖించుచుండ సుగ్రీవుండును నతని యెదురుగావచ్చెను. వారి

నిరువురం జూచినంతట మనంబున కోపంబు రెట్టింపగా రాముని "దశరథనందనా నేను నీకెట్టి యపకారమునుం జేయలేదు. అన్నదమ్ములమగు మేము మాలో కలహించి పోరుచుండగా, నడుమజొచ్చి ధర్మంబును పాలింపవలసిన నృపాలుండవు నీవిల నధర్మంబున కొడిగట్టి నన్ను కూలనేయుట, పాడియగునా? ఇట్టిది రాజధర్మమని యెవ్వరైన బలుకుదురా? ఈ పాపంబు నీకు కలుగకపోవునా?" యని పలికిన సీతాపతి యతనింగని "ఓయివాలీ! రాజులు దుష్ట శిక్షణమును శిష్ట రక్షణమును విధిగా జరిగించి తీరవలయును. ఆ ధర్మము ననుసరించియే నేను శిక్షించితి. ఇట్లనగా, తమ్ముని భార్యను పాప భీతిలేక గైకొనిన నీవు పాపాత్ముండవును, దుష్టుడవు కావున నిన్ను శిక్షించుట మాకుకర్తవ్యము. అయినను, నీవు నాచేదెబ్బ కారణంబున శాశ్వతంబైన పుణ్యలోక ప్రాప్తి నీకుం గలుగ గల"దని పలుకుటయు, వాలి తన యాగ్రహంబువిడిచి రామునితో "మహాత్మా! బాణవేదనకు సహింపలేక నిన్ను తూల నాడినాడను నా యపరాధములు క్షమింపు"మని ప్రార్థించి నమస్కరించి ప్రాణంబులువిడిచెను. వాలినిహతుండైన వార్తనెఱింగి యుల్లంబు తల్లడిల్లగా, యతని భార్యయైన తార మహాదుఃఖముతో రోదనంబొనరించుచు, యుద్ధభూమి కరుదెంచి యస్త్రంబుచే గూల దూళి దూసరితమును, రక్తసిక్తమునునగు దేహముతో బడియున్న తనపతింజూచి మొగంబున మోదుకొనుచు పైబడి విలపించుచు, నతని గుణవిశేషంబులును, పరాక్రమంబును వర్ణింపుచు, నేలంబొరలుచు "అయ్యో! ప్రాణేశ్వరా! ఇంక మాగతి యేమి కావలయును? నన్నును, నీముద్దుకుమారునివిడిచి పోయెనాడవుగదా? మేమెందుజొత్తుము? మమ్ము రక్షించువార లెవ్వరున్నారు? నిట్లగునని తలంచియే యుద్ధమునకు వచ్చునపుడు వలదని వారించితి. నాపలుకు లాదరింపక రోషావేశంబున వచ్చితివి. తమ్ముని భార్యను చేపట్టిన పాప మూరకంబోవునా? అదియే నిన్నింతకుం దెచ్చినది" యని యనేకవిధంబులం బలుకుచు దుఃఖించి రామచంద్రుని వంకం జని "ఓయి దశరథనందనా! అకారణముగా నా పతింజంపి ఇవ్వి

—* తార రామచంద్రునకు శాపంబొసంగుట. *—

ధమున నన్ను శోకసాగర మగ్ననగునట్లు చేసినాడవు. ఈ దుఃఖంబు నీ వనుభవింపక తప్పిపోవునా? నీవు సీతంగొని రావలయునని చెప్పియుండినచో నీ కపికులేశ్వరుండు నిమిషకాలంబున దెచ్చి నీకు సమర్పించి యుండును.

అటులగాక సుగ్రీవునకు సహాయుండవై నాప్రాణేశ్వరుని వధించితివి. ఇట్లు చేసిన కారణమున నీవు సీతను దోడ్కొని వచ్చినంతట యా లలనామణి పెద్దకాలంబు నీయొద్దనుండక నిన్ను శోకమునొందఁ బాల్పడఁజేసి భూమిలోఁ జొచ్చును గాక''యని శపించి వ్యసనము మించి విలపించుచుండెను. రామచంద్రుండపు సుగ్రీవునిఁగాంచి "కపివరా! ఇట్లు చింతామగ్నులైయున్న కావలసిన కార్యంబు లెట్లుజరుగును? వలయు వస్తువులం దెప్పించి వాలికి సంస్కార క్రియలు నిర్వర్తింపు''మని యాజ్ఞాపించెను. ఇట్లు రామచంద్రుండు నియోగించుటకు సుగ్రీవుండు హనుమత్సుషేణ తారాది వనచరులంబిలిచి "వస్త్రమాల్య ఘృత తైల్యాది సమస్త వస్తువులును దెండని పంచిన వారలేగి సకలవస్తువులును గొని వచ్చిరి. అంతట వాలిని వస్త్ర గంధమాల్య భూషణాలంకృతుం జేసి, శిబికయందిడి, యంగదసహితులై తారాది కాంతలు వెంట వచ్చుచుండగాఁ గొని చని గిరి పులిన ప్రదేశంబున సమర్పఁబడి చితిపైఁ బెట్టి యుక్త క్రమంబున దహించి బంధుమిత్రామాత్య భృత్యవర్గములతోడ బంపా సరోవరంబున కరిగి కృతస్నానులై తిలోదక విధానంబు లాచరించి, కృతకృత్యులై రామచంద్రుని పాలి కరుదెంచిరి.

రామచంద్రుండు వారి నూరార్చి, "పురంబున కేగి వాలికి దశాహతంత్రములును, బార లౌకికాది కృత్యంబులును నడుపు''మని చెప్పిన సుగ్రీవుండు రాఘవానుమతి నట్లచేసి, పూతస్నానుండై, యంగదుం దోడ్కొని, వానర యోధులంగూడి రాఘవేశ్వరుని యొద్దకువచ్చి దండ ప్రణామంబు లాచరించి నిలుచుటయు, నయ్యవసరంబున మహా బుద్ధిమంతుండైన హనుమంతుండు రామచంద్రునితోడ నిట్లనియె.

స్వామీ! ఈ సుగ్రీవుండు తన యన్నకు జరిగించవలసిన యుత్తర క్రియలు క్రమముగా జరిగించి పూత స్నానుండై యున్నవాఁడు ఇంక నింతడు తనవి తృప్తి తామహంబుగ నొప్పు రాజ్యంబును బాలించుట కర్హుండగుటచే పట్టాభిషిక్తుం జేయవలసి యున్నది. భవత్కృపావిశేషంబుననే యీతని కీపదవి లభించినది. కావున నీవే చెంతనుండి పట్టాభిషిక్తుంచేయుట ధర్మము. కిష్కింధా పురమునకువచ్చి యీకార్యంబును నెరవేర్పు''మని పలికి ప్రార్థించిన రఘుపుంగవుం డతనితో "ఆంజనేయా! నీవు చెప్పినది న్యాయమేయైనను, తండ్రిపంపున నరణ్యావాసముఁ జేయుటకై వచ్చినవాఁడ నగుటచే నీ కాల పరిమితి పూర్ణమగువరకును నేను పుర ప్రవేశముఁ జేయుటకు యుక్తముగాదు'' అని పలికి సుగ్రీవుం



వాలి సుగ్రీవుల స్నేహము యుద్ధము.

గని వానితో త్తమా! నీవుపోయి బంధుమిత్రామాత్యులు సహాయులుగా పట్టాభిషిక్తుండవై, యంగదుని యువరాజుం జేయుము. ఇప్పుడు వానకాలముగాన, ఈనాలుగుమాసములు గడచినంతట శత్రునిర్మూలమునకు మనము పోవుదము. అంతవఱకును సుఖంబున నుండుము. నేనును లక్ష్మణుండును, నంతటివఱకును నీగిరి గుహయందుండ గలవార మింక కిష్కింధకరిగి వర్షాకాలంబు చనినంతి నాయొద్దకు రమ్మని పొమ్మని చెప్పిన రామభద్రునకు దండ ప్రణామంబు లాచరించి సకల వానరులును గొలుచుచుండగా పట్టాభిషేకార్థముగా నానా విధాలంకారంబులను జేయంబడి మనోజ్ఞంబుగా నొప్పుచున్న కిష్కింధా నగరముం బ్రవేశించెను.

ఇరువదిమ్మిదవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

ప ది య వ ప్ర క ర ణ ము.

సుగ్రీవుండు పురంబున కరిగినంతట మంత్రులును నతని బంధుమిత్రులును, సకల సన్నాహంబులు నొనరించి యతని సింహాసనాసీనుండై యుండంజేసి జయజయధ్వనులెసంగ పుణ్యోదకంబుల దెప్పించి యభిషేకముం గావించి, యనంతరము మంగళస్నానంబుం జేయించి దివ్యవస్త్రమాల్యగంధాభరణంబుల నలంకృతులం జేసి, గురు పరిస్తరణంబు లొనరించి విధ్యుక్తముగా హోమాదిసత్కార్యంబులు నిర్వహించి పెద్దల యాశీర్వాదంబు లొసంగ, బుణ్యాహవాచనంబు చేసినంతి, గెలంకుల వారకాంతలాడుచుం బాడుచుండగా మంగళసంతోషంబున భద్రాసనంబుం నిడి జల్లుచున్న యవ్వానరో త్తమునకు పట్టంబుం గట్టిరి. అంత నా సుగ్రీవుండు సమ్మోదంబున వాలినందనుని నాలింగనంబు గావించి రఘుపుంగవుని యానతిప్రకారముగా నతనికి యువరాజ్యపట్టంబుంగట్టె. అప్పుడు పట్టణంలవాండ్రలును సుగ్రీవు నొతియు న్యాయశీలుండని ప్రశంసించిరి.

ఈప్రకారము రామచంద్రుని సహాయంబుచే కిష్కింధారాజ్యమునకు పట్టభద్రుండై యట్టి సుగ్రీవుండు మహాసంతోషమునొంది సకల

భోగంబులు ననుభవించుచు నిర్విచారుండై యుండగా, రామచంద్రుండు ప్రస్రవణశైల గుహాయందు లక్ష్మణ ద్వితీయుండై వసించుచు. సీతా వియోగ దుఃఖము నోర్వజాలక సంతాపమును బొందుచుండ సౌమిత్రి యుపచరించుచు. శాంతవాక్యములచే నోదార్చుచుండెను. అప్పుడు వర్షాకాలము ప్రారంభమై యాకాశంబతయు నీలమేఘము లావరించి యుఱుములును, మెఱుములును, చెలరేగుచుండగా, యంబకంబు చిల్లులు బడెనో యను భంగి కుంభద్రోణముగా వర్షింపసాగెను. ప్రపంచ మంతయును జలమయంబై కనుపట్టుచుండెను నదులు పూర్ణ ప్రవాహంబులై పాఱసాగెను. కొలంకులు మొదలగు జలాశయ ప్రదేశములు సలిల పూరితంబులై యొప్పుచుండెను. ఈక్రమంబున వర్షించి వానకాలంబు కడచుటకు సమయంబగుటయును. రాఘవేశ్వరుండు తమ్మునిఁబిలిచి "లక్ష్మణా! శరత్కాలంబు వచ్చుటయు సుగ్రీవుని నాయంబున వానర బలంబులం గూడిపోయి రావణునివధించి జనకజంగొని రావలయు, నంతవరకును నాప్రాణంబులు ధరించుట కష్టమైతోచుచున్నది. ఏమిచేయుదును? రాజ్యభోగంబులచే మత్తుండై యొకవేళ యినజుండు రాకుండెనేని మనమేమిజేయుదుము? ఏమియుం దోచకున్నది. ఏవిధంబును మనకు కార్యసిద్ధియగునో తెలియఁబలుకు"మని యడిగిన లక్ష్మణుం డన్నను చూచి" రాఘవేశ్వరా! సుగ్రీవుండు కృతఘ్నుండుగాడు వర్షాకాలంబు గడచుటయు పతండువచ్చి సీతాన్వేషణార్థంబుగా వనచరులం బంపఁ గలండు. పిమ్మట నెల్లకార్యంబులునుం జక్కనగును. చింతింపక ధైర్యంబు నవలంబించి శాంతచిత్తుండవై యుండు"మని యతని పరితాపం బుపశమింపఁ జేసెను. ఇట్లు రామలక్ష్మణులు యోచింపుచు పర్వతగుహాలోనుండగా నట కిష్కింధలో హనుమంతుండు కాంతా భోగాసక్తమించి నిర్విచారుండై యున్న రవిజుని సముచితంబుగాఁ గాంచగని యతనితో నిట్లనియె.

"భానునందనా! రామచంద్రుని కృపావిశేషంబున నీకు రాజ్యలాభము కలిగినది. నీకిన్నినో యమ్మహాత్ముండొనరించిన మేలును మఱవక యతనికి సహాయముఁ జేయవలసినవాఁడవై యుండుటయు భోగాసక్తుండవై యా విషయంబును దలంపక యున్నాఁడవు. ఇటులనుండుట న్యాయంబుగాదు, రాఘవేశ్వరుని దేవి యెందున్నదియో వెదకి కనుంగొనుటకు వానచరులఁ బుత్తెంచి యమ్మహీపతికిఁ బ్రియంబుఁ జేయుటకుఁ బ్రయత్నింపుము. నీవాజ్ఞాపించితివేని వానరు లెందఱో - నీ యాజ్ఞానువర్తులై

యుండువారుగలరు ఇంక నాలస్యముఁ జేయుట మంచిదిగా”దని చెప్పిన మారుతాత్మజుని హితోక్తుల కలరి సుగ్రీవుం డతనిఁ జూచి “వాయుసుతా! నీపలికిన భంగి నొనరించుట నాకు కర్తవ్యము తగిన సేవకుల బంచి నలుదిక్కులందును వనగిరి దుర్గ ప్రదేశంబులం గల వానరులను నిచ్చటికి వచ్చునట్లుగా మదీయ యాజ్ఞ నెఱింగించి తోడ్కొని రాఁబవుపుము. ఏడునాళ్ళకులోఁగ నాశాసనంబునకు బద్ధుఁడై యెవఁడిచ్చోటికి రాక యుండునో వానిని నిర్దయగా వధింతునని యెఱిగింపుము. ఆలస్యంబుఁ జేయవల”దని దిట్టముఁ జేసి హనుమంతునిఁ బనిచి యంతఃపురమునకుఁ బోయెను.

—*సుగ్రీవుండు తనయొద్దకు రాకుండుటకు రాముండు చింతించుట.*—

ఈవిధముగా సుగ్రీవుండు యత్నముఁ జేయుచున్న సమయంబున రామచంద్రుండు లక్ష్మణునిఁ బిలిచి, “తమ్ముఁడా? చూచితివా! భార్యను గోల్పోయి రాజ్యంబులోనుండి తరుమఁగొట్టఁబడి గిరి దుర్గంబుల వసించి యల్లాడుచుండి నన్ను శరణుఁజొచ్చి, నేను కరుణించి వాలిం దునిమి యొసంగిన రాజ్యబున కభిషిక్తుండై నా యొనర్చినయుపకృతిం దలంచి, తాను చెప్పిపోయిన చందంబున ప్రవర్తింపక సుగ్రీవుండు తారాది కాంతలతో భోగింపుచు, మనయొద్ద కరుదెంచుటను మాని హాయి మెయి నున్నవాఁడు. నేను సీతావియోగ దుఃఖముచే పరితపించుచున్నాను. నాకష్టం బతండు మనంబున నించుకయుం దలంపక నన్నే మఱచినట్లు తోఁచుచున్నది. అప్పుడు చెప్పిపోయిన పలుకులును అప్పటి వినయ విధేయతలను, ఏమయ్యెనో తెలియకున్నది. ఇటువంటి కృతఘ్నుం డెచ్చటనైనం గలిగియుండునా? ఆహా? వాని వర్తనముం దలంచిన నా మనంబున నాశ్చర్యంబు పొడముచున్నది, ఇటువంటి దురాత్ము నూరక విడువవచ్చునా? నేను నీకాజ్ఞాపించునది యేమనగా ఈవేళనీవు కిష్కింధ కరిగి యా దురాత్మునింగని నామాటలుగా, “ఓయి సుగ్రీవా! ఉపకారముఁ జేసినవాని మఱచి, చెప్పినట్లు ప్రవర్తింపక యలసభావంబుఁ గలవాఁడవై, తద్విచారమే లేక యిచ్ఛాభోగంబు లనుభవించుచు, సుఖంబున నున్నాఁడవు. ఈభోగంబు లిట్టి నీకు శాశ్వతముగా దక్కునని యెంచితివి కాఁబోలు. ఏశరంబుచే మహా బలవంతుఁడైన వాలి నేలఁగూలెనో యా బాణమున, మొక్కబోవక యున్నదిగా యెఱుంగుము. ఈక్షణంబు కర్తవ్యతానిశ్చయముఁ జేసి. తూతోఁడఁబలికిన చందముగా నిచ్చోటికివచ్చి తగిన యత్నమును జేయవేని నేని సాహోగ్రంబైన మదీయ

సాయకంబుచే నిన్నును, నీవారిని, నీరాజ్యంబును నిర్మూలము గావింతు నుగాని విడువను'' అని చెప్పితినని నిర్దాక్షిణ్యంబుగాఁ బలికి యతనివలన ప్రత్యుత్తరంబును గొనిరమ్ము శీఘ్రముగా బోయిరమ్మని చెప్పెను. రామానుజుండు అన్నకు నమస్కరించి ధనుర్బాణంబులు గైకొని కిష్కింధకుపోయి నగరద్వారంబున నిలిచిన యతని యప్పటి కోపోగ్ర రూపంబుఁగాంచి యచ్చోటనుండిన వానరులు భీతినొంది పరుగునఁ జని తారారుమాది కాంతా జనంబులంగూడి వినోదించుచున్న సుగ్రీవునకు సౌమిత్రి రాక నెఱిఁగించిన యతండు భయమొంది మంత్రులరావించి మంత్రాలోచనఁ గావించి, లక్ష్మణునిందోడ్తెచ్చుటకు బంగారు పల్లకిం దెచ్చిన, వానరు లరుగునంతలోన సుమిత్రాసుతుండు నరిగిముందటి కరుదెంచె. అంతట తరుచరనాథుఁడు తోఁబుట్టుతో మంత్రులు వెంటరా బిరబిరం జనుదెంచి సాష్టాంగ దండ ప్రణామంబు లొనరించి, లోపలికి దోడ్కొనిపోయి రత్నమయంబైన గద్దియఁబెట్టి ''దేవా! యాసీనుండవు గ''మ్మని ప్రార్థించిన సమ్మతించి యుపవిష్టుండుగాక రామానుజుండు కోపరూక్షుంబులై విలోకనంబు లెసంగగా సుగ్రీవునిఁజూచి యిట్లనియె.

—* లక్ష్మణుండు సుగ్రీవునితో పరుషోక్తులు బలుకుట. —*

''ఓయీ! నేను రామచంద్రునిచేఁ బంపబడిన యున్నహాత్ము భృత్యుఁడను. కార్యార్థినై వచ్చినవాఁడను, అరుదెంచిన పనినిగురించి మాటలాడుట విడిచి నీవుచేయు సత్కార్యములు బొంది యానందించుటకొఱకు రాలేదు. నీమరియాదలు నాకేమిటికి? నేనొల్లను. రాఘవేశ్వరుండు నీతోడ చెప్పవలసిన ట్లాజ్ఞాపించిన పలుకులను వినుము. ఏలనగా ''సుగ్రీవా! వాలిని సంహరించి నేను నీకు సహాయ మొనరించి యొసంగిన రాజ్యంబును గైకొని తదీయ భోగంబుల మత్తుండవై, మాతోడ చెప్పిపోయిన క్రమంబున జరిగింపక యలస భావంబున నున్నవాఁడవు. నీయుద్దేశంబు వేఱువిధముగా నుండునని తోఁచుచున్నది. మాతోడ నెటుల బలికి పోయినాఁడవో. ఆవిధమున నిప్పుడవచ్చి జరిగింపవైతివేని నీపురంబును నిన్నును నిర్మూలముఁ గావింపుదును. వాలినిగూల్చిన యమ్ము మొక్కపోవకున్నదని తలంపు'' మని తెలియబలుకుమని చెప్పెను. నీ ప్రత్యుత్తరమునకై వేచియున్న వాఁడని భీషణోక్తులతో బలుకుటయు సుగ్రీవుండు భయంబుమించి మేను వదరుచుండగా ''స్వామీ! రామచంద్రునకు విరోధముగా ప్రవర్తించుటకు నేను తలంచినవాఁడనుగాను. అతని యెడల నపరాధ మెద్దియుం జేయలేదు. విధేయుండనైన నాపై రఘు

నాయకుని కింతటి కోపమేల కలుగవలయును? నేను మిన్నకున్న వాఁడను గాను. నానా ముఖంబులంగల వానరులను రావించుటకుఁదగినయత్నము, జేసియున్నాను. రాఘవేశ్వరుని యాజ్ఞానుసారముగా సకల కృత్యములును జరిగించెద. నీవిపుడు నావలని సత్కారంబులు గైకొనుము. అంతట రఘువల్లభునిమొద్ద కరుగవచ్చునని వినయంబుతో వేడుకొనెను.

లక్ష్మణుం డతని వాక్యంబులువిని "ఓయీ! తొలుత రామచంద్రుని యానతిచొప్పున జరిగింపుము. పిమ్మట నేను నీచేయుసత్కారమును గైకొనియెదను. అంతవఱకు నొల్లంజుమీ!" యని యుగ్రుండై పలుకుచున్న వెఱచి తార చనుదెంచి సౌమిత్రికిమ్రొక్కి "దేవా! "దేవా! కోపము నడంపుము, రవినందనుండు కృతఘ్నుండును ననృతవాదియును గాఁడు, కృత ప్రయత్నుఁడైయున్న యితనిపై నలుక

—* తార లక్ష్మణునకు కోపోప శమనంబుఁ జేయుట. *—

నొందవలవ"దని యనేక విధంబుల వేడుకొనెను. మఱియు నామె "ఇతండు మీతోడఁబుట్టినవాఁడుగా దలంపవలయును. మీకు భృత్యుండును విధేయుండును నగునితనియందు దోషం బిసుమంతయుఁ గలుగదు. కోపమును మానుము. మహోపకృతి యొనర్చిన జానకీవల్లభుని యందెంతయు భక్తిగలిగి తదాజ్ఞ శిరమునఁదాల్చి సర్వ కార్యములును జేయుటకు సంసిద్ధుండై యున్నవాఁడు. తిరస్కార భావమున నున్నవాఁడని తలంపవలదు కరుణా దృష్టులంగని మన్నింప నర్హుండని పలికిన యామె పలుకులవలన సౌమిత్రి శాంతిఁబొంది సుగ్రీవునితో "కపివరేణ్యా! రాఘవేశ్వరుండు సీతావియోగ దుఃఖముచే తపించుచున్నాఁడు తద్వరితముగా జనక రాజసుత నరయుటకుఁ బ్రయత్నించుట యుక్తం"బనిన యతం డాంజనేయుంబిలిచి "శీఘ్రముగా వానర కోటులను రావించుటకు వెంటయు దశదిశలకును తగు వారలఁ బనుపు"మని చెప్పిన యుచిత సత్కారములచే లక్ష్మణుని పూజించి యతనిని పసిండి పల్లకియందు గూర్చుండఁజేసిన వానరముఖ్యుడు వెంట వచ్చుచుండగా కానుకలు గైకొని భేరీ కాహళధ్వనులు సెలంగుచుండగా ప్రయాణంబై తారాది కాంతల నంతఃపురమున కనిచి పురము వెలువడి లక్ష్మణుండున్న పల్లకినెత్తుకొని వానరులు ముందు నడువగా కొందరు ఛత్రచామరంబులుబట్టి కెలంకులనడువ రామచంద్రుం డున్న యెడకుఁ బోయెను. ఇవ్విధంబున లక్ష్మణ సుగ్రీవులుపోయి దూరమున

[illegible]కముఁ జేసి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ము లాచరించిన తమ్ముని [illegible] నిజపదమునఁ [illegible] [illegible] [illegible]. కూర్చుండ నియోగించి [illegible]మైన సుగ్రీవ[illegible] [illegible] [illegible]వేశమున నతనితో – [illegible]చంద్రుఁ డిట్లనియె.

“[illegible]! నీవు [illegible] [illegible] [illegible] [illegible] లనుమజచి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నేను [illegible] [illegible] నేమి [illegible] [illegible] [illegible] [illegible] ముచే నీ[illegible] [illegible] వచ్చితివి. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] నేను సఖ్యముఁ జేసినప్పుడు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దలంపక [illegible] [illegible] సీతాన్వేషణ [illegible] [illegible] [illegible] [illegible]” యనిన కృతాంజలియై సుగ్రీవుండు రఘువల్లభు[illegible] [illegible] [illegible] “రఘునందనా! నేను కృతఘ్నుండను గాను. [illegible]మును బలుకలేను. భవదీయ కార్యమునకంటె నాకు [illegible]జ్యసుఖము లెక్కలోనివి గావు. స్వామీ! నేను మఱచి యుండలేదు. సీతను వెదకుటకును లంకాపురమునకు యుద్ధమున కరుగుటకును వనచర బలముల రావించుటకు సౌమిత్రి వచ్చుటకు పూర్వమే ప్రయత్నించి నలు దిక్కులకును [illegible] [illegible]యున్నాను, దేవ గంధర్వాంశ సంభవులను కామరూపులను, బహువిధ సత్త్వ సముపేతులను నైన వానరవీరులు [illegible] దిక్కులనుండియుం [illegible] [illegible] బలములతో [illegible] [illegible] వేలు లక్ష ల [illegible] [illegible] [illegible] ఖర్వములు సముద్రములు [illegible] [illegible] ములు మొదలుగాఁగల సంఖ్యల [illegible] [illegible] [illegible] చూడఁ గనఁగలరు, రఘువరా! వారు [illegible] [illegible] లంక ముట్ట డించి నిశ్శంక నేఁడు [illegible] రావణుని సపుత్రమిత్ర బాంధవముగాఁ బరి మార్చి కల్యాణ గుణ సమేతయైన సీతం దెచ్చి [illegible] [illegible]”రని పలికిన సంతోషించి దాశరథి యతని [illegible] “వానరేశ్వరా! నీవు సత్యసంధుండవు, పుణ్యమానసుండవు, న్యాయశీలుండవు [illegible]. నాయందు దృఢమైన సఖ్యతయు భక్తియుం గలిగి వర్తించువాఁడవు బంధుఁడవు ప్రియుఁడవు నగుటచే నీవలన మదీయ కార్యము సఫ లంబగుట నిశ్చయము. ఇంక తడవుఁ జేయక తగిన వనచర వీరులను భూపుత్రిని వెదకి కనుఁగొని వచ్చుటకై పనుపు”మని చెప్పెను.

—* వానరబలంబులు సుగ్రీవుని జేరవచ్చుట. *—

ఇట్లు రామసుగ్రీవులు సంభాషించుచున్న సమయమున సుగ్రీవుని శాసనమున, నదనదీ, సముద్రతీర పర్వత వనాంతర వాసులైన వానరులు లెక్కింప శక్యముగాని మొత్తములుగా నాలతాల శిలాపాదపాయుధులును, నఖదంష్ట్రాయుధులును, సితాసితకనక కేసవర్ణులును, కామరూపులును కామ గమనులును, శిల ఘనమాత్ర శరీరాకారులును నైనవారలై గగనా నాకసమును నిండి రాఁ దొడంగిరి. అందుముఖ్య వీరులైన, శతబలియు, సుషేణుండును, కేసరియు, గవాక్షుండును ధూమ్రుండును పనసుండును, నలుండును, గజ, గవయ, గంధమాదన, వృషభ, శరభ, మైంద, ద్వివిధ, ఋమణ్వంత, శిల ప్రాంశులును, ఇంద్ర జానులంగద హనుమంత శతగుల్మ యుల్కా ముఖాదులు సుహోత్రాదులును తమబలములతోడ గర్జిల్లుచువచ్చి నలుగడలం గ్రమ్మి నిలిచిరి. అట్లుల చేరిన సైన్యములంగని సుగ్రీవుండు రామచంద్రునితో "దేవా! వనచర వీరులందఱు నరుదెంచిరి. ఇంక జానకిని వెదకుటకు సీఘ్రముగ తగిన వారిని నిర్ణయముజేసి పనుపు"మనిన రఘువరుండు "భానునందనా! నీవు వీరి శక్తిని బాగుగా యెఱింగి యున్నవాఁడ వగుటచే పనుపదగిన వారిని నిశ్చయించుట నీకేతగును. ఈపని నావలన గానేరదు. కావున నీ యిచ్ఛవచ్చిన నిర్ణయింపు"మని పలికెను,

—* సుగ్రీవుండు సీతను వెదకుటకై నలుదెసలకు వానరులబంపుట. *—

సుగ్రీవుండు సంతసించి మహాసమర్థుండైన వినతుండను వానిఁబిలిచి "పదివేల సంఖ్యగల వానర వీరులంగూడి నీవు తూర్పుదిక్కున కరిగి సీత యుండుచోటును వెదకి కనుఁగొని నెలదినములకు లోపల నిచ్చోటికిఁ జేరవలసినది. అట్లుల రాక తడసినచో ప్రాణదండనము విధింతు"నని చెప్పిన ప్రాగ్దిశకు నడుగవలసిన మార్గమును నందుండుగల విశేషములును నెఱింగించి యతని పిమ్మట హనుమ జ్జాంబవ దంగద మైంద ద్వివిధ సుహోత్ర తార గజ గవయ గంధమాదన ప్రముఖులం బిలిచి వారిని దక్షిణపుదిక్కునకు సీతను వెదకుటకుఁ బోవలసినదిగా నాజ్ఞాపించి వినతునితోడ చెప్పిన చందమున మార్గములును విశేషములును మరలివచ్చి చేరవలసిన గడువునుం దెలిపెను. ఆ సమయమున రామచంద్రుండు హనుమంతునిబిలిచి "అనిలనందనా! సీయందనేకవిధములైన శుభలక్షణములు గలిగియుండు, అదియునుగాక నాయందు మిక్కిలి భక్తియు నా పనులందెప్పుడు శ్రద్ధ గలిగి వర్తించుచుండుదువు. కా

వును నివలన మదీయాభిమతసిద్ధి యగునని తోఁచుచున్నది. కావున వాడు నానామాక్షరములు చెక్కియున్న మణిహారం బీయకుండెనా! కొనుము. దీని గొనిపొమ్ము పొడగన్నవేని యాకె కిమ్ము. ఇది గాంచి సంతసించి జనకసుత నిన్ను నమ్మును" అని చెప్పెను. వాడు నతనిం గొని వానరవీరులతోఁ గూడి ప్రయాణంబై పోయెను.

అంతట సుగ్రీవుండు సుషేణునకుఁ బశ్చిమదిక్కును శతబలినుత్తరమునకును దరుచర నివహంబులతోడఁ బంపించి మొదల బంపినవారితో చెప్పిన విధముగానే యన్నివిషయములును దెలిపెను, వారలును తదాజ్ఞ తలందాల్చి యాయా దిశలకు వానరసైన్యంబులతో వెడలిపోయిరి, తాను గావించిన యేర్పాటులను సుగ్రీవుండు రామచంద్రునకు నివేదించి "స్వామీ! మిథిలేశ తనయ యున్నచోటునరసి నను వెదకి కొనుటకై బల్లిదులైన వనచర వీరులు శీఘ్రముగా వచ్చి వృత్తాంతంబు నెఱింగించెద"రని చెప్పిన రఘువరుండు సంతోషించుచుండెను. ఈరీతిగా తరుచర నివహంబులంబుచ్చి రామలక్ష్మణు లెదురుచు వారల రాకకు నిరీక్షించుచుండిరి. అట్టియెడ పూర్వ పశ్చిమోత్తర దిశలయందు వెదకఁ బోయిన వినత సుషేణ శతబలులు గోలాంగుల బృందములతోడ జనుదెంచి రాజసుతులకును, సుగ్రీవునకును నమస్కరించి "మేము పోయి యెల్లెడలను వెదకి వారి జాని జాడలెచ్చట చూచియు గానను జానకి జాడగానబడ"దని విన్నవించిరి. దక్షిణపు దెసకు కరిగిన హనుమదాదులు మాత్ర మప్పటికి రారైరి. కావున వారలేమి వార్త దెచ్చెదరో తెలిసికొని కర్తవ్యంబు నిశ్చయింపవలయునని తలంపుగలవారై యందఱును వారిమార్గం బరయుచుండిరి.

—* హనుమదాదులు సీతను వెదకుట. *—

సుగ్రీవునివలనఁ బంపఁబడిన హనుమ జ్జాంబవ దంగద ప్రముఖులు యామ్యపార్శ్వమున కరిగి వింధ్యాద్రిం జేరి యందలి బిలములను పర్వత సర మహాటవీ ప్రదేశములను వెదకి యచట సీతం గానక, మఱియుం బోయిపోయి పూర్వము తపోధను నొక్కరుండు తనకుమారుండు గతించినందున సంవత్సరముల పర్యంతము వాడఁదగ్గనుమని శపించుటం గలాసుండగుటయును, సమ్మృగపక్షి సంగ్రహాది నిశింపఁ జేయమున పుష్ప ఫలపత్ర రహితంబని చయుచున్న, పర్వగహన గణవిస్తీర్ణంబగు నెల్ల ప్రదేశముల నరసి శుష్కవనముం గొక్కటిం బొడగని యందెవ్వరుఁ గానక, దానిం గడచి మఱియొక యున్నత శైలముం జూచి, యచ్చటి బిలముం జొచ్చిరి, వారి వా

[illegible] మహా [illegible] యింపక [illegible] సరకు చేయక వాని [illegible] చని సీతాదేవి [illegible] టయు [illegible] వెలువడివచ్చి బహు ప్రదేశములు [illegible] కను [illegible] టయు, [illegible] లమున [illegible] తెలియమిక చింతించుచుండు సమయమున సంజనిస్తు [illegible] జూచి "వాలి ందనా! ఎల్లచో [illegible] లను సీతను వెదకితిమి. ఆమె యున్నచో [illegible] తెలియదయ్యె. సుగ్రీవుడు మనకు [illegible] మును ముగియుటకు [illegible] మాసమున్నది. ఈ యల్ప కాలములోపల జానకినందనను [illegible] సన్నాహము చేయుచున్నది. [illegible] మోయ్యాది [illegible] గనుగొ [illegible] వార్తను రామలక్ష్మణులకును, రవిసుతునకునుజెప్పు [illegible] భాగ్యము మనకు కలుగబోవునది లేదు. ఇంత కష్టములు [illegible] యత్నములపై [illegible] నిలుపుటకంటె, ఇచ్చటనే ప్రాణములు [illegible] మే [illegible] పలికెను. విని యంగదుని [illegible] "[illegible]! [illegible] రాశులముగా [illegible]. [illegible] వెదకి [illegible] బడుచున్నచో, యప్పటికి [illegible] నిబాంతము. ఇంతలో వేరపడి, [illegible] పందలమై [illegible] [illegible] లాడుట యవివేకముగాని వేరు గాదు. [illegible] ము వ్యర్థముగా గడుపక వెదకుదము పద. "[illegible] చెప్పినట్లు చేసి [illegible] వారి [illegible] వారిలందరును [illegible] యదియ కర్తవ్యంబనిరి. [illegible] బయలుదేరి [illegible] యటునటు జూచుచు, బహు [illegible] బరిగి [illegible] [illegible] [illegible] యందరును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జూచి [illegible] [illegible] మొదలగు [illegible] [illegible] నులలో [illegible] [illegible] [illegible] కలకల [illegible] [illegible] గనుపట్టుదు. [illegible] "వానరులారా! [illegible] నుండి [illegible] పోవుచున్నవి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ముగా నుండవలయునని తోఁచుచున్నది. మన వానరసేనా [illegible] బాహముఁ దీర్చుకొనివచ్చి పిమ్మట యోజింపుడి'' యనియెను.

—* హనుమదాదులు సన్యాసిని స్వయంప్రభను గాంచుట. *—

హనుమంతుం డిట్లు చెప్పఁగా నెల్ల వానరవీరులు నయ్యన యా వనచర సింహులెల్లరును సమ్మతించి లేచి యా మహాబిలమునకేఁగి చెట్లచే మూసికొనియున్న బిలద్వారమును మెల్లఁగా గనుఁగొని లోపలఁ బ్రవేశించిరి. అవ్వలనొచ్చి గాఢాంధకారముగా నుండుటచే యచట మార్గము తెలియక యొండొరుల చేతులఁ బట్టుకొని మెల్లమెల్లగా యోజనదూరము మిక్కిలి కష్టముతో నడచినంతట క్రమముగా చీకటులడఁగి, దేదీప్యమానముగా వెలుఁగుచు దట్టమైయున్న మహదాశ్చర్యముఁ జెంది యచ్చోట కుసుమ ఫల పత్రముల భరితములైన వృక్షంబులును, సువర్ణ వర్ణంబుల నొప్పుచు కలకలంబు లొనరు పక్షులును, స్వచ్ఛజలంబులు గలిగి కలువలును తామరలును వికసించియుండఁగా కన్నుల పండువు గావించుచున్న కొలఁకులును, రమణీయ భర్మరత్నఖచిత వివిధ చిత్ర శిల్పనైపుణ్యాభిరామంబులై విలసిల్లుచున్న ధామంబులును, సకల వస్తు నిచయ సంపూర్ణ గేహంబులును మొదలుగాఁగల విశేషంబులచే నొప్పుచు, నేదియుఁ గొఱంత లేక సమృద్ధిగాఁ దోఁచుచుండుటయు నయ్యతిశయంబునకు విస్మయించి వర్ణింపుచు, నటుకుఁబోయి, యందొక్కచోట నిరుపమానంబైన తేజంబుచే దిశలు వెలిఁగించుచు, కృష్ణాజినంబుపై సమాధినిష్ఠతోఁ గూర్చుండియున్న పావన స్వరూపిణియైన తపస్విని గాంచి, కపులందఱు నామెకు నమస్కరించి నిలిచిరి.

అప్పు డాంజనేయుండు కరములుమోడ్చి "ఓతల్లీ! నీ వెవ్వతెవు? ఈ యంధకార గుహాంతరంబున నిట్టికాంతులు గలుగుటకును, ఈ దివ్య భవనాదులు గలుగుటకును నిమిత్తంబెయ్యది? అద్భుతంబుగాఁ దోఁచుచున్నది. నీవు సామాన్యస్త్రీవి గావనుట యిచ్చోటఁగల విశేషంబులనుబట్టియు, నీ వటుగడ నున్నవై తపంబుఁ జేయుచు నిందుండుటఁబట్టియు నిశ్చయింపవలసియున్నది. కరుణించి భవద్వృత్తాంతము చెప్పుము" అని ప్రార్థించిన నామె కన్నులు విప్పిచూచి యతని పలుకులు విని "ఓయి వానరోత్తమా! నేను మేరుసావర్ణి కుమార్తెను నా నామము స్వయంప్రభ, హేమయను నెడి యచ్చరబోటి మయుని వలచి [illegible] వచ్చి యీ బిలంబున దివ్య మందిరాదులు నిర్మించుకొని [illegible] రత్నములతో [illegible] ననుభవించుచుండెను. [illegible]

గివచ్చి దేవేంద్రుండు మయుని వధించె. నేను హేమకు ప్రియసఖిని, తాపున మయుండు మృతినొందిన తరువాత హేమ [illegible] నన్నిచ్చో ట నిలిపి తాను దేవలోకంబునకుం బోయె. అప్పటినుండియు నేనిచ్చో టనుండి దాననై తపోనిష్ఠంబూని నివసించుచున్నదాన. వానరులారా! మీ రిచ్చోటికి కేలవచ్చితిరో యెఱింగింపుఁ"డని తన వృత్తాంతంబు జెప్పి వారి యుదంతము నడిగెను. వాయుపుత్రుండును తాము వచ్చిన కార్యంబంతయు విన్నవించి "జననీ! పరమ సద్గుణశీలవైన నిన్ను మేము నేఁడు భాగ్యవశంబునఁ జూడఁగల్గితిమి. ధన్యుల మైతి"మని పలికెను. అంతట నామె వారలకందఱకును, మధుర ఫలములను, ద్రాక్షాది రసములను యథేష్టముగా నొసంగి యాదరించెను.

ఆకలిదప్పులచే మిక్కిలి బడలియున్న వానరులు స్వయంప్రభవలన నాతిథ్యముఁబొంది తృప్తులగుటయు నామె మఱలను వారి రాకకు గమన కారణమును వివరముగాఁ జెప్పుమనుటయు హనుమంతుఁడు సర్వమును వివరించి "అమ్మా! గడువు ప్రకారము మేము సుగ్రీవుని యొద్దకు పోవలసియున్నది. తడవు చేసిన యెడల సుగ్రీవుఁడు మమ్ము శిక్షించును శీఘ్రముగ జరుగవలసియున్నది. మేమీ గుహ ప్రవేశించు తరుణమునఁ బడిన పాటు లిట్టివని పలుకుటకు శక్యము గాదు. ఇప్పుడిచ్చో టనుండి బిలము వెలువడుటకు నాకు సాధ్యమగునని తోఁచకున్నది. కృపామతివై మమ్ము గుహ వెడలింపు"మని వేడిన స్వయంప్రభ యతనితో "వానరోత్తములారా! ఎవ్వరుగాని, బిలము [illegible] ప్రాణము లతో వెలువడి పోవఁజాలరు. ఇట్లు మయుండు నియమము [illegible]. అయినను మదీయ తపః ప్రభావముచే మిమ్ము నేను వెడలింతు. మీరందఱు కన్నులు క్షణకాలము మూసియుండుఁ [illegible]"డని చెప్పిన వారందఱు కన్నులుమూసిరి.

క్షణకాలము గడచునంతట కన్నులు [illegible] బిలప్రవేశమున నుండుట వానరులు కనుఁగొని [illegible] మును [illegible] యటనుండి కొంతదూరము [illegible] వనము [illegible]

[illegible]

—* అంగదాదుల [illegible] *—

[illegible]

[illegible]

మనము నిద్రించుచుండ గనుగొనక పోయినయెడల, కోపించి మనల నశింప జేయుట నిశ్చయము. కాబట్టి మన ప్రాణములు రక్షించుకొనుటకు నేనొక యుపాయము జెప్పెద నట్లు చేయుదము, ఏమనగా, ఇపుడు మనము నివసించుచున్న పర్వతగుహ బహు భద్రమైనది. దేవతలకు సైతము ప్రవేశింపనలవికానంత దుస్సాధ్యము. ఇందఱమును మరలిపోయి యందు మున్నవారి ప్రవేశించి యచ్చట ఫలాదుల నాహరించుచు స్వస్థచిత్తులమై కాలము గడుపుదము. ఇట్లు చేసితిమేని, రామలక్ష్మణులుగాని సుగ్రీవుడుగాని బలము దెచ్చి మనల గనుగొనజాలరు. ఇది యుత్తమ పక్షముగా నాకు దోచుచున్నది. పోవుదము. లేచిర''ని చెప్పుటయు, సకలవానరులు సమ్మతించి యుద్ధము బలుకుటకు శక్తిచాలకున్న వన్న, హనుమంతుడు తనకు సమ్మతము గాకుండుటయు హనుమంతుడు జాంబవంతుడు "ఓ రాజా! వాలినందనా! నీకు దుర్బుద్ధి పుట్టినట్లు తోచుచున్నది. ఈ వానరులు గూర్చుకొని బలము దెచ్చియుండి ప్రబలుండైన సుగ్రీవునితో పోరాట మాడుట నిప్పుడు దలంచినట్లున్నది. ఇది నీవంటివానికి యోగ్యమైన పని కానేరదు. ప్రజలు బలవంతుని జేపట్టుదురుగాని దుర్బలుని పొందరు. నేనును, నీలుడును, తారుడును, నీతండ్రియైన వాలి యునున్నప్పుడు సుగ్రీవుని మనము వారమై యుండుదుము. ఇపుడు సుగ్రీవుని విడిచి యుండజాలినాము? అది యసంభవముగాదు. మేము మువ్వురమునుగాక తక్కిన యే వానరుడును నీమాటలకు సమ్మతించి తమ తమ భార్యాపుత్రుల విడనాడి నీయాజ్ఞకు లోబడి గుహాంతరమున నీతోడ నుండుటకు దలంతురా? ఒకడును నొల్లడు. ఇట్లు మేము దమ్మును విడిచిపోవుట నొకట్టడవు నీవు బలమున నెట్లుండగలవు? ఒక వేళ నీవొంటివాడవై యుండినను, నిన్ను వెదకి నీయున్నచోటు నెఱింగి లక్ష్మణుడు ఈ పర్వతమును చూర్ణముజేసి నిన్ను వధించునుగాని విడువడు. అతడు దివ్యాస్త్రవేదిసుమా నా మాటలువిని దుర్విచారము వీడి మమ్ము ముందట నిడుకొని సుగ్రీవునియొద్ద కరుగుము. అతడు మిక్కిలి యోగ్యుడును, సత్యసంధుడును, ధర్మయుక్తుండును, నీతల్లి కనుగ ప్రియమును సమకూర్చి నిన్ను మన్నింగలండని చెప్పిన, యంగదుండు హనుమంతుని నాదరింపక, "మహనుమంతా! శ్రీరామచంద్రుడు సుగ్రీవునకు సన్నుతగాను, నీసీతని యువరాజ పట్టముగట్టుమని యాజ్ఞాపించినందున వేఱులేక చూపదని నాకొసంగనేకాని మనస్ఫూర్తిగా జేసినవాడుకాడు. అదియునుగాక నాతండ్రి గుహజొచ్చి శత్రునితో పోరు

చుండగా, బిలము వాత శిలవైచి వానరరాజ్యము గైకొనెను. అగ్రజుని భార్యయగుక నాతల్లిని చేపట్టె. తన కుపకారము జేసిన రామచంద్రుని బొడగనఁబోవక యతని తమ్ముఁడు వచ్చినంతట నెఱిఁగి చనుదెంచె, అతఁడు చేసిన పనులెన్నియో గలవు. సుగ్రీవుఁడు కృతఘ్నుండును. పాపచిత్తుండును గావున నా తండ్రితోఁగల విరోధమును మనమున నుంచుకొని నన్ను చంపించుననుటకు సందేహము లేదు. ఎట్లును నన్నతఁడు వధించుట నిశ్చయము కావున బ్రతుకుచుండెడి యతని కష్టాల సీతను వెదకలేదనుటయె నెపముగాఁగలదు. కాబట్టి నేనతనియొద్దకు పోఁజాలను. ఇచ్చోటనే ప్రాణములు విడిచెదను, మీరందఱు నాయందనురాగముగ సుఖముగ నా తల్లియైన తారకును జెప్పుఁడు. ఇదియె నాయొక్క నిశ్చయము” అని దీర్ఘముగాఁబలికి చింతాకుల మానసుఁడై దర్భలుపఱచుకొని ప్రాయోపవిష్టుఁడయ్యె. ఇవ్విధమున నంగదుండు చేయుటయు, నతనివిడిచి పోఁజాలక కపులందఱును, దుఃఖాక్రాంతులై తామును ప్రాణములు విడువ నిశ్చయించి యతని చెంతనే దక్షిణాగ్రములుగా దర్భలు పఱచుకొని వరుసగా ప్రాయోపవేశముఁ జేసిరి.

—* ప్రాయోపవిష్టులైన వానరులయొద్దకు సంపాతి వచ్చుట. *—

ఆ సమయమున వింధ్యవాసియు, జటాయువున కన్నయు నగు సంపాతియను పక్షిరాజు వారలం గాంచి సంతోషించి “ఆహా! కర్మఫలములు దైవాధీనములు తలఁపని తలఁపుగా నాకు నేఁడు సంపూర్ణముగా నాహారము లభించినది. ఈ వానరులనెల్ల భక్షించి యనేక దినము సంతుష్టినొందుదు” నని తనకు తాన బిగ్గఱగా బలుకుచు వచ్చుచున్న యతని మాటలు విని బాగుగని యంగదుండు తక్కిన కపులతో తమ కచ్చోట నట్టి భయంకర మహారూపముగల పక్షిచేత ప్రాణములు విడువ వలసివచ్చె విధించిన విధాత చెయిదికిని తమ దుర్దశను వగచుచు రామచంద్రుండు సీతాలక్ష్మణులతోడ వనవాసమునకు వచ్చుటయు జానకి దేవిని రావణుండు గొనిపోవుటయు అపుడు వాని కడ్డపడి జటాయువుపోరి మడియుటయు నాదిగా తామచ్చోటికివచ్చి ప్రాయోపవేశముఁ జేసిన యంతవఱకును జరిగిన వృత్తాంతంబంతయు, వరుసగా జెప్పి దైవము మాకిట్టి యాపద గలిగించెగదా! యని పలుకుచు దుఃఖించిన యతని పలుకుల వినుచుఁ జేరవచ్చిన సంపాతి జటాయువు మరణవార్తను వినగా మహాదుఃఖమును బొంది “వనచరులా! మీరు జటాయువు మృతినొందుటం జెప్పగా విన్నంతట యధికమైన దుఃఖము కలుగుచున్న

ని. యతండు నా సోదరుండు. నేను పక్షవిహీనుండనై యున్నాండను అంబలంగాక యుండినయెడల మదీయానుజుం జంపిన ఖలుండైన యా రావణుని గర్వంబడంచి వాని ప్రాణములు గొనక యుండంజాలను. ఇప్పుడే యుండుగాను, కపులారా! నాతమ్ముని వృత్తాంతమును వివరముగాం దెలియంజెప్పుం"డని యడిగిన యంగదుండు సర్వమును వివరించి రామచంద్రుం డురుపంచి జటాయువునకుతన తండ్రికింబోలె నగ్నిసంస్కారము జేసి నట్లుం జెప్పన యధికమైన శోకముంజెంది మీరు నన్ను సముద్రము కొద్దకుం గొని చనుండని వేడిన వనచరులట్లు గావించిరి. సంపాతి సముద్రజలముల స్నానమొనర్చి యనుజున కుదకదానము సేసి కపులయొద్దకువచ్చెను. అంతట నంగదుండు పక్షీంద్రునిజూచి "సీతా వృత్తాంతము నెఱింగియుండిన చెప్పుమని యడిగిన సంపాతివారలతో నిట్లనియె.

—* సంపాతి వానరులతో సీతా వృత్తాంతంబు చెప్పుట. *—

మర్కటోత్తములారా! రావణుండు సీతం గొనిపోవుచుండగా నేనుచూచితిని, ఆదేవి రామచంద్రుని నామమును స్మరింపుచు రోదనముం జేయుచుండె. వాండు నేను గిరి శిఖరముపై నుండగా నాదాపునకువచ్చి మార్గంబడిగి, మహా వేగముతో బోయెను. సముద్రమధ్యమున లంకాపురంబనెడి మహా నగరము. గలదు. అదియ వాని నివాసస్థానము జానకింగొని వాండు లంకాపురమునకే పోయెను. మీరు ఇచ్చోటనుండి మహేంద్రగిరియొద్ద కరిగి యటనుండి సముద్రము లంఘించి లంకకుం బోయి జానకియున్నచోటుం గనుంగొనవలయు"నని పోవలసిన విధానం బంతయుం జెప్పి యాపక్షివల్లభుండు వారల వీడ్కొని నిజ నివాసమునకుం బోయెను. పిమ్మట నంగదుండు తక్కిన వానరులంజూచి "మనమింక సంపాతి చెప్పిన మార్గమున సముద్రమునుదాంటి లంక కరుగుదము రం"డని ప్రయాణముం జేసి దక్షిణ సముద్రతీరమున నుండెడి యగ్గిరిం జేరి దాని నెక్కి. కొంత తడవు కూర్చుండి యోచించుచుండిరి. అపుడు భయంకర తరంగ కల్లోలంబై ఘోషిల్లుచున్న సాగరమునుజూచి దాని లంఘించు టెట్లుకోయనుచు భీతావహ చిత్తులై వెలవెలం బోవుచున్న వనచరుల వీక్షించి యంగదుండు వారి భయము నెఱింగి "రేపు వార్ధిలంఘనోద్యోగమునకుం బ్రయత్నింపుదము. ఈరాత్రి కీపర్వతముపై యుండి కడపుం"డని బుజ్జగించి నాంటిరాత్రి యచ్చటనుండి మఱునటి యుదయకాలమున నందఱును నిదురమేల్కొని నంతట పర్వత తటమున కపివీర పరివేష్టితుండై కూర్చుండి యంగదు డిట్లనియె.

–* అంగదాదులు కడలిదాటుటకు తమ కొలందు లెక్కించుట. *–

"తరుచర వీరులారా! భయభ్రాంతులమై మన మిట్లూరకుండుట ప్రయోజనముగాదు. ఎట్లయినం గష్టములు సహించి యీ యంబుధిని లంఘించి సీతా వృత్తాంతమును గనుగొనవలయును ప్రాణత్యాగముం జేయుటకు నిశ్చయించి ప్రాయోపవిష్టులమైన మనము సంపాతి వాక్యములు విన్నంతట మరల నుత్సాహముం గలవారమై నద్ధి దాటవలయునని తలంచుట పాడిగాదు. నాపలుకులు విని మీలో నెవ్వరు సముద్రము నెంతదూరము దాటగలుగుదురో, మీ మీ సత్వము లెట్టివో వచింపు" డని న, యతని పలుకులు విని వారిలో గజుండు పదియోజనములును, గవాక్షుం డిరువది యోజనములును, శరభుండు ముప్పది యోజనములును, ఋషభుండు నలువది యోజనములును, గంధమాదనుం డేబది యోజనములును, మైదుం డఱువది యోజనములును, ద్వివిదుండు డెబ్బది యోజనములును, తారుం డెనుబది యోజనములును, దాటంగలమని చెప్పిరి. అంత వృద్ధుండైన జాంబవంతుం డంగదుంజూచి "నేను వృద్ధుండనగుటచే శిథిల విక్రముండనై యున్నాను పూర్వమునుంబోలె సత్వముచాలదు. అయినను తొంబది యోజనముల దూరమును దృఢముగా దాటుదును. అటుమీద సందేహం"బని చెప్పిన, నలుండు తానును దొంబది యోజనములు లంఘింతునని పలికెను. అంతట నంగదుండు తన బలిమి నెంచి "నేను నూఱుయోజనములు దాటగలనుగాని, మగిడి రాగలనో లేనో యనెడి సందేహము గలుగుచున్నది" యని శంకింపుచుం జెప్పిన విని జాంబవంతుండు వాలి సుతునితో "అంగదా! నీవు మాతోడ యుండుము. నీవువృక్షము వంటివాడవు నీకు మేము శాఖా పుష్పముల వంటివారము. నీవు వారిధి లంఘించిపోయి మగిడి రాలేకపోయినచో మాగతి యేమి కావలయును? ఇందఱమును నిన్ను కర్తగా నమ్మి యనుసరించి వర్తింప వలసిన వారమైయుండగా, యెట్లు నీవు లేనపుడు నిర్వహింపగలము? నిన్ను సముద్రముదాటుటకు నియోగింప నొల్ల"మని దృఢముగాం జెప్పిన తారా నందనుండు జాంబవంతునింజూచి "భల్లూకకుల వల్లభా! ఎట్లును జానకి వృత్తాంతము నెఱింగి రామచంద్రుని యొద్దకు పోవలయును గదా! ఎట్లు? నన్ను పోవలదంటివి. ఇంక సముద్రమును దాటి సీతను చూడగని వచ్చువారెవరు? దీనికిం దగిన యుపాయంబుం జెప్పి నామనంబునకు సంతుష్టిం గలిగింపుమా"! యని యడిగెను.

—* జాంబవంతుఁడు హనుమంతునిఁ గొనియాడుట. *—

జాంబవంతుఁ డప్పుడు వాలిపుత్రునితో "కపివీరాగ్రేసరా తెలిసి యుండియు నీవీపనిం జేయఁగలవని నిశ్చయింపఁ జాలకున్నాఁడ వేమి? అంబుధి నవలీల దాఁటుటకును, జనకనందనం జూచి వృత్తాంతముం దెలిసికొనివచ్చుటకును. సామర్థ్యముగల మహాబలశాలి వీఁడె హనుమంతుఁ డున్నాఁడు చూడుము. మన మాటలువినుచు నేదియుంబలుకక యింత దూరక చూచుచుండుట వింతగా నున్నది. ఈవాయుపుత్రుండు దక్క మఱియొకం డీకార్యంబును జేయఁజాలఁడు. ఎంతకైనను నితండే చాలినవాఁడు. మన మీతనిఁ బ్రార్థించుట కర్తవ్యం"బని పలికి యాంజనేయునిఁగని "మారుతీ! నీవిటుల మిన్నకుండఁ దగునా? నీవే యీకార్యంబునకుఁ బూనకున్నచో యింకఁ గాఁగల విధం బెయ్యది? మాలో నీ

—* జాంబవంతుఁడు హనుమంతుని బుజ్జగించుట. *—

పనినిఁ జేయనేర్చిన సమర్థుం డెవ్వఁడున్నాఁడు? శతయోజన విస్తీర్ణంబగు నీ యర్ణవమును లంఘించుటకు మాకు శక్యమగునా? నీవు నిరుపమాన బల పరాక్రమ శౌర్య ధైర్య సాహస సత్వసము పేతుండవు. తలంచిన నెంతటి మహత్కార్యంబునైనను నవలీల నొనర్పఁగల సమర్థుండవు నీకు సాటియెవ్వరును లేరు. ఈసముద్రము నొక్కసారి మాత్రమే కాదు, వరుసగా వేయిమారులు లంఘింపఁ దలంచినను నీకు లెక్కకాదు. గరుడునివంటి జవంబు నీకుగలదు. అంజనీసుతా! ఈపనికి నీవు కడంగకున్నచో మహోపద్రవంబు వాటిల్లును. రామలక్ష్మణులును, సుగ్రీవుండును మేమును, ప్రాణంబులు గోల్పోవుట తటస్థించును. కావున యట్టులజరుగకుండునట్లు చేయుము. రామహితంబుగా నీవికార్యంబు నొనర్పుము. అబ్ధిదాఁటి లంకాపురంబుఁ జొచ్చి, మిథిలేశనందనం బొడఁగని క్షేమ వృత్తాంతంబు నెఱింగివచ్చి మమ్ము సంతోషచిత్తులం జేసి రామలక్ష్మణ సుగ్రీవులగుమెద్దరు దోడ్కొనిపొమ్ము జగత్ప్రాణాత్మజా! మా ప్రాణములను దాశరథుల ప్రాణములును, కపివల్లభుని ప్రాణములును రక్షింపు"మని బహు ప్రకారంబుగ స్తోత్రముఁ గావించి - ప్రార్థించెను. తక్కుగల యంగద ప్రముఖ శాఖా చరులును. నతని వినుతించి కార్యంబునకుఁ గడంగ గోరిరి.

ఈప్రకారము మర్కటులందఱును వేఁటయు స్తోత్రప్రియుఁడగు హనుమంతుఁడు వారి పలుకుల కెంతయు నలరి, యుత్సాహంగి బలోత్సాహంబు లంతంత కతిశయింప నిట్లనియె. "కపివరులారా! మీరు - వెఱవ

—* హనుమంతుఁడు తన శక్తిని వానరులతో చెప్పుట. *—

వలదు. ఈకార్యము నాకు పెద్దదికాదు తలంచితినేని, సముద్రములు పంకమయంబగునట్లు కలంచుటకును, భూమిని బ్రద్దలు గావించుటకును నాకసంబును ద్రింగుటకును శైలంబులు పెకలించి యెగురమీటుటకును కాలమృత్యువును దునుముటకును శేషునిఁ బట్టుకొని నులుముటకును, సప్తద్వీపములను దాటుటకును నేజాలుదును ఈసముద్రంబును దాటుట యెంతపాత్రము? నిలువక నేయిసారులు లంఘింపుమనినను లంఘింపగలను. నూఱుయోజనములని చెప్పెద రిది యేమి యధికము? నేను పదివేల యోజనములైనను ననాయాసముగ దాటుదును. ఈ యల్పకార్యంబునకై మీరు చింతింపవలదు. మీరాజ్ఞాపించితిరేని సీతా రావణులతో నాలంకాపట్టణమునే పెల్లగించి తెచ్చి మీ చెచ్చటఁబెట్టుమనిన నచ్చోట నిడెదను" అని తనశక్తి సామర్థ్యంబులం జెప్పగ యతని పలుకులు వినిని, యంగద, జాంబవంత ప్రముఖులు సంతోషమున నుప్పొంగి మఱియు నయ్యంజనీసుతునిం గొనియాడి మహేంద్రగిరి శిఖరంబుపై కరిగి సముద్ర లంఘనోద్యోగంబునకుం గడంగి, మహోత్సాహంబు గలవారలై యట నతులిత ఫల పుష్పభరిత క్షితి జాతంబు లారోపించి రసవత్ఫలంబులురాల్చి భక్షించియు, సింహ శరభ శార్దూల ప్రముఖ మృగంబులు వెఱచి నలుగెలంకులను బాఱగా నార్చుచు వానిని వెన్నంటితఱిమియు, విహంగంబు లరచుచు మింటికెగర జోపియు, నుత్తుంగ శిఖరంబుల నెక్కి క్రిందికి లంఘించియు, మధుమక్షికంబులం దోలి తేనియలు గ్రోలియు నిట్లు పలుతెఱంగుల గొంత తడవు వేడుకతో విహరించుచుండిరి.

పదియవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

పదునొకండవ ప్రకరణము.

అంగద జాంబవంతాదులు మహేంద్రపర్వతంబుపై విహరింపుచు హనుమంతునిఁ బరివేష్టించియుండి యనంతరము వాయునందనునిగని బు

క్షుపకుండు "మారుతీ! ఇంక సముద్రలంఘన కార్యంబున కుద్యోగింపు" మనిన నతండు మహోత్సాహంబుఁ గలవాఁడై వానరులంగని "మీరింక విచారింపఁబనిలేదు. శ్రీరామచంద్రునిఁదలఁచి యమ్మహాత్ముని కృపా విశేషమున నేనీయంబుధిని దాఁటెద లంకఁ గరిగి సీతను వెదకి నెవ్వరేనియు నన్నెదిరించిరేని యారాక్షసుల పీచంబడంచెద. భూసుత యచ్చోట లేదేని, యమరావతియుం బాతాళంబునుం జొచ్చి వెతకెదను. అందుల వెదకియు నామె కనంబడదయ్యెనేని రావణునిఁబట్టి కట్టియో. లేక లంకనే పెల్లగించి తెచ్చియో రఘుకులేశ్వరుని ముందుబెట్టెదను" అని చెప్పి వడిసగా నందఱం గౌగలించి ప్రయాణోన్ముఖుండై నిలిచి రాఘవేశ్వరుని ధ్యానించి, రుద్రేంద్ర యమానిలాగ్ని చంద్రార్క మరుద్గణంబులకు మ్రొక్కి. కరంబులు ముందుకుజాచి పదంబులూఁకించి దిగ్గన మింటికెగిరెను. అతనిపాదఘట్టనచే మహేంద్రగిరి సగమువాలు భూమిలోనికిఁ గ్రుంగెను. ఊరువుల యురువడిచేఁ గలిగిన గాలివలన వృక్షంబులు వ్రేళ్ళతో పెల్లగిలి యతనివెంట చాల దవ్వువరకును మింటికెగిపోయి క్రిందఁగూలెను ఇట్లు వియత్పథంబున హనుమంతుండు లంకాభిముఖుండై వాయువేగంబునఁ బోవుచుండు సమయంబున సముద్రుండుచూచి తనలోదాఁగి సుర

—* హనుమంతునకు మైనాకం బెదురగుట. *—

క్షితుండై యున్న మైనాకుండను శైల శ్రేష్ఠునిఁబిలిచి "నగోత్తమా! రామ కార్యార్థంబుగా వాయునందనుండు వ్యోమపథంబున లంకకుం బోవుచున్నాఁడు అతనికి మార్గాయాసము గలుగకుండునట్లు చేయవలసినది మనకు కర్తవ్యము. కావున నీవు మీఁదికిలేచి కొంత తడవతనకు నిలుచుట కనుకూలముగా నుండుము. శీఘ్రముగా లెమ్ము లె"మ్మని తొందరపెట్టెను. అంతట సువర్ణ శిఖరములతోడను వివిధఫల భరిత వృక్షంబులతోడను, మైనాకుండు జలధినుండి లేచి వాయుపుత్రుండేగుచున్న దారికడ్డముగా మహోన్నతుండై నిలిచెను. అవ్విధమున మార్గ నిరోధముగా నిలచిన మహాగిరి సత్తమునిఁ జూడగని యాంజనేయుఁడు తనలో "వీఁడొక ఘోర రాక్షసుండుగా నున్నాఁడు. నాకు నిరోధంబు గలిగించుటకై యిటుల శైలాకారంబుదాల్చి యడ్డము నిలిచియున్నాఁడు. మదీయ వక్షంబుచే దాకి వీని పోతరం బడంచెదంగాక" యని చింతించి యధికమైన యురువడి తోడ పరతెంచి తన ఱొమ్మునందాకిన, యశని ఘాతంబునునుంబోలినయ య్యనిలజుని యురంబు తాకుడుచే పర్వతం బట్టిట్టయి కళవళి నునుఁగునకై

సమాళోచించుకొని యత్తల్లి మైనాకుండు మనుష్యరూపంబుదాల్చి శిఖరంబున నిలిచి హనుమంతునకు వినువల్లు వెరెలుంగులు నిట్లనియె. ఓ వానరోత్తమా! వాయునందనా! నేను నీకు శత్రుడనుగాను మైనాకుండనెడి పేరు గల శైలంబ. ఇనవంశజాతుండైన సగరుని కుమారులచే త్రవ్వఁబడిన దగుటచే సముద్రమునకు సాగరమను నామము గలిగినది. ఆ వంశమున బుట్టిన రామచంద్రుని కార్యమునకై నీవు పోవుచుంటట గని సముద్రుఁడు పూర్వ సంబంధమును దలంచి "నీకు శ్రమవాయ నొక్కింత విశ్రమించుటకై సహాయార్థము నిలువు"మని చెప్పగా నీకెదుట నిలిచినాడను. అదియునుగాక నీకు నేను సహాయము సేయవలసిన కారణంబుగలదు, అవిధం బెట్టులనగా, మున్ను పర్వతములు ఱెక్కలుగలవై యుండి యప్పుడప్పుడు మింటికెగసి, భూమిపై వ్రాలుచుండెను. అందువలన పట్టణములును, పల్లెలును, జనకోట్లును మిక్కుటముగా నాశమగుచున్నదని యింద్రుండు కోపించి వజ్రాయుధముతో వాని పక్షంబులు ఖండించుచున్న నేను భయంబుజెంది నీతండ్రియైన వాయుదేవుని ప్రార్థించిన యతండు తన బలముచే నన్ను గొనివచ్చి యిచట సముద్రమునవైచెను. సముద్రుండు నాకాశ్రయ మొసంగె, అదిమొదలిగ్గానే నిచ్చోట నేయున్నవాడను. కపివీరాగ్రేసరా! అటులనాకు మహోపకారంబు జేసిన వాయుదేవునకు నీవు కుమారుండవగుటచే కృతజ్ఞతాబుద్ధిగలవాడనై నీకు ప్రత్యుపకార మివ్విధమునఁ జేయదలంచితి. కావున నా స్వరూపమైన యీకొండపై గొంత తడవు విశ్రమించి మధురఫలంబు లారగించి నేదఁదేఱి పిమ్మట నీయిష్టంబు చొప్పున నరుగు"మని చెప్పి ప్రార్థించెను.

ఇట్లు మైనాకుండు చెప్పుటయు పవనసుతుండు సంతసించి "గిరిశ్రేష్ఠా! నీసద్గుణ సంపద కెంతయుమెచ్చితి, ప్రియంబున విశ్రాంతిగొనుమంగి నన్ను నాదరింపఁ దలంచిన నీపరోపకార తత్వమెంతయు శ్లాఘ్యము. ఐనను నేనిపుడు నిమిషకాలమైన దడవుచేయుటకు వలనుగాదు. చాల దూరము పోవలసియున్నది ప్రొద్దుచాలదు. ఇదియునుగాక యిశతయోజన విస్తీర్ణంబైన సాగరమును దాఁటుటలో నాకిసుమంతయును శ్రమ గలుగఁబోదు. ఎచ్చోటను నిలువక పోవుదునని శపథముజేసి పోవుచున్నాను. కావున నిలువజాలను. దీనికై నీవు కనియవలదు, నీయాదర వాక్యంబులవలననే నీవు చేయదలంచిన సత్కారము నాకు చెందినది. ఇంతగా ప్రార్థించుచున్నావుగాని, నీకు తృప్తిగలుగుటకై స్పృశించుచున్నాను. ఇంతమాత్రము చాలును" అని చెప్పి చేతితో నా పర్వతశిఖ

గాలును తాకి మహావేగంబున బోవసాగెను. అప్పుడు హనుమంతుని సాహసంబునుజూచి దేవత లాశ్చర్యంబునొందిరి. "ఆహా! యీ వానరుని సాహసం బేమనవచ్చును? నిర్లక్ష్యముగా భయంకరమైన సముద్రమును దాటి యవలితీరమునకు బోవుచున్నాడు. ఇతఁ డసహాయుఁడు. బలయుతైన రక్కసులు పెక్కండ్రు గలరు. ఇతం డెన్నఁడో యెఱుఁగఁడు. వారిని జయించి యితం డెట్లు సీతను గనుంగొని రాఁగలఁడో యనెడి సందేహము పుట్టుచున్నది. మనమీతని ప్రభావము పరీక్షింపవలయు" నని యాలోచించి సురసయను పేరుగల నాగమాతం బిలిచి "సురసా! నీవు భయంకరాకృతి దాల్చిపోయి హనుమంతుని కడ్డమై గమన విరోధంబును గలిగింపుము. నిన్ను జయించి యితం డెవ్విధంబున బోవునో చూచెద" మని ప్రేరేపించిరి. దేవతల యిష్టానుసారిణియై సురస మహాదుగ్రరాక్షసి రూపమునుధరించి. వేగముగా బోవుచున్న హనుమంతుని కడ్డంబుగానిలిచి పెల్లుగానార్చి యట్టహాసంబుచేసి యిట్లనియె.

—* ఆంజనేయుఁడు సురసాసింహికల జయించుట. *—

"ఓరి కెడుగు వానరుఁడా! ఎక్కడికి బోయెదవు? నిలువుము, నాదృష్టికి గోచరించి వంతట తప్పించుకొనుటకు హరిహరాదులకు సయితము శక్యముగాదు. ఇంక నాయాహారమగుము. వేగముగా బోయెదనని నాచేతికి తప్పించుకొనవచ్చుననియు నిన్ను విడుతుననియుం దలంచితివా? గుహాసదృశంబైన మదీయ వదనద్వారంబున బ్రవేశింపక తప్పదు. రమ్ము!" అని పలికి భయంకరముగా నోరుదెఱచి మ్రింగవచ్చెను. ఆవికృతాకారంబుజూచి యాటంకించిన గమన విఘ్నంబున కాంజనేయుండు మనంబున జింతించి యా రాక్షసింజూచి "నేను రామకార్యార్థముగా లంకాపురంబున కేగుచున్నాను. త్వరితముగా మరలి నీయొద్దకు వచ్చెద అపుడు నన్ను నీ కాహారముగా గొనుము. తొందఱపనికై పోయెడివాని విఘ్నముజేయక విడువుము. నామాట నమ్ము" మని చెప్పెను. అతని వాక్యంబులకు సమ్మతింపక యారక్కసి మిక్కిలి యాగ్రహముంగలదై "ఓరి మర్కటా! నీమాటలునమ్మి విడుతునని తలంచినాఁడవా? ఆ యాశను విడువుము. రామకార్యమునకుఁ బోవుచుండినను మఱి దేనికొఱకుఁ బోవుచున్నను నిన్ను మ్రింగక నేను విడుచుదానఁగానుసుమీ!" యని కడు విశాలంబును, దీర్ఘదంష్ట్రాయుక్తంబునునగు వక్త్రంబువిచ్చి మఱియుం జేరవచ్చిన దాని యుగంబునుగాంచి హనుమంతుఁడు చలింపక తనలో "వచ్చిననేమి? దీనికి నేను చిక్కెడివాడనా? దీనిశక్తి యెట్టిదియోచూచెద

దనుఁగాక" యని బిగ్గరంబునఁ బిలిచి దానికి మ్రింగుటకు సాధ్యముగాకుండు భంగిని యానోటికంటె పెద్దదిగా నుండునట్లు తన దేహమును బెంచెను. రాక్షసియు నోరును మఱియు విశాలముజేసెను. అంతకంటె నెక్కుడుగా హనుమంతుండు బెరిగెను. ఇట్లు క్రమముగా రాక్షసియు వాయుపుత్రుండును, వర్తిశరీరములఁ బెంచఁదొడంగిరి. నూఱుయోజనముల వెడల్పుగా యది తన నోరుఁ దెఱచినంతట మారుతి తత్కాలమున తన రూపము నుపసంహరించి యంగుష్ఠమాత్రుండై కుక్షిం జొచ్చి వెలువడి ముందు నిలచి, ఓరాక్షసీ! నీవు కోరినట్లుగా నీయుదరంబుఁ బ్రవేశించి వచ్చినాఁడను. నీ యాకలిదీరినట్లు భావింపుము. నేను నాపనికి శీఘ్రముగాఁ బోయెద"నని పలికెను. అతనిశక్తికి సురస యాశ్చర్యముఁ బొంది నిజరూపంబుఁ దాల్చి "వనచరోత్తమా! నేను రాక్షసినిగాను, సురసయనెడి పేరుగలదానిను నాగమాతను, నీ వోయెడిచోట మహాబలశాలులైన రాక్షసులుండుటచే, నీవువారిని జయింపఁగలవో, నీసామర్థ్యం బెట్టిదియో యెఱుంగవలయుననెడి తాత్పర్యముఁ గలవారలై వేలుపులు నన్నుఁబిలిచి నీకు గమన నిరోధంబుగలిగించి బలంబు నెఱుఁగుటకు? బంపిన యిట్టి రాక్షసిరూపంబుఁ దాల్చివచ్చి యడ్డగించితి, నీవు మహాసత్వసంపన్నుండవు. నిన్ను జయించుట కెవరికిని సాధ్యముకాదు. నీకు మేలుకలుగును సుఖమునఁ బోయిరమ్మని చెప్పితన లోకంబున కరిగెను.

తర్వాత మరుత్సుతుండు త్వరిత గమనంబు జనుచుండ పదియోజనముల లావును, ముప్పదియామడల నిడువునుఁ గలిగినదియు ఛాయాగ్రాహిణియునైన సింహికయనెడి రక్కసి నీటిపై దాఁగిపరుండియుండి మింటనరుగుచున్న హనుమంతుని దేహచ్ఛాయనుబట్టి కదలిపోనివ్వక నిలువరించి తత్కాలమున మీఁదికెగసి విశాలంబైన నోరుం దెరచి మ్రింగెను. హనుమంతుడంత దాని పొట్టంజీల్చి రక్తసిక్తదేహుండై వెలువడి, యదిమడియుటయు, రయంబున నంబుధిని తరించి యావలిగట్టుననుండు సువేలాచలంబుఁ జేరి దానిపై నిలిచె. ఇట్లు నూఱుయోజనంబుల వెడల్పుగల యుదధిని దాఁటి మహాశక్తి సంపన్నుండైన యాకపివరుండా కొండపై కొంత తడవు విశ్రమించియుండెను.

—* హనుమంతుడు లంక ప్రవేశించుట. *—

అంతట లేచినిలిచి తనకెదుటఁ దోచుచున్న మహోన్నత మణిచయ స్థగితసువర్ణమయ రమణీయ గోపుర ప్రాకార, సౌధహర్మ్యాభిరామంబును, సుందరతర వననిచయావృతంబును. పరవీ దుర్గమ పరిఖా

కలితంబును, నిరుపమాన శౌర్య బలోపేత రాక్షసవీర సమృద్ధంబును నై సకల వైభవ పరిపూర్ణంబై మహాసంపత్కరంబై కన్నులపండువ సేయు నదియగు లంకాపట్టణంబును గనుల విలోకించి తదీయ శోభావిశేషంబున కెంతయు నాశ్చర్యంబుఁ జెంది సూర్యాస్తమాన కాలపర్యంతం బవ్వేటన గడపి సాయంసమయంబున నప్పురంబునందలి యుత్తరద్వారంబుఁ జేరి తనమనంబున దానిని వర్ణింపుచు "ఆహా! శత్రుజన ప్రవేశంబునకు సాధ్యంబుగానిదియు నభేద్యంబును నైన యీపురము సురాసుర చతురోపాయ ప్రయోగ దుస్సాధ్యంబైనది ఇచ్చోట లోక భయంకరుండైన రావణుండు మొదలుగాఁగల రక్కసుల కనుమొఱంగి నేను నగరంబుఁ జొచ్చి సీతను గనుంగొనుట యెట్లో తోచకున్నది. అయినను నేలాగున నేనియు వచ్చిన కార్యమునకు బ్రయత్నింపవలయును గదా! ధైర్యమే సహాయము, ఇచ్చోటనుండి యూరక యోజించుటచే లాభము లేదు. ఏవంకఁ జూచినను నిముకవైచిన రాలనట్లు రాక్షసులు నిండియున్నారు. వీరు నన్నుఁ గనిరేని యడుగైనఁ గొరనీక నిరోధింపఁగలరు. గాలికి సయితము మీ పురంబులో బ్రవేశించుట కష్టము కాబట్టి యిట్టి రూపముతోఁ జొచ్చుటకు వలనుగాదు. ఈరాక్షసులను మోసగించియే ప్రవేశించవలయును. శ్రీరామచంద్రుండు పరమ ధర్మస్వరూపుఁడు, ఆమహాత్ముని కార్యంబునకై వచ్చినవాఁడనైన నాకు నేసంకటంబైనను నేల కలుగును? అన్నియు ననుకూలముగానే జరుగును, నావంటివాఁడ నీ ముక్కిడి రక్కసుంజూచి భయమొందుట కర్జంబుగాదు. ఇప్పటిరూపము నుపసంహరించి సూక్ష్మాకృతిం దాల్చి జొచ్చెద"నని యిట్లు తలపోసి యణుమాత్రదేహుండై తత్పురగోపుర ప్రాసాదాధిరోహణంబుఁ గావించి జాజ్వల్యమానశోభావిరాజితంబును, నానావిధాలంకారయుక్తంబును, బహుతర రమణీయంబును నైన రావణుని నగరుఁ జూచి యచ్చెరువునొంది కొంత తడవు దాని సొబగును వర్ణించుచుండి పిమ్మట తత్సౌధంబు డిగ్గి సీతాదర్శనోత్సుకుఁడై లోపలికిఁ బోవుచున్న సమయమున నల్పశరీరుండై పోవుచున్న యతనిం జూచి, యాద్వారమునఁ గావలిగా యున్న లంకిణియనెడి రక్కసి మహాదాగ్రహముచే కనుబొమలు ముడివడగా పెల్లుగా నార్చి యడ్డగించి "బళీ! ఓరీ మర్కటాధముఁడా ఇచ్చోట కావలియున్న నన్ను గికురించి పురముఁ జొచ్చి పోవుచున్నాఁడ

—* హనుమంతుఁడు లంకయను నిశాటిని నిగ్రహించుట. *—

వెక్కడకు? నీవెవ్వండవు? ఈ పురమున కేమి పని గలిగివచ్చినవాఁడవు?

త్రైలోక భయంకరుండైన రావణునకే లెడి యీ పట్టణములో మమ్మెఱుంగనీక ప్రవేశించుటకు శక్యమా! సత్యముఁ జెప్పితివేని విడిచెద లేదా? నిన్నుఁ బట్టి వధింతును గాని విడువను. అని దారుణమైన మాటలుబలికెను. దానిపలుకులకు సందియమునొందక హనుమంతుండు ఎదురుగానిలిచి నిర్ధైర్యముతో ట్లనియె.

"ఓనిశాటీ! ఈ పురద్వారమందు నీవేమి చేయుచున్న దానవు? నన్ను నిరోధించుటకు కారణ మెయ్యది? నీ వెవ్వతెవు? పేరేమి? చెప్పుము!" అని ప్రశ్నించె, అతనిని-గాంచి కోపారుణీత లోచనయై యది "ఓరి వానరాధమా! లంకయనెడి పేరుఁగలదానను. నేనీద్వారమునఁ గావలియుండి పురముఁ రక్షించుచుందుదును. నాకుఁ దెలియక నాగిహరాదులయినను, ఈపురముఁ బ్రవేశింపజాలరు. నీవు ఎంతటివాఁడవు? ఎచ్చట నుండి వచ్చినాఁడవో, పోవుట యెచ్చోటికో, యెఱింగింపు" మని గద్దించి యడిగెను, ఇట్టుల నారక్కసి యడుగుటయు వానరసత్తముండు

—* హనుమంతుఁడు లంకయను రక్కసిని వర్జించుట. *—

"ఓసి నిశాటీ! నేనెవ్వఁడనైన నేమిగాని, ఈపురమునం గల హర్మ్య ప్రాసాదములును, విశేషములునుం జూడఁదలంచి వచ్చినాఁడను. కావున నిరోధింపక తొలఁగు"మని ప్రత్యుత్తరం బొసంగిన, మహాదాగ్రహము నొంది, లంక పండ్లుగొఱుకుచు, వాయుపుత్రునిఁ బోనీక యడ్డగించి ధూర్చి పిడికిట యతని వక్షమును బొడిచెను, అపు డాంజనేయుం డుగ్రాకారుండై వజ్ర సన్నిభంబైన ముష్టిచేఁ బొడుచుటయు నది సొమ్మసిలి బల మణగి క్రిందబడి "వానరోత్తమా! కరుణించి చంపక విడువుము. అద్వితీయ పరాక్రమవంతుఁడ వగుటఁ దెలిసికొంటిని. మున్ను పరమేష్టి నాతో "ఓలంకా! లోకముల నిన్ను నిర్జించుట కెవ్వరికిని సాధ్యముగాదుగాని ఎన్నఁడు వానరుండు వచ్చి యెదిరించునో, యతనివలన నెపుడు నీవు జయింపబడుదువో యది మొదలుగా లంకాపురమునకు చేటుకాలము ప్రారంభము కాఁగల"దని చెప్పెను ఇపుడు నీవు నన్ను జయించినాడవు, ఇంక నీపురమునకు మహోపద్రవములు వాటిల్లుట నిశ్చయముఁ మర్కట వీరాగ్రేసరా? నీయిష్టానుసారముగాపోయి చూచిరమ్ము" అని చెప్పి యూరకుండెను. ఆంజనేయుండు దానిని జయించి నగరముఁజొచ్చి రాజవీధులును, మణిమంటపములును, మహోన్నత భర్మ్య హర్మ్యములును సౌధగోపుర పంక్తులును, చావళ్ళును దీర్ఘికలును, గృహారామంబులును గజాశ్వ గోశాలలును, ఆయుధశాలలును, కాంచన రథములును, నగ

ఃశిత వీరరాక్షసుల భటస్తోమములును, జటిలకేశ యజనాంబర, స్వాధ్యాయనిరతులైన రాక్షసులును నేకకర్ణులును, నేకనేత్రులను, దీర్ఘదంష్ట్రులును, దీర్ఘనాసికలు గలవారలును, భకపాదులును. ఘూక శ్వానతురంగ హస్తి మార్జాలముఖులును, భయంకరనేత్రిలును, ఏక, త్రినేత్రులును ఖరకర్ణ, గజకర్ణ, గోకర్ణులును మొదలుగాగల వికృతరూపులైన రాక్షసస్త్రీ పురుషులంగాంచుచు, కుబ్జ వామన, మహాస్థూల మహాదీర్ఘ కాయుల విలోకించుచు, తత్కాలమున చంద్రోదయంబగుటయు వెన్నెల వెలుగు సహాయముగా నెల్లచోటులం దిరిగి సీతను నానాముఖముల వెదకి స్త్రీల యంతఃపురములును, నధికారుల మందిరములును కుంభకర్ణ విభీషణ, మహోదర, మహాపార్శ్వ, ప్రహస్త, విద్యుజ్జిహ్వ, విద్యుత్కర్ణ, విద్యున్మాలి, జంబుమాలి, సుమాలి, శుక, సారణ, వజ్రదంష్ట్రి, వజ్రగ్రీవ, వజ్రకాయ, కట, వికట, ఘన, ప్రఘన, హస్తిముఖ, నాగజిహ్వ, కరాళ, వహ్నికేతు, రశ్మికేతు, సూర్యశత్రు, సంపాతి, విరూపాక్ష, ధూ

—* హనుమంతుఁడు లంకయందు సీతను వెదకుట. *—

మ్రాక్ష, భీమాక్ష, మకరాక్ష, శోణితాక్ష, మత్తోన్మత్త, కుంభ, నికుంభ కంస, నాకంపన, దేవాంతక, నరాంతక, కాత్రికాయ, మహాకాయ, మహోదర మేఘనాదాగ్నివర్ణ ప్రముఖులైన యాతుధాన శ్రేష్ఠుల గృహములు కలయ వెదకి రావణుని సౌధమును, ప్రవేశించి యందు బజనశాల పదార్థములునుం బూర్ణము గావింపఁబడిన పాత్రిములుగనియు మురజ మర్దళ వీణాది సాధనములం గరములంబూని యలసట పెంపున నల్లే శయనించి నిదురించుచున్న యువతులంగాంచియు నందలి యలంకార రమణీయకతయు వైభవమును విలోకించియు నచ్చెరువొంది మెచ్చుచు నలుగెలంకులఁదిరిగి రావణుని శయనగృహంబుఁ బ్రవేశించి హంసతూలికా తల్పముపై మండోదరియనెడి పేరుఁగలదగు భార్యతోఁగూడి శయనించి నిద్రించుచున్న యతనిని వీక్షించి యా యిందువదన సీతగా దలంచి వగచి మరల యోజింప పరమ సాధ్వీరత్నంబైన జనక రాజనందన గామిని యెఱింగి యా మెయందు ద్రోహము గలిగినఁకుల తానుభావించుటకును తన యవివేకంబునకును మిక్కిలి చింతించి యచ్చోటువిడిచి మఱియుంగల సకల ప్రదేశములును వెదకి యెందును సీత జాడగానక యున్నతంబైన యొక గోపురంబుపైఁజేరి కూర్చుండి పరితాపనొంది తానువచ్చుటయు భూమిజ కానరాకుండుటయు తన యత్నంబు వ్యర్థం


బగుటయుండలంచి చింతాక్రాంతుండై "అయ్యో! నేను ధరాసుతంగని క్షేమవార్తం జెప్పుదమననెడి యాసతో రామలక్ష్మణ సుగ్రీవులునారాకకై నిరీక్షించుచుందురు. నేనరిగిన వారికేమి చెప్పుదును. నావలనకార్యం బనుకూలము కాఁగలదని యెదురుచూచుచున్న యంగదాదుల కేమి చెప్పుదును? ఛీ! జానకిదేవిం గనుంగొనక పోవఁజెల్లునా? పోవకున్న కర్తవ్యమెయ్యది? ఇచ్చటనే దేహంబు విడిచెద" నని వ్యసన మంతంతకు మించి యోజించి తుదకు తానంతవఱకును చూడకున్న యశోకవనం బునుజూచి పిమ్మట కర్తవ్యమును నిశ్చయించువాఁడై యచ్చోటనుండి యశోకవనంబున కరిగెను.

—* హనుమంతుఁడు సీతాదేవిం జూచుట. —*

ఇట్లుపోయి వనంబుల నలుగడలనువెదకి యొకచోట విశాల శాఖా వ్యాప్తమును నిబిడ పత్రయుతంబును నత్యున్నతంబునునైన యొక యశోక వృక్షంబు మూలమున పెక్కండ్రు భయంకరా కారులగు రాక్షసస్త్రీలచే పరివేష్టితయై చెక్కిట చేయిఁజేర్చి జలములు బాసిన కమలములవలెను త్రెంచివైచిన పూదీగవలెను మేఘాచ్ఛాదితయైన చంద్రబింబమువలెను మాసిన వస్త్రము గట్టిన రత్నంబువలెను కాంతి హీనమై ధూళిబెరసిన యంగములతో శోకబాష్పములు కన్నుల జాఱుచుండగా కూర్చుండి రామనామమును స్మరించుచు నేల జూచుచు దైన్యదేవత చందమున నొప్పుచున్న భూపుత్త్రింగని రామచంద్రుండు చెప్పియున్న లక్షణములన్నియుం గలిగియుండుటచే నామెయే జనకనం దనయగుట నిశ్చయించి తటాలున నామె ముందున కరిగినచో రాక్షస మాయాకృతిగా నెంచుననియు తానెంతచెప్పినను తన వాక్యములునమ్మ జాలదనియు యుక్తిగా మొదట తన్నెఱింగించుకొనిపిమ్మట సంభాషించుట యుక్తమనియు యోజించి వృక్షాగ్రం బారోహించి కూర్చుండెను.

—* రావణుండు సీతయొద్దకు వచ్చుట. *—

ఆ సమయంబున సీతయందు తనకుఁగల మోహాతిశయముచే చి త్తంబుకలంగి రావణుండు మహాడాడంబరముతో, వెడలి యశోకవనం బున సీతయున్న చోటునకువచ్చి యామెనుజూచి, తనవిభవంబును, పరా క్రమాది విశేషంబులును తాను వర్ణించి చెప్పి తనతోడఁగూడిసుఖింపఁగోరి బహువిధంబులఁ బ్రార్థించెను. ఆ దుష్టునిమాటలు విననొల్లక సీత చెవు లుమూసికొని రామనామంబును జింతింపుచు, వానిపై మిక్కిలి కోపము ను రోషమునుం జెంది నిరసన భావంబుఁ గలదియై యలక్ష్యముగా దూఱ



హనుమంతుడు సీతకు ముద్రనొసంగుట.

నాడి తిరస్కరించెను. తనమాటల నటుల ననాదరించి నిందించుటయు. మహోగ్రుండై పంక్తిముఖుండు ఖడ్గంబుఁగొని యామెను తెగవ్రేయ నుంకించుటయు వెంట వచ్చియుండిన యతనిభార్యయైన ధాన్యమాలిని యనునది యడ్డంబువచ్చి హితోక్తులచే యతని కోపంబు శాంతిల్ల జేసి నివారించెను.

అంత దశముఖు డచ్చట తాను కావలిఁబెట్టియున్న దనుజ స్త్రీలంబిలిచి "మీరు నయభయములచే బోధించి యీ యువతిని నాయం దనురాగముఁగల దానినిఁగాఁ జేయుఁడు. ఆలాగు మీరు చెప్పిన పద్ధతులు వినక నిరాకరించెనేని, రెండుమాసముల వఱకును జూచుడని నాజ్ఞాపించి వెడలి లంకకుఁ బోయెను. పంక్తివదనుం డరిగినంతట క్రూరచిత్తలైన యానిశాటస్త్రీలు సీతకు చుట్టునుం జేరి, రావణుని మహిమను వర్ణించియు, బహువిధంబుల నాశలుచూపియు, నయవాక్యంబులు పలికియు, బతిమాలియు బెదరించియు, చంపక నుంకించియు, నిందించియు. నయ్యసురేశ్వరుని వరింపఁజేయుటకై తమవలన నైనంతవఱకును బ్రయత్నించి నిర్బంధింపఁ దొడంగిరి. సీత వారిపలుకులు చెవులనిడక వారలంగాంచి "ఓసీ! నిశాటలారా! దురుక్తులు నాయొద్దఁ బలుకవలదు.

—* సీత రాక్షస స్త్రీలవాక్యములు నిరాకరించుట. *—

మీ రావణుండు మీకధికుండుగాని, వాఁడు నాబుద్ధి కత్యధముఁడుగాదోఁచును, త్రిలోక సామ్రాజ్య ధురంధరుండైన రాఘవేశ్వరుని యందు లగ్నంబైన నాచిత్తంబును మరల్చుటకు మీకు సాధ్యంబగునా? ఏల వెతలొంది నన్ను తొందరపెట్టెదరు? ఈ ప్రయత్నములవలన మీరు చెందఁబోయెడి లాభమెయ్యది? ప్రయోజనములేదు. వట్టిభ్రమయే సుఁడీ! జగద్విఖ్యాతచరిత్రుండైన రామచంద్రుం డనుజ సహితుండై వచ్చి క్రూరమతియైన రావణుని సపుత్ర పౌత్ర బంధు మిత్రామాత్యముగా వధించి నన్నుఁ గొంపోవఁగలండు. ఆసమయంబున మదీయ ప్రాణేశ్వరుని శౌర్యపరాక్రమములును, రావణుండు చెందఁబోయెడి దుర్గతియును మీరు చూడగలరు. ఇంక నేమియుం బలుకకుండుం"డని పల్కెను.

తమ మాటలువినక యవ్విధంబున నిరాకరించుటయు నిశాటస్త్రీలు కోపగ్రస్తచిత్తలై యామెను చంపెదమని బెదిరించిరి ఆసమయమున నట బరుండి నిదురించుచుండునదియు, నచ్చోటనుండు రక్కసి గుంపున

సర్వలక్షణాలునునైన త్రిజటయనునది మేల్కాని సీతను బెదిరించుచున్న యానవ స్త్రీలంజూచి వారించి వారితో తనకుఁ గలిగిన స్వప్నమును నివ్విధంబునఁ జెప్పసాగెను.

—*త్రిజట తన స్వప్నమును రాక్షసస్త్రీలకుఁ దెలుపుట.*—

యువతులారా! నేనొక కలఁగన్నాను. రావణుండు విపత్తును సీతాపతియైన రామచంద్రుండు జయమును జెందుట తథ్యము. ఎట్లనగా వేయి తెల్లటి యేనుగులతో గూడి, సిభికారూఢుండై రామచంద్రుండు నెత్తురు ద్రావుచున్నట్లును, లంకాపురమును మ్రింగుచున్నట్లును, సీతయు రాముఁడును, తెల్లనివస్త్రములదాల్చి యున్నతంబైన కొండపై నుండు నట్లును. సీత సూర్యచంద్రులనంది తాకుచున్నట్లును, శీతాలక్ష్మణ సహితుఁడై రామచంద్రుడు పుష్పకమునెక్కి యంబర మార్గమునఁ బోవుచు న్నట్లును, మఱియు ననేకములయిన శుభలక్షణములతో నొప్పుచుండి నట్లునుం గంటిని. రావణునిగురించి యనిననో, ఎవతెయో యువతియొ కర్తృక చేయిఁబట్టి యీడ్వఁగా నతండు భూమిపైఁబడినట్లును, గొఱుగఁ బడినతలయు, నతని వస్త్రములును, నెఱ్ఱని పూవులును గంధమును ధరించిన దేహమును గలవాఁడై గాడిదెలు గట్టిన దేరెక్కి దక్షిణదిక్కు గాఁబోయి. పేడచే నింపఁబడిన గుండలో నొచ్చినట్లును, దక్షిణనలం దికొనిన శరీరము గలిగిన భయంకర రూపిణియైన యొకస్త్రీ రక్తవస్త్రమును మెడకుగట్టి రావణుని దక్షిణముగా లాగికొని పోవుచున్నట్లును, మఱియు, పంక్తిముఖుండు పందిని, యింద్రజిత్తు మొసలిని, కుంభకర్ణుం డుష్ట్రమును, నెక్కి దక్షిణముగాఁ బోయినట్లును, లంకయందలి రాక్షసులు రక్తమాల్యాంబరములు దాల్చి నూనెద్రాగుచు, నాడుచుం బాడుచు దక్షిణదిక్కునకుఁ బోయినట్లును, విభీషణుండు మంత్రులతోఁ గూడి యున్నతమైన తెల్లని కొండపై విహరించుచున్నట్లునుం గంటిని. నాకల తప్పునదికాదు. లంకేశ్వరునకు కీడుగలుగుటయు రఘువరునకు శుభముగలుగుటయు సిద్ధము. కావున మన మీ సీతను బెదరించి చిక్కులఁబెట్టుట యుక్తముకాదు. ప్రియము గదుర సేవించుటచే మనకు మేలు గలుగును లేనివో నుపద్రవము వాటిల్లును. నా మాటలు నమ్మి యామె జోలికిఁబోవక మిన్నకుండుడని బోధించిన వారలా వృత్తాంతమును విని వెఱఁగొంది జానకిని బెదిరించుట మాని యంత మిన్నక శయనించి యుండిరి.

తత్సమయమున జనకసుత తనకు కలిగిన కష్టమును, దుఃఖమును, పతివియోగమును నెంచి మిక్కిలి చింతాక్రాంతయై రాక్షస సహితముగా లంకాపురము నాశనమైపోవునుగాక యని శపించె. వృక్షముపై గూర్చుండి సర్వమునుం గనుచున్న హనుమంతుఁ డామెకుఁ దొడరిన కష్టమునకు వగచి, యది సమయంబని తలంచి తనరాక నెఱింగించికొని నెంచి శ్రీరామచంద్రుం డయోధ్యనుండి వనవాసమునకై సోదర భార్యాయుతముగా నడవికి వచ్చుటాదిగా, వనవాస వర్తనమును కపట మృగా గమనమును సీతాపహరణమును, రామసుగ్రీవుల సఖ్యమును వానరులు నానాముఖముల భూపుత్రిని వెదకుటకుఁ బోవుటయు, తాను సముద్రమును దాఁటివచ్చుటయు, నిత్యాదిసర్వవిషయములను నగసగా వృక్షముపై నుండి చెప్పెను. ఆయాటలువిని రామచంద్రుని నామము చెవుల సోకఁట కలరి సీత తలయెత్తి చెట్టు కొమ్మపైనున్న వనచర శ్రేష్ఠునిఁ గని భయముఁజెంది పలువిధములం దనలో తలంచెను. అపు డాంజనేయుండు దిగివచ్చి యామెకు మ్రొక్కి, బద్ధాంజలియైనిలిచి, తానువచ్చుటకుకారణమైన వృత్తాంతంబంతయు జెప్పెను. కాని రావణుండే యే మరించుటకై యట్టిరూపముదాల్చి వచ్చెనని తలంచి యామె హనుమంతుని పలుకులు నమ్మక, ఓరి దురాత్మా! దశముఖా! ఎన్నిమాయలు చేసినం జేయుము. శీఘ్రముగా నీవు రామచంద్రుని బాణానలమున కాహుతిగాఁగల''వని, దూషింపదొడంగెను.

——*హనుమంతుడు సీతకు ముద్రిక నొసంగుట.*——

ఆమెకు నమ్మకము గలుగలేదనుట నెఱింగి, యనిల సుతుండు ప్రమాణపూర్వకముగా నెన్నియో విషయములు జెప్పిన యామె యతనింగని రామచంద్రునియొక్కయు లక్ష్మణునియొక్కయు, లక్షణములును, రూపములును, గుణములును, ప్రవర్తనములు మొదలుగల విషయములం జెప్పవలసినదిగా నడుగుటయు, వాయుసూనుం డామెకు నమ్మిక గలుగులాగున వర్ణించి యన్నియుంజెప్పి రామచంద్రుం డిచ్చిన ముద్రిక నొసంగెను. అప్పటికామె నమ్మకముగలదై, యాయంగుళీయమును మహాభక్తియుం బ్రియమును నతిశయింపగాఁ గైకొని ముద్దాడి యక్కునంజేర్చి తనకు వాటిల్లిన మహోపద్రవంబంతయుంజెప్పి, రామలక్ష్మణుల క్షేమవర్తమానము దెలియుటచే నుప్పొంగి, సుగ్రీవునింగొని యాడి "హనుమంతా! త్వరితము వానరేశ్వరుని సహాయముతో వచ్చి రాక్షసుల నాశముఁజేసి నన్ను రామచంద్రుండు కొనిపోవునట్లు ప్రయ

ప్పింపు''మని చెప్పి, రఘువల్లభుండును కానును నడవులలో సంచరించు టయు, కాకాసుర వృత్తాంతము మొదలుగాఁగల కొన్ని విషయములును రామచంద్రునకుఁ దనపైఁగల ప్రేమయు వక్కాణించి తన శిరోరత్న మునుదీసి, రామచంద్రునకు గుఱుతుగానొసంగుటకై యతనిచేతికిచ్చెను ఆంజనేయుండా శిరోరత్నమునుఁగొని మహాభక్తితో యాపతివ్రతా మణికి మ్రొక్కి "జననీ! వానరాధిపుఁడగు భానునందనుని సహాయమున నసంఖ్య వనచర దళములతో లక్ష్మణసహితుఁడైన రాఘవేశ్వరుండు శీఘ్ర మునవచ్చి ఈలంక ముట్టడించి పాపాత్ముఁడైన దశకంధరుని పుత్ర పౌ త్రామాత్యబంధు యుతముగా సంహరించి నిన్ను గొనిపోవును. ఇది సత్యము, నీవు దుఃఖము మానియుండు''మని ధైర్యముఁజెప్పిన, యామె యతనింగని హనుమంతా! రావణుండు రెండుమాసములు వ్యవధియో సంగి యాలోపల నేను తన్ను వరింపని పక్షమున నన్ను వధించి భక్షిం చుటకుల రాక్షసస్త్రీలకనుజ్ఞ యొసంగియున్నాఁడు. కావున, త్వరితముగా రామచంద్రుండు రావలయును. సుగ్రీవ ప్రముఖులను నేను ప్రియమున నడిగితినని చెప్పుము. నీవు తడవుఁజేయకపోయి వారలంగొని రమ్ము''ని చెప్పిన యాదేవికి పునర్నమస్కృతిఁజేసి, శాంతి నొందఁబలికి యనుజ్ఞ గైకొని ప్రయాణంబయ్యె.

—* హనుమంతుఁ డశోకవనంబుఁ జెఱుచుట. *—

అపుడతఁడు తనలో "నేను సముద్రమును లంఘించి యింతదూర ము వచ్చితిని. జానకిని పొడగంటిని యామె క్షేమమునసుందు వార్తను రామచంద్రాదులకు చెప్పబోవుచున్నాఁడను. ఈసమయముననే నూర కపోవనేమిటికి? నాశక్తి నిచ్చోటి రాక్షసులకుఁ గొంత యెఱుంగఁజేసి పోయెదఁగాక''యని యెంచి సీత గూర్చుండియున్న వృక్షమును మాత్ర మువిడిచి తక్కిన యావనమునఁగల సకల తరుచయమును వ్రేళ్ళతోఁ బై కిత్తివైచెను. అటులచేయుటకు నందున్న రాక్షసులు భయభ్రాంతులై పరుగున రావణునియొద్దకరిగి వనచరుండు వచ్చుటయు, సీతతో సంభా షించుటయు, వనంబంతయు నాశనమొనరించుటయు, నాదిగాఁగల వృత్తాంతములను విన్నవించిరి.

పదునొకండవ ప్రకరణము ముగిసెను.

శ్రీ రా మ వ న వా స ము

వ చ న కా వ్య ము.

పంద్రెండవ ప్రకరణము.

తుదవఱకు ఇచ్చటనుండి కథ సంగ్రహించి వ్రాయఁబడినది.

రాక్షసులవలన వనచరుండు వనముఁ బెరికిన వృత్తాంతమును విని దశకంఠుఁడు మహాగ్రహముఁగొని "వానిం బరిమార్చి రండుపొం"డని మహాశూరులం గొందఱిని బనిచెను. వారు మహా డాంబరముతో వచ్చి యాంజనేయునింగని యనేక బాణములు ప్రయోగించిరి. అనిలజుండు వారి శరములు వారించుచు కదిసి, యొకనిచేత నుండిన గదంగొని యందఱ నోలిగా మర్దించెను. ఆవిధంబెఱింగి రావణుండు సేనాపతులంబంపుటయు, హనుమంతుండు గదచేమోది వారిని సంహరించెను. పిమ్మట పంక్తిముఖుండు మంత్రులను బంపెను. వారిని సయితమువాయుపుత్రుండు నేలఁగూల్చెను. వనచరుని శక్తి కాశ్చర్యముఁజెంది యక్షుండనువానిఁ దన కుమారునింబిలచి "యా దుష్టవానరుని మడియించి"రమ్మని చెప్పెను. అక్షకుమారుండు బహుళ సేనాయుతుండై రథంబెక్కి వచ్చి హనుమంతునిఁ దాకెను. మహా పరాక్రమ బాహు బలాన్వితుండగు సమీర కుమారుం డక్రమమున సేనాసహితముగా వానినిఁ నేలకూల్చెను. అదియెఱింగి రావణుండు కుమారుని మరణమునకు దుఃఖించి యాగ్రహం బతిశయింపగా ఇంద్రజిత్తును తన పెద్దకుమారుని బిలిచి యుత్సాహము గలుగులాగున నతని శౌర్యమును గొనియాడి మర్కటపదార్థముగా ప్రయాణముఁజేసెను, ఇంద్రజిత్తు బలముతోఁగూడివచ్చి హనుమంతునిందాకి తనశక్తి ప్రకటనమగునట్లు కొంత తడవు నానాస్త్ర

—* ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రముచే బంధించికొనిపోవుట. *—

ములను ప్రయోగించి యుద్ధముఁగావించి తన శరములు వానరోత్తముని యెడల నిరర్థకములగు చుండుటఁగని యచ్చెరువొంది బ్రహ్మాస్త్రము నరివోసి ప్రయోగించెను, దానిచే పట్టుపడననట్లు మున్ను నియమము గలిగియున్న కతన నయ్యస్త్రమును గౌరవించుటకై యాంజనేయుండు దానిచే బద్ధుండయ్యెను. అంతట నింద్రజిత్తు మహాసంతోషముతో నతనింగొనిపోయి కొలువుననున్న రావణుని ముందునిలిపెను. రావణు డత

నింజూచి యతని వృత్తాంతమును చెప్పవలసినదిగా యాజ్ఞాపించుటయు, వాతాత్మజుండు సర్వమును జెప్పి ' 'ఓయి రావణా! మహాప్రతాపవంతు డైన రామ దేవుని సాధ్వీమణిని కొంగిలి తెచ్చుట నీకు క్షేమకరమగు పనిగాదు. బుద్ధిమంతుఁడవేని యామెను రామచంద్రునకు సమర్పించి శరణు వేడుము లేనిచో సుగ్రీవ సహాయముతో వచ్చి రాఘవేశ్వరుండు పురిని ముట్టడించి నిన్నును నీవారిని సంహరించి సీతం గొనిపోవు'' నని పెక్కువిధముల నీతి బోధించుటయు కోపముఁజెంది యతని వధిం పుడని దైత్యుల కాజ్ఞాపించె. అపుడచట నుండినవారిలో మిక్కిలి బుద్ధి మంతుఁడును, రావణుని తమ్ముఁడును నైన విభీషణుండనువాడు వారించి అన్నతో దూతను చంపుట దోషమనియు, శిక్షింపఁ దలంచినచో, నేదేని యంగ వైకల్యము నొనరించుట ధర్మముగాని వధింపరాదనియుం జెప్పిన యతని ధర్మవాక్యముల నాదరించి, ''కోతులకు తోఁక యలంకారము గావున నీమర్కటుని వాలమునుకాల్చి పురము వెడలఁ దరిమి వే యుం'' డని రాక్షసులతో చెప్పిన, మత్తులైన యాదైత్యు లాంజనేయుని తోఁకకు గుడ్డలుచుట్టి నూనెలో ముంచి రగిలించి పురమున నాల్గుదెసల ద్రిప్పుచుండిరి. రాక్షస స్త్రీలవలన నీవృత్తాంతము సీత యెఱింగి దుః ఖించి యగ్నిహోత్రుని బ్రార్థించిన యామె మహిమచే యనలుండు హనుమంతుని వాలమును దహింపక వేఁడిమిలేక చల్లగా మండుచుం డెను. అంతట నయ్యగచర సత్తముండు శరీరము సంకుచితముఁజేసి కట్లు వదిలించుకొని మహోగ్రాకారముఁదాల్చి వెంటనున్న రాక్షసులం జంపి తోకయందలి మంటతో మింటికెగసి విభీషణుని గృహము దక్క తక్కిన లంకాపురమునంగల సకల మందిరములకును నిప్పునంటించి దగ్ధము గా వించెను. బహుతర సుందరములైన రావణప్రముఖుల హర్మ్య సౌధ

—* హనుమంతుడు లంకగాల్చుట *—

ప్రతతులన్నియు భస్మమై నేలగూలెను. మిన్నంది మండుచున్న మనుమం టలలోఁజిక్కి వెలువడజాలక, స్త్రీలు పురుషులు బాలురు వృద్ధులు మొదలుగా నెల్లవారును హాహాకారములు చేయుచు, నేడ్చుచు మండి భస్మమై కూలిరి. మహాదాశ్చర్యకరమైన వాయునందనుని శక్తి సామ ర్థ్యములు గాంచి దేవత లతని ననేక విధముల గొనియాడిరి.

ఈ ప్రకారముగా నంజనీపుత్రుడు లంకాపురమునుగాల్చి నాశ మొనరించి పిమ్మట తానొనరించిన పనివలన జనకసుత కేదేనియుం గీడు గలిగినేమోయని మరల నామెయొద్ద కరిగిచూచి సంభాషించి యనుజ్ఞఁ

గైకొని సముద్రము నెద్దకుఁబోయి మండుచున్న వహ్నినంబుధిజలము లలో చల్లార్చికొని యచ్చోటి కొండయెక్కి, తనరాకకై యావలియొడ్డు నగాచియున్న యంగదాదులయొద్ద కరుగువాఁడై పూర్వోక్తప్రకారం బున నెగసి యంబరయునంబోయి వారిముందు దుమికెను.

అంగదాదు లతనిం జూడగానే పరమానందముఁజెంది మంచి ఫలముల నతనికి దెచ్చియిచ్చి యాలింగన మొనరించి గౌరవించి సీతా వృత్తాంతము నడిగిరి. హనుమంతుఁడు వారినివిడిచి యంబుధి లంఘించి పోయినది మొదలుకొని మరలఁ నచ్చోటకిఁ జేరి నప్పటి వఱకును జరిగిన వృత్తాంతంబొకటియుఁ దప్పకుండునట్లుల నెఱింగించి సీతాదేవి క్షేమము గా నుండుటం జెప్పెను. వానరులు సంతోషమగ్నులై యావర్తమాన మును, రామలక్ష్మణ కపినాయకుల కెఱింగింప వలయునని వేగిరపాటుతో ప్రయాణంబై పోవుచు మార్గమధ్యంబున సుగ్రీవుని దగు మధువనముఁ జొచ్చి యడ్డగించిన వనపాలకుం గొట్టి యందలి తేనియఁ గ్రోలి ఫలం

—* వానరులు మధువనంబు జొచ్చుట. *—

బులుమెసవి వినోదించుచుండ రవినందనుని మేనమామయు, వనరక్ష కాగ్రేసరుండునైన దధిముఖుండనువాడు వారల నాక్షేపించి వారిచే దెబ్బలుతిని యటనుండిపోయి రామలక్ష్మణ సహితుఁడై యున్న సుగ్రీవునకు వారు చేసిన దుండగములు విన్నవించెను. సుగ్రీవుండును కోపింపక వారల త్వరితముగా తమ యొద్దకు బంపవలసినదిగా చెప్పిన దధిముఖుండు వచ్చి సుగ్రీవుని యాజ్ఞం దెలియఁబలికెను.

అంగదాదులు ప్రయాణంబైపోయి దశరథనందనులకు సుగ్రీ వునకును నమస్కరించినంతట హనుమంతుడు సీత క్షేమముగా నుండు టంజెప్పి జరిగిన వృత్తాంతంబును ఆమె చెప్పిన మాటలును నెఱింగించి తనచే నొసంగన శిరోరత్నము నిచ్చెను. దానినిఁగని రామచంద్రుం డెంతయు దుఃఖించిన సుగ్రీవుండు శాంతిల్లజేసి లంకాపురము ముట్టడిం చుటకై ప్రయత్నము చేసి యఖిల వానర బలములం గూర్చి సిద్ధము గావించెను.

రామలక్ష్మణులు సుగ్రీవులువానరబలంబులతో లంకకుప్రయాణంబగుట

ఈ ప్రకారము తరుచర బలంబులు సన్నద్ధంబగుటయు తత్సేనాని వహంబులతో గూడి ధరణి గ్రక్కదలు చుండగా రామలక్ష్మణులును సుగ్రీవుండును ప్రయాణంబై క్రమక్రమంబుగా నడిచి దక్షిణ సముద్ర తీరంబుఁజేరి యంబుధి మహాఘోషంబుతో భయంకర కల్లోల యుక్తం

బై యుండుటంగని దాని దాటుటకు వెరవుగానక రామచంద్రుండు దర్భలపై శయనించి యనేకవిధంబుల సముద్రుని గూర్చి తమకుదారి నొసంగుమని ప్రార్థించెను. సాగరుఁడు త్రోవ నొసంగకుండుటయు రామచంద్రుండు కోపమునొంది వింటబాణంబు సంధించి యార్ణవజలంబులు నింకింపఁజేదంగాక యని ప్రయోగింప యత్నించుటయు సముద్రుండు భయమొంది ప్రత్యక్షంబై "రామచంద్రా! కోపము నుపసంహరింపుము. నన్నుతరించుటకు వెరవుజెప్పెద వినుము. వానరులచే పెనుబండలుం గొండలుం దరువులును దెప్పించి వారధిం గట్టింపుము. మీసైన్యంబుసంగల నలుండనువాఁడు ముట్టినచో రాలు సయితము నీట మునుంగక తేలుచుండును. అతని కట్టి వరంబుగలదు. మీరు సులభముగా దాటి పోవచ్చునని చెప్పితిగో హితుండయ్యె. అంత రామచంద్రుండు వనచరులంబిలిచి నలుని సహాయముతో వారధిం గట్టుడని నియమించె. బలీయులైన కపులు కొండలు వృక్షములుందెచ్చి వైచుచుండగా నలుండు సేతువుం గట్టదొడంగెను. ఇట్లున్నసమయంబున రావణుని తమ్ముడైన విభీషణుండంతరిక్ష మార్గంబున వచ్చి శ్రీరామచంద్రుని శరణుజొచ్చి "దేవా! సీతోడ విరోధము జేయుట కుశలముగాదనియు, సీతాదేవి నర్పించి సుఖంబున నుండుమనియు నేను నాయన్నయైన దశముఖునకు హితవుచెప్పిన నా మాటలు చెవుల నిడక దుర్మంత్రుల వాక్యంబుల నాదరించి సోదరుండ ననెడి మరియాదయైనం దలంపక నన్ను పాదంబుచే దాచివెడలనడచె. అటువంటి దుశ్శీలునియొద్ద నుండనొల్లక నీమరుగుజొచ్చి భవద్దాసుండనై మననెంచివచ్చితి రక్షింపుమని" ప్రార్థించిన రఘుకులేశ్వరుం డతని గరుణించి మన్నించి యభయంబొసంగి "రావణుని సంహరించి నిన్నులంకా రాజ్యాధిపతిం జేసెద"నని యవుడే యతనికి పట్టాభిషేక మహోత్సవము జేయించెను. అంతలో నలుండు సేతువు నిర్మించుటయు దళంబులతో నందఱును సులభముగా సాగరమును దాటిపోయి లంకాపురమును ముట్టడించిరి.

* వానరులు లంకముట్టడించి ధ్వంసముచేయుట. *

అటుల ముట్టడించి కోట లెక్కియు, బురుజులు గూల్చియు, గోడలు త్రోసియు, మేడలు గోపుర ప్రాకారములు గూలద్రోసియు, గోడలు పూడ్చియు పురంబు నల్లకల్లోలము జేయుటయు, నేల యీనిన చందమున చెలరేగివచ్చి నానావిధంబుల పురంబు నాశ మొనరించుచున్న భీమాకారులైన వానరులంగని పౌరులు భీతిల్లి యార్చుచు నేడ్చుచు వీథు

లంబడి పరుగెత్తినాగిరి. పట్టణంబున మహాఘోష జనించి లంక యేడ్చుచున్నదోయని తోచునట్లుండెను. తమకుఁ దొడరిన కష్టములకు సహింపలేక యా బాలవృద్ధముగా నెల్లరును రావణుని నిందింపఁదొడంగిరి. అంత తద్వృత్తాంతము నెఱింగి రావణుండు కోపించి బహుళసైన్యముల నాయత్తముఁజేసి యుద్ధమునకుఁ దలపడుటయు, పోరు ఘోరమై ప్రవర్తిల్లెను. ఆ సంగరమున రామలక్ష్మణులు విజృంభించి యుద్ధముఁజేయఁగడంగిరి. లక్ష్మణుడు ఇంద్రజిత్ప్రముఖుల ననేకులం జంపెను. రామచంద్రుండు రావణుని తమ్ముఁడగు కుంభకర్ణుని దునిమి పిమ్మట పంక్తికంఠుని వధించెను. ఈరీతిని రావణ కుంభకర్ణాదులు హతులగుటయు, రఘువరుండు తమ్మునిఁబిలిచి విభీషణునిం గొనిపోయి లంకాపురంబున పట్టాభిషిక్తునిఁ గావించి రమ్మని యాజ్ఞాపించెను. లక్ష్మణుండున్న యా


—* విభీషణుని పట్టాభిషేకము. *—

జ్ఞానుసారముగా విభీషణునిం గొని చని పుణ్యోదకములు దెప్పించి యభిషేకింపఁజేసి. మహావిభవముతో పట్టంబుఁగట్టిన యతం డానందంబెసంగఁ గానుకలుగొని సౌమిత్రితోడ రామచంద్రుని యొద్దకువచ్చి నమస్కరించి తాను కొనివచ్చిన బహుమతులు సమర్పించెను.

రాఘవేశ్వరుండు విజయుఁడై విభీషణునకు పట్టాభిషేకరబును జరిగించి పైనంతట తగినవారలంబనిచి జనకరాజ నందనను రావించెను. పతివ్రతారత్నంబైన సీత తన పతియొద్ద కరుదెంచి యమ్మహాత్ముని పాదకమలములకునమస్కరించి వినయంబున నోరనిలిచిన, రామభద్రుండామె యందు కళంకంబు గలిగియుండ బోలుననెడి సందేహము గలవాఁడై పరిగ్రహింపనొల్లకున్న వల్లభుని యభిప్రాయంబు నెఱిఁగి తన నిష్కళంకత్వము స్పష్టమగుటకై భూమిజ యగ్నిప్రవేశముఁ జేయ నిశ్చయించెను,

—* సీత యగ్నిప్రవేశము చేయుట. *—

అపుడచ్చోట కట్టెలుజేర్చి గొప్ప మంటలు గలుగు లాగున నిప్పురగుల్కొలిపిరి. సాధ్వీమణి ధరాసుత శుచియై "నాయం దెట్టి దోషమును గలుగదేని నీయగ్నివలస నిసుమంతయుం కీడు పొరయకుండునుగాక" యని పలికి ప్రదక్షిణ మొనరించి యామెను మంటలోఁజొచ్చెను. నిరుపద్రవముగా నందు నిలిచియున్న యామె మహిమంగని యందఱు నాశ్చర్యమొంది యామెను ననేకవిధంబులఁ గొనియాడుచుండిరి. తత్సమయంబున నగ్నిహోత్రుండామె నిష్కళంకత్వంబు బ్రకటించుటకై ప్రత్యక్షంబై సీత దోషరహితయని చెప్పి రాముని కప్పగించితిరోహితుండయ్యె.



రామ రావణ యుద్ధము.

అంతట నెల్లవారలును పరమానందంబుఁ జెందిరి. రామచంద్రుండును సంతోషించి జనకనందనను పరిగ్రహించి ప్రియంబెసంగ మన్నించెను. దేవతలును మునులును సీతారాముల నాశీర్వదించి పొగడిరి.

ఈలాగు రఘుకుల నాయకుండు, సీతాదేవింబడసి, రావణునిదగు కామ గమనంబుగల పుష్పకంబనెడి విమానమును దెప్పించి, విభీషణ ప్రభృతులైన రాక్షసులును, సుగ్రీవాంగద హనుమత్ప్రముఖులైన కపి పుంగవులుం గొలువగా సకల బలసంయుతుండై విమానంబుపై సీతా లక్ష్మణ సహితుండై యారోహించి యయోధ్యకుఁ బ్రయాణంబయ్యెను.

—* శ్రీరాముండు సీతాలక్ష్మణులతోడ నయోధ్య కేఁగుట. *—

పుష్పకారోహణంబుఁజేసి యంబర మార్గమునఁ బోవుచున్న సమయమున రఘువరుండు తాము తిరిగిన చోటులును, నివసించిన చోటులును వనములును, నదులును, కొండలును జూసి, యందందు గల విశేషంబులు వివరించుచుండ యామె మిక్కిలి యానందంబును జెందెను. విమానం బయోధ్యను సమీపించినంతట నొకచోట క్రిందకిదిగినిలువం జేసి, తమరాకను భరత ముఖ్యుల కెఱింగించుటకై ముందుగా హనుమంతుని బంపుటయు నతండరిగి భరతశత్రుఘ్నులం గని నమస్కరించి రామచంద్రుండు వచ్చుటం జెప్పిన మహదానందంబుతో వారలు త్వరితంబుగా పురాలంకారముఁ జేయించి సకలవిధ వాద్యంబులును మంగళ తూర్యములును మెఱయగా, గురుజన బంధుమిత్ర పురోహితామాత్య దండ నాయకులంగూడి బహుళ సేనా పరివార యుక్తముగా రాఘవేశ్వరుం దోడ్కొనివచ్చుటకై యయోధ్యనుండి యెదురుగా చనుదెంచిరి.

భరత శత్రుఘ్నులు మహా విభవముతో నట్లుచనుదెంచి సీతా లక్ష్మణయుతుండైన రామభద్రుని బొడగని తదీయ చరణారవిందములకు సాష్టాంగ దండ ప్రణామంబు లాచరించి మహీనందనకు నమస్కరించిన యంతట భరతుండు సౌమిత్రి నాలింగముఁజేసిన శత్రుఘ్నుం డతనికి మ్రొక్కెను. తత్పూర్వమే హనుమంతుడు చెప్పగా సకల వృత్తాంతములు నెఱింగియున్నవారు కావున, వరుసగా సుగ్రీవాంగద జాంబవత్ప్రభృతులను, విభీషణ ముఖులను వేఱువేఱఁ గౌగలించి మర్యాదఁ గావించిరి. అంత వసిష్ఠముఖ్యులంగాంచి సీతారామలక్ష్మణులొకడుగా యామహాత్మునకు నమస్కారంబు నొనరించినవారలు వారి కనేక దీవన లొసంగిరి. ఇటుల నెల్లవారును నానందంబు జెందియుండగా తత్పూర్వము దాల్చియున్న మునివేషంబులు దొలంచి రాజలక్షణంబులు శోభిల్ల వారిని రమ

ణీయవస్త్రాభరణాదులు ధరింపఁజేసి యంత నలంకృతంబైన భద్ర గజంబుపై రామచంద్రుని భూపుత్రి సహితముగా నాసీనుఁజేసి యిరువంకల భరతశత్రుఘ్నులు వింజామరంబులు వీచుచు వెనుకనుండి సుమిత్రాసుతుండు స్వేచ్ఛత్రమును బట్టగా జయజయ ధ్వనులును, బహుతర వాద్యరవంబులును మంగళాశీర్వాద నినాదంబులును నింగి ముట్టుచుండ గదలి శుభముహూర్తంబున దేవేంద్ర విభవంబుతోడ రమ్యాలంకార శోభితంబై యొప్పుచున్న యయోధ్యానగరంబుఁ బ్రవేశించి రాజమార్గంబున జనుదెంచుచుండ. సంతోషభరితాంతరంగులై యప్పుర జనంబులు సీతారాములపై పుష్ప లాజాక్షతములు చల్లువారును, కర్పూర నీరాంజనంబు లొసంగువారును, దీప హారతులు నివాళించువారును నై, తమకు మరల సీతారాముల సందర్శన భాగ్యంబు లభించినందున పరమ సంతుష్టాత్ములై ప్రమోద సముద్రంబున నోలలాడుచుండిరి.

ఈ ప్రకారము వైభవంబెసంగ రామచంద్రుండుపోయి నగరు ప్రవేశించి యంతఃపురంబున కరిగి సీతాలక్ష్మణ సహితుడై కౌసల్యా కైక సుమిత్రలకు నమస్కరించి నిలిచిన వారు నేత్రపర్వముగా, రామలక్ష్మణులను భూపుత్రినిఁగని కౌగలించి దీవనలొసంగి యానందపరవశులై యుప్పొంగిరి.

పిమ్మట రామచంద్రుఁడు నిజసౌధంబున కరిగి తన వెంట వచ్చిన సుగ్రీవ విభీషణాదులకు తగిన విడిది పట్టులంజూచి, సైన్యముల ననువగు చోటుల విడియించి సౌమిత్రి నతని నగరున కరుగ కనుజ్ఞ యొసంగిన, యన్నకుమ్రొక్కి యతండు పోయి నిజధామంబున తన సతీ ప్రముఖుల సంతోషమగ్నులం జేసెను,

ఇటుల మిక్కిలి సంతోషముతో నాఁటిదినముగడపి, మఱునాడు, మంత్రిసామంత బంధుమిత్ర పురోహిత సేనానాయకులును, వసిష్ఠాది గురుజనులును. తమ్ములునుం బరివేష్టించియుండగా రఘుకులేశ్వరుండు కొలువుగావించియుండగా, కులగురుండు సకల తనానుమతంబున రామచంద్రునింజూచి, "ఓయి రామభద్రా! ఇంక మీ తండ్రిచే పాలింపఁబడుచుండిన రాజ్యభారమును వహించి నీవు సర్వజన ప్రియంకరుఁడవై ధర్మపాలనంబొనరింప యత్నింపుము. తడవుఁజేయక పట్టాభిషిక్తుండ వగుట కర్తవ్యం"బని చెప్పిన రఘువరుండు సమ్మతించె. అపుడు భరతుండు భక్తితో బద్ధాంజలియై యన్న ముందు నిలిచి యమ్మహాత్ముఁ డరణ్యమున కరిగినది మొదలుగా నప్పటివరకును. పాదుకల ప్రధానముగా

సర్పించుచు తాను జరిగించిన కృత్యములు సర్వమును విన్నవించి "అప రాధము లుండినచో క్షమించి భవదీయ రాజ్యభారమును గైకొని కరుణతో మమ్ము బాలింపు"మని విన్నవించి నమస్కరించెను.

—* శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవము *—

పిమ్మట వసిష్ఠమహర్షి పట్టాభిషేకమునకు శుభముహూర్తము నిర్ణయించి చెప్పిన సకలవిధ సన్నాహములును గావించుటకు తగిన వారిని నియోగించి, రామభద్రుండు నానాదేశ రాజులును బంధుమిత్ర జనంబులను బిల్వబంపెను. అయోధ్యానగరమును వైకుంఠపురమునుం బోలె బహుతరాలంకార కలితముగావించిరి. పౌరులు తమ తమ గృహములలంకరించి ద్వారపార్శ్వములం గదళీ తరువులు నిలిపి మాకంద దళతోరణములంగట్టి రమణీయముగా నొప్పునట్లుజేసిరి. పచ్చల తోరణముల చేతను, ముత్యాలముగ్గులచేతను చలువ పందిళ్ళచేతను నయోధ్యాపురము చూపరులకు నేత్రోత్సవకరంబై యుండెను. క్రమముగా సకల కార్యములు సిద్ధమొనరింపబడెను. వసిష్ఠప్రముఖులైన మునులును రాజులును, బంధుమిత్ర ప్రతతులును, సకుటుంబులై రథగజతురగపదాతి వర్గములతోడ నొక్క మొగి నరుదెంచిన భరతుండు వారల కందఱకును విడుదులుచూపి విడియించెను. అంతట వసిష్ఠుండు హనుమదాదులంబిలిచి చతుస్సముద్రముల జలములును, పుణ్యతీర్థములునుం దెప్పించి, సీతారాములకు మంగళ స్నానముంజేయించి యనర్ఘ రత్నభూషణాంబర ధారులంజేసి పుష్ప చందనాలంకృతులు దనర నొప్పుచున్న వారలం దోడ్కొనివచ్చి విలసిత శృంగారాభిరామంబైన కొలువుమందిరమున మణిమయ సింహాసనముపై రాఘవేశ్వరుని జనకజతోడ నాసీనుంజేసి. బ్రాహ్మణులు మంత్రంబులు పఠింప శుభలగ్నమున నభిషేకించి జయధ్వానులును, విప్రజ నాశీర్వాదములును. బహువిధ మంగళతూర్యరవములును, జనుల కోలాహల నిస్వనములునుం గలిసి యాకాశమునం బ్రతిధ్వనులు గలుగుచుండగా పట్టముగట్టిరి. శ్రీరామచంద్రుం డివ్విధమున పట్టాభిషిక్తుండగుటయు, రాజులు వరుసగా తాము గొనివచ్చిన కానుకలు సమర్పించి పాదాక్రాంతులై బహువిధముల సంస్తుతించిరి. అట్టిసమయమున రఘువల్లభునకు సౌమిత్రి పరిశుద్ధములైన ముత్తెములు గూర్చిన తెల్ల గొడుగుంబట్టెను, భరత శత్రుఘ్ను లిరువంకల నిలిచి చామరములు వీచుచుండిరి. సుగ్రీవాంగదాది వానరశ్రేష్ఠు లొక వైపునను, విభీషణ సంపాతి ముఖ్యులైన రాక్షసవీరు లొక్క ప్రక్కను సువర్ణపాత్రములు కర



శ్రీరామ పట్టాభిషేకము.

ములదాల్చి సేవించుచు వరుసలుగా నిలిచియుండిరి. తపోధనులు విప్రోత్తములును, నిరుదెసలందు నున్నతాసనము లలంకరించి విలోకించుచుండిరి. దేశాధిపతులు ముందువైపున బద్ధాంజలులై నిలిచియుండిరి. ఆసమయమున రామచంద్రుండు లక్ష్మీసహితుండై వైకుంఠ మందిరమున గొలువుదీరియున్న శ్రీమన్నారాయణుండునుంబోలె సీతాదేవి వామభాగమున నాసీనయైయుండగా నెల్లవారలకును నేత్రపర్వ మొనరించుచుం

డెను. ఇట్టి మహాసభయం దాయిన కులేశ్వరుండు సంతోషాంతరంగుడై యుండ హనుమంతుడు పాదాంబుజంబు లొత్తుచుండెను. దేవత లంబరము ననుండి పుష్పవర్షముం గురిసిరి. మింట నచ్చరల నాట్యమును, గంధర్వగానములును, నిర్జర దుందుభి ధ్వనులును నతిశయించెను. లోకారాధ్యుండైన కౌసల్యానందనుండు రాజ్యాభిషిక్తుండగుటచే, ఋతుభేదములేక సకల తరువును, కిసలయ కుసుమఫల భరితములై యొప్పెను. లతాతతులు పుష్పించి సుగంధములు వెదచల్లుచుండెను. చల్లని మందమారుతము వీవఁదొడంగెను. ఖగమృగాది సర్వజంతు సమూహములును పరమానందమును జెందెను. ప్రపంచంబంతయు నవీనరమ్యశోభా కలితంబై కనుపట్టెను. జనులు రామరాజ్యమున తమ కెట్టికొఱంతలునుం గలుగవని మిక్కిలి సంతుష్టిని వహించి రఘువల్లభునికి శుభముఁ గోరుచుండిరి. అంత రాఘవేశ్వరుండు మునులకును, విప్రకోటికిని, రాజులకును, సుగ్రీవాంగద హనుమదాదులకును, విభీషణ ప్రముఖులకును, పేదసాదలకును, వారివారికిఁ దగిన మర్యాదలు గావించి బహుమతులొసంగి యందఱును మృష్టాన్న భోజన పరితుష్టులం గావించుటయు, ప్రమదాయత్తచిత్తులై యెల్లవారును రామచంద్రునివలన ననుజ్ఞనొంది తమతమ స్థానములకు వెడలిరి. తత్సమయమున రాఘవుండు సుగ్రీవ విభీషణాదులంబిలిచి, మిక్కిలి గారవించిరి, "మీసహాయమున నేను మహత్కార్యము లొనరించి మనోరథ, సిద్ధివడసితి, మన సఖ్యము మరువకుండు" డని యాలింగనముఁ గావించి వీడ్కొలిపెను. పిమ్మట, తమ్ములు సేవింపుచుండగా మిథిలేశ నందనంగూడి సకల సుఖములు ననుభవించుచు, రాఘవేశ్వరుండు ప్రజలను కన్నబిడ్డల చందమున నరయుచు న్యాయముఁ దొలంగక జనరంజకముగా పెక్కు వేల సంవత్సరములు భూమిని పాలింపుచు, దిగంత విశ్రాంత యశోవిరాజితుఁడై లోకస్తుతి యతిశయింపగా పరమానందమున వెలయుచుండెను.

ఫలశ్రుతి.

పరమ సుజ్ఞాన స్వరూపుఁడును నాశ్రిత జల మందారుఁడును, కరుణామయుండు, ననంత సద్గుణగణ ధాముఁడును పుణ్యశీలుండును ప్రవిమల చరిత్రుండును నగు శ్రీరామభద్రుని వనవాస వృత్తాంతంబైన యీ భవ్యచారిత్రమును భక్తియుక్తులై చదివినవారికిని వినినవారికిని శ్రీజానకీదేవి కృపా విశేషమునాయురారోగ్య భోగభాగ్యములును పుత్రపౌత్రాభివృద్ధియుం గలిగి యైహిక సుఖము లనుభవించి పాపరహి

తుదకు దేహాంతమున శాశ్వతంబైన వైకుంఠ పదవినంది సౌఖ్యము బొందుట కర్హులై యొప్పుదురు.

క॥ రవిచంద్రులుఁ జుక్కలును ! ర్ణవములు పర్వతము లెన్నినాళ్లుగలుగునీ
భువినంతదనుక యీకృతి । ధ్రువముగ వర్ధిల్లుగాక తోరంబగుచున్

శ్రీరామ వనవాసచరిత్రము.

సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు

సమస్త సన్మంగళానిభవంతు. సర్వేజనా స్సుఖినో భవంతు.

ఆనందభారతి పవర్ ప్రెస్, 9-3-49—3000 కాపీలు.

రతి మన్మథ బంగారు గుళికెలు.



ఈ మాత్రలు ప్రతిరోజు శయనించునపుడు ఒక్కమాత్ర చొప్పున ఆవుపాలుతోటి పుచ్చుకొనినపిమ్మట దిగువ కనపరచిన గుణములగుపడును.

యౌవనమునందు కేవలము స్త్రీలోలురై దేహపటుత్వము గోల్పోయి, సంభోగవాంఛ బొత్తిగా లేనివారై త్వరిత స్ఖలితమున్ను శుక్లనష్టమున్ను గలవారు మరల అతి యవ్వన పురుషులవలె అర్ధగంటలోగా వీర్యమును గట్టిపరచును.

ఈ మాత్రలు సేవించుటవలన క్రిందివ్యాధులు పటాపంచలై పోవును.

రక్తమును శుద్ధపరచును, రక్తమును వృద్ధిచేయును, ధాతుపుష్టి కలుగును, ఆకలి అధికమగును, దేహమందలి నరములు, ఎముకలకు రక్తము ప్రసరించి బలమునిచ్చును.

ఇంకను యిందువలన క్షయరోగము, మేహవ్యాధులు, దినములు గడచిన గొరుకు, తెలుపు, మేహకారకము పొందలగు సమస్తమైన మేహబాధ్యములను ఖండించును, దీనిని స్త్రీ పురుషులు లిరువర్లు విడువక సేవించిన పుత్రసంతానం బడయుదురు. ఇంకను యీ మాత్రలవలన అజీర్ణం, బలహీనం తీరును. చేతులు కాళ్ళు అశక్తత పోగొట్టి శరీరం వజ్రమువలెజేసి ధాతుసంబంధమును బాధ్యములను స్వస్థపరచును, ఇందుచే కడుపునొప్పి, కడుపులో కలుగు సర్వవిధ వ్రణములు పోగొట్టును.


50 మాత్రలు సీసా రూ. 5-0-0 100 మాత్రలు రూ. 7-0-0

యన్. వి. గోపాల్ అండు కో.,

నెం. 28 కృష్ణప్పనాయకన్ గుంటవీధి, మదరాసు.

సర్వ రోగ సంహారి **ఎలిక్సరైన్.** ధాతువృద్ధికరణి.

సంజీవికరణి అనబడు మహాయోగి మహా ముని అచే ఆయుర్వేద క్రమము ననుసరించి తయారింపబడిన దివ్య ఔషధరాజము.



దీనికి పథ్యమువుండదు. తిని రుచికలుగు. రక్తమును శుద్ధికరించి వృద్ధిచేయును. శరీరమందు కండ, ఎముకలు, నాడులు మొదలగు వాటిని బలపరచుటలో అమృత తుల్యమగు సంజీవి యనదగును. దీని వల్ల బహుకాలముగానుండు తెలుపు, మేహపట్టు, దుర్నీరు మూలవర మూల సడ్లింపు, లింగరణములు, మేహాంతలు, గజ్జి, తీట, మలబద్ధం, అజీర్ణము, కాళ్ళు చేతులు తీపు, నడుము నొప్పి, కళ్ళత్రిప్పట, మూత్ర వ్యాధి మొదలగు రోగములను పోగొట్టి శరీరమందు క్రొత్తబలమును కలిగించి భోగ సౌఖ్యముల ననుభవించునట్టి పురుషసత్వమును సంపాదింపగలది. దీనిని ఒకసారి మావద్దనుండి రప్పించి సేవించిన దీని అపూర్వగుణము తెలియునే కాని మేము సంపూర్ణముగా వివరించి వ్రాయుటవల్ల నేమి ప్రయోజనమని ఇంతటితోనే నిలిపినాము.

దీనిని పురుషులు, స్త్రీలు, వృద్ధులు మొదలగువారు భుజింపవచ్చును.

20 దినములు 40 పూటలకు రాగల ఔషధము 1-కి రూ. 2-4-0

మలవిసర్జన లేహ్యము.

ఈ లేహ్యమును 5 యేండ్ల బిడ్డమొదలు వృద్ధులవరకు స్త్రీలు పురుషులు పుచ్చుకొనవచ్చును నోటికి యింపుగా నుండును కాళ్ళు చేతులు పోటులు గర్భవాయువు మూలవాయువు, అపానవాయువు గుల్మవాయువు కడుపులో యెప్పుడున్న సంకటముగ యుండుట, మలబంధము, మలశుష్కము మొదలుగాగల సమస్త వ్యాధులు నివర్తి చేయును మలబంధములేక నానాటి మలమును నానాటికే విసర్జనముచేయుచు పాత మలమును వుంచక కడుపును శుచిచేయును. డబ్బి 1-కి రూ. **1-0-0**

కస్తూరి మాత్రలు.

ఈ మాత్రలు జలదోషము, జలుబు పీడ్లకు తాంబూలముతో చేర్చి పుచ్చుకొనవచ్చును. గర్భిణీస్త్రీలు తాంబూలముతో భుజించినయెడల సుఖముగ ప్రసవించుదురు.

2-కి 1-8-0

తలనొప్పి మందు.



ఈ ఔషధమువల్ల తీరునట్టి వ్యాధులు:-శిర నొప్పులు, తోడ నొప్పులు, కడుపునొప్పి, పార్శ్వవాయువు, బీజరోగము, ఒంటితల నొప్పి, పార్శ్వపునొప్పులు, గొంతునొప్పి, శిరోభారము ఇంకను కొన్ని వ్యాధులకు ఈ తైలము 3-4 సారులు 5 నిమిషములు లేక 10 నిమిషములకు ఒకసారి రుద్దుచుండిన యెడల పైచెప్పిన వ్యాధులన్నియు పటాపంచలై పోవును. దీనిని వుపయోగించువిధము ఔషధముతో పంపబడును. సీసా 2-కి **1-0-0**


ఎస్.వి. గోపాల్ అండు కో, 62, కృష్ణప్పనాయకి గుంటవీధి, మద్రాసు

చంద్రామృతము

ఇది. ఒకసీసా దగ్గరయున్న యెడల వైద్యుడు అవసరంలేదు. అన్ని రోగములను పోగొట్టును. ప్రతివారివద్దను ఉండదగినది రస విష గంధకాదులు కలియలేదు. దీనిని పైకి పూసిన డిటువంటి వాతీనొప్పులు, కీళ్ళనొప్పులు మొదలగు నొప్పులు, జారి తామర, చిడుము మొదలగు చర్మవ్యాధులు నిర్మూలమగును. కొన్నిబొట్లు నీళ్ళలో విడచి పుచ్చుకొనిన శీతలజ్వరము కడుపునొప్పి, అజీర్ణము, శూల, దగ్గులు, కడుపులోగల్ల శీతవాత కఫపైత్యరోగములు, గాలివ్యాధి, బలహీనము మొదలగు సకల రోగములను పోగొట్టును. పథ్యములేదు డైరక్షను మందుతోగూడా పంపబడును. సీసా 1-8-0

లింగస్థాలిని

ఇది లింగముయొక్క నరములను దృఢపరచి సంభోగశక్తిని కలుగజేయును. నపుంసకత్వమును హరింపజేయును. ఇది పురుషులుతప్ప స్త్రీలు వుపయోగింపగూడదు. దీనికి సాటియైన వేరు ఔషధములేదు. బుడ్డి 1-కి I-0-0



సకలవిధ పొడసంహారి.

శరీరము మడతలుగల కంఠము, చంక, తొడలుసందు, వస్త్రముబంధించు నడుముభాగము అనగా నడుముచుట్టును, పొత్తికడుపు సందును, చిన్నబొబ్బలై ప్రేల్చి దినదినమునకు వృద్ధియై తీరని తీటగల్గి నిద్రను భంగము చేయునట్టి తామర, మహాతామర, మహాకారతామర, దట్టపుతామర, దక్షిణ దేశమునగల పురుగుతామర మొదలగునవి ఎంతకాలము దినములలో వున్నచోటు దెలియక మాన్పి సుఖపెట్టును.

సీసా 2-కి 1-8-0 ఒకడజను 12 సీసాలు కొనువారికి 7-8-0

పురుషులు ఉపయోగించు రబ్బరు గొట్టము.

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందు దుపయోగించుటకై ప్రత్యేకముగా తయారు చేయబడినది. స్త్రీలనుండి అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనము కంటె వేరొకటియు వుపాయములేదు. దీనిని అనేకమారు లుపయోగింపవచ్చును. దీనిచే యేమియు హానియు కలుగదు. 1-కి 1-8-0

స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము 1-కి 2-8-0

జీవా [స్టమక్ పౌడరు ఆపరేషను లేనిది.]

సకలవిధ కడుపు నొప్పులున్ను ఆపెండిక్సు అను కడుపునందు ఏర్పడు వ్యాధినిన్ని కడుపునందుగలుగు రణములు గడ్డలు మొదలగువాటిని కడుపును ఆపరేషన్ చేయకనే ఈఔషధము ఉత్తరవాదముతో గుణపరచును. ఈఔషధము మలయాళ అష్టాంగ విధాయకమున మిక్కిలి ప్రయాసపడి తయారుచేయబడినది. ఈ ఔషధము అల్సర్, మలబంధము, పుల్లతేపులు పేగులద్వారా కలుగు అనేకవిధ వ్యాధులు, గుల్మం భోజనమునకు మునుపో లేక తరువాతనో గలుగు కడుపునొప్పి మొదలగు అనేకవిధ సంకటములను ఖండితముగా గుణపరచును. దీని విషయమై విశేషముగా చెప్పనేల ఒకమారి తెప్పించి భుజించిన యదార్థము తెలియును. (40 పూటల మందు) 2-8-0

ఎస్. వి. గోపాల్ అండు కో., నెం. 68, కృష్ణప్పనాయకన్ గుంటవీధి, మదరాసు

గమనింపుడు! శ్రీలయొక్క వరప్రసాది!! పరీక్షించిచూడుడు!!!

పుత్రసంతాన సంజీవి నూనె.



శ్రీలయొక్క గర్భమున పురుగులుజేరి ఇంద్రియమును నాశపఱచుట చేతను పడేపడే భోగేచ్ఛ చేయుటవల్లను గర్భగోళమునందు కండ పెరిగి రక్తగడ్డయున్నను, వాయువుపైత్యము చేరినను శ్రీలకు గర్భము నిలువదు అట్టివారు యీ నూనెను ఉదయంసాయంకాలములయందు 1-టి లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో గర్భ గోళమునందు ఆరు విధములగు రోగములను నివర్తించి ఆ మరునెలలోనే గర్భము నిలుచును. కొందరికి 2-3 నెలలవరకు నిలిచి పిమ్మట పోవుట గలదు, అట్టివారికికూడా యీ ఔషధము పరమ శ్రేష్ఠమైనది ఆర్యబృంద సహోదరులారా! ఈ పుత్రసంతాన నూనెనుకొని ఒక తూర్యాయము మీ యింటిలో శ్రీలకు యిచ్చిచూడుడు. ఈ పుత్రసంతాననూనె పరమ విశేషమైనది, శ్రీలపాలిటి వరప్రసాది. పుత్రులు లేనివారికి పుత్రసంతానము కలుగ జేసి ఆనందింపజేయు మహాతైలనూనె ఇదియొకటియే యనదగును. సీసా 1-కి 2-0-0

ఇది సేవించువిధము ఔషధముతో పత్రిక పంపబడును.

నేత్రాంజనము.



ఈ తైలము ప్రతిదినము ఉదయం కన్నులకు పూయుచుండిన యెడల కన్నుకోపు, పోట్లు పూతబడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, పుసికట్టుట, కండ పెరుగుట, ఎర్రగానుండుట, కన్నుమంటలు. నేత్రవాయువులు మొదలైన వ్యాధులను హరించును. సీసాలు 2-కి 1-0-0

ఇంద్రియరక్షణి.

ఈ మాత్రలను ఉదయం ఒకటి పొడిచేసి కొంచం పంచదారలో కలిపి భుజించినతోడనే ఆహారము ఆవుపాలు సేవించవలెను. ఈప్రకారం సాయంకాలమున్ను సేవించిన అపరిమితమైన ధాతువృద్ధి కలుగును. దీనివలన కలుగు సంతోషము పడకయందు వారివారికే తెలియును. ఇంద్రియము స్ఖలితముకాకుండా చాలాసేపునిలిపి సంతోషము కలుగ జేయును. 24 మాత్రలుగల సీసా 1-కి 1-8-0

ఒకేదపా 100 మాత్రలు తీసికొనవలయును. 5-0-0

యస్. వి. గోపాల్ అండు కో.,

నం. ౧౬౩, కృష్ణప్పనాయకన్ గుంటవీధి, సౌకారుపేట, మదరాసు.